# విషయానుక్రమణిక


| | |
|---|---|
| బాలకాండ వివరములు | ...i |
| అంకితము | .... |
| కృతి సమర్పణము | .... |
| ఇష్టదేవతా ప్రార్థనము | 1 |
| వాల్మీకి స్తుతి | 2 |
| భక్తస్తుతి | 3 |
| పూర్వకవి స్తుతి | 3 |
| మరల రామాయణమా ? | 3 |
| కృత్యాది మంగళము | 5 |


## 1. శ్రీ లీలాకృపాశ్వాసము


| | |
|---|---|
| వాల్మీకి తమసానదీతీరమున కేగుట | 8 |
| వాల్మీకి శాపము | 10 |
| గురుశాప మననము | 12 |
| ఆశ్వాసాంతపద్యములు | 16 |


## 2. శ్రీ అవతారాశ్వాసము


| | |
|---|---|
| దేవతలు-విష్ణుసందర్శనము | 19 |
| దేవతలు రావణ దుష్కార్యములను వివరించుట | 23 |
| శ్రీమన్నారాయణుండు దేవతలకు వరం బొసంగుట | 27 |
| దశరథుని పుత్రకామేష్టి | 28 |
| శ్రీ రామావతారము | 33 |
| ఆశ్వాసాంతపద్యములు | 41 |


## 3. శ్రీ శరణాగతాశ్వాసము


| | |
|---|---|
| దశరథుని కొల్వు | 46 |
| విశ్వామిత్రుని రాక | 48 |
| విశ్వామిత్రుని కోరిక | 48 |
| దశరథుని అనంగీకారము | 50 |
| కౌశికుని పట్టుదల | 52 |
| వశిష్ఠుని హితోపదేశము | 53 |

దశరథుడు రాముని బంపుట 54
రామలక్ష్మణులు మునివెంట జనుట 55
సరయూనదీతీరము జేరుట 56
విశ్వామిత్రునకు శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమగుట 57
గంగానదీతీరము 59
తాటకను జంపుట 62
కౌశికుడు రామునకు సర్వమంత్రములు ధారవోయుట 66
యజ్ఞవాటిక జేరుట 68
సిద్ధాశ్రమము 70
కౌశికుని యజ్ఞము - రాక్షసుల రాక 72
యజ్ఞ సంరక్షణము 73
కౌశికుని వంశచరిత్ర 75
గంగానది 79
విశాలానగరము జేరుట 80
అహల్యా శాపవిమోచనము 81
అహల్య రాముని బూజించుట 85
జనకుని యాగశాల 88
శతానందుని యానందము 89
శతానందుడు విశ్వామిత్రుని శ్లాఘించుట 90
జనకుని ప్రశంస - శివుని విల్లు 93
చూపరుల తలంపులు 95
విశ్వామిత్రుని ప్రోత్సాహము - రాముడు విల్లు చూచుట 98
శివచాపభంగము - సీతా వివాహ నిశ్చయము 99
దశరథుని రాక 105
దశరథ - జనకుల వంశాభి వర్ణనములు 108
సీతాకల్యాణము 112
విశ్వామిత్రుని వీడికోలు 122
జనకుని వీడికోలు 123
పరశురాముడు 124
అయోధ్యకు సీతారాముల రాక 130
మంగళము 133
ఫలము 133
ఆశ్వాసాంతపద్యములు 134


★

# బాలకాండ వివరములు

## 12 సంవత్సరములు

### శ్రీ వైవస్వతమన్వంతర పంచమ త్రేతాయుగ చతుర్థభాగమున 30,000 వ విలంబి సంవత్సరమున శ్రీరామావతార ప్రారంభం

| | |
|---|---|
| 1. విలంబి సంవత్సర చైత్రశుద్ధ నవమీ బుధవారము, పునర్వసునక్షత్రమున | శ్రీరామ జననము |
| 2. విలంబి చైత్ర బహుళ సప్తమి | నామకరణము |
| 3. పరాభవ సంవత్సర చైత్ర శుద్ధ (గర్భనవమము) జననాదిగ నెని మిదవ సంవత్సరము | ఉపనయనము |
| 4. సౌమ్య సం॥ మా ఖ బహుళ విదియ (సం-11-10-8 శ్రీరాముని వయసు) | విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు చనుట |
| 5. సౌమ్య-మా ఖ-బ-తదియ | కామాశ్రమవాసము |
| సౌమ్య-మా ఖ-బ-చవితి | తాటకా వనవాసము-ఆమె వధ |
| సౌమ్య-మా ఖ బ-పంచమి | సిద్ధాశ్రమ ప్రవేశము-యజ్ఞారంభము |
| 6. మా ఖ-బ-దశమి | యజ్ఞాంతము |
| మా ఖ-బ-ఏకాదశి | శోణాకూలవాసము |
| మా ఖ-బ-ద్వాదశి (మధ్యాహ్నము) | గంగాతీరవాసము |
| 7. మా ఖ-బ-త్రయోదశి | విశాలానగరప్రవేశము |
| 8. మా ఖ-బ-చతుర్దశి | అహల్యా శాపమోచనము-మిథిలా ప్రవేశము-యజ్ఞవాటిక కేగుట |
| 9. మా ఖ-బ-అమావాస్య-౩౦ | విల్లువిరచుట |
| 10. సౌమ్య-ఫాల్గున శుద్ధ-తృతీయ | అయోధ్యకుజనకుడు దూతలనుబంపుట |
| 11. సౌమ్య-ఫాల్గున శుద్ధ-షష్ఠి | దూత లయోధ్యకుఁ జేరుట |
| 12. సౌమ్య-ఫాల్గున శుద్ధ-సప్తమి (సాయంకాలము) | దశరథుఁ శ్రీరామ వివాహమునకు బయలుదేరుట |
| 13. సౌమ్య-ఫాల్గున శుద్ధ-ద్వాదశి (ఉదయం) | మిథిలకు దశరథాగమనము |

| | |
|---|---|
| 14. సౌమ్య-ఫాల్గున శుద్ధ-త్రయోదశి (మఖానక్షత్రమున) | దశరథుఁడు నాందీ-శ్రాద్ధములఁజేయుట |
| 15. సౌమ్య-ఫాల్గున శుద్ధ-చతుర్దశి | గోదానవ్రతము |
| 16. సౌమ్య-ఫాల్గున శుద్ధ-పూర్ణిమ (ఉత్తరఫల్గునీ నక్షత్రం) | సీతాకళ్యాణం-శ్రీరామ - లక్ష్మణ-భరత శత్రుఘ్నుల వివాహములు |
| 17. సౌమ్య-ఫాల్గున బహుళ-పంచమి (రాత్రి) | విడిదియందు నవవధూవరుల ప్రవేశము |
| 18. సౌమ్య-ఫాల్గున బహుళ-అష్టమీ | విశ్వామిత్రుడు, హిమశైలమునకరుగుట |
| 19. సౌమ్య-ఫాల్గున బహుళ-నవమి | సుతలకు జనకుఁడు సారెచీరె లిడుట |
| 20. సౌమ్య-ఫాల్గున బహుళ-దశమి | పరశురామసిద్ధి |
| 21. సాధారణ సంవత్సర చైత్రశుద్ధ విదియ | దశరథుడు కుమారులతో నయోధ్యకుం జేరుట |

బాలకాండము సమాప్తము.

★

ఓమ్

శ్రీ సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీరామచంద్రదేవతాభ్యో నమః.

# అంకితము

శ్రీకరుణాకరా ! వరద !

శ్రీకర ! శ్రీశ ! సుభక్తభక్త, రా
మా, కృప, శార్వరీయ మధు
మాస, శుభప్రద, శుద్ధ పక్షమం
దీ కమనీయ సత్కృతి గ్ర
హింపుము పుట్టినరోజు కాన్కగా
నీకు, సమర్పణ మ్మిది, వి
నిర్మల భక్తి పురస్సరమ్ముగన్.

# కృతి సమర్పణము

కం. "శ్రీరామాయ నమో" యని
ప్రేరణసేయంగ నీవు ప్రేమన్ రావా ;
గారాబంబున గృతిగొన
రా ; రా ; వేవేగ రామ ; రాజలలామా ; 1

శా. "ఓం"కారప్రభవమ్ము నీమహిమ సర్వోత్కృష్ట మీ సృష్టికిన్
"శ్రీం" కారుణ్యగుణాకరంబు సకల శ్రేయస్కరంబౌ సదా
"ఐం" కాలజ్ఞత గూర్చి జ్ఞానకుమై యీముష్మికం బిచ్చెడిన్
"రాం"కామ్యంబులదీర్చు, మంత్రమునకున్ 'రాం'ముందు 'శ్రీం ఐ'మ్మనన్.

ఉ. శ్రీ చెలియై యురంబున వసింపగ గృపారసమూర్తివై సదా
ప్రోచెద భక్తకోటి ననిపూన్కి వహించినవాడవౌట నీ
రాచతికమ్ము నెంచి యిదె వ్రాసితి నీకృతి నీవె కొమ్ము భ
ద్రాచలరామ భక్తవరదా కరుణాకర జానకీవరా! 3

ఉ. రాచతికమ్మునాటికథ వ్రాయగ బుట్టిననాటి కాన్కగా
గాచెడివాడనంచు గృతిగైకొనినాడవు మున్ను, నిన్ను, నే
యాచనసేయ విత్తటిని, యంకితమిత్తు గృతిన్ గ్రహింపు భ
ద్రాచలరామ భక్తవరదా కరుణాకర జానకీవరా! 4

ఉ. నీ చరణద్వయీ విమల నీరజ జన్య మధుస్రవంతి గా
ఱాచిగ నీదు నాహృది క్షణమ్మొకయింత పరాకులేక, స
ద్వాచక రామతారకము వాకొనుచున్, గృతిగొమ్ము నీవె భ
ద్రాచలరామ భక్తవరదా కరుణాకర జానకీవరా! 5

శా. నీవే దైవముగా నిరంతరము నిన్నే ఆత్మలో నిల్పి భ
క్త్యావేశమ్మున, జానకీసుదతి కళ్యాణాత్మకంబై, కృపన్
జీవాత్మన్ బరమాత్మ ప్రోచెడిగతిన్ జిత్రించు నీకావ్యమున్
గోవిందాఖ్యుడొనంగు నంకితముగా గొమ్మీ దయన్ రాఘవా ! 6

శ్రీ రామార్పణమస్తు

శ్రీ

రామచంద్ర నమోస్తు తే జయ రాఘవాయ నమోస్తు తే
దేవదేవ నమోస్తు తే జయ దేవరాజ నమోస్తు తే.

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః.

జానక్యాః కమలామలాంజలిపుటే యాః పద్మరాగాయితాః
న్యస్తా రాఘవమస్తకే చ విలసత్కుందప్రసూనాయితాః
ప్రస్తాః శ్యామల కాయకాంతికలితా యా ఇంద్రనీలాయితాః
ముక్తా స్తాః శుభదా భవంతు భవతాం శ్రీరామ వైవాహికాః.

# INTRODUCTION

*by*

DR. B. RAMAKRISHNA RAO,
GOVERNOR, KERALA.

*Author of*

Panditaraja Panchamrutamu - Vishnu Satakamu -
Sarasvata Vyasavali etc.

Shriman Atmakuri Govindacharyulu is well-known in Andhra Desa as an undaunted fighter in the cause of country's freedom, a staunch and sincere Gandhite, and a learned economist and writer on Indian Economic subjects. Nevertheless, the fact that he is also a devoted Bhakta and a mellifluous poet is probably not known to many. In fact I had the opportunity to read his poetic writings only recently. He has honoured me by requesting me to write a preface to his new Kavya in Telugu named "Seetharamam". I have accepted his request not because I felt competent to write a preface to such a devotional Kavya, but because of my enhanced regard for his pious and devoted life.

2. The story of Ramayana has always been an inexhaustible source of inspiration to the people of India from time immemorial. Since Valmiki burst in poesy after his sight of the heart-rending death of the 'krownchie', the female bird, by the hunter, and composed the story of Rama with 'pathos' as its principal Rasa, the theme has attracted several poets and writers in all languages of India. While the followers of the traditional Sanathana Dharma consider Valmiki's Ramayana as a subject of daily reading or Parayana and an instrument of attaining the four Purusharthas, including Moksha, for others the story of Rama has provided a source book of ancient Indian culture and one of the sweetest of stories brimming with human emotions. The ethical teachings of Ramayana have always been a source of inspiration and emulation, and have guided and shaped the moral standards of life in this country from time im-

memorial. 'Rama will not go back on his words'. 'Rama will protect the person who takes refuge in him even once' - these constitute the key-note of the philosophy of Ramayana. Kalidasa, Bhavabhuthi, Kshemendra and many other great Sanskrit poets have the story of Rama as the theme of their celebrated works. Besides the religious and philosophical importance of Ramayana, the story and its delineation by Valmiki, affords an eternal and inexhaustible material for poets to try their talents. Apart from the hundreds of books written in Sanskrit and other languages in India and their translations into even foreign languages, it has been estimated that there are about 400 compositions in Telugu alone, either in verse or prose, which have the full story of Ramayan or a part of it as their theme. The most important of them are :

(i) Champu Kavya of Bhaskara (13th century)

(ii) Ranganatha Ramayana of Gona Budda Reddi (1270 and 1280 A.D.)

There are many Dwipada Kavyas like that of Tallapaka Annamacharyulu (1408-1503 A.D.) Katta Varadaraju (1650 A.D.) and others of later period. Erra Pragada, one of the trinity of poets who composed Mahabharata in Telugu (1310 A.D.) seems to have also composed Ramayana along with another of the most celebrated poet of Mahabharata, Tikkanna, who seems to have written a Nirvachanothara Ramayana dealing with the later story of Rama's life in poetry without introducing any prose. Only references to these works are to be found ; but the works themselves have not been available. There is another good Kavya Ramabhyudayamu by Ayyala Raju Ramabhadra ; Kankanti Papa Raju also wrote Uttara Ramayana. The Telugu Adhyathma Ramayana is also very well-known and popular. As a matter of fact Ramayana has been written in all forms of prose and poetry that are prevalent in Telugu literature, like Kavya, Purana, Dwipada, Vachana, Yakshagana, Pada, Sathaka, Geya, Dandaka and Kirthana etc.

3. This ancient story of eternal interest has also inspired modern Telugu writers. Among the modern writers the late Andhra Valmiki Vavilikolanu Subba Rao, and our present famous poet-laureate of Andhra, Sripada Krishnamurthi Sastri, the twin poets Venkata Parvatheeswara Kavulu, the celebrated Kavi Samrat Viswanatha Satyanarayana, Sri Manikonda Satyanarayana Sastry, and

others have written Ramayana in their own peculiar styles, and have employed their own diction and method of delineation of the story, with great advantage. Some of them have, by and large, followed the original story depicted by Valmiki. Others have made a few delicate changes in the story in order to enhance the artistic and poetic beauty of their works. It is evident therefore that the popularity of the story of Rama is inherent in itself and is due to its intrinsic merit as one of the sweetest and most poignant stories of the world, and to the Hindus as an instrument of realising human perfection and Moksha.

4. The present author is a staunch nationalist and a tru· Gandhite. He made tremendous sacrifices during the period of the struggle for freedom and courted jail several times in response to the call of the country. He has strictly followed the injunctions and teachings of Gandhiji during all his life, and is still doing so, in spite of the many troubles that have beset him all along his life. He is past 60 now and, is, in the true sense of the term, a real political sufferer who has not cared to make any capital out of his sacrifices in the past· True to his temperament and innate devotion to God, which he probably inherited, he began writing in the jail and continued it later His work in Telugu on "Indian Economics" is a masterpiece and a monument to his wide learning. He is a Fellow of the Royal Economic Society. With these aspects of his life, he has somewhat strangely combined a flair for poetry, especially devotional poetry. He wrote a Kavya with the later part of the story of Ramayana as the theme. The Uttara Rama Katha immortalised by Bhavabhuti, which depicts the separation of Rama and Sita, was the first part of Ramayana which he took up. He has now depicted in this work the story of Bala Kanda from the birth of Rama upto his marriage with Sita, the union of Purusha and Prakriti in philosophical parlance. The poet himself has proclaimed that his composition would be independent and untrammelled by all the traditional forms of writing. He has used all Rasās and used them well and competently. The natural flow of his devotional sentiments is couched in a simple but mellifluous language extremely appropriate for expression of such feelings. He has divided the work into three Aswasas and has, at the end of each Aswasa, brought forth his feelings towards Rama expressing the moods of all the nine relationships which a devotee is said to have with God, according to the traditions of the philosophy of Bhakti.

*Sri Kavi Brahma etc.,*

## Sripada Krishnamurthy Sastrigaru

**Sanskrit Pandit - Bharat State, Poet Laureate - Andhra State, Author of 225 books**

ఆంధ్రవ్యాస, ప్రబన్నవాల్మీకి, విశ్వకవి, మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిరాజ ఇత్యాది బిరుదాంకితులగు

## శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

**( ఆంధ్ర ప్రభుత్వాస్థానకవి )**

ఆచార్యవర్యా !

మీ "గోవిందరామాయణము - సీతారాము" మును కొంచెము కొంచెముగ బూర్తిగ జదివితిని.

మీ కవిత్వము చక్కగానే యున్నది. మీ రెప్పుడు గ్రామ్యముపంకమునగ్ను ద్రిప్పకుందురనియు, ఆంధ్రభాషామతల్లిని, మన తల్లిని సంరక్షించుచుందురనియు నర్థించుచున్నాను. మీకు పరమేశ్వరుడు మేలు చేకూర్చుంగాక అని కోరుచుండు మీ హితుడు,

15-4-60. —శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

---

In the concluding stanzas of each Aswasa or Chapter, he has given certain biographical details and expressed certain moods of his mind which add to the poem, a lyrical beauty of its own. It is difficult for me in this brief preface in English to analyse the work and expatiate on its literary merits. It is impossible to bring forth the nuances and the sweetness of the Telugu language, in any successful measure, for English readers to appreciate the beauties of a Telugu composition of this kind. I leave it to the readers themselves. A scholarly evaluation of the literary merits of this work should, I think, be left to erudite scholars and Pundits well-versed in literature and the Sastras. I have found it a very enjoyable and inspiring reading, and I have no doubt that all those readers who are Sahridayas and who are capable of thinking and feeling in complete oneness with the author, will welcome this valuable addition to the Ramayana literature in Telugu language. I commend this work to all readers of Telugu literature.

*Raj Bhavan,*
TRIVANDRAM,
4-4-1960.

B. Ramakrishna Rao

# ఆశీర్వచనములు

'Desa Bandhu', 'Andhra Bhishma', 'Padma Bhushan'

**SRI A. KALESWARA RAO GARU,** B. A., B. L.

Speaker - Legislative Assembly, Andhra Pradesh.

AUTHOR OF *U. S. A., Turkey, Egpt, Upanishat Saram, Atma Kadha. etc.*

*President :* Telugu - Urudu Academy.

'దేశబంధు, ఆంధ్రభీష్మ, పద్మభూషణ్'

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, బి.ఏ. బి.ఎల్.

ఆంధ్రప్రదేశ శాసనసభాధ్యక్షులు.

ఆత్మకథ, అమెరికా సంయుక్త రాష్ట్రములు, తురుష్కస్థానము, ఈజిప్టు, ఉపనిషత్తులు మొదలగు మహాగ్రంథకర్తలు.

అధ్యక్షులు : తెలుగు - ఉరుదు ఎకాడమీ.

Sri A. Govindacharyulu, a well known Congress leader of Andhra Pradesh, who has made immense sacrifices even at the risk of his life for the freedom of the country, is a brilliant speaker and writer. He was for some time a member of the Legislative Council of Madras, where he did meritorious work. His "Indian Economics" which is considered a standard book on the subject in Telugu was published by the Vignana Chandrika Mandali and his History of the Development of the Constitution 'Indian Polity' also a great book in Telugu was published by the Andhra University, Waltair. Both these books were praised highly by eminent scholars like late Dr. Kattamanchi Ramalinga Reddy, late Dr. Bhogaraju Pattabhi Sitharamayya and

శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యుల వారు సుప్రసిద్ధ ఆంధ్ర నాయకులు. అనన్య ప్రతిభాశాలి, అఖండ త్యాగధనుడు. ప్రాణము కోల్పోవుటకైనను సిద్ధపడి స్వతంత్ర పోరాటములో పెక్కు సార్లు కారాగృహమునకు చని వచ్చిన వారు. కొన్ని సంవత్సరములు మద్రాసు శాసనసభలో కూడ సభ్యులుగ నుండిరి. అచటకూడ తనవిజ్ఞానమును, ప్రతిభను ప్రదర్శించిరి. ఆంధ్రభాషలో గొప్ప రచయిత, ప్రఖ్యాత ఆంధ్రభాషా సేవకుడు. ఆయన ఆంధ్రములో రచించిన రాజకీయశాస్త్రము, ఆర్థికశాస్త్రము, గొప్ప ఉద్గ్రంథములు. ఒకటి ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిచేతను, రెండవది విజ్ఞాన చంద్రికా మండలివారి చేతను ప్రచురించబడి శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, మూమిడిపూడి వెంకట రంగయ్యగార్లవంటి సుప్రసిద్ధ భాషావేత్తల మన్ననల నందినవి. నేను కూడ వాటిని చదివి గ్రంథకర్తయొక్క విజ్ఞానమునకు ఆనందించినాను. ఆయన

Professor Mamidipudi Venkata Rangayya. He is also a poet of eminence. He has already published Uttara Ramayanam, appreciated by one and all. He is now publishing his Govinda Ramayanam - Bala Kanda. It is written in a sweet and elegant style. He has a natural genius for writing in a very attractive style in both prose and poetry in Telugu. He is writing an autobiography in Telugu, which will give a lot of history of the various movements, with which he has been intimately associated in Andhra during the revolutionary times, through which we have passed in recent times. I am looking forward to that publication as it is expected to give much valuable material for the historian of Andhra Pradesh. I commend his Govinda Ramayanam to the Telugu-knowing public as a very valuable contribution to the Telugu literature. I wish him long life and health for doing greater service to Telugu literature.

—A. Kaleswara Rao.

Nagarjuna Vihar, Himayatnagar,
HYDERABAD, 29–1–1960.

గద్యము లో గొప్ప గ్రంథములను రచించుటయేగాక గొప్ప కవియై కావ్యములను రచించుచున్నాడు. ఉత్తర రామాయణమును రచించి ఆంధ్రమహాజనులకు అందచేసినాడు. అది చాల మంచికావ్యము. మృదు మధురశైలిలో వ్రాయబడినది. ఇప్పుడు శ్రీ గోవింద రామాయణము (సీతా రామమ్-బాలకాండ) అను గ్రంథమును మరల రచించి ఆంధ్రభాపకు అఖండ మైన సేవచేసినాడు. వ్రాసినది రామాయణము, శైలి మధురమైనది, సరళమైనది, అత్యంతభక్తితో వ్రాయబడినది. ఈగ్రంథము ఆంధ్రకవితా వాఙ్మయమునకు అలంకారముగ నుండగలదని చెప్పుటలో సందేహములేదు. గోవిందాచార్యులవారు ఇంక ననేక సంవత్సరములు ఆయురారోగ్యములు కలిగి ఆంధ్రభాపా సేవను ఇతోధికముగ చేయవలెనని భగవంతుని ప్రార్థించుచున్నాను. ఆయన తన జీవితకథను వ్రాయ సమకట్టినాడు. అది వ్రాసిన ఎడల నవ్యాంధ్ర చరిత్రకు మిక్కిలి తోడ్పడగలదు. ఆయన గ్రంథాల యోద్యమము, స్వతంత్ర పోరాటము, హరిజనోద్ధరణము మొదలైన అనేక రంగములలో మా అందరతోపాటు పనిచేసియున్నాడు. గాన ఆంధ్రదేశము యొక్క నవీనవిప్లవకాలములో జరిగిన విషయములెన్ని యో ఆగ్రంథమువలన తెలియగలవు. ఆ గ్రంథము కొరకు కూడ నే నెదురుచూస్తున్నాను.

—అయ్యదేవర కాళేశ్వరరావు.

నాగార్జున విహార్, హిమాయత్‌నగర్,
హైదరాబాద్, 29-1-1960.

'Padmabhushana', 'Andhra Pitamaha'
**Sri M. Hanumanth Rao Garu**
President-Legislative Council
of Andhra Pradesh.

'పద్మభూషణ', 'ఆంధ్ర పితామహ'
శ్రీ మాడపాటి హనుమంతరావు
గారు
సభాపతి - ఆంధ్రప్రదేశ్ కౌన్సిలు.

ఆర్యా!

తమరంపిన మూడుపుస్తకము లందినవి. వానిని చదివి ఆనందించితిని.

గోవిందరామాయణములోని ఉత్తర రామచరితము అనుపేరు నన్ను చాల ఆకర్షించి భవభూతి మహాకవి వ్రాసిన ఉద్గ్రంథమును జ్ఞప్తికి తెచ్చినందున మీ పుస్తకమును మరలమరల చదివి సంతోషించితిని. పద్యములు సులభమైన శైలిలో రసపరిప్లుతములుగా నున్నవి. తమ భక్తిభావములు ఎల్లచోటులను కానవచ్చుచున్నవి. బాలకాండమును గూడ "పాహిమాం శతకము" తో కలిపి చదివితిని. విద్వద్వరితములగు తమ కావ్యములను గూర్చి పండిత ప్రకాండులగువారు గొప్ప ప్రశంసాపూర్వకమగు అభిప్రాయము లిచ్చిన తర్వాత నే నేమని మనవిచేయగలను. తాము దయతో నా యభిప్రాయము కోరినందులకు కృతజ్ఞుడను.

చిత్తగించగలరు.
మాడపాటి హనుమంతరావు.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
గారు

ఆర్యా!

తాము దయతోపంపిన 'శ్రీగోవింద రామాయణము - సీతారామమ్' తమ జాబుతో గూడ చేరినది. ధన్యోస్మి.

తమది పక్వమైన పరిశుద్ధ రచన. ఆద్యంతమును శ్రీసీతారామచంద్రుల భక్తిప్రపత్తుల వలయమునందే నడచిన కావ్యమిది. పద్యనిర్మాణమందు ఏమియు ప్రయత్నమే తమ లేఖనికి అవసరముగా మన్నట్లు తోపదు. ఇట్టి చోట 'శ్రీరామకథనే మరల వ్రాయుట యేల?' మొదలైన ప్రశ్నలు వేసికొనుటయే పొరపాటగును. ఈరచనా కైంకర్యము అణపరాని అంతరాత్మ జ్ఞచే జరిగినది. దాని ఫలితమును ఆత్మగతమే. కనుక దీనినిగూర్చి యితరులేమియు వ్రాయలేరు. వ్రాసినను దానిని గమనింపవలసిన అక్కర తమకును లేదు. దీనికి ఇతరుల పీఠికాదులును వికారములే యగును. తాము ధన్యులు. తమ విశ్వాసపాత్రుడనై నేనును అట్లే.

చిత్తగింతురు.
నమాంసి
రా. అనంతకృష్ణశర్మ
తిరుపతి
24-1-1960

## 'శిరోమణి' శ్రీ వేదాల తిరువేంగళాచార్యులుగారు

ఆంధ్ర ధ్వన్యాలోకాది గ్రంథకర్తలు,
సంస్కృత కళాశాలాధ్యాపకులు, హుల్వాలు.

ఈ "గోవిందరామాయణము" ను రచించినది శ్రీమాన్ ఆత్మకూరు గోవిందాచార్యులుగారు. ఈనాడు రామాయణములు కుప్పతెప్పలుగా వెల్వడు చున్నవి. ఇదివరకే యిరువదినాలుగో యిరువదియయిదో రామాయణము లున్నవి. అయినను యింకను రామాయణములు వెల్వడుచునే యున్నవి. ఇందుకు గారణ మేమి? శ్రీవేదాంతదేశికులు చెప్పినట్లుగా వెనుకటి వానియం దపరితోషమో విశిష్ట మగు నభిప్రాయముల వెలువరించు తలంపో అయి యుండవచ్చు ననుకొందురేమో! ఆ కారణము కానట్లే కనుపడుచున్నది. ఇటువంటి సందర్భములో కంకంటి పాపరాజుగారు చెప్పినారు చూడండి:

"వరుసన్ దిక్కనయజ్వ నిర్వచనకావ్యం బై రహిం జేసె ను
త్తరరామాయణ మందులన్ దగ ప్రబంధం బూని నిర్మించు లే
సరసత్వం బని ప్రాజ్ఞులార! నిరసించం బోకుడీ! రాఘవే
శ్వరు చారిత్రము నెంద ఱెన్ని గతులన్ వర్ణించినన్ గ్రాలదే?"

మహాకవి మురారియు పునరుక్తి నిట్లు సమాధానించినారు.

"యది తుణ్ణం పూర్వై ర్ధితి జహతి రామస్య చరితం
గుణై రేతావద్భి ర్జయతి పున రన్యో జగతి కః
స్వ మాత్మానం తత్తద్గుణగరిమగంభీరమధుర
స్ఫురద్వాగ్గ్రహ్మోణః కథ ముపకరిష్యంతి కవయః"

కవిమాత్రున కుపాదేయు డయిన లోకోత్తరగుణోత్తరుడు శ్రీరామచంద్రుడు కాక మరొక డేడీ? ఇది లౌకికము. కవి తన కవితాకళ నుపస్కరించుకొనుట కుపాయ మింతకన్న వేరే లేదు గదా? అదీ కాక యిక నాధ్యాత్మికము విచారించికొన్న యెడల నానాగుణగుంభిత మగు తమతమ మధురవాగ్గ్రహ్మముతో కవులు తమ కాత్మోపకార మొనరించికొనుట కింతకన్న అనగా శ్రీరామచరిత్ర గానముకన్న మరొక యుపాయ మేదీ? అన్నాడు. ఇది కదా సరి యైన సమాధానము!

కనుకనే మనకవియు "వ్రాసిరి మున్ను రామకథ భాస్కరముఖ్యమహా కవీశ్వరుల్" అని ఇత్యాదిగా రామాయణపు పునారచన నాశంకించుకొని "ఉందురుగాక వారు" ఇత్యాదిగా ఇరువదియారవ పద్యమువఱకు గూడ వివిధరీతులతో సమాధానించినాడు. ఈ సమాధానములోని వైచిత్ర్యమును గమనింతము. ప్రాచీనులయందు భక్తిగౌరవములు తొలగకుండ "ఉందురుగాక వారు తగు నోర్పున నుందురుగాక" యని తెల్పుటలో పూర్వముహారి గ్రంథములకు కవి నమస్కారపురస్కారము గూడ వ్యక్తపఱచుచు ప్రాచీనాచారమును నవీనపు రీతిలో నెరవేర్చినాడు. రెండవ పద్యములో (18) భక్తిని విశేషించి భగవత్ప్రాప్తి కుపాయ మగు దాని నీ చరిత్రవర్ణనము సమకూర్చు ననెను. ఇందువలన "వేదోపబృంహణార్థాయ తా వద్గ్రాహయత ప్రభుః" అన్న శ్రీరామాయణపు లోకార్థము నిర్వహింపబడినది. కాదా మరి?" నాయ మాత్మా ప్రవచనేన లభ్యః న విద్యయా న బహునా శ్రుతేన య మే వైష వృణుతే తనూభిః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వాం" అను శ్రుతి వైపద్యమున భక్తియే పరమాత్మప్రాప్త్యుపాయ మని నిరూపించుటవలన నుపబృంహితము కాలేదా?

"నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవా నసి మాం యథా
భక్త్యా త్వనన్యయా లభ్యః"

అని శ్రీభగవానుడే స్వయముగా భక్తి యొక్కటియే "ఆత్మా వారే ద్రష్టవ్యః" అని శ్రుతి తెల్పు ఆత్మదర్శనోపాయ మని నిష్కర్షించి యున్నాడు. తదితరము లగు వాక్యార్థజ్ఞానాదు లుపాయము లగుట తప్పనియు వ్యక్తపఱచినాడు. కనుకనే శ్రీనుద్రామాయణము దీర్ఘశరణాగతిగ్రంథ మని వైదికసంప్రదాయ తత్త్వవేత్త లగు మహానుభావులు కీర్తింతురు. ఉత్తానులు ఈ తత్త్వమును గుర్తింపక ఏమేమో వ్రాసికొందురు. కాదా మరి? పూర్వు లిందుకే గదా ఇట్లన్నారు.

"దేవీం వాచ ముపాసతే హి బహవ స్సారం తు సారస్వతం
జానీతే నితరా మసౌ గురుకులక్లిష్టో మురారిః కవిః
అబ్ధి ర్లంఘిత ఏవ వానరభటైః కిం త్వస్య గంభీరతా
మాపాతాళనిమగ్నపీవరతనుర్జానాతి మంథాచలః."

కాగా "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనియు

"సకృ దేవ ప్రపన్నాయ త వాహా మితి వాదినే
అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ."

అనియు సనాతను డగు శ్రీభగవానుడు కటాక్షించిన ఆత్మోద్ధరణోపాయ మును శరణాగతి(ప్రపత్తి) లభ్య మగు పరమభక్తి నీ పద్యము విశేషించి నిరూపించుచూ కవికి తన యాత్మతరణమునందు గల గాఢమైన అభినివేశమును ప్రీతిని కావ్యమర్యాదతో తెలుపును. కాగా, ఆత్మతరణమే శ్రీరామచంద్ర చరిత్రగానమున ప్రథానప్రయోజన మని సమాధానము వ్యంగ్యము. ఇది కావ్య మర్యాద.

"జీవితం వ్యంగ్యవైభవం" అని కదా పెద్దల సూక్తి! మహానుభావు డగు నాదికవి వాల్మీకియు మొట్టమొదట తన గ్రంథమును కావ్యముగానే— వ్యంగ్యజీవితప్రథానముగానే రచించితి నన్నాడు.

"కావ్యం రామాయణం కృత్స్న మీదృశైః కరవా ణ్యహమ్" అని కదా అతని సూక్తి. మూడవ పద్యములో వ్యతిరేకముఖమున శ్రీరామచరిత్ర గానమును ప్రశంసించినాడు. "ఈ శ్రీరామచరిత్రగాన మెనరించిన గ్రంథములే యిప్పటివఅకును ప్రతిష్ఠ నొందినవి కాని తదితరములు కావు అనుటలో "ప్రతిష్ఠాం త్వ మగమః శాశ్వతీ స్సమాః" అను శ్రీమద్రామాయణపు ఆదిమ శ్లోకార్థము వ్యంగ్య మైనది. ఈ శ్రీరామచరిత్ర కుపాదాన మగుటవలననే కదా ఊరు పేరు లేని కిరాతునకు గూడ నీ ప్రతిష్ఠ యేర్పడినది. ఈ భావములే "కిరాతుడు.....కారణకర్మ్మ డయ్యెనో!" (లీలాకృపాశ్వాసం శివ పద్యము) అని వ్యంగ్య మొనర్చి రీ కవివతంసులు. కాగా, "యెయ్యది సమాన మగున్ రఘునాథుగాథకున్?" అన్న సూక్తి సమగ్రముగా నిర్వహింపబడినది. నిస్సమాసము కనుక శ్రీరామచంద్రుని దివ్యచరిత్రముగాథ తప్పక మనుజ మాత్రునకు గాయనీయమే యని వ్యక్తపఱచి "భాషాగానం న గాతవ్యమ్ హరికీర్తిం వినాసఘ" అను శ్లోకార్థమును పురస్కరించుకొన్నాడు.

తరువాతి పద్యము "విశ్వశ్లేయః కావ్యమ్" అను తెనుగు ఆదికవి నన్నయభట్టారకుని సూక్తిని నిరూపించినది. కవితావస్తువు సాంప్రదాయి కత్వాదిగుణములతో సంపన్న మయి విశ్వార్థ మయి యేర్పడినది. అది రసాభ్యంచిత మగుట కావ్యత్వమున కుత్తమోత్తమస్థాన మగుటయే కాక తత్కర్త మోక్షప్రాప్తి కర్హం డనుట "విశ్వశ్లేయస్కరము కావ్యము" అను తెనుగు ఆదికవి నన్నయసూక్తినిర్వహణము స్ఫుటముగా వ్యంగ్య మగు

చున్నది కదా! ఇట్లు సంస్కృతమూలకర్త యగు సంస్కృతపు టాదికవి వాల్మీకి యొక్కయు తాను వ్రాయు తెనుగుకవిత కాదికవి యగు నన్నయ యొక్కయు వభీష్టమును కూడ నమస్కారపురస్కారముల గౌరవించినా డీ కవి. "సకల కళావిశారదుని" అను తర్వాతి పద్యములో శ్రీరామచంద్రుని చరిత్రము "నాయకుడు సకలకళావిశారదుడు కనుక నాతని చారిత్రము సర్వ రసాత్మకము" అని, అనురూపపు వ్యక్తితో రసికులకు గూడ రసాస్వాదమును సమకూర్చి, అది యైహిక లాభసంపత్తిని కల్గించు ననియు, దాన దోస మెంచు వాడు వెంగలి యనియు, తెల్పుచు, కుకవి తిరస్కారసంప్రదాయమును ప్రత్యేకముగా నవీనవిచిత్ర పద్ధతితో చేసినా డీ కవి.

అస లీ గ్రంథ మంతయు నవీనమార్గమునసే నడచినది. "కవితావస్తువు సాంప్రదాయికము" అనుటలో.

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షాద్రామాయణాత్మనా."

అను శ్లోకార్థము వ్యక్త మైనది. ఈ ప్రకరణములోని తరువాతి పద్యములలో ఇతరుల వలె నెవరికైన నంకిత మొనర్చి దానివలన ధనధాన్యాదులు సంపాదించు తలంపు కానీ, ప్రకృతకాలమున గొందఱికి వలె కేంద్రరాజకీయబహుమానాదుల నొందు నాశతో నానారకాల ప్రచార మొనరించుకొనుట కానీ, తనకు లేదని వ్యక్తపఱచుచు, ఆంధ్రుల వెన్నిధాన మైన మహాకవి పోతన్నగారి మార్గమే అత్యంతము ప్రశస్తమని వ్యంగ్య మొనర్చబడినది. "రాఘవుం డొకఁడె దయాసుధాబ్ధికణ మొక్కటి చిల్క దరింప జాలమే." (లీ. కృ. 22 ప) అనుటలో శ్రీరామచంద్రుని లీలాకృపయే ఆ తరువాతి పద్యములలో ప్రస్తావింప బడిన తన భక్తికి హేతు వనియు, నా కృప తన ప్రయత్నలభ్యము కా దనియు, ఆ స్వామికి ఆ కృప సహజమే ననియు, "ఓ నిర్హేతుకజాయమానకరుణా" (లీ.కృ. 117 ప) కనుకనే అది లీలాకృప యనియు, దానివలననే ఆత్మ తరించు ననియు, గావున నాతని చారిత్రగానము తనకే కాక తా నొనర్చిన యీ గానము నాదరించి దానిని గాన మొనర్చిన వారును శ్రవణ మొనర్చిన వారును గూడ తరింతు రనియు, తెల్పుచు "నీకుగా భక్తిమై వ్రాసి నే దరింతు జదివి లోకులు దరియింత్రు జానకీశ" కావున స్వపర - ఉభయతారక మీ గ్రంథము కనుక సందఱును తప్పక దీని నాదరింప వేడెద ననని శ్రీరామచంద్రుని ప్రార్థనా ద్వారమున వ్యంగ్య మొనర్చినా డీ మహాకవి.

ఈ కవి యీ గ్రంథము నుపక్రమమునుండియు నొక క్రొత్తత్రోవలోనే నడపించినారు. ఈ పీఠికలోనే తాను ముందు ఆశ్వాసమునకు లీలాకృపాశ్వాస మను పేరుంచుట నిట్లు సూచించుటయే కాక ముందుముందుగూడ నిట్లే సూచించినారు. లీలాకృపాశ్వాసముచివర పదితొమ్మిదవపద్యంలో "శ్రీరామ జనన మాత్రితరఋణమ్ము వీరాత్ము సద్గాథ వినరయ్య జనులు" అని తాను తెల్పుచు, అది అవతారాశ్వాస మని సూచించినారు. అవతారాశ్వాసముచివర ఇరువదినాల్గవ పద్యములో "ఇం కేది శరణ్య మయ్య! సుఖయింప ద్వదర్చన తప్ప రాఘవా!" అని, యిక శరువాత శరణాగతాశ్వాసము సూచింపబడినది. "మనా కాక్యవ్యార్థసూచనం" అనికదా ప్రమాణము! ఈ త్రోవ యీనాటి కడమరామాయణములందు వెదుకవలసి యున్నది. కావ్యోచిత మగు నీ వ్యంగ్య ధోరణి యిం దత్యధికము.

ఆశ్వాసాంతపద్యములు ఈకవియొక్క భక్తిభావములోని క్రమపరివర్తనములను చక్కగా వ్యక్తపఅచును. కావ్యోచితము లగు నష్టాదశవర్ణనములు తదేకప్రయత్నముతో నితరకావ్యములందు వలె నిట నొనరింపబడలేదు. ఆ యా సందర్భములం దవియే తమంత వచ్చి చేరినట్లుండును. ఇట్లుండుటయే కదా సముచితము! అసలు మూల మగు శ్రీమద్రామాయణ గ్రంథము రామ–(క్రౌంచరామ) చూపిన అయనము - (త్రోవ) తరువాత గ్రంథములో గూడ శ్రీరామచంద్రుని చరిత్రము - సీతాదేవి చూపిన మార్గమునే - కనక మృగానుసరణాదిమార్గమునే శ్రీరామచంద్రుని చరిత్రము పౌలస్త్యవధ పర్యంతము గూడ నడచినది.

"కావ్యం రామాయణం కృత్స్నం సీతాయా శ్చరితం మహత్
పౌలస్త్యవధ మిత్యేవ చకార చరితవ్రతమ్."

కాగా రమ యైన సీతాదేవిచే నిరూపింపబడి యీమెకు సంబంధించినది రామము. అట్టి అయనము - త్రోవ. పరమప్రాప్యము (కాకాసురాది వృత్తాంతములందు గమనించునది) రామాయణము కనుక లక్ష్మీదేవి చూపిన మార్గ మని పరమార్థము. ఇక బాహ్య మగు నర్థము రామ - ప్రియురాలు కొంచపిట్ట యొక్క ప్రియురాలు - ఆడపిట్ట ఈ వాల్మీకికి "మా నిషాద" యని గాథ ప్రారంభమునకు తన యేడుపుతో త్రోవ జూపినది. (తన ప్రియుని మరణమును గూర్చి యేడ్చుచు). అంతే కాక నిషాదార్థక మగు "కూ" యను దానితో గ్రంథ ముపక్రమింపబడినది. కనుకనే అగ్నిబీజ మగు రేఫముతో "రామా

యణము" అని యీ గ్రంథము వేరొక్కనబడినది. ఉపక్రమమునందలి శోక మను స్థాయిభావమున కనుగుణముగానే యీ గ్రంథము మొదటినుండియు సీతా పరమవియోగపర్యన్తము రచింపబడి, కరుణరస ప్రధానముగానే నిర్వహింప బడినది. ఇది కావ్యనయము. ఇక శాస్త్రమార్గమునందు పరమపురుషు డగు శ్రీరామచంద్రపరబ్రహ్మమునందు ఈ సంసార తాపార్తు లగు చేతనులు తమ దుఃఖతాపములను శరణాగతితో నివేదించుకొనుటకును, వారి నాచరించుటకును గూడ, పరమపురుషునియొక్క లీలాకృపయే కదా మిక్కిలిగా నపేక్షింప బడును! అదీ కాక "వైకుంఠే తు పరే లోకే క్రియాసార్థం జగత్పతిః। అస్తే విష్ణు రచిన్త్యాత్మా భక్తై ర్భాగవతై స్సహ" అన్నట్లు శ్రీవైకుంఠనికేతను డగు శ్రీయఃపతి తన సహజలీలలయందు కృపతో నీ లోకమున నవతరించిన గదా శరచార్థులు శరణగతు లగుటకు వీలగును!

అది గాక "పితా పుత్రేణ పితృమాన్ బభూవ" అన్నట్లుగా సకల లోకములకును తండ్రి యగు నా మహానుభావుడు పురుషోత్తముడు తన బిడ్డలకు బిడ్డగా నవతరించుటకు లీలాకృప యుండితీరవలయును గదా! లేనిచో నీ యనన్యకృత్యము నా మహోన్నతు డెట్లొనరించును. అంతే కాక "నత స్యేశా కశ్చన కస్య నామ మహద్యశః" అని శ్రుతి చెప్పినట్లు సర్వాతిరిక్త సారు డైన, సర్వనియామకు డైన, సర్వతేజోభాసి యైన, సర్వత్ర అనుపహత సంచారు డైన గదా సర్వోన్నతు డను గొప్పకీర్తి నొందగల్గును: అట్లు జరగుటకు గూడ లీలాకృపతో నిట నవతరించిన గదా వీలగును? మరియు శరణా గతుల రక్షించు లోకమర్యాదలో లీలగా జరగుట కదా లీలాకృపకు ఫలము (లోకవత్తు లీలాకైవల్యం- బ్రహ్మసూత్రం). యీ అన్నివిషయములును శాస్త్ర దృష్టితో చక్కగా విచారించబడినవి. కనుకనే "వ్యాసి తరించు నింక రమువర్యు పవిత్ర వివాహకావ్యమున్" (వి. కృ. 2వ ప) అన్నాడు కవి.

బాలకాండమువిభాగములకు లీలాకృపాశ్వాసము, అవతారాశ్వాసము, శరణాగతాశ్వాసము, అను పేర్లు సమంజసము లైనవి. మరియు నిందు కవితా వస్తువు సాంప్రదాయికము" అన్నట్లు కావ్యదృష్టియు సాంప్రదాయికభావ బద్ధ మై లౌకిక వైదిక భావసమ్మేళనమున బంగారు తావితో గూడిన ట్లున్నది. ఈ విషయము నింతవఱకును నిరూపించిన ఆశ్వాసనామకరణములందే కాక ఈ రామాయణపు మొదటిపద్యము "మా నిషాద" యనువాదమునందు గూడ గమనింపవచ్చును. ప్రతిష్ఠను - కీర్తిని గోలోప్పుటతో యను నర్థము.

"మా ప్రతిష్ఠాం త్వ మగమః" అనునది అనువదింపబడినది. (లీ. కృ. 13 ప) "జఘాన వై రనిలయో నిషాద స్తస్య పశ్యత" అనునదికూడ 9 to 12 ల లో జక్కగా వెంటిదుఃఖము అనుభావములతో కూడ (ప. 11) ననువదింపబడినది.

"కౌసల్యాసుప్రజా! రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే"

అనుచోటు పూర్వప్రతిజ్ఞాపరముగా సమన్వయింపబడినది. అనగా దా నవతరించుటకు బూర్వము దేవతలతో నొనరించిన "దేవశత్రువుల సంహరింతును" అను ప్రతిజ్ఞ. ఈ శరణాగత రక్షణప్రతిజ్ఞను బట్టియే, బాలాదిసకలమంత్ర విద్యలను సశస్త్రాస్త్రాదుల నుపక్రమోపసంహారములను గూడ విశ్వామిత్రుడు శ్రీరామచంద్రునకు జ్ఞప్తియొనరించె నని భావము. "సర్వధర్మాన్ పరిత్యజ్య" అన్నసూక్తి పరమార్థముగా విశ్వామిత్రుడు పరమాత్మ శ్రీరామచంద్రునందు అన్నింటిని సమర్పించి శరణగతిని సరోపాయోన్నత పరిత్యాగపూర్వకముగా పూర్తిచేసె నని యీ గ్రంథకర్త నిరూపించెను.

"వత్సరామ! ధనుః పశ్య! ఇతి రాఘవ మబవీత్"

అనుచోట "వత్స" శబ్ద మురోవాచకముగా "లక్ష్మీసమలంకృత వక్షస్కు డగు శ్రీమన్నారాయణు"డను విశిష్టసాంప్రదాయికార్థము, కవిగారి తాత మేన మామలనుండి సంప్రదాయము సమాగతమైనది: గ్రహింపబడినది. ఇట" ప్రణ వో ధనుః శరోహ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే" అను శ్రుత్యర్థము గూడ సమంజసమే.

"ఇయం సీతా మమ సుతా" అను శ్లోకము ననువదించు పట్టున గోవింద రాజీయము సరసముగా స్వీకరింపబడినది (చూ. శరణాగతశాస్త్రాశము 470-483) ఇట "ముందు భుజింప దీ జనకపుత్రిక భర్త భుజింప కెన్నడున్" అను పద్యము కాళిదాసుని అభిజ్ఞానశాకుంతలములోని "పాతుం నః ప్రథమం వ్యవస్యతి జలం యుష్మా స్వపీతేషు యా" అను దాని పోలికతో దేహ్యంతర సంవాదమున అత్యంతరుచికరముగా నున్నది.

శ్రీరామ పరశురామ సంవాదమునందలి "ఇదం తు వైష్ణవం రామ ధనుః పరపురంజయం" అను శ్లోకములో "పరపురంజయమ్" అను పదము శరణాగతశాస్త్రాసమున 528 నుంచి 528 వఅకును అనువదింపబడి అందు మంత్ర శాస్త్రపు నిగూఢమగు సంప్రదాయము అస్ఫుటవ్యంగ్య మొనర్పబడినది. ఆ రహస్యము తద్గోష్ఠినిష్ఠులు మాత్రమే తెలియగలరు. వారికి మాత్రమే దానిని విశదపరుపవలసి యుండును. కావున దాని నిట వివరింప నొల్లము. తజ్ఞులు

ఇట దాని యౌచిత్యమును గమనించి స్వారస్యము నాస్వాదింప గోరెదము. అందును 527 వ పద్యము సావధానముగా గ్రహింపవలసి యున్నది. ఈ మంత్ర శాస్త్రపు సంప్రదాయము బాలాత్రిపురసుందరీదేవి నుపాసించు నలవాటువలన నీ కవి యిందు ప్రవేశపెట్టెను. ఇది శ్రీవైష్ణవసంప్రదాయమున లేదు. శ్రీమన్నారాయణుని తప్ప దేవతాంతరమును గాని, మతాంతరమును గాని, తన్త్రాంతరమును గాని, ఉపాయాంతరమును గాని, ఉపేయాంతరముగాని, భగవద్రామానుజీయ మగు శ్రీ వైష్ణవవిశిష్టాద్వైతసిద్ధాన్త మంగీకరింపదు. కాశ్మీరీయ మగు వైష్ణవసంప్రదాయమున నిట్టి దేవియుపాసనమును ఆనందవర్ధనాదులగు కాశ్మీరీయ శ్రీవైష్ణవు లొనర్చి రని అతని "దేవీశతకము"నుండి తెలియవచ్చును. ఆ దేవ్యుపాసకులు బలాతిబలావిద్యలను బాలాబగళామంత్రవిద్యలనుగా భావింతురు. చాలామంది మంత్రశాస్త్రవేత్త లగు స్మార్తులు గాయత్రితో నీ బాలాబగళాది మంత్రములను అనులోమప్రతిలోమ సంవిధానమున మేళవించి జపింతురు.

ఈ గ్రంథకర్త కూడ త్రిపురసుందరి నుపాసించును. ఆమెయే యీ రామాయణగ్రంథమునను ప్రోవజూపినది. వాల్మీకిశ్రీరామాయణములో శ్రీరామ - సీతామహాదేవి ఆ గోవిందునకు - శ్రీరామచంద్రునకు ప్రోవ జూపి నడపింపలేదా ? అట్లే యీ గోవిందునకు గూడ ఆ రమాదేవియంశ మగు త్రిపురసుందరీమహాదేవి యీ రామాయణ మను అయనమును-మార్గమును, ప్రాప్యమును - శ్రీరామచంద్రచరణారవిందమును జూపినది. అథవా ! ఆ సంస్కృతరామాయణమున ఆ కరుణధ్వని నెరింగిన గోవిందునకు - వాల్మీకికి (తతః కరుణ వేదిత్వా-ద్ద్విజః) కొంచెపిట్ట=క్రౌంచరామ రామాయణపు ప్రోవ జూపినట్లే యీ గోవిందునకు గూడ యీ రామ=శ్రీరమాంశ మగు త్రిపుర సుందరీరామ యీ రామాయణమునకు అయనమును రచనామార్గమును జూపినది. కాగా, సంస్కృతరామాయణము వలె నీ రామాయణము గూడ "గోవిందరామాయణము" అను నామధేయమునకు తగియున్నది. ఇట్టి స్వపర తారక మగు నీ రామాయణగ్రంథమును గూర్చి యీ మాత్ర మయిన మనన మొనరించుకొను నవకాశము నాకు గల్గించినందునకు యీ గోవిందున కా గోవిందునకు గూడ అమందానందతుందిల మగు వందనబృందము నందించు చున్నాను.

హా ల్వా లు
25-2-60

వేదాల తిరువేంగళాచార్యులు.

'మహాకవి'

## శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు,

**మల్లికార్జున పండిత విజయం, వాసవదత్త, కామాక్షీ పంచశతి, వేణుగోపాల శతకం, ఆంధ్రకేసరి - ఇత్యాది కావ్యకర్త.**

క. మృదుపదఘటితమహోర్థయు
సదమలభావాత్మ యగుచు జానకి కెనయై
నది గోవిందాచార్యుల
దిది కవితాకన్య రాము నెనయుట యరుదే!

శ్రీఆత్మకూరిగోవిందాచార్యులవారు శ్రీరామపదభక్తి ప్రధానముగా గల మధురకవితాధురీణులు. దాశరథీశతకరచయిత యైన కంచర్ల-గోపన్న తరువాత వేర్కొన దగిన వారు. మంత్రశాస్త్రజ్యోతిశ్శాస్త్రపండితులే కాక వీ రర్థశాస్త్రరాజ్యాంగశాస్త్రములయందును నారితేరి యందు సుమారు 6 వేల వేజీల వచనగ్రంథముల రచించి ప్రసిద్ధి నొందినారు; దేవీమంత్రోపాసకులు కూడను. వీరి మృదుమధురపద్యప్రబంధము లైన "పాహిమాంశతకము" "నుత్తరరామాయణము" నాంధ్రమున గొనియాడబడినవి. భారతీయస్వాతంత్ర్య సమరరథికులుగా నెక్కువ వేరు గల వీరు సరసకవితాఘంటాపథరథికు లగుట ముఖ్యముగా జెప్పికొన దగిన సంగతి. ఇట్టి సర్వతోముఖప్రజ్ఞ గల యీయన రచించిన యీ "సీతారామ" కావ్యమును ప్రత్యేకకుతూహలముతో నామూలాగ్రముగ జదివితిని.

ఈ కావ్య ముపకథలు లేని శ్రీమద్రామాయణబాలకాండము. శ్రీరాము నకు దా మహావిష్ణువు నను జ్ఞానము లేకపోలే దనియు దవస్సంపన్ను లైన ఋషులకు గౌసల్యాదేవికి నవాల్యకు జనకునకు రాముడు విష్ణుమూర్తి యని తెలియు ననియు రామాయణము భక్తులు పట్టిన ప్రపత్తి యొక్క చిత్రణమే యనియు నీ కవి యుద్దేశము. తా నీ కావ్యమును భక్తిసుధాప్రధాన మైన ప్రపత్తిసౌధమునుగా నిర్మించినాడు (ప. 6 వే. 2). భగవద్గీతయందలి "సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ" అను శ్లోకము యొక్క సారమే భక్తిరసస్థాయి యైన ప్రపత్తిగా నిందు గ్రహింపబడినది. శ్రీవైష్ణవములు రెండును విశిష్టాద్వైతమతములే. దేవతాసామభేదము తక్క నీ రెంటికి

సిద్ధాంతభేదము లే దని చెప్పవచ్చును, కాగా, పాల్కురికి-సోమనాధుని గ్రంథము లిట్టి ప్రపత్తినిష్ఠములు. తరువాత వెలువడిన వానిలో రాయల "ఆముక్తమాల్యద"; ఆపై వెలువడిన యిట్టివానిలో నీ కావ్యమును ముఖ్యములు. వాల్మీకిరామాయణములోని కొన్ని శ్లోకములకు ము న్నెవ్వరు సేయని వ్యాఖ్యానముల నీ కవి హృదయంగమముగా జేసి యిందు పద్యములలో నచ్చటచ్చట నిమిడ్చినాడు. వాల్మీకిహృదయసౌందర్యమును వెల్లడించుట యీ కవి చేసిన ప్రతిజ్ఞ (ప 24. పే 5.)

ఈ కావ్యములోని యాశ్వాసములు 3 :—(1) శ్రీలీలాకృపాశ్వాసము (2) అవతారాశ్వాసము (3) శరణాగతాశ్వాసము. ఈ యాశ్వాసములే గ్రంథస్వరూపమును స్ఫురింపజేయుచున్నవి.

## శ్రీ లీలాకృపాశ్వాసము

అనుదినము తమసానదికి స్నానార్థ మేగు వాల్మీకి హఠాత్తుగా నొకా నొక దినమునసే క్రౌంచమిథునమును జూచుట యేల? చూచెబో! యపుడే బోయవా డందలి యొక క్రౌంచపక్షిని జంపుట యేల? చంపెబో! సుఖ దుఃఖాతీతు డైన వాల్మీకి కారుణ్యమయుం డగుట యేల? ఇది యంతయు సర్వేశ్వరుని లీల. మహర్షి చచ్చిన పక్షిని బ్రతికింపగల సమర్థు డయ్యు న ట్లూన రింపక బోయను శపించుటయు నా శాపవాక్యము ఛందోరూప మై శ్రీమద్రా మాయణమునకు మూలముగా నర్థవంత మగుటయు నీశ్వరుని లీల. భగవంతు నకు వాల్మీకికై గలిగిన దీ లీలాకృప. ఈ యాశ్వాసమున "మా నిషాద ప్రతిష్ఠాం త్వం" అనువాల్మీకి ప్రథమపద్యమునకు సంబంధించిన కథ సవిస్తర మనోహరముగా రచింపంబడి యాశ్వాసనామమును సార్థక మొనరించినది. సీతారామ సంయోగవియోగములు కల రామాయణ కావ్య మేతత్ క్రౌంచ మిథున సంయోగవియోగములతో నారబ్ధమైనది. ఇట్లే దశరథ, వాలి, రావణ, మిథున సంయోగవియోగములు రామాయణమధ్యమున బోషింప బడినవి.

ఇంతే కాక యిందు జీవేశ్వరుల పరస్పర సంబంధనిరూపణము కూడ చక్కగా సాగినది. "సీత జీవాత్మ రాముడు పరమాత్మ" యను భావము స్ఫుట మగుచున్నది. పరమాత్మనుండి వేఱుపడిన జీవుని ఆవేదన, సంక్షోభము, ప్రకృతి, రామాయణమందు బలె యే గ్రంథమునందును వర్ణింపబడలేదు.

సీతారూప జీవాత్మ ప్రపత్తినిష్ఠమై రామరూపపరమాత్మచే నుద్ధరింపబడుటయే రామాయణసార మని యీ కవినిశ్చితార్థము. పరమాత్ముని లీలాకృపచే ముని యైన వాల్మీకి కవి యైనాడు; తపస్వి యైన తాను తపస్సిద్ధి నొందినాడు. పై శ్లోకమునందలి నిషాదుని కాలమునుగా గుర్తించినా డీ కవి. ఇందలి సర్వేశ్వరుని లీలాకృప - బోయవాడు కాలమూర్తి యైన స్థితి - వాల్మీకి సిద్ధి - శాపమును గురించిన వ్యాఖ్యానము - జీవాత్మపరమాత్మల సంబంధమును నూతనము లై కవి=ప్రతిభావిశేషమును వెల్లడించుచున్నవి; వాల్మీకి శ్లోక ములతో సమన్వయసంబంధము గలిగియున్నవి (ప. 43-47 పే. 14,15.). ఇట్లే యవతారాశ్వాసమునను విశేషములు కలవు.

## అవతారాశ్వాసము

వైకుంఠద్వారమున గల జయవిజయుల కశ్విదేవతలు శాప మిడ జయ విజయులు వారికి ప్రతిశాప మిడి నట్లును, దచ్ఛాపానుభవమునకై రావణ కుంభకర్ణులుగా జయవిజయులు నై రావణ మైరావణులుగా నశ్వినీపుత్రులును జనించి నట్లును, వీరి నుద్ధరించుటకై భక్తత్రాణపరాయణు డైన నారాయణుడు రాముడుగా నవతరించి నట్లు, నిందు జెప్పబడినది. ఈ కథ వాసిష్ఠరామా యణమునుండి గ్రహింపబడినది. గర్భవతి యైన కౌసల్యకు శ్రీమన్నా రా యణుడు స్వప్నమున సాక్షాత్కరించుటయు మరల పురుటింటిలో ప్రత్యక్షముగ సాక్షాత్కరించుటయు బద్మపురాణమునుండియు భారద్వాజ రామాయణము నుండియు గ్రహింపబడినవి. తత్సాక్షాత్కారమున కౌసల్య రాముని బరంధా ముగా నిర్ణయించుకొనినది; కాగా బాలు డైన రాముని విశ్వామిత్రునితో బంపు నపుడు తాను చిత్తవికారము నేమాత్ర మొందక దీవించి పంపినది. కావున నేతద్జ్ఞు డైన విశ్వామిత్రుడు రాముని "కౌసల్యాసుప్రజా! రామ!" యని వాల్మీకమునందు నోరార బిలచికొన్నాడు. ఈ సాక్షాత్కారఘట్టము నిందు జేర్పించిన కవియూహ కొనియాడదగినది. కౌసల్య రాముని లాలించు ఘట్టమున (ప 117-123-పే-38) వాత్సల్యము భక్తి పుష్కలముగా ధ్వనించి నవి; పద్యములు పునఃపునఃపఠనీయములు (ప 97-పే-34). కౌసల్యాస్వప్న వర్ణనము మనోహరము. పై పద్యములలో. కౌసల్యా ప్రపత్తి చెప్పబడినది.

## శరణాగతాశ్వాసము

దశరథ, విశ్వామిత్రా, హల్యా, జనకసీతాపరశురామాదుల శరణ గతియే యీ శరణాగతాశ్వాసము. (9ప -పే. 47) తో ప్రారంభ మై విశ్వా

మిత్రునితో రాముని బంప నని పట్టుబట్టుటవఱకు దశరథశరణాగతి గోచరించు చున్నది.

(విశ్వామిత్ర శరణాగతి)

విశ్వామిత్రుడు తలంచినచో యజ్ఞవిధ్వంసకు లైన రాక్షసులు చావరా? రాక్షసులకు భయపడి వడంకు దశరథుని చేతులనుండి బాలు డైన రామునే గ్రహించి తోడ్కొన పోవ నేల పట్టుపట్టెను విశ్వామిత్రుడు? మహాకవి వాల్మీకి తన రామాయణ బాలకాండములో 16 వ సర్గపు 10 యవ పద్యమందు "మహర్షిభిః" అని వాకొనినందున సప్తర్షులలో నొక డైన విశ్వామిత్రునకు శ్రీరాముడు శ్రీమన్నారాయణావతార మని తెలియుటలో సందేహము లేదు. కావుననే మహర్షి "అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమం" అని రాముని బ్రథమముగా దర్శించునప్పుడే సుపరిచితునిం గూర్చి యనిన ట్లనినాడు దశరథునితో (వా. రా. బాల. సర్గ 19 శ్లో 14); తనకే కాదు తపస్సం పన్ను లైనవా రందఱకు రామచంద్రుడు సుపరిచితు డని యన్నాడు. ఇట్టి మహర్షిచేత మహాకవి వాల్మీకి యీ శ్లోకమున

శ్లో. కౌసల్యాసుప్రజా ! రామ ! పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ ! నరశార్దూల ! కర్తవ్యం దైవ మాహ్నికం.

(సంధ్య=ప్రతిజ్ఞ) రామునకు, దుష్టశిక్షణార్థము వైకుంఠమునం దాయన పూర్వము చేసిన ప్రతిజ్ఞను దలపింప జేసినా డనుటలో సందేహమున కాస్పారము లేదు. ఈ యర్థము నిం దీ పద్యమున

గీ. తన విరోధుల నిర్జింప దరలినాడు
తపను డదె ! చూడుమీ ! రామ ! త్వరగ లెమ్ము
భూమి నవతార హేతు వౌ పూర్వసంధ్య
దీర్ఘగా దగు సమయ మిదేసుమయ్య ! (ప 83. పే 58

(ప 85 కూడ చదువదగినది) అని ఆచార్యులవారు చెప్పి వ్యాఖ్యా తలలో వాచార్యస్థానము నలంకరించినారు.

రామలక్ష్మణులతో నేగు విశ్వామిత్రుని వర్ణించిన పద్యము రమణీయము ధ్వనితభావమును !

ఆ. దొరకరాని దేదొ దొరకిన చందాన
నద్ది విడువరాని దైన యట్లు

తనువు పొంగ మనసు తత్పర మై యుండ
గాధిసుతుడు నడువ గడగె ముందు. (ప. 55. పే. 59)

విశ్వామిత్రుని భరన్యాసము వా. రా. బాల. సర్గ 27 లోని "ప్రీత్యా పరమయా యుక్తో" "దదా మ్యస్త్రాణి సర్వశః" "తవ చాస్యామి రాఘవ" "స్థితస్తు ప్రాఙ్ముఖో భూత్వా శుచి ర్మునివర స్తదా" "సర్వసంగ్రహణం యేషాం" "రాఘవాయ న్యవేదయత్" మొదలగు శబ్దసమామ్నాయమ్మున వ్యంగ్యముగా గల దనిన ట్లీ కవి యుద్దేశము. ఈ సందర్భమున శరణాగతాశ్వాసములోని ప. 69, 82, 84, 86, 138–141, 146 లు హృదయము నాకర్షించు చున్నవి. వా. రా. సర్గము 34 లోని,

"తతోహం హిమవత్పార్శ్వే వసామి నిరత స్సుఖం" (10) శ్లో.
"అహం హి నియమా ద్రామ హిత్వా తాం సముపాగతః
సిద్ధాశ్రమ మనుప్రాప్య సిద్ధోస్మి తవ తేజసా. (12) శ్లో.

ఈ శ్లోకములను జదివిన తరువాత దెలియవచ్చిన దిది :

చాల కాలమునుండి తపించుచున్నను విశ్వామిత్రునకు సృష్టికి ప్రతిసృష్టి జేయగల యపరబ్రహ్మత్వము. బ్రహ్మర్షిత్వము, సమస్తాస్త్ర మహామంత్ర సిద్ధియు లభించినవి కాని జీవన్ముక్తి లభింపలేదు. తుదకు మహర్షి భక్తియోగము నవలంబించి, విష్ణువు రాముడుగా నవతరించుట నెఱింగి, తత్సన్నిధానప్రాప్తి ముక్తుడు గా గోరి, హిమవత్పర్వతనివాసమును కొంత కాలము మానుకొని, యయోధ్యనుండి మిథిలకు బోవు మార్గము నాశ్రయించి యున్న వైష్ణవాశ్రమమునకు (సిద్ధాశ్రమము బలిచక్రవర్తి నణచిన వామనునిది) దూర మని భావింపక వచ్చి, యందు నివసించుచు, శ్రీరాము డొకింత పెద్దవా డగువఱకెట్లో వేచి, యిక విలంబనమున కోర్వక యజ్ఞసంరక్షణ వ్యాజమున శ్రీరాముని దోడ్కొని చని, వనమ్మున దనివి తీర నేకాంతమున భజించి, తన కున్న వివిధమంత్రోపాసనాలబ్ధబ్రహ్మశక్తి నాయన కర్పించి, యాయనను సీతాసనాథు నొనరించి, తన్మిథునమున కాత్మార్పణ మొనరించి, నిర్వికారు డై జీవన్ముక్తుడై తిరిగి తన పూర్వాశ్రమము గల హిమవత్పర్వతమున కేగెను. రామభక్తులలో విశ్వామిత్రు డగ్రగణ్యుడు కాకున్న రామమంత్రమున ఋషిగా నీయన యేల వేర్కొనబడును? ఇందలి సన్నివేశములను మధురకోమలకాంత పదావళు లైన పద్యములలో వాల్మీకి సంస్కృతమునను, గోవిందాచార్యులు తెనుగునను జెప్పివారు. సీతారాముల యొద్ద సెలవు గైకొని హిమవత్పర్వత

మునకు విశ్వామిత్రు డేగు ఘట్టము కడు హృదయంగమముగా నిందు చిత్రింప బడినది.

క. రామావతారమందున
స్వామీ! నిను జేర నింక స్వాంతమె "ఓం రాం
రామాయ నమో" యను మం
త్రామృతమయ మౌచు నుండు నంతియ చాలున్. ప. 501 పే. 123.

గ్రంథవిస్తరభీతిచే నిందు వ్రాయక విడచిన యీ ఘట్టములోని పద్యములు 496 నుండి 505 వఱకు ముఖ్యముగా జదువదగినవి.

అహల్యా (శరణాగతి) శాపవిమోచనమునందలి పద్యపంక్తి యంతయు భావదీప్తితో దీగతీసినట్లు సాగి మనస్సునకు జుట్టుకొనుచున్నది.

సీతా శరణాగతి : ప. 466 శరణా॥ శ్వాసము
జనకుని శరణాగతి : ప. 487, 508 ,,

## పరశురామ శరణాగతి

పరశురాముడు రామునితో ని ట్లనుచున్నాడు.

"చ. పరపురమున్ జయింపగల ప్రజ్ఞ సగమ్ము శరమ్ములూపునన్
బరగు ద్వదంశ మై సగము వచ్చె ననున్ ధనురాకృతి న్నికన్
బరపురమున్ జయింపగల ప్రజ్ఞను సైక్య మొనర్ప జెల్లదే!
శరమును వింట గూర్చి రఘుసత్తమ! ద్వంద్వ మికేల రాములన్.(పే.127)

"పరపురమును (వైకుంఠమును, రావణు లంకను) జయించు ప్రజ్ఞలోని సగపాలు వంక లేక నిటారుగ నున్న (వయసులో నున్న) నీ రూపములో నున్నది. తక్కుగల సగపాలు ప్రజ్ఞ ధనువువలె వంగియున్న (ముదుసలి సైన) నా రూపములో నున్నది. అనగా నిపుడు నారాయణత్వమును మన మిర్వుర మును చెరిసగము ధరించి యున్నాము. ఇక యిట్లుండ వలదు. నారాయణుని శక్తి యంతయు నొక్క చేహములో నుండకున్న రావణాదిసంహారము జరుగ నేరదు. నేనో వృద్ధుడ నైతిని. లోకప్రవృత్తినుండి విరమించుకొని తప మ్మొనర్చుకొనుచు వైకుంఠమున కేగెదను. నీవు వృద్ధి గనవలసిన యువకుడ వగుట నాయందలి వైష్ణవశక్తిని నీలో జేర్చెదను. చేర్చుకొనుము! మరియు నీ దినమునుండి యిర్దఱు రాములము నుండనక్కఱ లేదు. నీ వొక్కడవే రాముడ వయ్యా! శ్రీరామచంద్రా!"

శ్రీరామ పరశురామ సంవాదమున బరశురాము డోడిపోక మున్నతనిచే నిట్టి మనోహరమహార్థస్ఫురణము గల పద్యమును బలికించిన యేతత్కవి నిరుపమానప్రతిభ యెంతైనను గొనియాడ దగినది. పరశురామ శరణాగతిలోని పద్యములు 539 నుండి 543 వఱకు జదువ వలసినవి. (పేజీ 128, 129).

చ. అని కరము మ్మొగిడ్చి పలుకా డెడి కోసలజేని జూడ డా
యనిమొనగాడు ఋత్రియకులాంతకు డా జమదగ్నిసూను డా
త్మను రఘురాము నిల్పి తన ధర్మము నాత డెటుల్ గ్రహించునో
కను తమకమ్మునం బడి యెగాదిగ నాతని జూచి పల్కెడిన్. (పే. 126)

చ. వినుటను నీ గుణోద్ధతివి విశ్రుతవీరుడ వీవ యంచు నె
మ్మనమున నెంచి నా సరిసమానున కిప్పుడె ద్వంద్వ మీయగా
బనివడి వచ్చితిన్ మహితవైష్ణవధర్మము గూడ బూని నీ
ఘనశర ముంచుదే! యిపుడు గాంతువు నా గుణరూపసంపదన్.
(పే. 126)

పై పద్యములలోని విశేషార్థమాధుర్యమును విజ్ఞు లాస్వదింతురు గాత! విశ్వామిత్రుడు తన బ్రహ్మశక్తిని; పరశురాముడు తన వైష్ణవశక్తిని : సమస్త మంత్రసంపత్తితో సహా, తపస్సమార్జితపుణ్యలోకములతో సహా, రామున కర్పించి శరణగతు లైరి. రుద్రశక్తి భంగ మైన ధనువునుండి రామునిలో జొచ్చెను; కాగా త్రిమూర్త్యాత్మకు డైనాడు రాఘవుడు. పరశురామశ్రీరామసంవాదమున "ద్వంద్వ" శబ్ద మర్థ చమత్కారమును బుట్టించినది. అట్లే "ధర్మ" శబ్దమును (ద్వంద్వము=యుద్ధము, ధర్మాధర్మములు, యుగళము), (ధర్మము=విల్లు, స్వభావము). ఆచార్యులవారు మిథిలలోని యేనుగులు గుఱ్ఱములు కూడ శ్రీరామశక్తితో తన్మయత నొందినట్లు వ్రాసిన పద్యములు (450, 451 పే. 115) చదువదగినవి.

## సీతారామకల్యాణము

జనకుడు శివధనుస్సును జూపించి పేర్కొని "రాముని గాంచి యోర గంటను" (ప 345).

చ. ఇదియ ధనుర్వరంబు జనకేంద్రుల నిత్యసుపూజ కర్హ మి
య్యదియె పరాక్రమాన్వితమహాధరణీశు లశక్తు లౌటచే

గదలుపరాని దై వినుతి గన్నది వారల పూజ లంది యు
న్నది యిక రామలక్ష్మణులు నాకెము సేయగవచ్చు గౌశికా !
(ప 346. పే 98.)

యని విశ్వామిత్రునితో ననుచు,

గీ. సీతధర్మమ్ము పూనెడి సిద్ధబలుడు
మహితమునులార ! జనకజామాత యగును
శంకరుని విల్లు పూనగా శక్తి లేని
మందు డగు వాని కీ సీత మాత యగును. (ప 348. పే 98)

క. అని పలుకాడుట తడవుగ
మునినాథుడు కౌశికుండు మోదావహు డై
యనియెఁ బ్రజ విన రాఘవు
గని కనుమీ ! వత్సరామ ! కార్ముక మదిగో. (349 ప)

ఆ. "చాలమంది నృపులు చనినారు విఫలు లై"
యనెడి రేని పలుకు వినిన యంత
భీరు వయ్యెనేమొ వీరుండు రాముండు
నను నపోహ వొడమె నా మునికిని ! (350 ప)

ఆమునికి'ని'= రాముడు విష్ణుమూ ర్తి కావున నెందును జయశీలుడే యని యెఱిం
గిన మునికి గూడ నని యర్థము :— 'ని' యర్థరుచిని పొడుగించినది.

గీ. "వత్సమున రామ రంజిలు వత్సరామ !
ఇది ధనుర్వరంబ ? కనుమీ ! యదియ చాలు"
నంచు సర్వజ్ఞుతో ముని యనియె నంత
రామునకు బూర్వసంస్మృతి రాజిలంగ. (351)

ఆ. గురుని యాన నంత శిరసావహించుచు
రాచకుఱ్ఱవాడు రాఘవుండు
శివుని వింటి గుణము జేబూని కనబోయె
పిడుగు కొండ బడగ వెడలు గతిని. (352)

క. జనకుని ప్రొక్కుచు మదిలో
ధనువును దరిజేర బోయి తలచుఁ శివునిఁ

జనువున బేటిక తెఱచుచు
మునిరాజుల యాన బొందె ముట్టగ వింటిన్. (353)

చం॥ "ఇదియ ధనుర్వరంబు ధరణీశుల నెందటినో కడున్గడున్
బెదరగ జేసె బూర్వము ? మునీ ! కదలించన ? యెత్తనావడిన్ ?
ఇదె కను ! మోపువెట్టు మనుదే ?"యని యెల్ల నృపుల్ జనుల్ మునుల్
కదలక యేకదృష్టి గన గార్ముకమధ్యము బట్టె నంతటన్". (354)

ఉ॥ లీలగ వింటి బట్టి యవలీలగ నెత్తి గుణమ్ము మోపి భూ
పాలసుతుండు రాఘవుడు బాణము గూర్చుచు నారి లాగుచో
బ్రేలుచు "ఫెళ్ళు ఫెళ్ళు" మని విల్లు తటాలున రెండు ముక్క లై
కూలె నధోముఖం బగుచు ఘోరనినాదసముద్భవంబుగన్॥ (355)

ఉ॥ భూమి వడంకె నాకసము భో యని బ్రద్దలువాఱె సంద్రముల్
రామయటంచు శోభ గనె రక్కసితండము దద్దరిల్లె నే
మేమి ఘటిల్లె దిగ్గజము లిట్టుల ఘూర్ణిలుచున్న వంచు సు
త్రామునిమింటిపై విడిసి రాఘవు గాంచెడి బద్ధహస్తు డై॥ (356)

గీ॥ రామబాణ మమోఘమ్ము రాము డిపుడు
వీడు నెడ దూపు క్రుంగదో విశ్వ మెల్ల
అతులబలమున సంధించినట్టి యమ్ము
వెడలనిచ్చుట తగ దని విఱిగె విల్లు". (357)

ఇవి పద్యరూపము గొన్న రత్నములు. జనకుడు రాము నోరగంట జూచుచు మహర్షితో "ఇదియ ధనుర్వరంబు" అని ధనుస్సును బెద్ద లొగడి "రామలక్ష్మణులు నాజెము సేయగవచ్చు" అని రాముని గొలదిగా నవహేళ నము చేసినట్లు గాగా ధనుస్సు నందికొని రాముడు తిరిగి "ఇదియ ధనుర్వరంబు" "ఇదియా గొప్పధనుస్సు!" అని యదే మాటతో జనకుని హాస్యాస్పదు నొన రించినాడు. అంతయే కాదు "ఎందటినో కడున్గడున్ బెదరగ జేసిన దిదియేనా! ఎత్తనా వడిన్ ? మోపువెట్ట మనుదే ?" యని యెక్కువ గేలి జేసినాడు. ఇందలి "కడున్గడున్" "వడిన్" శబ్దములు తూచినట్లు పడి హాస్యమున కెంతైనా దీప్తి దెచ్చినవి. ఇట్టి శిల్పము వాల్మీకినుండి గ్రహింప బడిన దయ్యి దెలుగులో నూతనముగా నొప్పుచున్నది. పద్యము 348 రచనా శక్తి కుదాహరణీయము.

వా. రా. శ్లో. "వత్సరామ! ధనుః పశ్య" యను దానికి నేటివఱ కే వ్యాఖ్యాత కాని కవి కాని "కుఱ్ఱవాడ వైన యో రామా! ధనువును జూడుము!" అని సామాన్యార్థమును జెప్పెనే కాని యా మహాసన్నివేశ సందర్భమున కత్యవసర మైన (అవసరము ప. 350, 351 లలో జెప్పబడినది) "వత్సే = వక్షమునందు, రామా = లక్ష్మి యస్య సః వత్సరామః" అని విగ్రహ మును జెప్పిన వాడు లేడు. నేటి కిం దీ కవి యిట్టి నూతనవ్యాఖ్యానము రచించి తన "వాల్మీకిహృదయమ్మునందు జొరగ సాహసింతును" అను ప్రతిజ్ఞను నెఱవేర్చుకొనినాడు.

"ఈ సామాన్య డైన జనకు డీ ధనుస్సు నేదో గొప్పగా దలచుచున్నాడు. నీ కీ ధను స్సాక లెక్కయా! శ్రీమన్నారాయణుడ వైన నీవు (పశ్య) చూచిన జాలు నిది విఱుగును" అని వైశ్లోకపాదములోని వాల్మీకిహృదయ మును విప్పి చెప్పుట చాల సమంజసముగా నున్నది.

352 వ పద్యములోని "పిడుగు కొండ బడగ వెడలు గతిని" అను నుపమాలంకారము ప్రశంసనీయము. 353 వ పద్యములోని "తలచుఁ శివునిఁ జనవున బేటిక దెఱచుచు" అను శబ్దపంక్తి "శివుని వస్తువును గేశవుడు స్వవస్తువునుగా జనవున భావించి గ్రహించె" నను నర్థమును అనగా "రాముడు విష్ణువు" అను భావమును వ్యంగ్యముగా జెప్పుచున్నది. "చనవున" అను శబ్దము యొక్క శక్తి యిది. ఈ పద్యము కవియుపజ్ఞకు మూదల మరియు నీ పద్యము శ్రీరాముని చక్కని నడవడిని దెలుపుచున్నది.

357 వ పద్యములోని యుత్ప్రేక్షాలంకారము కడు రమణీయము. 355, 356, 357, పద్యము లద్భుతరసధ్వని కుదాహరణీయములు. విఱిగిన శివధనుస్సులోని సదాశివతేజము శ్రీరామునియందు జొచ్చినదట. పే. 100 ప. 358 లోని "అయోమయధర్మభంజకధ్వని" రమణీయార్థ ప్రతిపాదకము.

గీ. విడిది నిదురించిరో లేదొ పెండ్లివార
లినుడు కులవర్ధనుని పెండ్లి గనిన ప్రీతి
బసిడిరేకుల బ్రకృతిపై బఱప సాగె
కలకలారావముల బక్షిగణము సలుప. (ప. 495-పే. 122)

## కవిత్వము

కవి ప్రతిభాసమన్వితుడు. ఇందలి కవిత్వము హృదయస్పర్శము; యతి ప్రాసములతో నొచ్చటను దడవుకొనినట్లు గాక ద్రాక్షాపాకమున శయ్యా

సౌకుమార్యముతో ననేకరీతుల నడచినది ; ప్రబంధ పరమేశ్వరు డైన యెఱ్ఱా ప్రగడను దలపించుచున్నది. దాదాపు పద్యము లన్నియు వివిధ కావ్యగుణముల కుదాహరణీయములుగా దోచినందున నే పద్యము నుదాహరింప జాలనైతిని. ఇందు అంగిరసము భక్తి. హాస్య, వీర, కరుణము లచ్చటచ్చట నుండి యంగము లై ప్రథానరసమున కేమాత్రము నడ్డురాని విధమున బొందుపఱుపబడినవి. మూడాశ్వాసముల యంత్యపద్యములయందు భక్తుడు వివిధపరిస్థితులకు లోనై తన యావేదనను భగవంతుని సంబోధించి యెన్నెన్ని విధముల జెప్పునో యన్నన్ని విధముల నీ కవి పాఠకుని హృదయము ద్రవించునట్లు జెప్పుటయే కాక జరుగబోవు రామకథలో రామునకు ఘటింపనున్న సంఘటనములను సూచ్యార్థసూచకముగా శరణాగతాశ్వాసాంతపద్యములలో ధ్వనింప జేసి కావ్యశిల్పమున సిద్ధహస్తు డైనాడు. ఇందలి పాత్రపోషణవర్ణనము, నౌచిత్య ముఖ్యములుగ నొప్పుచున్నవి. ఆచార్యులవా రుత్తరరామాయణమును రామాయణశాలకాండమును రచించిరి. త్వరలో మధ్యకథ "సంత్రాణ రామము" అను కావ్యమును గూడ నచిరకాలమున ప్రకటించినచో వారు ధన్యులగుటయే కాక పాఠకలోకము గూడ ధన్య మగును. ఇందలి లీలా కృపాశ్వాసపద్యములలోని యొక జంట యిది :

ఉ. పాడియు బంటయున్ గృహము బంధువు లాప్తులు పుత్రపౌత్రులున్
బోడిమియున్ జవమ్ము హృది బుద్ధియు విద్యయు సర్వ మీవె ! నీ
వాడ : ద్వదంఘ్రిపద్మముల వాడ జరించెడివాడ; యేడ నీ
నీడ ? సుఖంతు శాంతి గని నిన్ గనుచున్ సతతమ్ము రాఘవా !

గీ. సర్వధర్మమ్ములను వీడి శరణ మంటి
"అన్యథా శరణం నాస్తి" యంచు నిన్నె
శరణ మంటి స్వయంకృషి సమసె నంటి
నిదిగో "దాసోహ" మంటి న న్నేలు మంటి.

ఇట్టి శ్రీరామభక్తునకు మహోర్థస్ఫూర్తి గల మధురకవితామతల్లి కైవస మగుటలో నాశ్చర్యము లేదు.

హాలుమకాం :
హైదరాబాదు,
25-2-1960.

—ముదిగొండ వీరభద్రమూర్తి.

## సమీక్షలు 3.

ఆచార్యా, విద్వాన్ శ్రీ గంటి జోగి సోమయాజిగారు, ఎమ్.ఎ.,ఎల్.బి.
ఆంధ్ర సారస్వతశాఖాధ్యక్షులు.
ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

Sri G. J. Somayagi Garu, M. A., L. T.,
Head of the Telugu Department, Vidwan,
Andhra University, WALTAIR.

మిత్రులు శ్రీ ఆత్మకూరు గోవిందాచార్యులుగారు, తాము వ్రాసిన గోవింద రామాయణమును జదివి నన్ను దానినిగుఱించి కొన్నిమాటలు వ్రాయు డని యడుగుటకు ముఖ్యకారణము వారికి నాయెడ గల స్నేహభావమే కాని వేఱు గాదు.

త్యాగి యై, యోగి యై, రాజకీయరంగమున, లౌకిక విషయములను శ్రమించి, సారస్వతసేవను పారమార్థికచింతతో జరపి, భక్త్యాగ్రేసరు డయి తన్మ యత్వమున రాముని గాథ వ్రాసిన ఆచార్యులవారి గ్రంథమునకు వేఱు ప్రకాశక సామగ్రి యవసరము లేదు. అది స్వయంప్రకాశకము.

ఈ గ్రంథమునందు పరిపూర్ణముగ గన్పట్టునది—రూపెత్తిన-భక్తి. శ్రీ ఆచార్యులవారు శ్రీరాముని వర్ణించు నెప్పట్టుననేని, ఆత్మ సాక్షాత్కృత మయిన దివ్యస్వరూపమును మనకు జూపింప యత్నించిరే గాని వేఱు గాదు. శ్రీరాముడు వాల్మీకిమతమున—ఆయన రామాయణము చొప్పున—పరిపూర్ణత నందిన పురు షోత్తముడు, సకల కల్యాణగుణ పరిపూర్ణుడు. అనంతరకాలికులయినవారి మనస్సులలో శ్రీ తులసీదాసు, త్యాగరాజు, మొల్ల మొదలయిన యనేకుల మనములయందు శ్రీ సకలకల్యాణగుణపరిపూర్ణుడే శ్రీరాముడు. ఎట్లయినను ఈ అభేదము అంగీకృతమే. దృష్టిభేదమే గాని వేఱు లేదు. శేషశేషిభావమును గుర్తెఱింగి, విశిష్టాద్వైతమతసిద్ధాంతమును ఆత్మాయత్త మొనర్చుకొనిన శ్రీ ఆచార్యులవారు—రామాయణము నిట్లు వ్రాయగల్గుట వింతలేదు.

వీరు శ్రీ తులసీదాసు, త్యాగరాజు మొదలగువారి కోవలోని వా రని నా యూహ. ఇందలి రచన పదములు మొదలగువానినిగూర్చి చెప్పవలసిన యవసరము లేదు. భక్తి - ప్రవాహ మయి వెలువడుచున్నప్పుడు దానికి వాచకము లయిన పదములు రచన స్వయంప్రాప్తములే యగుచున్నవి.

శ్రీ ఆచార్యులవారి జన్మ మీ గ్రంథరచనమున ధన్యము.

విశాఖపట్టణము, 9-2-60. ఆచార్యా విద్వాన్ సోమయాజి.

సమీక్షలు 4.

శ్రీ డాక్టర్ దివాకర్ల వేంకటావధానిగారు, ఎం.ఎ. (ఆనర్స్). పి.హెచ్.డి.
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

Dr. Divakarla Venkatavadhani Garu, M.A. (HONS), Ph.D.
Usmania University.

దేశభక్తాగ్రగణ్యులు, రామభక్తవరేణ్యులు నైన శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులవారు రచించిన "శ్రీ సీతారామ"మను రామాయణబాలకాండము నాద్యంతము పఠించి యానందించితిని. వా రింతకుమున్నే రచించిన యుత్తర రామాయణమునందలి కొంతభాగమును గళాశాలావిద్యార్థులకుఁ బాఠము చెప్పి, యందలి రసరామణీయకము లానందము గొల్ప నంతయుఁ బరించి, యందలి రచనాప్రావీణ్యమున కెంతయు నచ్చెరువొంది, నా యభిప్రాయము తెల్పుకొంటిని. నేఁటి కిన్నాళ్ళకు మరల వారి క్రమకవితావిలాసము చవి చూడఁ గల్గుట యొక భాగ్యవిశేషముగా భావించుచున్నాను.

ఈ బాలకాండము మూఁడాశ్వాసములుగా విభజింపఁబడినది. అందు లీలాకృపాశ్వాస ముపోద్ఘాతప్రాయము. అవతారాశ్వాసము శ్రీరామచంద్రుని దివ్యావతారమును వర్ణించును. మూఁడవది, మిక్కిలి దీర్ఘమైనది అగు శరణాగతాశ్వాసము కౌశికాగమనముఁ దొట్టి సీతారామకల్యాణమువఱకుఁ గల వృత్తాంతము నత్యంత రమణీయముగ వివరించుచున్నది. అహల్యా శాప విమోచన, శివధనుర్భంగ, సీతాకల్యాణ, ఘట్టములు రసమునకును ఔచిత్యమునకును దావలము లై కడుంగడు హృద్యములుగానున్నవి. అవతారాశ్వాసమున నశ్వినీదేవతలును, శ్రీహరి ద్వారపాలకులును బరస్పరశాపహతు లైన వృత్తాంతము వశిష్ఠరామాయణమునుండి గ్రహింపఁబడినది. ఇట్లే కౌసల్యకు స్వప్నమున విష్ణువు కానిపించుట, కౌశికునికి రాముఁడు విష్ణువుగా సాక్షాత్కరించుట అన్యరామాయణమునుండి గ్రహింపఁబడినవి. రాక్షసులచే దేవతలు పడిన పాట్లు సూక్ష్మాతిసూక్ష్మవివరములతోఁ జక్కఁగా వర్ణింపఁబడినవి.

ఆశ్వాసాంతపద్యము లాచార్యులవారి యాత్మీయత కద్దములవంటివి. అవి యన్యకావ్యములందు వలె ద్విత్రిమాత్రపరిమితములు గాక బహుతరములుగా నున్నను భక్తిభరిత మైన వారి యాత్మను బాఠకునికి విప్పిచెప్పుచు నొక

"కవి సమ్రాట్"

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు, ఎమ్.ఏ., సంఖ్య.....

(ప్రిన్సిపలు, కరీంనగరు కళాశాల) తేదీ.....

'రామాయణ కల్పవృక్షము, ఆంధ్ర ప్రశస్తి, వేయిపడగలు' ఇత్యాది కావ్యకర్త.

"*Kavi Samrat*"

**Sri Viswanadha Satyanarayana Garu,** M. A.

Principal, Karimnagar College.

Author of 'Ramayana Kalpa Vruksha', etc.

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు రచించిన రామాయణ బాలకాండము చదివి ఆనందించితిని. ఇందు శ్రీరామజననము మొదలు సీతాకల్యాణము వఱకు గల కథ వర్ణింపబడినది. మొదటి ఆశ్వాసమున "మానిషాద" శ్లోకమునకు చేయబడిన వ్యాఖ్యానము రమ్యముగా నున్నది. విశ్వామిత్రయాగసంరక్షణము, అహల్యా శాపవిమోచనము, శివధనుర్భంగము, పరశురామగర్వము మొదలైన ఘట్టములు రసవంతములై మనోహరముగా నున్నవి. ఆశ్వాసాంతములం దాచార్యులుగారు సంప్రదాయమునకు భిన్నముగా బహు పద్యములు వ్రాసిరి. వీనిలో వారి భక్తి సర్వతోముఖముగా గోచరించు చున్నది. ఆచార్యులుగారి శైలి ప్రసన్నమై, మధురమై, సర్వజనసుబోధకముగా నున్నది. శిష్టకాండములనుకూడ వారు చిరకాలమునఁ జేరచించి ప్రకటింతురుగాక.

కరీంనగరము, 25–2–60. —విశ్వనాథ సత్యనారాయణ

---

(24 వ పేజీ తరువాయి)

యపూర్వానుభూతిని గలిగించుచున్నవి ఆత్మాశ్రయము లైన యా పద్యము లందచందములలో "దాశరథీశతక" పద్యముల కెనవచ్చుచున్నవి.

ఆచార్యులవారి శైలి మృదుమధుర మైనది. వారు రసౌచిత్యములకొఱకే కాని పాండితీప్రదర్శనముకొఱ కెక్కడను యత్నింపరు. అందుచేఁ బద్యము లన్నియు నతిసహజములై నిసర్గభారాకోమల ములై ముద్దు లొలుకుచున్నవి. భక్తితత్త్వము, జ్యోతిషము, మున్నగు విషయములు ప్రసక్తానుప్రసక్తముగా నుచితరీతి ప్రపంచింపఁబడినవి. వారి భాషయు భావములును ప్రసన్నములైనవి. ఈ సీతారామము పఠించిన తరువాత బాలోత్తరకాండముల నడిమి రామాయణ కథ నాచార్యోక్తము నెప్పుడు చదువుదుమా యని పాఠకు లువ్విళ్ళూరుట సహజము. శ్రీమదాచార్యులవారు వారి ఆ ఆత్రము నచిరకాలమునఁ దీర్తురుగాక.

హైదరాబాదు, 5–2–60. —దివాకర్ల వేంకటావధాని.

## సమీక్షలు 6.

శ్రీ సన్నిధానము సూర్య నారాయణశాస్త్రిగారు, పి. ఓ. యల్.

( సంస్కృతాంధ్రాధ్యాపకులు )

రాజాబహద్దూర్ వెంకట రామరెడ్డి స్త్రీ కళాశాల, హైదరాబాదు.

(జాతక కథాగుచ్ఛము, కథా కదంబము, రామదానం, త్రికము, తత్సమ చంద్రిక ఇత్యాది సంస్కృతాంధ్ర గ్రంథకర్తలు.)

Sri Sannidhanam Surya narayana Sastrygaru,

P. O. L.

( Telugu and Sanskrit Lecturer )

Raja Bahadur Venkatarama Reddy Women's College,

(Author of Jataka Kadha guchhamu-Tachama chandrica etc. in Telugu and Sanskrit.)

పూజ్యమిత్రులు ఆత్మకూరి గోవిందాచార్యులవారు రచించిన గోవింద రామాయణము(సీతారామం)నామూలాగ్రముగాఁ బరికించితిని. ఇది రసవత్కావ్యమన్న నొక్కమాట చాలును.

ఏఘట్టముచదివినను రసముచిప్పిలుచున్నది. ధార గంగాలహరివలె స్వచ్ఛము వేగవంతమునై యున్నది. అభ్యాసమున నున్న యుత్పల చంపకాదుల వలెనే మాఱుమూల నున్న వృత్తములును గుంటువడకుండ నడచినవి. చేయి బాగుగాఁ దిరిగినది. కావ్యశిల్పమున సిద్ధహస్తుఁడు.

ఈకవి దేశభక్తుఁడు; రామభక్తుఁడు; భాషాభక్తుఁడు. దేశభక్తుఁడై యద్వితీయమగు దేశసేవ సేసినాఁడు. రాజకీయము లగు పెక్కు గ్రంథములను రచించి రాజ్యతంత్రవేత్తల మెప్పు

## సమీక్షలు 7.

డాక్టరు బి. రామరాజుగారు,

ఎమ్. ఏ. పిహెచ్. డి.

రీడరు, ఆంధ్రశాఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయము

'జానపదగేయములు' ఇత్యాది గ్రంథకర్త.

Dr. B. Ramaraju Garu,

M. A., Ph. D.,

Reader in Telugu Department,

Osmania University.

Author of 'Janapada Geyamulu' etc.

మీరు దయతో పంపిన రామాయణమును భక్తితో చదువుకొన్నాను. మీ కంటె అన్ని విధముల పిన్నవాడనైన నేను మీ రచనలను గూర్చి అభిప్రాయమును వెలిబుచ్చుట కనర్హుడను. మీ కోరికను ఆజ్ఞగా శిరసావహించుచున్నాను. మీది బుషితుల్యమైన రచనము; భక్తిరస సంభరితము. ధారాశుద్ధియు, సరళసుందర భాషయు మీ రచనకు ప్రత్యేక సంపదలు.

9-2-1960. —బి. రామరాజు

---

వహించినాఁడు. ఇప్పుడు సర్వాంగసుందరమైన రామాయణము రచించి, యుత్తమకవిగాఁ బండితుల మన్ననలను వహించినాఁడు. ఎల్లవిధములఁ దనజీవితమును ధన్యము గావించుకొనినాఁడు.

శ్రీరామచంద్రుఁ డీకవి కాయురారోగ్య భాగ్యముల నొసగి మరియు భాషాసేవసేయునవకాశముఁ గలిగింపఁ గోరుదును.

సికింద్రాబాదు, 15-2-60. —సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి

## సమీక్షలు 8.

### శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు,
**దేవాదాయ, ధర్మాదాయ, సహకార శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్.**

*'రామాయణ సుధాలహరి', 'ప్రాచీన భారతీయ వైభవం', 'వేదామృతం' ఇత్యాది సద్గ్రంథకర్త.*

### Sri Kalluri Chandramouli Garu,
**Minister for Religious and Charitable Endowments, and Co-operation, Andhra Pradesh.**

AUTHOR OF :
**'Ramayana Sudhalahari', 'Prachina Bharatiya Vaibhavam', 'Vedamrutam' etc.**

ఎవ రెన్ని విధముల సీతారాముల గాథను రచియించినను నది మధుర ముగనే యుండును. తన సహజ వికాస మును విదిలించుచునే యుండును. మిత్రులు, శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులచే రచియింపబడిన 'సీతారామమ్' అను పద్యకావ్యము భాషా సరళతను, భావ సౌష్ఠవమును వెలార్చుచున్నది. మధుర రసమును స్రవించుచు పాఠకుల కానందమును గూర్చు యీ గ్రంథ మమూల్యము. పద్యముల నడక సహజము.

అహల్యా శాపవిమోచనము, సీతా కళ్యాణము మున్నగు ఘట్టములను పాఠకులు చదివి తరించవలసినదే. ఇందు ముఖ్యముగా పాత్రపోషణము, కథా గమనము, పవిత్ర వాతావరణమును సృష్టించి, పాఠకుల నోలలాడించుచుండును. ఇట్టి చక్కని పద్యకావ్యమును ఆంధ్రలోకమున కందించిన శ్రీ గోవిందాచార్యులుగారి జీవితము ధన్యము.

## సమీక్షలు 9.

### ఆచార్య
### శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు

*తృణకంకణం, కష్టకమల, రమ్యాలోకం, లలిత. ఇత్యాది కావ్యకర్త.*

### Prof. R. Subbarao Garu
**Truna Kankanam, Kashta Kamala, Ramyalokam, Lalitha. etc.**

శ్రీమాన్ గోవిందాచార్యులవారి రచనలమీద అభిప్రాయాలు వ్రాయడం అవి వేక మో అహంకార మో అవుతుం దని నా భావము. తిరుపతి దివ్యక్షేత్ర మన్నట్లూ-ఒంగోలు ఆవులు పాలకాన లన్నట్లూ ఉంటుంది ఆ పని. అయినా నేడు ఇది నాగరకలాంఛన మయింది.

గోవిందాచార్యులవారు సుప్రసిద్ధ రచయితగా ప్రకాశించారు. దేశాటాధ కుడుగా కృతకృత్యుడయినాడు. వారి రచనలు భాషలో బాగా పరిచితము లైనవి. వాఙ్మయంగా నిలిచినవి. నిలుస్తవి. అయితే, ఆనాడు ఆర్థిక తంత్రాలను, రాజనీతి సూత్రాలను తెనుగులో తేటగా ప్రసారించారు. నేడు రామాయణమును రమ్యాతురపరాయణంగా రచించారు. ఆదాయ వ్యవహారాలకు సంబంధించిన ప్రక్రియా విజ్ఞానం వేఱు. ఆనందంకోసం జరిపే సారస్వత సవనం వేఱు. మొదటిదానిలో మేధా చయనం, రెండవదానిలో రసోపాసన

(మిగతా 28 వ పేజీలో చూడుడు.)

ఆంధ్రు లీ గ్రంథము నభిమానముతో పఠించి, ఆదరింతురు గాక !

హైదరాబాదు,
22-2-1960. ——కల్లూరి చంద్రమౌళి

## ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు,

( ఆంధ్ర సారస్వత శాఖాధ్యక్షులు )

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు.

'ఆంధ్ర సాహిత్య చరిత్రము', 'ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి' ఇత్యాది గ్రంథకర్తలు.

## Sri Khandavalli Lashkmiranjanam Garu, M. A.

( Head of the Telugu Department )

Osmania University, HYDERABAD.

Author of : Andhra Sahitya Charitra; Andhra History etc.


దేశభక్తాగ్రేసరులుగ కీర్తిగాంచి, నేడు భక్తాగ్రేసరులుగ శేషజీవితమును గడుపుచున్న శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు వ్రాసిన గోవింద రామాయణము 'బాలకాండ'ను చదివి పుణ్యవంతుడనైతిని. వీరు తిరిగి రామాయణము వ్రాయు శ్రమ కేల పాల్పడిరని ప్రశ్నించుట రామాయణముచే ప్రభావితులు కానివారు చేయవలసిన పని. వాల్మీకి మహర్షిచే సవిస్తారముగ గానము చేయబడిన రామకథా కల్లోలినిలోనికి మనము దిగవచ్చునా యని కాళిదాసాదులకే సందేహము జనించినది. ఆ మహాకవి ఎట్లో సమాధానము చెప్పుకున్నాడు "అథవా కృతవాగ్ద్వారే వంశేఽస్మిన్ పూర్వసూరిభిః । మణౌ వజ్రసముత్కీర్ణే సూత్రస్యేవాస్తి మే గతిః". నిర్వచనోత్తరరామాయణమును రచింప బూనిన తిక్కనామాత్యునకును ఈ ప్రశ్నయే కలిగినది. రామాయణ కల్పవృక్షమును వ్రాయదలచిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి ముందు కూడ ఈ శంకయే తలయెత్తినది. రామాయణమహత్వ మెట్టిదో కాని వీరిలో నొక్కరును సంశయాత్ములై తమ ప్రయత్నములనుండి విరమింపలేదు. గోవిందాచారిగారిని కూడ ఈ ప్రశ్న వెంటాడకపోలేదు. దీనికి వారు సవిస్తరముగ సమాధానమును నివేదించిరి. రామాయణపునారచనముచే తాము వాల్మీకిభాస్కరాదిమహాకవులను మించిపోగల మను అహంకృతిచే కాదనియు, రామకథాసుధారస పానముచే తాము తరింపదలచితి మనియు ఆచార్యుల వారు హృదయభారముతో వెలిబుచ్చియున్నారు.

---

(27 వ పేజీ తరువాయి)

కావాలె. ఈ రెండూ కూలంకషంగా ఉన్న కోవిదుడు గోవిందాచార్యుల వారు. అందువల్ల ఉభయతారకమయింది వారి జీవితప్రవాహం. ఆ దరిన సస్యశ్యామలమయితే ఈ దరిన పవిత్రతీర్థస్థాన మయిందిగదా గంగ.

—రాయప్రోలు సుబ్బారావు

లలితా కటేర్, నెహ్రూనగర్,

సికింద్రాబాదు, 16-2-1960.

"భవబంధమ్ములఁ ద్రెంపి, యైహిక మనోభావంబులం జంపి లో
కవిశిష్టం బగు నిత్యసత్యపదవిం గర్మాత్ములం జేయు రా
ఘవు చారిత్రమె; యద్ది భక్తిరసయుక్తంబైన నద్దాన మా
నవలోకంబున కందరాని ఘనపుణ్యం బుండునే కోరుకోఁ"

కావున రామకథను వినుటకు భక్తు లగు మానవులకు విసువును లేదు. భక్తులగు కవులకు చర్వితచర్వణ చింతయును లేదు. రామాయణకథ ఆయా కవుల రచనలయందు వారి వారి భావవర్ణరంజిత మై కొంగ్రొత్త రూపముల నందుచునే యున్నది. దేవతలు శ్రీ మహావిష్ణువు నిట్లు స్తుతించి రని రఘువంశ ములో కలదు "రసాంతరా ణ్యేకరసం యథా దివ్యం పయోఽశ్నుతే। దేశే దేశే గుణే ష్వేవ మవస్థాస్వ మవిక్రియః". శ్రీరామకథ రసాంతరముల పొంద వచ్చును. కాని అది అవిక్రియము.

అయినచో "గోవింద" రామాయణమునందు రామకథ పొందిన జిలుగు రంగు లేమి?యని పరిశీలింపదగును. దీనిని వ్రాయుటలో కవియొక్క ప్రధాన లక్ష్య మేమి ? కవియే సమాధానించుచున్నాడు.

కవిజనమ్ములఁ బేరెక్కు కాంతుగాదు
కాదు త్వత్కథా రచనకుఁ గారణమ్ము
నీకుఁగా భక్తి మై వ్రాసి నేఁ దరింతుఁ
జదివి లోకులు దరియింత్రు జానకీశ !

ఆత్మోద్ధరణమునకును లోకకల్యాణమునకును ఉద్దేశింపబడిన రచన యిది యనుట తథ్యము. శ్రీరామచంద్రుని జీవిత మింతవఱకును కర్మయోగవ్యాఖ్యానముగ గాన్పించుచున్న దనియు, రామకథను తాము భక్తియోగవ్యాఖ్యానముగ సంతరింతు మనియు, ఆచార్యులవారి దీక్ష. ముఖ్యముగ విశిష్టాద్వైతధర్మము లయిన శరణాగతి, ప్రపత్తి, మున్నగు భక్తిద్వారములను రామాయణమునందు తెఱచి చూపించవలెనని గోవిందాచార్యులవారి ఆశయము. ఈ భావములను స్ఫురింపజేయుటకై వీరు విశ్వామిత్రయాగసంరక్షణ ఘట్టమునకు 'శరణాగతా శ్వాసము' అను పే రిడిరి.

శ్రీరాముని వృత్తాంతము ఆదర్శవీరుని సద్వృత్తముగా వాల్మీకి సంభా వించెను. శ్రీరాముని దివ్యత్వమునుగూర్చి వాల్మీకిమునందుగల కొన్ని కల్ప నలు ప్రక్షిప్తము లని విజ్ఞులు చెప్పుదురు. ప్రాచేతసమహర్షి తరువాత శ్రీరా ముని దివ్యేతరునిగ సందర్శించుటకు ఎవరికిని శక్తి చాలలేదు. కాళిదాసు నుండియు శ్రీరాముడు అవతారస్వరూపమే. పోయిన కొలదియు రామాయ ణమునందలి ఆదర్శమానవచిత్రణము వెనుకబడి, దివ్యత్వకల్పనము, ఆధ్యాత్మ చింతాప్రచ్ఛాదనము పుష్టిని చేకూర్చుకున్నవి. గోవిందాచార్యులుగారు

రామాయణకథను ఆధ్యాత్మప్రతీకగ సందర్భించినారు. సీతారాముల వియోగము, ఆత్మ పరమాత్మనుండి విశ్లేషము పొందుట వంటిది. క్రౌంచపక్షులకు నిషాదుని మూలమున గలిగిన వియోగము కూడ దీనినే యుపలక్షించు నని ఆచార్యులవా రన్వయించిరి. తన యంశ మైన యాత్మ తననుండి వే రయి ప్రకృతి మోహమున బడుటకు పరమాత్మయు చింతించునట. ఇదియే సీతా విషయకమైన శ్రీరాముని శోకము.

స్త్రీ యనెడి యాత్మ ప్రకృతి సంచితము కతన
జననమరణవిచారమ్ము గనఁగ పరుఁడు
చానఁబరిత పుఁడై కృప నూను పగిది
గడకు పురుషుండు గుందు నీ కావ్యమందు.

ఇతివృత్తమునందు చెప్పదగిన మార్పులేవియు లేవు. వాల్మీకిభిన్నము లైన యొకటి రెండంశములను పురాణాంతరములనుండి గ్రహించి కాబోలు వీ రిందు చొప్పించిరి. రావణకుంభకర్ణులకు చేదోడువాదోడుగ లోకమున ఐరావణమైరావణకథలు వ్యాప్తము లై యున్నవి. ఐరావణమైరావణులు, విష్ణుద్వారపాలకు లైన జయవిజయులచే శపింపబడిన అశ్వినీదేవత లను కథ యిందు చేర్పబడినది.

గోవిందరామాయణము రెండు కవితారీతుల సంగమముగా రూపొందు టొక విశేషము. ఆశ్వాసారంభములందును ఆశ్వాసాంతములందును ఆత్మాశ్రయకవిత్వరీతి విపులముగ సంతరింపబడినది. రామకథాపరముగ కావ్యరీతిని, ఆత్మనివేదనమునకై శతక కవితారీతిని కవిగా రిందు జోడించిరి. భాస్కరాదుల కావ్యమార్గమును, భక్తశిఖామణి యైన కంచెర్ల గోపన్నగారి శతకమార్గమును తమ హృదయమునందు వీరు ప్రత్యక్షీకరించుకొనిరి. కాసుల పురుషోత్తమకవి 'ఆంధ్రనాయక శతకము'నందువలె మనోజ్ఞమైన వ్యాజస్తుతి పద్యములను గోవిందాచార్యులుగారు తమ హృదయవేదన ప్రకటించుటకై రచించుకొనిరి.

"కావుము 'రామ! రామ!' యని గాత్రము చీలఁగఁ గీ ర్తిచేసినన్
బ్రోవవ? యెట్టివారికిని పుట్టెను పుట్టిన పుండు మానునే,
నీవ ఘనుండవా యనుచు, నిన్నెదిరించిన వారిఁ బ్రోచెదో
దేవరకేది పథ్యమొ యదే యొనరించెద నేటినుండియున్.

అని కవి శ్రీరాముని భంగించి, వెంటనే అనుతప్తు డై యిట్లు వేడు కొనెను.

ఏవేవో యనినాఁడ వేసరిలి న న్నేమందువో దేవరా
నీవే దతుడ వయ్య! భక్తతతి నెంతేఁ బ్రీతిఁ బ్రోవంగ, రా

శ్రీ కాటూరి
వేంకటేశ్వరరావుగారు,
తొలకరి, సౌందరనందము, పౌలస్త్య
హృదయము, గుడిగంటలు
ఇత్యాది కావ్యకర్తలు.

Sri Katuri
Venkateswararaogaru.
Author of Tolakari, Soundara-
Nandam, Poulastyahrudayam etc.

శ్రీ దేవులపల్లి వేంకట
కృష్ణశాస్త్రిగారు, బి. ఎ..
ప్రొడ్యూసరు, ఎ.ఐ.ఆర్., హైదరాబాదు.
కృష్ణపక్షము. ప్రవాసము, వివిధగేయములు,
నాటికలు ఇత్యాది కావ్యకర్త.

Sri Devulapalli
Krishna Sastrygaru, B. A.
Producer, A. I. R., Hyderabad.
Author of
Krishna Paksham, Pravasam, songs etc.

శ్రీ గోవిందాచార్యులవారికి,

"ఎయ్యది సమానమగున్ రఘునాథు గాథకున్" అన్నారు మీరు. నిజమే. "నీకు గా భక్తిమై ప్రవాసి నే దరింతు జానకీశ" అన్నారు. అదీ నిజమే. కాని మీ రామాయణగ్రంథం చదివినమీదట ఒక్కటే అసత్యవచనం కనిపించింది మీ మాటలలో. ఏమిటంటారా, "కవిజనమ్ముల బేరెక్కు కాండగాదు, త్వత్కథా రచనకు గారణమ్మి" అన్నారు. "వాల్మీకి హృదయంబునందు జొచ్చి" రచించిన మీ రామాయణంపట్ల ఆమాట లగించదు. మీకు కాండ ఉన్నా లేకున్నా కావ్యగుణం ప్రశస్తి కెక్కక తీరదు. అడుగడుగునా మీ రసభావపరతంత్రత కనిపిస్తూనే ఉంది. సరళ సుందరమైన వాల్మీకి రచనమందలి సౌలభ్యాన్ని పుడికి పుచ్చుకొన్నది మీ రామాయణం. ఆంధ్రరామాయణ శ్రేణిలో శ్రీ గోవింద రామాయణం సర్వవిధాల మన్నన కెక్కుతుంది. "రాఘవ దయా సుధాబ్ధియం దొక్క కణం చిల్కితే చాలు" నన్నారు మీరు. అదేమి మాట! రాఘవుల పరిపూర్ణానుగ్రహం మీయందు ప్రసరించింది. మీరు ధన్యులు.

హైదరాబాదు. —కాటూరి వేంకటేశ్వరరావు

8—3—1960. —దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి

---

(30 వ పేజీ తరువాయి)

మా! వాత్సల్యమునన్ గృపాపరుఁడ వై ఆర్తున్ దయన్ జూడవే!
నీ వేతప్ప నితఃపరంబెఱుఁగ మన్నింపంగదే రాఘవా!

శ్రీ గోవిందాచార్యులవారిశైలి నిజముగనే ద్రాక్షాపాకమై సహృదయుల నాకర్షింపగలిగి యున్నది. భవజలధిని దాటుటకు రామనామమను మహానౌక నధిరోహించి, ప్రపన్నులైన యితరులను రండో! రండో! యని ఉద్బోధించుచున్న ఆత్మకూరి గోవిందాచార్యకవి నిక్కముగా ధన్యుడుగదా!

విద్యానగర్, హైదరాబాదు, 16—2—1960. —ఖండవల్లి లక్ష్మీరంజనం

'కవిసార్వభౌమ', 'మహోపాధ్యాయ', 'సాహిత్య సమ్రాట్',
'సాహిత్యాచార్య', 'కవీంద్ర'

శ్రీ

## శివ శంకరస్వామిగారు, బహుకావ్యకర్త

*Kavi Sarva Bhouma, Mahopadhyaya, Sahitya Samrat,*
*Sahityacharya, Kavindra*

## Sri Siva Sankara Swamigaru

**Author of many Poetical works**

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు పూర్వాచార్యసంప్రదాయసిద్ధమైన కుటుంబములోని వారు. వీరు చక్రవర్తి 'తిరుమఘునార్' తిరువారాధనమును నిత్యనియమముతో నెఱపువారు. శ్రీ సీతారామభక్తియుక్తమైన హృదయముతో శ్రీమద్రామాయణమును రచించిన వారు పూర్వమే 'గోవిందరామాయణ'మను పేర ఉత్తర కాండమును రచించి ప్రకటించి పలువుర మన్ననలకు పాత్రమైన వారు. ఇట్టివారు రామాయణరచనకు దొరకొనుటలో ఆశ్చర్యములేదు. రామనామస్మరణమున పుణ్యమూర్తి యగు వాల్మీకిని స్తుతించి 'దాసోఽహం' మన్నారు. భక్తాగ్రగణ్యులగు పోతరాజు, గోపరాజు, త్యాగరాజులు తనను దీవింతురుగాక అని అభిలషించినారు. గీర్వాణాంధ్ర భాషలలో జానకీజాని చరిత్రను రచించిన సకల కవులను భక్తిపూర్వకముగా ప్రస్తుతింతు నన్నారు.

మరల రామాయణమా ? అను ప్రశ్న బయలుదేరుట సహజము, కవి సమాధానము చెప్పుటయు సహజమే! ఆచార్యులవారు కూడ అట్టి ప్రశ్న నుద్భావించి సమాధానము చెప్పినారు. పూర్వ కవీంద్రుల వలె వ్రాయగలనని కాని కీర్తికొఱకు గాని శాక భక్తితో పవిత్రకథారచన చేసి భవబంధమును బాపుకొని మోక్ష ప్రాప్తికి అర్హత కలుగునట్లు రామాయణ రచనా రూపమైన కైంకర్యమును చేసినారు. ఇతఃపూర్వము లౌకిక విషయములను గూర్చిన మహాగ్రంథములను రచించి మనశ్శాంతి నొందక ఈ కృతికి ఉపక్రమించినారు. తమ వినయ సంపద వెలిబుచ్చుచు, "వివిధ శాస్త్రార్థ సంస్కార విదుడ కాను" అనియు, భక్తితోడనే వాల్మీకి హృదయమున ప్రవేశించుటకై ప్రయత్నింతు ననియు వక్కాణించినారు. ఇంతకును వీరు మోక్షాపేక్షులై ఈ కావ్యమునకు పూనుకొన్నట్లు స్పష్టము.

విద్యాధిదేవతను వినుతించుచు తమకు ద్రాక్షాపాకమును దయచేయమని కోరి సఫల ప్రయత్నులైనారు.

సర్వధర్మమ్ములను వీడి శరణమంటి
అన్యథా శరణం నాస్తి యంచు నిన్నె
శరణమంటి స్వయంకృషి సమసెనంటి
ఇదిగో చాసోఽహ మంటి న న్నేలు మంటి !

అని గ్రంథకర్త శరణాగతి చేయుటచే ఈ కావ్యము శరణాగతి ప్రధాన మైన దని ఎల్లరును ఊహింపవచ్చును.

సామాన్యముగా విభీషణ శరణాగతి ఉత్తమోత్తమ మని యందురు. కాని ఈ కావ్యమున ఆదినుండి తుదివఱకును ప్రధాన పాత్ర లన్నియు శరణాగతములే అని కవి నిరూపించినారు. దశరథుడు, కౌసల్య, లక్ష్మణుడు, విశ్వామిత్రుడు, జనకుడు, సీత, పరశురాముడు — వీరు వారన నేల — ఎల్లరును రాముని తలచుకొన్నంతనే శరణాగతులైనట్లు తెలుపుటలో ఆచార్యులవారు అత్యంత రామభక్తి భరితు లని స్పష్టమగుచున్నది. వాస్తవముగా రామతత్త్వమును గ్రహించుట కష్టమైన పని.

గ్రంథ రచనలో ఒక్కొక్క కవి ఒక్కొక్క దృష్టితో కృషి చేయుచుండును. పరినిష్ఠిత బుద్ధితో కూడిన దృక్కోణము నుండి కవి హృదయమును గ్రహించి కావ్యమును పఠించుట కర్తవ్యము. ఇందు రామాయణ శ్లోకరత్నములుగా ప్రసిద్ధములైన వానిలోని భావములు చక్కగా కానవచ్చుచున్నవి. రామాయణ వ్యాఖ్యలను పరిశీలించి అందలి విశేషములను గ్రహించి ఆయా స్థలములందు ప్రతిపాదించిరి.

ఈ బాలకాండము వివిధవృత్త విలసితమై, ధారాశుద్ధి కలిగి, ద్రాక్షాపాకమున అలరారుచున్నది, భక్తి యోగులు ఈ కావ్యమును పఠించి ఆనంద తన్మయు లగుదురు గాక !

ఇతిశమ్ !

సాహితీ సమితి,
రేపల్లె, 1-2-1960.

—శివ

శ్రీ చెలమచెర్ల రంగాచార్యులుగారు,
ప్రతాపరుద్ర యశోభూషణము ఇత్యాది గ్రంథకర్తలు
తెలుగు అధ్యాపకులు - ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు.

Sri Chelamacherla Rangacharyulu Garu
Telugu Lecturer Osmania University
Author of Prataparudra Yasobhushanamu etc.

శ్రీరామాయనమః

"—చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరం
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్—"

అట్టిది రామ కథా మాహాత్మ్యము! "—పరమపురుషుఁడు శ్రీరాముఁడై యవతరించెను. వేదము శ్రీమద్రామాయణముగా ఆవిర్భవించెను—" ఇట్టిది యార్యుల విశ్వాసము! రామలీల వెన్నెలలు సోకని భారతీయ వాఙ్మయము లేదు. ఆంధ్రములోను రామ గాథాంకిత శాఖ బహువిస్తృతమై యున్నది. నేటికిని క్రొత్తరెమ్మలు వేయుచు సాగుచునే యున్నది. వానిలో శ్రీ గోవింద రామాయణ మొకటి. పదునెనిమిదేండ్ల క్రిందట 20-6-1942 నాఁడు శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు తాము రచించిన ఉత్తర రామాయణమును తామే చదివి వినిపింప విను భాగ్యము కలిగినది. నేఁటి కిది మఱి యొక కర్ణపర్వము.

చర్వితచర్వణమా!

రామాయణ గాథ యెవ్వరు వ్రాయఁ బూనిను గలుగు ప్రశ్నమే ఆచార్యులవారికిని కలిగినది. అందఱివలెనే సమాధానము చెప్పికొనవలసియు వచ్చినది. ఉత్తర రామాయణములోనే

"ఒప్పగ వ్రాసినారు గవు లుత్తమ రామచరిత్ర మెందఱో
యిప్పుడు నీవు గూడ నదియే రచియింప విశేష మేమి?...."

అను ప్రశ్నమునకు సమాధానముగా

'రామప్ప చరిత్రమే తగు నిహమ్ము పరమ్ము లభింపఁ జేయఁగన్-' అన్నారు. ఈబాలకాండ కథ వ్రాయునప్పుడును ప్రశ్నమదియేగాని సమాధానము మాత్రము కొంత దీర్ఘమై నాలుగు పద్యములు పట్టినది. సారాంశ మదియే.

'ఎయ్యది సమానమగు నీ రఘునాథు గాథకున్-' 'కవియున్ ధన్యతగాంచి నిక్కముగ మోక్షప్రాప్తి కర్హుండగున్-' అను వాక్యాలలో ఇతివృత్త భోగ్యతయు, పరమప్రయోజనమును నిరూపితములైనవి. '-కవి జనంబులఁ బేరెక్కు కాంక్ష గాదు-' '-పరి దరిఁజేరియో కృతి నిచ్చు నర్థకాంక్ష గాదు-' మఱి దేనికీ రచన? 'నీ సమర్చ కుపాధిగా నే రచింతు-' ఈ వాక్యాలలోఁ గావ్యకళను రక్తిసరణినుండి భక్తిసరణికిఁ ద్రిప్పిన తిక్కన, పోతన మున్నైన మహాకవుల భావముల సంవాదము గోచరించుచున్నది.

## కావ్యారంభము

వింత ప్రకృతి వీరి దనిపించును. జాతీయ రణరంగములో వీరవిహారము సల్పిన కేవల లౌకికుఁడొక వైపు - తారకము జపించు భక్తుఁడొక వైపు; శ్రీ వైష్ణవుఁ డాతఁడు - శ్రీ బాలోపాసకుఁ డాతఁడు - సమన్వయ మేమి? సర్వకర్మఫలత్యాగి లౌకికుఁడైన నేమి? 'సమేయుక్తమోమతఃఁ-' అని కదా గీత! 'ఏకం సద్విప్రా బహుధా వదంతి'- పరతత్త్వమొక్కటియే. నామరూపాదులనంతములు, సాధకానుకూల్యసంపాదకములు-అని యెఱింగిన విజ్ఞాని. కాదు-

'యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోపి మామ్-'

అను గీతావాక్యము ననుసరించి మోక్షప్రాప్తికి పరమపురుషోపాసనమే కావింపవలెనందురా అట్లయినను ఈ బాలాస్తోత్రము సమర్థనీయమే. తత్తద్దేవతానుగ్రహమున బుద్ధి నైర్మల్యాదులు, వాగ్వైభవము కలుగుటయు, అవి పరమపురుషోపాసనమునకు సాధనములగుటయు స్పష్టము. ఇంతకును ఆచార్యులగారు తాము కావ్యారంభమున ఇష్టదేవతను ప్రార్థించినదియు నిదియే కదా!

'-బాల నామానసమందు నిల్చి యభిమానముతో సుకవిత్వ మిచ్చుతన్-'
'...మదంబ ప్రోచుత రసప్లుత సత్కవితా ప్రదాత్రియై'

దీనిని గుర్తించిన నీఁక నీ కావ్యారంభ జిజ్ఞాసాసంరంభములతోఁ బని యుండదు.

## సాధన సంపత్తి

అటునుండి రమ్మన్నట్లు ప్రతిభావ్యుత్పత్త్యభ్యాసములలో వీరు బాల్యము నుండియు అవధానములుచేసి యున్న వారగుటచే గవితాభ్యాసము చాలినంత

యున్నదనవలెను. దానికి వీరి కావ్యములోఁ గనఁబడు ధారాశుద్ధియే తార్కాణము.

## ప్రతిభాస్ఫూర్తి

*1. వర్ణనములు* : గోవిందాచార్య కవి వర్ణనములు హృద్యములు. సీతారాముల కల్యాణ మొక మహోధ్వరము. మిథిలానగరమెల్ల పెద్ద పెండ్లి యిల్లు. అచ్చటి కైసేఁతలసేర్పులు—కైతలో వెలసినవి. ముక్తపదగ్రస్తము లయు, ఉత్ప్రేక్షలయు శోభలతో, సుందరభావపరిమళములతో ఆ నగరలక్ష్మి వలెనే యాచార్యుల కవితావధూటియు నింపెసలారినది. ఆ కల్యాణాధ్వరమును సేవించుట శ్రేయఃప్రాప్తిహేతునని మునులు, జానపదులు, పౌరులే కాదు సురలు సైతము మిథిలకు వచ్చిచేరినారు. పిలువని పేరంటముగనే వచ్చినారన్న యీ వర్ణనము హృదయాభిరామమై 'అనాహూతోధ్వరం గచ్ఛేత్-' అను ధర్మాను గృహీతమై యొప్పుచున్నది

*2. పెండ్లికూతురు సీతమ్మ* : ఇది ముచ్చటైన వర్ణనము. అసాధారణ చమత్కార విలసితము. కవి ప్రౌఢతనము పదపదమునను తొంగిచూచును.

'ధాత్రిజావక్త్రమల్ల విధాతృపదము
శిష్టవతుఃస్థలము సదా శివపదమ్ము
విమలమధ్యము శ్రీలసద్విష్ణుపదము
నాతిధమ్మిల్ల మది సుమనఃపదమ్ము'
'అధర మరుణ ధరమ్మునై యలరు వధువు
వాణి మధురాపురమ్ము, జవ్వని నితంబ
సీమ కాంచీప్రదీప్తమ్ము సిరులపేటి
అంగన శరీరమెల్ల శ్రీరంగభూమి.'

అనువిధముగా సాగిన సీతావర్ణనము రమ్యతమము. శిల్ప నైపుణ్యమునకు మేలి చిన్నె. సీత జగన్మాత. ఆదిలక్ష్మి. 'ఓం బ్రహ్మవిష్ణు శివాత్మికాయైనమః' అను లక్ష్మ్యష్టోత్తర శతనామస్తోత్రములోని వాక్యమున కిందలి మొదటి పద్యము మంజుల వివరణము. రెండవదానిలో తత్తద్ధర్మ విశేషములతోబాటు అరుణాచలము, మధుర, కాంచి, శ్రీరంగము' అను క్షేత్రరాజముల పదసామ్యముతో అమ్మవారి సకలావయవగత పావనత్వము గమ్యమై ప్రకరణ మును మాధురీమహితము గావించినది. సహృదయుల నానందతుందిలులం జేయఁజాలుచున్నది. ఇట్టి చమత్కృతులఁ బరిశీలింపఁగా ఆచార్యులవారు

కేవలము 'అడియేన్ దాసు' కవి కారనియు, వలయుచో ప్రౌఢిమ వెలయింప వలంతులనియు గట్టిపడుచున్నది.

*3. భావావేశము :* కొన్ని ఘట్టములలో వారు పతితల నూఁగించునట్లుం దురు. అట్టి పట్టుల పిరికవిత పొంగి పొరలినట్లుండును. కల్యాణ ఘట్టమది! ఆ దంపతులకుఁ బెండ్లి! జగజ్జనని సీతమ్మను జగత్పితకు రామదేవునకు ధారా పూర్వకముగా దానము చేయుచున్నాఁడు. ధన్యుఁడు జనకమహారాజు! ఆనందాశ్రువులు జాలువాఁ, పలుకులు తొలుక అన్నాఁడు. 'ఇయం సీతా మమసుతా సహధర్మచరీ తవ। ప్రతీచ్ఛ చైనాం భద్రంతే పాణిగృహ్ణీష్వం పాణినా ॥' - 'పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా -' దీనిపై వాల్మీకి హృదయ గవేషణమును పూర్వసూరులు పుష్కలముగాఁ గావించి యున్నారు. వానిసారమును జీర్ణించికొనియున్న వా రగుటచేతను, తత్సుందర సన్నివేశమును భావించి భావించి యనుభవించుటచేతను గాబోలు శ్రీ ఆచార్యులవా రావేశపరులై కవిత చెప్పినారు. 'ఇది మమ సీత నాదుసుత' అని మొదలిడి 'పృథివిని బుట్టియుంటఁ బృథివీపతుల సద్గుణజాలమెల్ల ఈ సుదతికి సంక్రమించె' ననుచు హుటాహుటి పద్యమువై పద్యమును దొర్లించినారు. 'పృథివిని బుట్టియుంట...' అను పద్యము మొదలు 'పదిలముచేసి పెంచిన విభాసుర దివ్య సువర్ణరేఖ' అను పద్యమువఱకును అన్నింట 'గ్రహియింపుము పాణిఁ బాణిచే' అను మకుటమును గూర్చినారు. పలుసొబగులను జేర్చినారు. ఆలోచనామృతముగాఁ దీర్చినారు. ఇట విరిసినవన్నియు చంపకములే! మకుటముగల యవియు సప్త సంఖ్యాకములగుట కాకతాళీయమో! సప్తపద తంత్రమున కానుగుణ్య సంపాదనమో! 'గ్రహియింపుము పాణిఁబాణిచే' అనునీయసకృ దావృత్తి అనునయించుచు, అర్థించుచు, ఆసగొలుపుచు, పలుతీరుల న్యాయముఁ జూపుచు జనకమహారాజు తనదుహితను స్వామికర్పించి ధన్యుడు కాగోరు ఉదాత్తభావము ధ్వనితమై ప్రకరణమును ఘమఘమ లాడించినది.

*4. కల్పనా చమత్కృతి :* వాల్మీకిమహర్షిచేయని కొన్ని కల్పన లిందుఁ బొడగట్టుచున్నవి. శ్రీ లీలాకృపాశ్వాసములో నట్టిదొకటి. ముద్దులు మూట గట్టు పిట్టలలో మగపిట్టను గొట్టినబోయను దిట్టుటకుగా గుండెలు నెట్టుకొని వచ్చినది పుట్ట పుట్టువు నోట 'మానిషాదాది....' వాక్యము. దీనిపై వాల్మీకి శిష్యులుచేసిన చర్చ గోవిందోపజ్ఞమే. పదునైదు పద్యములలో నడచిన యీ

మానిషాదచర్చలో ఉపనిషత్సారభములు మలయుచున్నట్లున్నవి. గీతికలతో వెలయుట, తత్త్వ ప్రతిపాదకమగుట ఇదియు నొకగీతనాఁ దగుచున్నది.

నిండుచూలాలైన కౌసల్యకు స్వప్నమున గరుడవాహనారూఢుఁడైన శ్రీమన్నారాయణుఁడు దర్శనమొసగుట; శివుఁడు పార్వతికి శ్రీరామగాథ చెప్పుట; జయవిజయులను రాతునులు కండని అశ్వినీదేవతలుశపించుట వారిచేఁ బ్రతిశప్తులై యశ్వినీదేవతలు పాతాళమున ఐరావణ మైరావణులుగాఁ బుట్టుట; సరయూతీరమున నిద్రితులైయున్న రామలక్ష్మణుల మంగళమూర్తులను చూడ్కులునిండఁ దీఱని తృప్తితోఁ గాంచుచున్న విశ్వామిత్రునకు వింతగా వారిస్థానమున మొదట ఒక జ్యోతిగాను, పిమ్మట అదియే శ్రీమన్నారాయణ మూర్తిగాను ప్రత్యక్షమగుట - ఇట్టి కల్పనలో గొన్నింటికి వాసిష్ఠ రామాయణము, అధ్యాత్మరామాయణము మున్నైనవి మూలములు. కేవల స్వీయములును గలవు. వీననన్నింటిని మూలగాథకు వన్నెవెట్టునట్లుగా గ్రథించినారు.

## శరణాగతి

రామాయణమును దీర్ఘశరణాగతి యందురు. ఆచార్యులుగారు తమ కావ్యమును శరణాగతి ప్రథానముగాఁ దీర్చిదిద్దుట వారి సంప్రదాయజ్ఞతకు గుర్తు. తొలుత దేవతలు, పిమ్మట వరుసగా కౌసల్యా దశరథులు, విశ్వామిత్ర మహర్షి, అహల్య, జనకుఁడు మున్నైనవారు గావించిన శరణాగతి వర్ణిత మైనది. కావ్యశ్రీకి తిలకముగా పరశురాము శరణాగతి యలంకరింపఁబడినది. శ్రీరామునియందు పరతత్త్వమును గుర్తించిన పరశురాముఁడనును—

'బాహాబాహి రణమ్మికేల ? నిను గెల్వం జాలితి న్నేఁడె నా
కాహా యోటమి లేదులే దిటుల నిన్నాద్యు న్గనఁ వేచితిఁ
దేహిన్ సర్వసమర్పణంబిదె, కృప న్నీవే గ్రహింపంగదే
యోహోరామ రఘూద్వహా ! శరణ మోహో సర్వలోకేశ్వరా !'

అధునాతన రచనలలో శరణాగతినిష్ఠ నింత సమగ్రముగా, సొగసుగా నిబద్ధించిన కావ్యము లెన్నియోలేవు.

## వృత్తాది సంపత్తి

వానిని, తోటకము, రథోద్ధతము, నర్కుటము, వృషభగతిరగడ, దండకాదులగు వివిధవృత్తములతోను, కరుణ వీరాదిరసములతోను, ఉపమోత్ప్రేక్షా

శ్రీ బి. యస్. మూర్తిగారు, బి. ఎ., బి. ఎల్.,
కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంటు, సహకారోద్యమముల డిప్యూటీ మంత్రి,
న్యూ ఢిల్లీ.

Sri B. S. Moorty Garu, B. A., B. L.
Deputy Minister for Community Development and
Co-operation, Government of India, NEW DELHI.

శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులుగారిని యెఱుగనివా రాంధ్రదేశంలో అరుదు. పూజ్య బాపూజీ శంఖా నినాదాన్ని ఆలకించడంతోనే స్వాతంత్ర్య సమరంలో దూకిన యోధానుయోధుల్లో ఆయన ఒకరు. ప్రగాఢమైన దేశ భక్తితో, నిష్కామమైన సేవా దీక్షతో, ఆయన ఆంధ్ర రాజకీయరంగంలో పేరెన్నికగాంచిన పెద్ద.

(తరువాయి 40 వ పేజీ)

రూపకాద్యలంకారములతోను, వైదర్భీరీతిలోను విలసిల్లు నీకావ్యము మధుర మధురమై నవ్యవసంతోద్యానమువలెఁ గమ్మతావు లెగఁజిమ్ముచుఁ బాఠకులకు హృదయానంద సంధాయక మగుచున్నది.

తుది కొకమాట, కావ్యమంతయు ఒక యెత్తు - దీనిలోని ఆశ్వాసాంత పద్యము లొక యెత్తు. అవి వేఱువేఱు పరిణితమైన ప్రపత్తికావ్యాలు. కవిగారి కొన్ని స్వీయవిషయాలను కుండలీకరించినచో ఆపద్యములు ప్రతిభక్తుడును పారాయణము గావింపఁదగినంత మహత్తగలవిగా నున్నవి. ఇంత సమర్థముగా శ్రీరామగాథను గావ్యముగా నిబద్ధింపఁ గల్గినందులకు శ్రీమాన్ గోవిందాచార్యులవారు ప్రశంసార్హులు. ఈ మధురకావ్య ముఖమున వారిచ్చిన మహితోపదేశమిది.

వినుమీ విను శ్రీరఘువీర కథన్
కనుమీ కను జానకి కర్మగతిన్
మనుమీ మను మాత్మసమర్పణతోన్
జననాథుని రాముని సంస్మరణన్.

'మంగళం కోసలేంద్రాయ'

హైద్రాబాదు, 25–2–1960. ——చెలమచెర్ల రంగాచార్యులు

Sri Dr. Puttaparti Srinivasacharyulugaru,
*M. A., Ph. D.*
Ex. Principal, S. R. R. College, Vijayawada;
Ex. Director, Archaeological Department, Andhra Pradesh Government
The Head of the Department of History, Osmania University;

The Ramayana, which is the adikavya, has acquired great sanctity due to the inherent purity of its hero and heroine who in their deified character have ever represented the ideals of Indian conju-

శ్రీ డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు, ఎం.ఎ.,పిహెచ్.డి.
లోగడ ప్రిన్సిపల్, ఎస్. ఆర్. ఆర్. కాలేజి, విజయవాడ.
డైరెక్టరు, పురాతత్త్వశాఖ, ఆంధ్రప్రదేశ్.
ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రశాఖాధ్యక్షులు.

శ్రీమద్రామాయణము ఉత్తమ ప్రశస్తిగన్న ఆదికావ్యము. ఇందలి నాయికా నాయకుల, ఔత్కృష్ట్య మాబాలగోపాలము చే నాకర్షింపబడుటయు యిందలి, భారతీయ దాంపత్య ధర్మ విశిష్టతయు, యీ కావ్య మాది

(39 వ పేజీ తరువాయి)

ఆంధ్ర కాంగ్రెసు నిర్మాణ కార్యకర్తగా, కాంగ్రెసు సంఘ సైనికుడుగా, శాసనసభా సభ్యుడుగా, విశ్వకళా పరిషత్తు సభ్యుడుగా శ్రీ గోవింద చార్యులు గారు ఆంధ్రలోకానికి చేసిన సేవ అమోఘం. ఆయన త్యాగజీవి.

అయితే ఆయన కేవలం రాజకీయ జంఝూటంలోనే చిక్కుకొని తికమక కాలేదు. తీరిక చిక్కినపుడెల్ల ఆర్థిక సాంఘిక విషయాలపై గ్రంథాలు రచించి ఆంధ్రదేశానికి అందజేస్తూ వచ్చారు. వారు రచించిన 'భారత ఆర్థిక శాస్త్రం' ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి మన్ననకు పాత్రమైన విషయం అందఱెఱిగినదే!

ఇప్పుడు వారు రచించిన 'గోవింద రామాయణం' వారి సాహిత్య కృషికి మరొక నిదర్శనం. ఆచార్యులవారు ఆజన్మ రామ భక్తులు. వారు ఆ నాటి పోతనామాత్యుడు భావించినట్లే—

"పలికెడిది భాగవతమట
పలికించెడి వాడు రామ భద్రుండట నే
పలికిన భవహర మగునట
....."

అంటూ గోవింద రామాయణాన్ని ప్రారంభించి బాలకాండను పూర్తిజేసి ఆంధ్ర ప్రజానీకానికి అందజేసి ధన్యులగుచున్నారు. సరళశైలిలో, పండిత పామర జనరంజకముగా వున్న యీ గ్రంథం ఆంధ్ర భాషామతల్లికి మరొక్క భూషణం కాగలదని నా విశ్వాసం.

న్యూఢిల్లీ, 4—3—60. —బి. యస్. మూర్తి

gal love and faithfulness. Its popularity is testified to by not only the dramatists of the classic period, but also writers in the medieval Indian languages many of whom have borrowed their plots from Ramayana.

The Balakanda deals with the early history of Rama interspersed with a number of accounts relating to other important persons like, for example, the Rishyasringa legend, the stories woven around the sages Vasistha and Visvamitra and the story of the descent of the Ganga from Heaven.

Sri A. Govindacharyulu has taken up the Balakanda for his central theme and composed an excellent Kavya in chaste and classical style in three Aśvasas called 1. శ్రీలీలాకృపాశ్వాసము, 2. శ్రీ అవతారాశ్వాసము, and 3. శ్రీ శరణాగతాశ్వాసము. He is a careful student of Valmiki and the excellent commentary on it by the illustrious Govindaraja, but his aim is not to give a faithful rendering of Valmiki or any particular version in Telugu but to put in words the ardent feeling of a true devotee of Ramayana who regards it as something more than a mere high class Kavya. A large section of Hindus consider it as శరణాగతి వేద although this aspect has not been stressed very much in the extant

నుండి, యుగయుగములుగ నేటివరకు భారతీయ విజ్ఞాన మకుటమొగా విరాజిల్లుచుండుటకు ముఖ్యకారణములు - ఈ నాయికానాయకుల ఐహికాతీత పగు ప్రేమానుబంధము అనాదిగ నాటక కవులను, తదుపరి గ్రంథకర్తలను కడుంగడునాకర్షించి, వారి వారి మహాకవితకు సాంప్రదాయికమగు, నితివృత్తముగా ప్రకాశించుచున్నది.

ఈ బాలకాండములో ముఖ్య శృంగుని గాథ, వశిష్ఠ విశ్వామిత్రుల గాథ, గంగావతరణము మొదలగు, నుపాఖ్యానము లున్నవి. ఈ గోవింద రామాయణమున శ్రీ గోవిందాచార్యులుగారు ఉపాఖ్యానములను విసర్జించి, ముఖ్య గాథనే యితివృత్తముగ స్వీకరించిరి. ఈ కావ్యమున, లీలాకృపాశ్వాసము - అవతారాశ్వాసము - శరణాగతాశ్వాసము అను మూడు ఆశ్వాసము లున్నవి. ఈ మూడాశ్వాసములతో కూడిన - ఇది పరిశుద్ధ గ్రాంథికశైలిలో గల ఒక ఉత్తను కావ్యము. శ్రీ గోవిందాచార్యులుగారు, వాల్మీకి రామాయణమును - దానిపై గల గోవిందరాజీయ వ్యాఖ్యానమును- జాగరూకతతో చదివినవారు. కాని, వాల్మీకి రామాయణమునకు సరియగు తర్జుమాచేయుట వీరి సంకల్పము గాదు. వీరి దృష్టిలో రామాయణ మొక ఉత్తమోత్తమ కావ్యము మాత్రమే కాదు. అంత కంటెను మహోత్కృష్టమైన, దివ్య గ్రంథము. ఈ దృష్టితోనే, ఒక నిశ్చలమైన భక్తునివలె గోవిందాచార్యులు

Telugu versions of Ramayana. Sri Govindacharyulu has taken up this rather formidable task and achieved a great measure of success without sacrificing any of the truly poetic elements in his work.

Rama is a living presence to many in distress in India even to-day and to them who are not essentially sophisticated the Ramayana is a great guide through life's travail which shows up the path of rectitude in times of mental confusion and affords consolation to the righteous who are unreasonably faced with adversity. The outpourings of the heart of Sri Govindacharyulu are found in the ఆశ్వాసాంత పద్యములు but in fact the entire work is a testimony to his vision of Rama and his interpretation of Ramayana.

If philosophy is the essential tenet of all life and activity, the crux of Hindu philosophy is the attainment of peace and harmony by the individual by Bhara Nyasa and Niskama Karma. The path of Prapatti and Saranagati is undoubtedly the most satisfying and practicable path for one and all and it is this path which has been chosen by Sri A. Govindacharyulu in his life and in his Kavya which is a veritable mirror held up to his life.

It is but natural therefore that he deals with the Saranagati of

గారి కావ్యమును వ్రాసిరి. చాలమంది హిందువు లీ రామాయణమును, "శరణాగతి" వేదముగ పరిగణింతురు. అయినను, యీ దృక్పథమును తెలుగు నందలి యితర రామాయణ కావ్య కర్త లంతగ పరిగణింపరైరి. శ్రీ గోవిందాచార్యులుగారు మాత్ర మీ దృక్పథమునే,యది కష్టతమమైనకృషి యయ్యు, స్వీకరించిరి. కావ్యలక్షణము లను, కవితావిలాసములను, గర్వం తయు పరిత్యజించక యే, శ్రీ గోవిందాచార్యులుగారు వారి కావ్య మునం దీకృషిలో విశేషముగ కృత కృత్యులైరి

నేటికిని హిందూదేశమున సంతాప హృదయులకు శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమగు సజీవమూర్తియే. రామాయణ భక్తులకు తమ తమ జీవితము లందు సీతారాముడే నిత్య ఉత్తమ మార్గదర్శి. సంక్షుభిత మానసిక వృత్తితో సంతాపసమయమునఉత్తములకు సీతారాముడే; శాంతిప్రదాత. శ్రీ గోవిందాచార్యులుగారి ఆశ్వాసాంత పద్యములలో, వారిహృదయ వేదనా ప్రవంతి ఉబికి, వెల్లువగా ప్రవహించినది. అంతియే కాదు. ఈ కావ్యమంతయు రామాయణ వ్యాఖ్యానమునందు వీరి సమర్థతకును - శ్రీరామచంద్రుని వీరు దర్శించు రీతికిని యొక యోగ్యతా పత్రము. వేదాంతమే జీవిత సారాంశమయితే, వ్యక్తికి జీవితమార్గమున శాంతి మాధుర్యములు లభ్యము లగుటయే హిందూ వేదాంత మూలము. భర

Ahalya and Parasurama but goes further and interprets the part played by Visvamitra as an instance of his Saranagati. Even the conferring of the special powers and mantras of *bala* and *atibala* as also the gift of many rare and invaluable *astras* and *sastras* is seen to be the surrender of all wordly and other possessions by a prapanna and saranagata.

Numerous instances abound of Sri Govindacharyulu's knowledge of Sampradaya, Tattva-jijnasa and Tatparata. But it is needless to amplify when the author has already stated his views as follows:

"పరతత్త్వార్థమునే తలంచుచు
గృపాపారీణ నిన్ జూడగా
శరణంబందును నీకె నేనిక
సదా సద్భక్తి గేల్మోడ్చి;"

It is a matter for great satisfaction that even in these days of bhava-kavitva and materialistic attitude towards life Sri Govindacharyulu has been able to produce and place before the public such an invaluable piece of literature as this kavya.

10-3-60. — *P. Srinivasachar*

★

న్యాస నిష్కామకర్మములే యిందుల కాధారములు. ప్రపత్తి, శరణాగతి మార్గమే వ్యక్తులకును - అందఱకును - నిశ్చయమగు, సంతృప్తికరమగు, ఆచరణయోగ్యమగు సాధన సంపత్తి. ఈ సాధన సంపత్తి మార్గమునే శ్రీ గోవిందాచార్యులుగారు తమ జీవిత పథమున ప్రత్యేకముగ స్వీకరించిరి. అంతియే కాదు. వారి యీ గోవింద రామాయణ కావ్యము గూడ వారి యీ జీవితానుభవమగు త్రోవకే, ఒక ప్రస్ఫుటమగు అద్దమగసున్నది. అందువల్లనే శ్రీ ఆచార్యులుగారు అహల్యా పరశురామ శరణాగతు లను గురించి ప్రాయుటయేకాక విశ్వామిత్రుని గాథ కూడ, విశ్వామిత్ర శరణాగతిగా వ్యాఖ్యానించిరి. బల, అతిబల మంత్రములను మిగిలిన ప్రత్యేక మంత్రశక్తులను, అస్త్రశస్త్రశక్తులను శ్రీరామునకు విశ్వామిత్రుడిచ్చుటయు గూడ, విశ్వామిత్రుని శరణాగతి తత్వ భాగమనిరి. ప్రపన్నుడు, శరణాగతుడు తన ఐహిక భోగభాగ్యము లన్నియు సర్వేశ్వరునకు సర్వ సమర్పణ మొనరించు కార్యకలాప భాగముగ విశ్వామిత్రుని కార్యక్రమమును ఆచార్యులు గారు నిర్వహించిరి. ఈయనకుగల సాంప్రదాయిక పరిజ్ఞానము, తత్వజిజ్ఞాస, తత్పరతలే యిందలి బహువిషయములు - ఈకావ్యకర్త ఎచ్చుచెచ్చట యీ విషయములను పొందుపరచెనో విస్తరించి పలుకనవసరములేదు.

(53 వ పేజీ చూడుడు.)

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అధ్యక్షులు

రివిన్యూ - సివిల్ వ్యయములమంత్రి

భారతప్రభుత్వము

## Dr. B. GopalaReddy Garu

President, Sahitya Academy (A. P.)

Minister for Revenue and Civil expenditure, Govt. of India.

ఆత్మకూరు గోవిందాచార్యులవారు ఆంధ్ర దేశమునకు చిరపరిచితులు. కాంగ్రెసునందు వారు చేసిన సేవలు త్యాగములు సత్యాగ్రహాదినములలో అందరికిని విదితమైయున్నవి. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో, ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్‌లో కూడ వారు సభ్యులుగా నుండిరి. అంతేకాక గ్రంథ కర్తలుగాకవులుగాకూడఆంధ్రభాషకు సేవ నొనర్చిరి. ఒనర్చుచున్నారు.

ఆంధ్రభాషలో నానేకమంది రామ కథను కీర్తించియున్నారు. కొన్ని కేవలము అనువాదములు. వెక్కు స్వతంత్రరచనలుగనే గణింపవచ్చును. తనివితీరని రామకథారసము శ్రీ గోవిందాచార్యులవారును 'శ్రీగోవింద రామాయణము' 'సీతారామమ్' అను శీర్షికతో రచించి ప్రచురించియుండుట ఎంతయు ముదావహము. సరళమైన భాష, చక్కని సొంపైన శైలిలో ఆంధ్రు లకు అందజేయుచున్నారు. పండితు లకును పామరులకును ఆనందమును శాంతిని కొల్పు నీ గ్రంథరాజము ఆంధ్రుల ఆదరాభిమానములకు పాత్ర మగుగాత.

## శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు, బి.ఏ., బి.యల్.

(ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు)

## Sri S. B. P. Pattabhi Rama Rao Garu, B.A., B.L

Minister for Education (A. P.)

సుప్రసిద్ధ దేశభక్తుడు శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులుగారి గోవింద రామాయణం "గోదావరీపావనోదార వాఙ్మూరమువలె" తియ్యగా కమ్మగా తెనుగుప్రజల హృదయసీమలలో ప్రవహిస్తున్నట్లు ఉంటుంది. కఠినపద భూయిష్ఠమైన సమాసాడంబరము లేకుండా ద్రాక్షాపాకములోని వారి శైలి సామాన్య పాఠకుల హృదయా లను సైతం చూరగొంటుంది. కవితా శైలి కవియొక్క వ్యక్తిత్వాన్ని స్ఫురింపచేయగలుగుటంచా? దానిక ఆశక్తిఉన్నదనిఅంగీకరిస్తే శ్రీ గోవిందా చార్యులుగారు చాలా నిరాడంబరుడనీ, మధుర వాక్కులుడనీ ఆయన పద్యం చదివిన వెంటనే చెప్పవచ్చు. శ్రీ గోవింద రామాయణం ప్రథమభాగం మాత్రమే ప్రకటించబడింది. మృదు మధురమైన ద్వితీయభాగం కొరకు అశేష ఆంధ్ర ప్రజానీకం ఎదురు చూస్తున్నారు.

—ఎస్. బి. వి. పట్టాభిరామారావు

18-3-1960, హైదరాబాదు.

★

---

మిత్రులు గోవిందాచార్యులవారికి నాహృదయపూర్వకఅభినందనములు.

—బెజవాడ గోపాలరెడ్డి

# ఉపోద్ఘాతము


డాక్టరు బూరుగుల రామకృష్ణారావుగారు

పండితరాజ పంచామృతము - విష్ణుశతకము - సారస్వత వ్యాసావళి ఇత్యాది గ్రంథకర్తలు

కేరళరాష్ట్ర గవర్నరుగారు


# INTRODUCTION

*By*


## Dr. B. Ramakrishna Rao garu

Governor - Kerala


శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు, దేశ స్వాతంత్ర్య సమరాంగణ ధీరులుగను, అతిశయ శ్రద్ధాన్వితులగు గాంధేయులుగను, అర్థ శాస్త్ర పండిత ప్రకాండులుగను, భారతీయార్థశాస్త్ర గ్రంథ నిర్మాతలుగను, అఖిలాంధ్రావనికి సుపరిచితులైన దేశభక్తులు. ఐనను వారు రామభక్తాగ్రేసరులగు మధురకవులని నేనింతకుమున్నెఱుంగను. ఇటీవలనే వారి రచనలనుఁ జూచుభాగ్యము లభించినది. అంతియేగాక దమ యవ్యాజప్రేమను ప్రకటించుచు వారు తమ 'సీతారామ' మను నీ నూతన రామాయణ కావ్యమునకుపోద్ఘాతము వ్రాయమని నన్ను కోరిరి. ఈ గౌరవమున కర్హుడను కాకపోయినను, వారు భక్తులును కవులు నని తెలిసికొనిన నాలో వారియెడ నినుమడించిన శ్రద్ధా భక్తులే నేనందుల కియ్యకొనుటకు ముఖ్యకారణములు.

శ్రీమద్రామాయణము 'రామరామ' యను మధురాక్షరములనుఁ బలుకు 'కవితాశాఖ' నెక్కిన 'వాల్మీకి కోకిల' యొక్క సుధాలాపము. క్రౌంచమిథున దుఃఖారంభమునుండి రామకథాంతమువరకు కరుణరస ప్రాభవముచే నిండియున్న మహాకావ్యము. ప్రతిసహస్రశ్లోక గాయత్రీ మంత్ర వర్ణ పరిపూతమై సనాతనాచారులకు చతుర్విధ పురుషార్థ సాధనమగు పారాయణగ్రంథము. భక్తసంతతికి కల్పవృక్షము. ముముక్షువులకు భవ తారకము. మేధావులగు చరిత్రకారులకు ప్రాచీన భారతీయ సంస్కృతీ వైభవ ద్యోతకమగు మూలగ్రంథము. తత్వజ్ఞులకు జీవాత్మ పరమాత్మల వియోగ సంయోగ సత్కథనము, ఉన్నతోన్నతములగు నైతికాదర్శములను ప్రతిబింబించి, జీవితాదర్శములను రూపొందించి, యనాదినుండి భారతీయులకు సన్మార్గదర్శకమై విలసిల్లిన యద్భుత దర్శనము. 'రామోద్వ్యాభి

భాషతే' యను సత్యదీక్షకుఁ దావలమై, 'సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చయాచతే' యను సూక్తి ననుసరించి శరణాగత రక్షణ బిరుదాంకితుఁడైన రామచంద్రుని సంతానందదాయకమైన కథ ఏ రచయిత నాకర్షింపదు? భాస, కాళిదాస, భవభూతి, క్షేమేంద్రాది ప్రాచీన మహాకవులుఁ దా మప్రతిమ ప్రతిభాశాలురయ్యు, రామకథావస్తువునే తమ మహాకావ్యముల కితివృత్తములుగా గైకొనిరి. తరువాతి సంస్కృతకవులను వివిధ ప్రాదేశిక భాషాకవులను, సాహిత్యకారులను, నవరసమాధురీధురి యగు రామకథనే యూహ్యయించిరి. ప్రతిభాశాలురగు కవులకు పవిత్రమగు రామకథాకథనము భవతారకమగు నావయేఁగాక రసాత్మక కావ్య మహోదధియుఁగూడనై యుభకరించెను. భక్తిభావ ప్రేరితులగు నేటి కవులకునుఁ దమ ప్రతిభావ్యుత్పత్తులఁ బ్రకటించుటకును తరించుటకును సాధనమగుచు విరాజిల్లుచున్నది.

రామాయణమునకు తెలుగు సాహిత్యమునం దత్యంత ప్రాముఖ్యత కలదు. కావ్య, పురాణ, ప్రబంధ, ద్విపద, శతక, వచన, యక్షగాన, దండక, పద, గేయ సంకీర్తనాది సాహిత్య విభాగముల నన్నింటి యందును, మహాకావ్యములు మొదలుకొని స్త్రీ జాల జానపదగేయములు, పాటలవరకు రామకథ రచింపబడినది. ఇవన్నియు కలసి నాలుగుపందల రచనలవరకు వెలువడినట్లుఁ దోచుచున్నది. తెలుగులో రామాయణసాహిత్యము క్రీ. శ. 13 వ శతాబ్దమునుండి వర్ధిల్లుచు నీ ఏడువందల సంవత్సరములలో వెలువడిన వాఙ్మయను ముఖ్యముగా చూశరథీ రామతారకము మున్నగు శతకములును, త్యాగరాజ రామదాసాది మహాభక్తుల కీర్తనలును, రామభక్తిని దక్షిణదేశమం దంతటను ప్రసరింపజేయుటకు గొప్ప సాధనములుగా నుపకరించినవనుట నిర్వివాదాంశము.

చంపుకావ్యములలో మంత్రిభాస్కరుని 'భాస్కరరామాయణము' క్రీ. శ. 13 వ శతాబ్దారంభములో రచింపబడినది. అదే యుపలబ్ధ గ్రంథములలో మొదటిదిగా పరిగణింపబడుచున్నది గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణము (ద్విపద) క్రీ. శ. 1270-1280 మధ్యకాలమునకుఁ జెందినది. ఇది ముఖ్యమైన రెండవకావ్యము. తాళ్ళపాక అన్నమాచార్యులు (క్రీ. 1408-1503) తమ తాతగారగు ప్రథమ సంకీర్తనాచార్యులగు నన్న మయ్యగారి రెండు ద్విపదరామాయణమును రచించిరని వ్రాసిరి, కాని యది సంపూర్ణముగా దొరకలేదు. ఎఱ్ఱాప్రగడ రామాయణము (క్రీ. శ. 1310)

లక్షణగ్రంథములలో నుదహరింపబడినదేకాని లభింపలేదు. చిత్రకవి, అనంత కవి రచించిన పూర్ణరామాయణమును లభింపలేదు. అయ్యలరాజు రామభద్ర కవి రచితమగు 'రామాభ్యుదయము' సుప్రసిద్ధమగు నుత్తమ కావ్యము. ద్విపదకావ్యములలో కట్టా వరదరాజు (క్రీ. శ. 1650) రచితమగు శ్రీరామాయణము (మద్రాసుప్రభుత్వముచే ప్రకటితము) అధ్యాత్మరామాయణము, గోపీనాథ రామాయణము, మొల్లరామాయణము మున్నగు ననేక సుప్రసిద్ధ గ్రంథములు రామాయణ వాఙ్మయ సమృద్ధిని చాటుచున్నవి. ఆధునికకాల మున కీ.శే. ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుగారును, కీ. శే. ఒనమంచి శేషాద్రిశర్మగారును. సుప్రసిద్ధాంధ్రోపాధ్యాయకవులు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారును, వేంకట పార్వతీశ్వరకవులును వ్రాసిన రామాయణములు గలవు. శ్రీ కె. అశ్వద్ధనారాయణరావుగారును శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు మున్నగు మరికొందరు, దమ తమ యుదాత్తమైన ఫక్కిలో రామాయణమును రచించిరి. వీరిలో పలువురు యథామాతృకగా రచింపఁ బ్రయత్నించిరి. ఇతరులు స్వేచ్ఛాగతిని రచనను సాగించిరి. సాహిత్య దృష్టిచేఁ నన్నియు నొకే స్థాయికిఁ జెందినవి కాకపోయినను, వీని కన్నింటికిని ప్రేరక మగునది రామకథాకథనము తరణోపాయమను విశ్వాసమే గాని వేరొండు కాదు. కొందఱు కవులు నవవిధ భక్తిభావోద్రిక్తులై చిత్తము పులకరింప, చిగిరించి పుష్పించిన కావ్యసుమములచేఁ సీతారాముల బూజించిరి. ఈ కావ్యమును నట్టిదే. సహృదయ హృదయస్పందియగు నీ కావ్యము సర్వసమాదరణీయమే యగును.

కావ్యకర్తలు 'మరల రామాయణమా' యను శీర్షిక క్రింద పది పద్యములలోఁ దమ రామాయణ కావ్యరచనకు కారణములనుఁ జూపించిరి.

ఉ. వ్రాసిరి మున్ను రాముకథ భాస్కర ముఖ్య మహోకవీశ్వరుల్
చేసిరి రామ గానమును జెల్వుగ వాల్మికి వ్రాసినట్లు నీ
వాసరి వత్తువా ? యటుల వ్రాయగ రాఘవు దివ్యగాథలన్
వేసరిసోదె లోకము కవీ! "యికఁ జాలను" వారలుండరే ?

యను నాశంకకు "భక్తిమై చిందులు ద్రొక్కగాఁగలుగు చిత్తము రామపదాబ్జ భృంగమై, యిందున విందుసేయును జుమీ! నవభక్తిరసామృతమ్ము, నానంద మయమ్ముగాఁ గన వినఁ వినువుండ దలొక్య సద్రతిఁ" అని సమాధాన మొసంగిరి. 'శ్రీరామ నీనామ మెంత రుచిరా' యని రామదాసు పాడలేదా?

'భవబంధములఁ ద్రెంపి, ఐహిక మనోభావములఁ ఁంపి, లోక విశిష్టమగు నిత్య సత్య పదవిని గరిష్ఠాత్ములనుఁ జేయు రాఘవు చారిత్ర' కథనమునందు పునరుక్తి దోషముగాని, వినువుగాని జనింపదుగదా! ఇష్టదేవతాప్రార్థన మొనరించుచెడ,

తే. జానకిని రాఘవుఁడు వీడు చరిత నాఁడు
భక్తతతి కంటఁడిపెట్ట ప్రాసినాఁడ
జానకిని రాఘవుఁడు గూడు చరిత నేఁడు
భక్తతతి సంతసింపంగ ప్రాయువాఁడ.

నని మఱియొక కారణమును గూడ జూపించినారు. మొదట కరుణరస ప్రధానమగు నుత్తర రామచరిత్రను కవనించి పిదప మంగళాత్మకమగు సీతారామ వివాహఘట్టముగల బాలకాండవైపు దృష్టి మరల్చిరి.

ఆచార్యులవారు తమ స్వీయచరిత్రమునుఁ గొంతవఱకు 'శ్రీలీలా కృపా శ్వాసము'న నాశ్వాసాంత పద్యములందు వివరించియున్నారు. వారు గాంధీ మహోద్యమమున దాదాపు నలువది సంవత్సరముల క్రితమే కాలిడి "యా గురువర్యుని పథానఁ సంధునిబోలి లోకగతి నారయ" కుండ జరించిరి. త్యాగమే మహాబంధముగాగ దుర్భర విపత్తులకు పాత్రులరి. "జీవితవిలాసములఁ ద్యజియించి, తాతతండ్రుల ధనధాన్య సంపదలఁ డుల్లగఁజేసి, స్వదేశ సేవబం దెల వసియించి, గాంధి గురుదేవుని యాజ్ఞఁ జరించి" యరువదేండ్ల ప్రాయమున రుగ్మతలచేతనుఁ గష్టపరంపరలవల్లను పీడితులై యలసిన దేశసేవకులు. జగమెఱిగిన బ్రాహ్మణులు. కావున వారికి నా పరిచయవాక్కులను ఁంపుపోగు లనవసరము. లోక సంగ్రహార్థమగు నిష్కామ కర్మయోగముతోపాటు, జ్ఞాన వైరాగ్య సమన్వితమగు భక్తియోగ సమ్మేళనము బంగారమునకు తావియబ్బి వన్నెఁబెట్టి నట్లున్న దాచార్యులవారి జీవితము. కాలానుగుణ్యముగ నుప్పొంగిన యా మనోభావముల వెల్లువయే కావ్యరూపమున వారి రసవల్లేఖనిద్వారా వెలువడినది. కనుకనే యఖిలాంధ్రుల కాస్వాదనీయము.

ఆచార్యులవారు 'వివిధ శాస్త్రార్థ సంస్కార విదుఁడగాను, భక్తిలేశాన మాత్రమే పరగువాఁడ' నని సహజ వినయానుసంధాన మొనరించి, వాల్మీకి హృదయంబునందుఁ జొరగ సాహసించి, 'నీ సమర్చకుపాధిగా నే రచింతు నాది కావ్యంబురీతి స్వేచ్ఛానుగతిని' యని వక్కాణించిరి. ఈ స్వేచ్ఛానుగతి కావ్యారంభమునుండియే దృగ్గోచరమగుచున్నది. సంప్రదాయము ననుసరించి ఇష్టదేవతాప్రార్థనముతో నారంభించినను, మిగత శీర్షికలన్నియు స్వేచ్ఛాను

గతియొక్క యుదాహరణములే. అట్లే బాలకాండ కథయంతయు మూడాశ్వాసములయందు విభజింపబడినది. (1) శ్రీలీలా కృపాశ్వాసము (2) అవతారాశ్వాసము (3) శరణాగతాశ్వాసము. ఇదియు నపూర్వమగు విధానమే. బాలకాండయొక్క కథాభాగమధికము మూడవదగు 'శరణాగతాశ్వాసము' ననే నిమిడ్చబడియుండుట, కవివర్యులకు శరణాగతి సిద్ధాంతముపైగల విశిష్టాభిమానమును వ్యక్తపరచుచున్నది.

అ. పాడియుఁ బంటయుఁ గృహము బంధువులాప్తులు పుత్రపౌత్రులుఁ
బోడిమియుఁ జవమ్ము హృది బుద్ధియు, విద్యయు సర్వమీవె, నీ
వాఁడ, త్వదంఘ్రి పద్మములవాడఁ జరించెడివాఁడ, పడ నీ
నీడ సుఖంతు శాంతిఁగని నిఁగనుచుఁ సతతమ్ము రాఘవా !

గీ. సర్వ ధర్మమ్ములను పీడి శరణమంటి
"అన్యథా శరణం నాస్తి" యంచు నిన్నె
శరణమంటి, స్వయంకృషి సమసె నంటి,
నిదిగొ దానోహమంటి, నన్నేలుమంటి.

పై ప్రథమాశ్వాసాంత పద్యములు శ్రీ వైష్ణవ సంప్రదాయముయొక్క విశిష్ట సిద్ధాంతమగు ప్రపత్తి యోగమును సంపూర్ణముగా కవిగారు విశ్వసించుచున్నారని విస్పష్టముగా తెలుపుచున్నవి.

మూడాశ్వాసములలో ముగింపబడిన నీ కావ్యములో స్వేచ్ఛానుగతియే స్పష్టముగా గానవచ్చుచున్నదని పైన నుడివియుంటిని. ఆమాట నించుక వివరింపవలయునన్న కథా సంవిధానమును, రచనాశైలిని, ఇతర కావ్య గుణములను విపులముగా చర్చింపవలసి యుండును. కావున పై యభిప్రాయమును సమర్థించుటకై కొన్ని యుదాహరణముల నొసంగుట చాలును. ప్రథమాశ్వాసమున రామాయణకథ కుపోద్ఘాతప్రాయమైన వాల్మీకి తమసానదీతీర గమనము, వాల్మీకి శాపము, గురుశాపమనన మను మూడు విషయములే వర్ణితములైనవి. ద్వితీయాశ్వాసమునందు దేవతల విష్ణుసందర్శనము, రావణ దుష్కార్య వివరణము, శ్రీమన్నారాయణ వరప్రసాదము, దశరథుని పుత్రకామేష్టి, శ్రీరామాద్యవతారము, మాత్రమే వర్ణింపబడినవి. మూలమునందలి పదునెనిమిది సర్గలకథను ప్రథమ ద్వితీయాశ్వాసములందు సంగ్రథించి శేషించిన ఏబదితొమ్మిది సర్గలకథను తృతీయాశ్వాసమునందు కూర్చి శరణా

గతాశ్వాసమని పేరిడినారు కవులు. ఈ కథా సంవిధానమును పరిశీలించినను, స్వచ్ఛందతయే వ్యక్తమగుచున్నది. ఇట్లే అప్రధానములని వారికి గోచరించిన యనేక విషయములను పూర్తిగా వదలివేసియో, లేక సంగ్రహముగా వర్ణించియో, బాలకాండ నొక ప్రబంధశైలిలో రచించినా రాచార్యులవారు.

ఉ. ఆ తమసానదీ సలిల మా తటినీ పులినస్థలమ్ము లా
యా తరుకాండ విస్తృత నుపోలత లా సుమపల్లవమ్ము లా
శీతల మందమారుత నిషేవిత సంధ్యలు మేతలన్ దమిఁ
గూతలఁ జోడుపీడని శకుంతము లెంతో మనోహరమ్ములే.

యను మనోహరమగు వర్ణనతో నారంభించి, యథామూలముగా సానడీ జలనిర్మలత్వమును 'నితాంతమ్ము సత్యరతుండో నరు మానసమ్మునగ దీర్థమ్ముండెనిప్పంకమై' యని కొనియాడిరి. క్రౌంచవధను కన్నులతో గాంచిన వాల్మీకి హృదయ సంక్షోభమును, క్రౌంచియొక్క దుఃఖమును కనులకు కట్టినట్లుగా మూలమునకంటె మిన్నగా కావ్యఫక్కిలో హృదయ విదారకముగా చిత్రించిరి.

మ. శవమున్గాంచుచుఁ గ్రిందు మీదెగయుచుఁ సంక్షోభముంబొంది పెఁ
రవముఁ సల్పుచు ముక్కుమూయుచును దీవ్రంబైన దుఃఖంబుతోఁ
బవలే చీఁకటిగ్రమ్మ నిత్యసఖునిన్ బ్రాణేశుగోల్పోయి, దై
వవిధింగాంచఁగలేదు క్రౌంచి, తరణోపాయమ్ము సర్వేశుడే.

'మానిషాద' యను శ్లోకార్థము నిట్లు వచించిరి.

చ. తగదు సుమా నిషాద! యటు తన్విని భర్తను వేరుసేయఁగా
నగునె! ప్రతిష్ఠ నిల్వదు సుమా యిక నీ కిల శాశ్వతాబ్దముల్
యుగళము కామమోహితమహో! మిథునంబున నొక్కదాని దు
ష్టగతి వధించినావనుచు శాపమిడె న్ముని దుఃఖతప్తుడై.

కథా విషయములను వీలైనంతవరకు యథామూలముగ గ్రహించినను, మూలములోని శబ్దములనే కొన్ని స్థలములందు భావార్థపిస్ఫుటతకొఱకో, లేక రమణీయతకొఱకో, స్వీకరించినను, కవులఁ దమస్వతంత్ర భావ ప్రకటనా చాతుర్యమును, లలిత మధురమైన రచనాశిల్పమును, బహుముఖముల వెల్లడించినారు. కేవల కథాకథనముకాక స్వాభిప్రాయ సూచకములగు ననేక సూక్తులతో నిండియున్న దీ కావ్యము. ఆశ్వాసాంత పద్యము లీ కావ్యము

యొక్క lyrical quality ని విస్పష్టము గావించుచు పోతన్నను గోపన్నను దలపించుచున్నవనుట యతిశయోక్తి కాదు. అవతారాశ్వాసము దేవతలు విష్ణుసందర్శనమునకై నేగుటతో నారంభింపబడినది.

మ. అదె వైకుంఠపురంబు; నయ్యదియె పుణ్యక్షేత్ర మందే మహో
దధి నాదిన్ వటపత్రశాయి సతతా ర్తత్రాణదక్షుండు మా
సుదతీయుక్తుఁడు శంఖచక్రయుతుఁడుఁ సూరిప్రజల్లోకుఁడుఁ
దుదిలేకుండెడి శేషతల్పుఁ డగు నిత్యుం డుండు లీలారతిఁ.

అని పద్మోద్భవుఁ డా సురేశునకు నిశ్వానంద దివ్యస్థలంబును జూపింపఁగ నాతడు 'దన్యోస్మి' యనెను. దశరథుని యశ్వమేధయాగము, ఋశ్యశృంగుని యాగమనము మున్నగు భాగములను వదలి ప్రకృతమగు రామాద్యవతార ఘట్టమునే చక్కగా కవనించినారు. ఈ సందర్భమున నీశ్వరుడు పార్వతికి భవిష్యత్తు నెఱింగించుచుండ నంది విని రావణవధోపాయము నా యార్తులగు దేవతలకు సూచించినట్లును, నల్లే ఇంద్రుడు సురాళితో గలసి బ్రహ్మ వెంబడి విష్ణుపదమునకు వెళ్ళుచుండగా నశ్వినీ దేవతలు జయవిజయులకు శాపమొసంగ వారు ప్రతిశాప మొసంగుటయు నలువురును రాక్షసులై జనించుటయు మున్నగు వశిష్ఠరామాయణ మందలి కథను బొందుపరచినారు. ఇటులే పద్మ పురాణోత్తరఖండమందలి భారద్వాజ రామాయణమునుండి నెలలు నిండిన కౌసల్య నిద్రావస్థయం దప్పుడప్పుడు వాసుదేవుడు గరుడవాహనమెక్కి లోకం బుల విహరించుచున్నట్లు కలలుఁ గనియెననియు అల్లే యామె స్వప్నములోఁ దన చేతులనుండిన పాప రాక్షస వీరు నధఃపింపుచు 'గాయము చీల్చెద ధర్మ రక్షణం జేకొనినాడ'నని ప్రతిజ్ఞ చేసినట్లు వాక్రుచ్చినాయ. ఆచార్యులవారు రామాయణమును యథావాల్మీకముగాఁ గాక మనోమహారమగు నితర పురాణాంతర్గతములగు గాథలను స్వీకరించి తమ కావ్యమును మనోరంజక మగు స్వతంత్ర ప్రబంధముగా రచించిరని తేటతెల్లమగుచున్నది.

మూడవదగు శరణాగతాశ్వాసమును దశరథసభావర్ణనముతోడ నారం భించి అయోధ్యకు సీతారాములరాక వరకు బాలకాండ కథను పూర్తిగావిం చిరి. దీర్ఘమగు నీ భాగమునందు కవివర్యులకుఁ దమ వాచోవిధేయతను సులలిత వృత్తరచనా పాటవమునుఁ బ్రకటించుటకు సంపూర్ణావకాశము లభించినది. వివిధ సంఘటనలను నాటక కళాపై పుణ్యమును సూచించు ధోర

ఱిలో వర్ణించి కావ్యమునకు మనోహారత్వమునుఁ జేకూర్చినారు. ఈ యాశ్వాస మున బాలకాండ యొక్క శేషించిన కథను సంగ్రహించి ధారాపాతమువలె నిరాటంకముగఁ బ్రవహించు సెలయేటిని దలపించు పద్యములచే నింపినారు. కష్టింపక దొరలు శిష్టభాష నుపయోగించుచు శబ్దాలంకారములకై తడము కొనక సహజ భావప్రకటనమును భక్తిరసైకనిష్ఠను ప్రధానముగా గమనించి నారు. అందువలనఁ దే రసనిర్భరమగు కావ్యమును పాఠకలోకమున కందజేయ గలిగినారు. కొన్ని రసనిర్ఝరులగు పద్యముల నుదాహరించి దీర్ఘమైన నీ యుపోద్ఘాతమును ముగింతును. శ్రీరామజనన భాగ్యము గలిగిన కౌసల్యను గుఱించి :

ఉ. ఎంతటి వారికబ్బు జగదీశ్వరుఁ బొ త్తిటఁజేర్చి సాకు సా
మంతము కోసలాత్మజ సుమా కనఁగల్గె, ఋషీశ్వరాళి యెం
తెంతగ మౌనముగ్ర ధరియించియు నిశ్చలయోగులయ్యు నే
మింతురె కాని వాని కనిపెంచెడి సంతత పుణ్యమబ్బునే ?

లక్ష్మణుడు బాల్యమునుండి రాముని కొనరించుచున్న సపర్యలు :

ఉ. రాముడు గుఱ్ఱమెక్కుతఱి రాగముతోడ సుమిత్రసూనుఁ డా
రాముని పజ్జనిల్చును బరా కొకయింతయులేక కళ్ళిమున్
నీమముతోడఁ బూని మఱి నేరుపుతో నదలించునంత నా
రామము లన్నియందిరిగిరా నట నిల్చును గళ్ళ మూనఁగన్.

అయోధ్యను గుఱించి :

ఉ॥ ఆపురిపే రయోధ్య నిజమన్యులకున్ జొరరానికోట, యే
తాపములేక సా దశరథ ప్రభు వేలెడివాడ సజ్జనుల్
కాపురముండు నీడ రఘు కాంతులకున్ వసియించు దుర్గమై
యేపుగనెన్ యళంబున మహిన్ సరిపోలక యే ప్రదేశమున్.

విశ్వామిత్రునిరాక.

ఉ. అత్తరి యొక్కనాడు వసుధాపతి మౌనులఁ గూడి కొల్వునన్
చిత్తము పల్లవింపఁగ వసిష్ఠుడు దెల్పెడి ధర్మసూక్తులన్
బత్తిని నాలకించు తఱి వచ్చెను కౌశికుఁ డంత రాజు చే
యెత్తి నమస్కరించి మునికిట్టులువల్కె సపర్యసిమ్మటన్.

విశ్వామిత్రుడు రాముని యాగరక్షణకై యాచించుట :

ఉ. వచ్చితి నందుచేత రఘువంశసుధాకరు నాశ్రయింపఁగా
సచ్చరితా ! స్వపుత్రకుని సత్యపరాక్రము రాముకూరునిన్
గుచ్చుగఁ బిల్లజుట్టుగల కోమలు మీసకుమారు జ్యేష్ఠు నా
కిచ్చిన రాతునుల్ మడియరే క్రతుటి, రాముని నాకొసంగుమా !

'కుచ్చుగఁ బిల్లజుట్టుగల కోమలుడు' రాముడు. రఘువంశమునందలి 'కాకపక్ష ధరుడగు' బాలుని స్మరించజేయుచున్నది. దశరథుడు రామునిబంపుట కంగీకరింపక మునిని వేడుకొను సందర్భమునను, విశ్వామిత్రుడు కోపించినపుడును, సరయూనదీతీరముఁజేరి బలాతిబల విద్యలనుఁబడసి రాత్రి దర్భాసనములఁ నిద్రించుటయును, గంగానదీతీర వర్ణనము, తాటకావధ మున్నగు యుద్ధ సన్నివేశములును, వేయేల యన్ని సన్నివేశములును స్వభావ సిద్ధముగాను మనోరంజకముగాను వర్ణింపబడినవి. పాత్రౌచిత్యము ప్రధానముగాఁ బాటింపబడినది. అహల్యాశాపవిమోచన ఘట్టము రసవత్తరముగా వర్ణితమైనది. ఉదాహరించుటకు కొల్లలుగా పద్యములున్న నీ కావ్యము యొక్క మాధుర్య మనుభవైకవేద్యము. ఆచార్యులవారు వృత్తములనేగాక ద్విపదలను ఉపజాతులను కూడ చక్కగా నడపించినారు. రసనిర్వృతికి సహృదయులగు పాఠకులే ప్రమాణము. వారి గోవిందరామాయణము కొండలున్నంతకాలము చిరస్థాయియై శ్రీరామ కైంకర్యమున కుపకరింపుగాత !

రాజభవన్,
తిరువాంద్రం
25-3-60

బుధజన విధేయుడు,
బూర్గుల రామకృష్ణారావు

---

(43 వ పేజీ తరువాయి)

"పరతత్వార్థమునే తలంచుచు, రోజులలో శ్రీ గోవిందాచార్యుల
గృహసాపారిణ నిన్ జూడగా శరణం వారు ఇట్టి అమూల్య కావ్యమును
బందును నీకె నేనిక సదా సద్భక్తి రచించి ప్రజలకందించి సారస్వత సేవ
గేల్మొడ్చి" అను వారి పద్యమే, వారి చేయ గల్గియుండుట ఎంతయు
విషయముల నుద్ఘోషించుచున్నదిక దా! ప్రశంసనీయము.

లౌకిక ప్రపంచమే పరమావధి యనియు, భావకవిత్వమే పరమకూర్గమనియు పరిగణింపబడుచున్న ఈ

—పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు
10—3—60.

# మనవి

## ప్రాతప్రతి

"శ్రీ గోవిందరామాయణము — సీతారాము" మను నీ కావ్యరచనము 1944 వ సంవత్సరము ఏప్రియలు మాసమునందు సంపూర్ణమైనది. ఆశ్వాసాంత పద్యములు మాత్రమే మార్పుచెందినవి. 1959 సంవత్సరాంతమునం దీపద్య ములను మరల వ్రాసితిని. దీర్ఘకాలము ముద్రింపజాలనైతిని. తత్కారణమున రెండుమారులు ప్రాతప్రతిని, వ్రాయుట అవసరమైనది. ఎట్టకేలకు ఆ సీతా రాముని కృప నేటికి లభ్యమై, యీ కావ్యము నాంధ్ర సుహృజనుల సన్ని ధానమునం దుంచుచున్నాను.

శ్రీయుతులు అయ్యదేవర కాశేశ్వరరావు పంతులుగారు, ఆయుర్వేద వైద్యులు శ్రీరంగం సుబ్బారావుగారు, అక్కినేని జానకిరామారావుగారు, బుర్రా సుబ్బారాయుడుగారు, కుప్పా వేంకట చలపతిగారు (బెజవాడ)ఒసంగిన చేయూతవలన నేటికైన నీ కావ్యమును ముద్రింప సమకట్టితిని.

ముద్రించుట కనువుగ ప్రాత ప్రతిని శ్రీ వెల్దండ ప్రభాకరరావుగారు వ్రాసి తోడ్పడిరి. వీరెల్లరకు గృతజ్ఞుడను.

శ్రీయుతులు డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారు, శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారు, కే. శే. కురుగంటి సీతారామయ్యగారు ప్రాతప్రతి నంతయు చదివిరి. శ్రీయుతులు శివశంకర శాస్త్రిగారు, వేదాల తిరువేంగళాచార్యులుగారు, డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు, ముదిగొండ వీరభద్రమూర్తిగారు మొదలగు మిత్రులకు జదివి వినిపించితిని. ఈ కావ్యమునుముద్రింప సమకట్టుట కీసహృదయుల ప్రోత్సాహం మొక ముఖ్య కారణము.

## నూతన వ్యాఖ్యానములు

వాల్మీకిప్రోక్తమగు బాలకాండ కథలో గొన్ని యెడల వాడుకయందు లేని నూతన వ్యాఖ్యానములను నిందు పొందుపరచితిని. "ఈ వ్యాఖ్యానములు సక్రమమైనవిగ. సమీక్షలయందు విబుధు లంగీకరించిరి." ఇందుల కెంతయు సంతసించుచున్నాను. సహృదయులగు పాఠకులు - భక్తులు - ఈ విషయముల గ్రహించి, ఆనందింతురుగాక.

## లక్ష్యములు

ఈ కావ్య రచనమున (1) ఔచితి (2) రసము (3) పాకము (4) నూతన విషయ పరిశోధన, యీ నాలుగు విషయములు; నాలక్ష్యములు. ఆ సీతారాముని కృప ఎంతవఱకు లభించినదో, అంతవఱకు మాత్రమే యీ లక్ష్యములకో గృతార్థుడను. ఎంతదనుక, ధన్యుడ నయినదియు, పాఠకులే నిర్ణయింపగలరు.

## ప్రయోగములు

ఇం దొకటి రెండు ప్రయోగములు వాడుకభాష ననుసరించి చేయ బడినవి. "వరవడి" యని "ఒరవడి"కి మాఱుగ వాడితిని. ఇట్లే మరొకటి రెండు ప్రయోగములు గలవు. ఇవి బుద్ధిపూర్వకములు.

## ముద్రణము

అందచందములతో నీ కావ్యమును ముద్రించిన, ఆజంతా ముద్రణాల యాధిపతు లిట అభినందనార్హులు.

## స్థాలిత్యములు

పఠనమునకు గాని, రసాస్వాదనమునకు గాని ప్రతిబంధకములు గాని కొన్ని సాంకేతిక స్థాలిత్యము లిందు జొరబడినవి. ఇవి చాలవఱకు, ఁ, ఱ, న, య, లకు సంబంధించినవియే. ఇవియు "తప్పు—ఒప్పుల పట్టిక"లో నవరింప బడినవి. పాఠాంతరములను, శుద్ధపత్రమును పండితులు, పాఠకులు, వినియో గించుకొనెదరుగాక.

## ఇతర మిత్రులు

ఈ కావ్య ముద్రణమున, వివిధరీతుల మరికొందఱు మిత్రులు, చేదోడు వాదోడుగా నుండిరి. శ్రీయుతులు కొమ్మవరపు సుబ్బారావుగారు, సింగరాజు లింగమూర్తిగారు, భాగవతుల లక్ష్మీనారాయణగారు మొదలగువార లిట పేర్కొనదగినవారు.

## ధనసహాయము

ముద్రణమునకై ధనసహాయ మొనరించిన దాతల నామములు వేరొక చోట ప్రకటించితిని. వీరికి కృతజ్ఞుడను.

## పండితాభిప్రాయములు

నా కావ్య ప్రేరణమునఁ బండితు లొనరించు సమీక్షలలో వాల్మీకి రామాయణ విశేషము లెన్నియో పాఠకులకు లభింపగలవని పండితాభిప్రాయముల నర్థించితిని. ఈ నా సంకల్పమునఁ జాలవఱకు కృతార్థుడనైతిని. కోరిన మాత్రమున శ్రమయనక, యీ కావ్యమును జదివి తమ తమ యభిప్రాయముల ప్రసాదించిన పండితులకు - పండిత కవులకు - మిత్రులకు, గవర్నరుగ ఎడతెగని రాజ్యాంగ పరిపాలనాభారము వహించియు, నా కోరికను మన్నించి ఉపోద్ఘాతమును వ్రాసిన డాక్టరు బూరుగుల రామకృష్ణా రావుగారికిని నా ప్రణామములు.

## ఆశయము

అనఘ కాలములో సశేషమగు శ్రీమద్రామాయణ గాథనంతయు గావ్యరూపమున ముద్రింపగలుగు శ్రద్ధాభక్తులను ((శ్రీ) గోవింద రామాయణము - సంక్షిప్త రామము) ప్రసాదించి మా సీతారామచంద్రుడు నన్నుప్రోహించుగాక.

ఈ కావ్యమును జదివి, ఆనందించి, పండితులు, కవులు, భక్తులు, సహృదయులు, సుప్రసన్నులై దీవింతురుగాక.

## తుదిమాట

మ. "హరినామ స్తుతిసేయు కావ్యము సువర్ణాంభోజ హంసావళీ
సురుచి భ్రాజితమైన మానసరస స్ఫూర్తిన్ వెలుంగొందు ఆ
హరినామ స్తుతిలేని కావ్యము విచిత్రార్థాన్వితంబయ్యు (శ్రీ)
కరమై యుండ దయోగ్యదుర్మలినవ త్కాకోల గర్తాకృతిన్.

మ. అపశబ్దంబులఁ గూడియున్ హరిచరిత్రాలాపముల్ సర్వపా
ప పరిత్యాగము సేయుఁగావున హరిన్ భావించుచున్ పాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు నశ్రాంతంబు గీర్తించుచున్
దపసుల్ సాధులు ధన్యులౌదురుగదా తత్వజ్ఞ చింతింపుమా"

(—భాగవతము,సుంది)


మకాం : 6-3-911/1
ఖైరతాబాదు (పోస్టు)
హైదరాబాదు—4
ఆంధ్రప్రదేశ్.

ఇట్లు
సకలజన విధేయుడు
ఆత్మకూరి గోవిందాచార్యులు.


శ్రీరామార్పణమస్తు

ఓమ్

శ్రీరామాయనమః

# శ్రీ గోవింద రామాయణము

## 'సీతారామమ్'

### బాలకాండ

### ఇష్టదేవతా ప్రార్థనము

ఉ. శ్రీనిధియై యనాది చిదచిత్సదసన్మయ మాతృదేవియై
భానుసహస్రమండలవిభా ప్రతిభాసితమూర్తి గల్గియున్
జానగు మోమున న్మధుర శాంత మృదూక్తులఁ బల్కు బాల నా
మానసమందు నిల్చి యభిమానముతో సుకవిత్వ మిచ్చుతన్. 1

ఉ. శ్రీరమణీలలామ చిదచిన్మయరూపవిశేష బాల ఓం
కారి త్రిలోకసుందరి జగత్త్రయకర్త్రి ప్రశాంతమూర్తి ది
వ్యారుణకాంతిదీప్త త్రిగుణాత్మక పుస్తకపాణి మాత, కై
వార మిదేసుమా నను గృపం గని నిల్వుము నాదు వాక్కునన్. 2

ఉ. శ్రీలలితాస్వరూపము విశేషశుభంకరమూర్తి సర్వలో
కాళి సృజింపఁ బెంప విలయమ్మొనరింపఁ దనంతఁ జాలు నా
బాల త్రిలోకసుందరి కృపారసపూర్ణవిలోకనప్రభా
జాల మదంబ ప్రోచుత రసప్లుత సత్కవితా ప్రదాత్రియై. 3

ఉ. ఉత్తరరామసత్కథ మహోత్తమరీతి రచింపఁజేసి నా
చిత్తము భక్తి నత్తు నటు జేసితి వమ్మరొ మున్ను దీక్షతో,
నిత్తఱి జానకీరఘువరేశుల పెండిలి వ్రాయనెంచి చే
యెత్తి నమస్కరించెద నిదే కరుణింపఁగదే శివంకరీ! 4

తే. జానకిని రాఘవుఁడు వీడు చరిత నాఁడు
భక్తతతి కంటఁదడి వెట్ట వ్రాసినాఁడ
జానకిని రాఘవుఁడు గూడు చరిత నేఁడు
భక్తతతి సంతసింపంగ వ్రాయువాఁడ. 5

తే. కరుణరసవర్తి యీ మహాకావ్యమూర్తి
భవజలధిఁదాటు గతిఁజూప భక్తతతికి
భక్తిరసము పునాదిగాఁ బాదుకొలిపి
కట్టెదఁ బ్రపత్తిసౌధ మీ కావ్యమంచు. 6

తే. భక్తిరసము ప్రధానమో ఫణితి యిద్ది
రక్తి గట్టెనొ ? లేదొ ? సద్భక్తవరుల
సూక్తులే ప్రమాణమ్ములొ; ముక్తి గోరు
కవిత యిందుండదగునె శృంగారఁగతులు ? 7

కి. ద్రాక్షాపాకము నెక్కొన
దీక్షనుఁ గృపనేయుమమ్మ దేవీ, విద్యా
భిక్షము నిమ్మీ ! కవితా
శిక్షణ ఘటియిల్ల జగము శ్రేయము కొఅకై. 8

ఉ. నీ దరహాసచంద్రికల నే విహరించుచు శైలి గూర్తు నీ
మోదపుఁబల్కులం దొలుకు మోహసుధన్ రసమున్ గ్రహింతు నీ
పాదసమాశ్రయంబులగు పాంసువులన్ మృదుభావజాల సం
పాదన నేతు రామవిభు పావన రమ్యకథా విధాయినై. 9

చ. పరిణతి నొందఁజేసి ననుఁ బాలన నేయుచు నా కలమ్ము నీ
వరవడిఁ దప్పకుండ నడువం గృప నేయు, మలోకమాధురీ
భరిత మృదూక్తులన్ సకలభక్తజనుల్ పరితృప్తి దీవనల్
పరుపఁగ నాపయిన్ మరి భవం బిఁక లేక తరించునట్లుగన్. 10

## వాల్మీకి స్తుతి

ఉ. నారదసూక్తమైన రఘునాథు కథన్ విని యే ఘనుండు శృం
గారరసైకలగ్నమగు క్రౌంచయుగిన్ మగదాని బోయ జో
కారుప, లోనబొందు కలకన్ శపియింపఁ దదుక్తిమాధురీ
సారమె సత్కవిత్వమయి సంధిలె, నమ్మహితాత్ము నెన్నెదన్. 11

శా. గారాబంబున జానకీధవు మహే కామ్యంబులఁ గోర దీ
ధీరస్వాంత మొకప్పుడేని, అల వైదేహీశు వాత్సల్యమే

కోరుంగాని ; మహాత్మ ! నిన్ దలఁచి నీ గోరంత సద్భక్తిచే
ప్రారబ్ధంబు లయించురీతి మనెదన్ వాల్మీకి ! దీవింపుమా. 12

## భక్త స్తుతి

గీ. మధురతమ రామనామ సంస్మరణజలధి
మునిఁగి తేలుచు విహరించు పుణ్యమూర్తి
భక్తభక్తుని శ్రీరామభక్తవరుని
ననఘు భావని నెంచి దానోఁహమందు. 13

గీ. ధ్యాన గానామృతమయుండు త్యాగరాజు
పున్నెములప్రోవు కవిరాజు పోతరాజు
పాపరహితుండు భక్తుండు గోపరాజు
విడువ కేవేళ నన్ను దీవింత్రుగాక. 14

## పూర్వకవి స్తుతి

మ. కవితా మంజుల పుష్పడోలికల ముక్కాలమ్ములందుఁ మహా
కవులై యెవ్వరు మువ్వురే, విమలులై కాల్నాచి యూగంగలా
రవరోధమ్మను మాట లేక, కవు లాయావృత్త సంకీర్తనో
త్సవముఁ సల్పగ, నా కవిత్రయము నే ధ్యానించెదఁ సర్వదా. 15

గీ. ఆంధ్రగీర్వాణభాషల నధికభక్తి
జానకీజాని చరితనే పూని వ్రాసి
సాహితీవృద్ధి సలిపిన సకలకవుల
భక్తభక్తుండనై సదా ప్రస్తుతింతు. 16

## మరల రామాయణమా ?

ఉ. వ్రాసిరి మున్ను రాముకథ భాస్కరముఖ్య మహాకవీశ్వరుల్
చేసిరి రామగానమును జెల్వుగ వాల్మికి వ్రాసినట్లు, నీ
వాసరివత్తువా ? యటుల వ్రాయగ రాఘవు దివ్యగాథలన్ ?
వేసరిపోదె లోకము కవీ ? "యిఁక జాలను"వార లుండరే. 17

ఉ. ఉందురు గాక వారు తగు నోర్పున నుందురు గాక భక్తిమై
చిందులుద్రొక్కఁగాఁ గలుగు చిత్తము రామపదాబ్జభృంగమై
యిందున విందుసేయునుజుమీ నవభక్తిరసామృతమ్ము నా
నందమయమ్ముగాఁ గన వినఁ విసువుండ దలొక్యసద్రతిఁ. 18

మ భవబంధమ్ములఁ ద్రెంపి యైహికమనోభావంబులం జంపి లో
కవిశిష్టంబగు నిత్యసత్యపదవిం గర్మాత్ములం జేయు రా
ఘవు చారిత్రమె ; యద్ది భక్తిరసయుక్తంబైన నద్దాన మా
నవలోకంబున కందరాని ఘనపుణ్యం బుండునే కోరుకోఁ ? 19

ఉ. వ్రాయఁగ లేఁడె వేఱొక ప్రబంధము భాస్కరపండితుండు లే
వే యతిరంజకంబులగు వేఱు పవిత్రకథల్ మహోదవుల్
వ్రాయరొ వానిఁ, గాని యవి రాజిలుచున్నవె నేఁడుగూడ రా
మాయణరీతి ? నెయ్యది సమానమగుఁ రఘునాథుగాథకుఁ ? 20

మ. కవితావస్తువు సాంప్రదాయికము, లోకజ్ఞానసందాయి యై
వివిధాధర్మసుధర్మనిర్ణయగతిఁ విశ్వార్థమై; సత్యమై
న, వరిష్ఠంబగు సత్ప్రబంధమునఁ బ్రాణంబై రసాఢ్యంబగుఁ
కవియుఁ ధన్యత గాంచి నిక్కముగ మోక్షప్రాప్తి కర్హుండగుఁ. 21

చ. సకలకళావిశారదుని సర్వరసాత్మకమైన కావ్యముఁ
వికలమనఁ సదా నరుఁడు వెంగలియై వెనుదీయఁబోడు మా
నక నలువెంచు మానవుని నాణెముతోఁ బనిలేదు రాఘవుం
డొకఁడె దయాసుధాబ్ధి కణ మొక్కటి చిల్కఁ దరింపఁజాలమే ? 22

ఉ. వ్రాసితి నాదియందుఁ గడుభక్తిని గాంధిమహాత్ము తత్వముఁ
వ్రాసితి దాస్యబంధగత భారతదేశ మహార్థశాస్త్రముఁ
వ్రాసితి భారతీయ పరరాజ్యవిధాన విపచ్చరిత్రముఁ
వ్రాసితి రామరాజు సతి బాసిన దుఃఖపరీతకావ్యముఁ
వ్రాసి తరింతు నింక రఘువర్యు వివాహపవిత్రకావ్యముఁ. 23

గీ. వివిధశాస్త్రార్థ సంస్కారవిదుఁడఁ గాను
భక్తిలేశాన మాత్రమే పరగువాఁడ

నయ్యి వాల్మీకి హృదయంబునందుఁ జొరఁగ
సాహసింతును మత్కృవ్యసకలగతుల. 24

గీ. కవిజనమ్ములఁ బేరెక్కు కాంక్ష గాదు
కాదు త్వత్కథారచనకుఁ గారణమ్ము
నీకుఁగా భక్తిమై వ్రాసి నేఁ దరింతుఁ
జదివి లోకులు దరియింత్రు జానకీశ! 25

గీ. ఏరి దరిఁజేరియో కృతి నిచ్చు నర్థ
కాంక్షఁ గాదు నీ విస్మృతి గలుగకుండ
నీ సమర్చ కుపాధిగా నే రచింతు
నాదికావ్యంబురీతి స్వేచ్ఛానుగతిని. 26

## కృత్యాది మంగళము

ద్వి. ఫణిరాజశయన నిన్ భావింప వశమె
అణువులయందెల్ల నణువవై యుందు. 27

మహిమోన్నతిని నీకు సహచరుం డెవఁడు
మహితంబు లన్నింట మహితుండ వీవు. 28

నీ వెఱుంగని దెద్ది? యీ విశ్వమందు
భావింప నీలీలఁ బ్రభవించె సృష్టి. 29

నా కావ్యభర్తవై నాయందు నిలిచి
నీ కావ్యరచనమ్ము నెరవేర్చికొమ్ము. 30

అవధరింపగదయ్య యభిమాన ముంచి
అవనీసుతేశ నీ యసమానచరిత. 31

లలితస్వరూపంబు లావణ్యగరిమఁ
జిలుకు దీవని యెంతుఁ బలుకులన్నింట. 32

కలముతోఁ గవగూడి కదిలిరావయ్య
కలికితో జతగూడి కులుకులాడుచును. 33

ఎటులుండు నీకృతి ? యెన్నిక గనునె ?
ఎటులున్న నాకేమి ? యీ కృతి నీదె ? 34

స్థిరభక్తిఁ దిలకమ్ము దిద్ది నీ నొసట
కర మనురక్తి నే కౌసల్య నౌదు. 35

మృదుశబ్దసుమమాల మెడలోనవైచి
హృదయంబు రహిఁజెంద బృథ్వీజ నౌదు. 36

భావాళి ధవళాతపత్రమ్ము వట్టి
పావనహృదయుఁడౌ భరతుండ నౌదు. 37

సరసంపుశైలి వింజామరల్ విసరి
మురిపించుచు సుమిత్రపుత్రుల నౌదు. 38

నవరసంబులవిందు నవగతిఁ జేసి
భవబంధముల ద్రుంచి పావని నౌదు. 39

మత్కావ్యమధుపర్క సత్కృతిఁ జేసి
సత్కర్మ వై దేహి జనకుండ నౌదు. 40

పట్టాభిషేకమ్ము భక్తి గావింతుఁ
బట్టంపు రాణిగా వర్ధిల్ల సీత. 41

ఏనాఁడు గాంతునో నే నట్టి సుకృతి
ఆనాఁడె యీజన్మ మమలమౌ నాఁడు. 42

సీతమ్మతల్లి నీ చెంత విల్వంగఁ
జూతునా రామయ్య ! జూచి మ్రొక్కెదన. 43

ఏమందువో నాఁటి కినకులచంద్ర
శ్రీమంతుడవుగాఁగ సీతతోఁగూడి. 44

మరచిపోకుమ నాఁడు మహి నేలుచుండి
మరువ నిచ్చునె భక్తు మాతల్లి సీత ? 45

పవనాత్మజుఁడు లేఁడె భక్తులఁ దెలుప
భవదీయసత్కృపావర్ధిష్ణుఁ డతఁడు. 46

గోవింద రామ వైకుంఠ శ్రీరామ
నీవెకా దిక్కని నిన్నె నమ్ముదును. 47

శ్రీరామ జయరామ శృంగారరామ
కారుణ్యరామ లోకాభిరామ యని 48

పాడుచుఁ గెరలుచు నాడుదునోయి
జోడించి కరములఁ గ్రీడింతునోయి. 49

మంగళ మ్మోరామ మంగళమ్మగుత
మంగళ మ్మోసీత మంగళమ్మగుత. 50

★

ఓమ్

శ్రీరామాయ నమః

# శ్రీ గోవింద రామాయణము

## 'సీతారామమ్'

### బాలకాండ

### 1. శ్రీ లీలాకృపాశ్వాసము

క. శ్రీకరమే, తుది ఫలితము
లోకమ్మున గర్మ మంతలోఁ గనఁ, దొలుతఁ
నీ కర్మార్థము యోగుల
కే కనరాదు గద, యొరుల కెఱుకయె రామా ! 1

### వాల్మీకి తమసానదీతీరమున కేగుట

ఉ. ఆ తమసానదీసలిల మా తటినీపులినస్థలమ్ము లా
యా తరుకాండవి స్తృతమహోలత లా సుమపల్లవమ్ము లా
శీతలమందమారుతని షేవితసంధ్యలు మేతలన్ దమిన్
గూఁతల జోడువీడని శకుంతము లెంతో మనోహరమ్ములౌ. 2

మ. అపుడే నారదమౌని చెప్ప విని రామాశేషసద్వృత్త మా
తపసిఁ బంపి తదుక్తిసారమగు వేదాంతార్థ మూహించుచుఁ
దపసుల్ మెచ్చఁగఁ బుట్టపుట్టువు భరద్వాజుండు వెన్నాడ స్నా
నపరుండై తమసాస్రవంతి కరిగె న్మధ్యాహ్నకాలంబునన్. 3

మ. పరిశుద్ధాంబునదీతట మ్మిది భరద్వాజా ! నితాంతమ్ము స
త్యరతుండౌ నరు మానసమ్మునఁగ దీర్ఘమ్ముండె నిష్పంకమై
తరగల్ దోచెడి ధర్మతప్తహృదయోద్యద్భావముల్‌గా మనో
హర మీ వాహిని స్నాన మాడఁదగునం చా మౌనిచంద్రుం డనెఁ. 4

గీ. ప్రకృతిసుందరీలావణ్యవశుఁడు గాక
తప్పదా తాత్త్వికుని కేని తాతకేని,

బొర : యంతర్ముఖుండును నలఘుప్రకృతి
వశమున బహిర్ముఖుండయి పరఁగునొక్కొ : 5

మ. సతతమ్ముఁ దమసాపగఁ దరియుచుఁ స్నానార్థమై, నాఁడె ఏ
కతమో స్నానమునేయఁబోయి యటఁ దత్కాంతారసంచారియై
యతి వాల్మీకి మహామునీశ్వరుఁడు గానాలాపనన్ కామమో
హితమై మత్తిలియున్న క్రౌంచయుగమున్ వీక్షించెఁ భ్రాంతమ్మునన్.6

మ. మునిమాన్యుం డటు క్రౌంచదంపతులవైపుం జూచుచున్నంతఁ ద్రై
శ్ఖెను జంటఁ విడి రక్తసిక్తముగ నిర్జీవమ్ము క్రౌంచ మ్మహో :
తనముందే పడియున్న పక్షిఁగని చింతఁ జిక్కె తన్మోని యై
వ్వనిచిత్తంబు కలంత నొందదొకొ దుర్వ్యాపార మీక్షించుటన్. 7

గీ. అంతలో మౌని యానంద మంతరించె ;
కరుణ పుట్టఁగ నేడ్చెడి క్రౌంచిఁ గాంచి
సుఖము దుఃఖమ్ము సమముగాఁ జూచునట్టి
వాఁడె తానయ్యె కరుణాలవాలుఁ డయ్యె. 8

ఉ. ఆఁకటి కోర్వఁజాలమినొ, యయ్యదియే తన వృత్తి యౌటనో
ఏ కతమో కిరాతుఁడు వధించెను క్రౌంచము, మౌనిసత్తముం
డే కనుచుండ నాతఁ డటనే నిలువంబడియుండియుంట నా
లోకన సేసియుఁ విధికి లోఁబడి కారణకర్మఁడయ్యెనో. 9

ఉ. దారుణకర్మమూని యిటు దంపతులఁ విడఁదీయఁజెల్లనే
యా రతికాలమం దని మహాముని దుఃఖపరీతచిత్తుఁడౌ;
నే రీఁక నాకు దిక్కు మఱి యెన్నఁడు నిన్నెటఁ జేరుదాన నె
వ్వారు తరింపఁజేయఁగలవారని క్రౌంచి తపించి యేడ్చెడిఁ. 10

మ. శవము న్గాంచుచుఁ గ్రిందు మీఁదెగయుచుఁ సంక్షోభముంబొంది పెన్
రవమున్వల్చుచు ముక్కు మూయుచును దీవ్రంబైన దుఃఖంబుతోఁ
బవలే చీఁకటి గ్రమ్మ నిత్యసఖునిఁ భ్రాణేశు గోల్పోయి ద్రై
వవిధిం గాంచఁగలేదు క్రౌంచి తరణోపాయమ్ము సర్వేశుఁడే : 11

మ. మునియుఁ జూచు నిషాదునిఁ రుధిరముఁ భూమీస్థలిం ద్రెళ్ళు ప
క్షిని ఘోషించెడి క్రౌంచి నొక్కపరి, రక్షింపం దలంపేమొ ? జీ

వన మీయం గృప యేమొ ? కా దదియు గోప మ్మాను. దప్తాత్ముఁడౌ,
కననట్లే కరుణావశుండగుచు లోకంబెల్ల వీక్షించెడిఁ. 12

## వాల్మీకి శాపము

ఉ. తగదు సుమా నిషాద ! యిటు తన్విని భర్తను వేరు సేయఁగా
నగునె ! ప్రతిష్ఠ శాశ్వతహయంబులు నిల్వదు పొమ్ము నీకిఁకఁ
యుగళము కామమోహిత మహో ! మిథునంబున నొక్కదాని దు
ష్టగతి వధించినా వనుచు శాపమిడె న్ముని దుఃఖతప్తుఁడై. 13

ఉ. తిట్టి యటుల్ కిరాతకుని దీవ్రమనంబునఁ దప్తచిత్తుఁడౌ
పుట్టను బుట్టినట్టి మునిపుంగవుఁ డప్పుడె, యింద్రియమ్ము లే
పట్టుననో యెటో యెగసి పట్టెడి నెంతటివానినైన నే
నెట్టు లిటుల్ శపించితి నరే యను నాత్మవిలోకనక్రియఁ. 14

చ. గురుని మహార్థవత్కవితకుఁ బ్రణమిల్లుచు శిష్యుఁ డంతఁ చ
ద్గురువచనమ్ము నేర్చె, మునికుంజరుఁ డప్పుడె స్నానమాడి లో
నరయుచు నోట నన్న నుడి యర్థము, తుష్టిపరీతచిత్తుఁడై
యరిగెను శిష్యయుక్తుఁడయి యాశ్రమభూమికిఁ దీర్చ సద్విధుల్. 15

క. తలవని తలఁపుగ వచ్చిన
పలుకునె మది నెంచుచుండె వాల్మీకియు, స
త్ఫలితం బిది యని భక్తిని
దలపోయుచునుండె శిష్యతల్లజుఁ డెలమిఁ. 16

శా. ఓ నిర్హేతుకజాయమానకరుణా ! ఓ సర్వలోకేశ్వరా !
వీణన్ మీటఁగ నొప్పు శ్లోక మిటు రావింపన్ గతంబేమి ? య
ద్దానం బట్టు సుకర్మ మేమి ? భవదాంతర్యమ్ము కావ్యార్థమే
మో ? నీవే వచియింపఁగాఁదగు దురూహోత్కృష్టముల్ నీపనుల్. 17

మ. అనుచున్ ధ్యానసమాస్థితుండయిన దివ్యాత్ముఁ మహాయోగినిన్
గనవచ్చెఁ గృపతో స్వయంభువుఁడు సాక్షిద్బహ్మ, తన్మూర్తినిఁ
వినయంబొప్పఁగఁ బూజ నేసి ముని దా నిశ్చేష్టుఁడై లోయవా
విని గ్రొంచిఁ దన శాపముఁ మరలఁ జింతించుఁ తదేకాత్మతోన్. 18

ఉ. "ఏమిటి వచ్చినావనఁ డదేమొ సుఖస్థితుఁడైన బ్రహ్మతోఁ
దా మునుముందు గాంచుచు విధాతను శాపవిధమ్ముఁ దెల్పకే
లో మనసంబొనర్చు నవలోకన నేయుచుఁ దన్ను తాను, ని
ష్కా-ముకులై నవారలకుఁ గర్మముఁ గ-ర్తయు దైవ మొక్క-డే. 19

క. నా రాణి వాణి మత్కృపఁ
జేరెఁ వసియింపఁ దనదు జిహ్వా నటంచుఁ
గోరంతైన నెఱుంగక
యీ రీతిగ వంతఁజిక్కె- నీతఁ"డటంచున్. 20

చ. పరమసమాధినిష్ఠ మును పల్కి-న పల్కి-లె పల్కి-చుండి లో
నరనెడి వాల్మికిం గనుచు నాదిమునీశ్వరుఁడైన బ్రహ్మ సా
దరముగఁ బల్కి- నిట్లు మునితల్లజ! తావకశాపవాక్య వి
స్ఫురితమహోర్థసత్కి-వితఁ బొందితి వీవు మదీయసత్కృపఁ. 21

ఉ. శాపవిధమ్ము నెంచుచు విచారమునన్ మననేల నీవు? నీ
లోప మొకింత లేదు సుమి, లోకహితార్థము చెప్పు మింక నా
భూపలలామరామనరపుంగవుఁ డుత్తమకీ-ర్తిమూ-ర్తి సీ
తాపతి సచ్చరిత్రము యథావిధి నారదవాక్యరీతిగఁ. 22

గీ. ఇంతవఱ కీ వెఱింగిన నెఱుఁగకున్న
జానకీదేవి వై దేహి సచ్చరిత్ర
ఆ యగూఢ నిగూఢ వృత్తాంత మెల్ల
విదితమౌ నీకు సకలమ్ము విశదమగును. 23

శా. శ్రీరామా గుణధామ రామ యనుచున్ జిత్తంబునన్ జేర్చు మీ
ధీరున్ ధర్మపరాయణున్ నృపకులాధీశున్ సరోజాక్షు నా
త్మారామున్ భవదీయవాక్కు- సతమున్ దథ్యమ్మొయౌ సర్వలో
కారాధ్యమ్ము మనోహరమ్ము నగు నీకావ్య మ్మమోఘమ్ముగన్. 24

మ. పరమానందము గల్గు పుణ్యమొదవు- బాపమ్ము వోవు- వసుం
ధరపుత్రీవరగాథ నీదు కృతి విన్న- నీ యశశ్చంద్రికల్
వరలు- దివ్యనదుల్ గిరుల్ భువిపయి- వర్ధిల్లునందాక ఎ
వ్వరు నీతోసరి? సృష్టి నెల్లయెడల- వ ర్తించె దీ వీ కృతిన్. 25

ఆ. అనుచు బ్రహ్మదేవుఁ డంతర్హితుండాయె
ఆసనంబునుండి యల్లె త్రుటిని
విస్మయంబుఁగాంచి విజ్ఞుఁడై వాల్మీకి
బ్రహ్మవాక్కు నెఱిఁగెఁ బరమదృష్టి. 26

గీ. రామనామమ్ము మౌని నారదునివలన
వినిన ముఱిపిస్తనుండియే వేత్తనైతి
వాల్మికుఁడె నేడు కవియయ్యె, వనజభవుఁడె
తపసు ఫలియింప జ్ఞాననేత్రం బొసంగె. 27

గీ. మధురమైనట్టి రామనామమ్ము నింక
అమలవాల్మీకికోకిల మ్మవని వినఁగ
గానమొనరించు శ్రావ్యమ్ముగా కవిత్వ
శాఖ నారోహణ మొనర్చి శాస్త్రసరణి. 28

గీ. చిరతపమ్మునఁ బొందని సిద్ధి త్రుటిని
బ్రహ్మకృప లీలగా నేఁడు పడసియుంటఁ
గాంచినాఁడఁ ద్రికాలమ్ము గనఁగ నైతి
బరమసత్యమ్ము, సుశ్లోకఫణితి యబ్బె. 29

క. అనుచు ముదము గనుచు
మునితల్లజు డంత రామపూర్వకథాళి
మనసున లీన మొనర్చును
వినుతింపఁగ రాఘవేంద్రు విశ్రుతచరితఁ. 30

## గురు శాప మననము

గీ. వాల్మికుని శిష్య లన్ననో పరమభక్తి
మరల మరలఁ బఠింతురు "మా నిషాద
మా నిషాద" యటంచు నా మౌనివాక్కు
నాదిసుశ్లోకముఁ వివిధార్థగతుల. 31

ఉ. మాటలు నేర్వ నట్టి యొక మౌని తటాలునఁ బల్కు మాట, లే
మాటల మూట యయ్యెఁ బలు మాటల పాటయి, భావగర్భమై

చాలె భవిష్యదర్థముల సారము, తాపసినోట వచ్చు నే
మాటయు గాని, యెల్లయెడ మానవలోకశుభమ్ము గూర్చదే. 32

గీ. క్రౌంచగతినున్న జంటలో గామవశుని
నొక్కరుని రావణునిఁ జంపియున్న కతన
చిరతరప్రతిష్ఠ గొనుమీ శ్రీనివాస
యనుచు, వాల్మీకి 'మంగళ' మనియె మొదట. 33

గీ. మిక్కిలి కృశించు శ్రీరామమిథునమందు
ఓ నిషాద రావణ! సీత నురక పట్టి
బాధ వెట్టుటఁ గీర్తినిఁ బాయు దింక
ననుచు గావ్యార్థసూచన మనియె గురుడు. 34

గీ. శబ్దశబ్దమ్ము నర్థప్రశస్తి దనరి
కాండలకు సూచకమ్ములై గ్రాలుచుండెఁ
గరుణరసమునఁ బుట్టె శ్లోకంబు తొలుతఁ
గరుణమే ముఖ్యరసమౌచు వరలు నిందు. 35

గీ. ఆ నిషాదుండు గురి పెట్ట నాఁడు పక్షి
గాక మగపక్షియే చచ్చు కత! మదేమొ
జంటగానున్న రెండునుఁ జావకుండ
నొండె చచ్చుట విధి యన నొప్పు నేమొ? 36

గీ. రెంటినిఁ జంపియున్నను జంటయందు
నాఁడుపక్కనె కొట్టిన, నా ముని యును
గుపితుఁడై యుండకుండునే! కోపగించి
బోయవాని శపింపక పోవునొక్కొ? 37

గీ. నాటనుండి ప్రతిష్ఠ వినాశమొంద
శాప మిడియుంట మౌని, నిషాదు డెంచ
పేరుగలవాఁడు, సద్ధర్మవిదుఁ డటంచు
నెరుకపడు, నాడె క్రూరుఁడై యేల పరగె? 38

గీ. ఆత్మ పరమాత్మునిఁ బీడి యవలికేఁగి
ప్రకృతిలోఁబడి యతనికై పరితపించు

చంచ మన నొప్పు గ్రొంచి విచార మెంచ
నల్లె స్త్రీవిచారమ్మె కావ్యాత్మ యగునొ ? 39

గీ. స్త్రీయనెడి యాత్మ ప్రకృతి సంచితముకతన
జననమంణవిచారమ్ము గనఁగ పరుఁడు
దానఁ బరితప్తుఁడై కృప నూను పగిదిఁ
గడకుఁ బురుషుండు గుందు నీ కావ్యమందు. 40

గీ. మిథున సంశ్లేషవిశ్లేష కథయె మూల
మాయె, రామాయణము చెప్ప నాద్యులీలఁ
దాన తొలినుండి తుదిదాఁక గాననగును
మిథున సంశ్లేషవిశ్లేష కథయె యిందు. 41

గీ. ఆత్మ పరమాత్మ సంబంధ మరయు మునికి
స్త్రీపురుషజీవులకు మధ్యఁ జెలగు కర్మ
దాని సంశ్లేషవిశ్లేష ధర్మములును
గనఁగనయ్యెను సిద్ధికిఁ గత మదేమొ ? 42

గీ. మిథునగతి ఆత్మపరమాత్మ విధమొ ! రతిని
మిథున మేకమ ? వేరెట్లు ? మిథునగుణము
మాత్ర మేకత్వముంబొందు మహితరీతి
ఆత్మ పరమాత్మునిఁ, జేరు ననెడె తెఱఁగొ ! 43

కం. దేహాలు సుఖదుఃఖమ్ముల
వాహనులే సుమ్ము, కాలవారాగితం
బై హతమౌ గద దేహము
మోహమ్మననుండు దేహి పొక్కఁడె వెతచేఁ ? 44

గీ. సృష్టి పరమాత్మ సద్గుణశ్రేణికెల్ల
నాదియౌటఁ దద్గతియు దివ్యంబె, దాని
భంగ మొనరించు కర్మ పాపమ్ముగాదె
యదియె వాల్మీకి శపియించినట్టికతమొ ? 45

గీ. కాని, కాలనిషాదుండు కరుణఁగనక
యెప్పుడో చంపు మిథునమం దెవరినొ యని

దేహి గ్రహియించి మెలఁగుఁ దివ్యసిద్ధి.
అదియె ద్వంద్వమ్ము దాఁటిన యమలసిద్ధి. 46

గీ. ప్రకృతియందున్న జీవులు పరమనిష్ఠఁ
బ్రకృతిధర్మంబుఁ దీర్చుచు బరగనగును
గాని పరమాత్మయే దిక్కుగా నెఱింగి
కాలధర్మంబునకు వెతఁగాంచరాదు. 47

చ. అని బహురీతి వాల్మికుని యాశ్రమవాసులు శిష్యబృందముల్
మనమున నెంచుచుండిరి సమాధినిఁజేరి పరాత్మసిద్ధి రా
ముని చరితంబుఁ గాంచు పరిపూతచరిత్రుని మౌనిసత్తమున్
గనుదురు 'మానిషాద' యను కావ్యగతిన్ మననంబు నేయుచున్. 48

ఉ. రామజపమ్ము నేయుచుఁ బరాత్మయుఁడౌ రఘురామచంద్రు తే
జోమయమూర్తి గన్నెదుటఁ జూచుచు నాతని జన్మమాది సీ
తామహితాత్మ నా రఘువతంసుడు వీడెడి దాక సర్వమున్
రామకథన్ యథావిధిగ వ్రాసి హృదిన్ ముని దానిఁ బాడెడిన్. 49

ఆ. నారదుండు రామవీరచరిత్రమ్ము
నెఱుక నేయ ముందె యిలకుమారి
తనదు పంచనుంటఁ దదుపరిచరితమ్ము
నాత్మగతమె యౌట నదియుఁ బలుకు. 50

శా. శ్రీరామా ! రఘురామ ! మౌనివరసంసేవ్యా ! పరంధామ ! సీ
తారామా ! జనకాభిరామ ! బహుకాంతారాగమప్రాప్తికా
మా ! రాత్రించరదుష్టకాముకవిరామా ! పాలితక్షేమరా
మా ! రాజన్యలలామ ! సర్వగుణధామా ! 'పాహిమాం పాహిమాం !'

కం. అను జానకి ఆత్మాక్రం
దనమే వాల్మీకి హృదయ తంత్రుల మేళం
బొనరింపఁగ గరుణరస
మ్మున రామాయణముఁ బాడు ముక్తగళోక్తిన్. 52

తో. వినుమీ వినుఁ శ్రీరఘువీరకథన్
కనుమీ కను జానకికర్మగతిన్

మనుమీ మను మాత్మసమర్పణలోఁ
జననాథుని రాముని సంస్మరణఁ. 53

ఉ. కన్నులఁగట్టుచుండె రఘుకాంతుని పూతమహాచరిత్ర ము
న్నెన్నడొ కాలగర్భము వహించిన రామునిఁ గాథ నేఁడదే
తెన్నున విస్మృతిఁ గనని తీరున నయ్యది కర్ణపేయమై
సన్నుతమై వినంగనగు సారెకు సారె కపూర్వసత్కృతిఁ. 54

ఉ. బాలకు లాకుశీలవులు వాల్మికిశిష్యులు జానకీసుతుల్
లీలగ నభ్యసించి యవలీలగఁ బాడుచునున్నవారు తం
త్రీలయయుక్త సుస్వరపరీతము వీరచరిత్రముఁ ధరా
పాలకులుఁ మునుల్ గురుఁడు పండితులుఁ విని సంతసింపగఁ. 55

ద్వి. కవగూడి పాడు నా కవల గానమ్ము
అవనీతలమ్మునం దమలమే సుమ్ము. 56
ఏరీతి నేర్చిరో యీకుశీలవులు
శ్రీరామకథనమ్ము సీతాచరిత్ర. 57
గురుడైన వాల్మీకి చిరతపఃఫలమొ
వరుస దప్పరు పాట వారెట్టివారొ! 58
శ్రీరామజనన మాశ్రితరక్షణమ్ము
వీరాత్మ సద్గాథ వినుడయ్య వినుడు. 59

మ. అనుచుఁ మౌనులు బాలగాయకుల సత్యంతమ్ము ప్రేమించుచుఁ
దనియఁ వారికి వల్కలమ్ము లిడుచుఁ ధాత్రీసుతారాము రా
ముని గాథఁ వినుచుఁ ముదంబు గనుచుఁ బూజించుచుఁ నాకుఁజుఁ
గనగా నాతనిరీతి మాధవుకృపఁ గాంక్షింతు రెల్లప్పుడుఁ. 60

## ఆశ్వాసాంత పద్యములు

మ. పదునై దేండ్లు గతించె వ్రాసి, అయినఁ బ్రారబ్ధమే యేమొ ! నీ
పదపద్మంబుల దీని నుంచను గదా ప్రజ్ఞావిహీనుండనై
తుదిలేనట్టి యశాంతి చిత్తమున నెంతో క్రుంగి ముద్రించు సం
పదకై పూనక కాలముఁ గడుపు నఁ మన్నించితే రాఘవా ! 1

ఉ. నిన్ను స్మరించి నీదు కథ నిత్యము వ్రాయుచు నీదు పూజల
న్నెన్నుఁ గనంగ నోచిన పునీతకర మ్మధికారగర్వసం
పన్నులచేతికిఁ దిగువ భాగమునం బడె లజ్జవీడి ఏ
మన్న ఫలంబిఁకేమి కృప నార్తుని నఁ గరుణింపు రాఘవా ! 2

చ. అతులిత రామనామమ ధురాక్షరముల్ పలుకాడుచుండి, దు
ర్గతి నధికారకాంక్ష, నధికారుల గీర్తనసేయకుండ, నిం
తతొ విరమింపఁజేసి పతన, మ్మధికారుల చెంతఁజేరి కేల్
జతపడనట్టి సద్గతిని సాకుము నఁ గరుణించి రాఘవా ! 3

ఉ. జీవితయాత్ర తుట్టతుదఁ జెడ్డతలంపు జనింపకుండ నో
దేవ ! మదీయచిత్తము త్వదీయపదాంబుజభృంగరాజమై
పావన మౌచు సంతతము వర్తిలునట్లు వరమ్ము నిమ్ము సం
భావనఁజేతు నీ ప్రతిమ మంగళదాయకమూర్తి రాఘవా ! 4

మ. పరతత్వార్థమునే తలంచుచుఁ గృపాపారీణ నిఁజూడఁగా
శరణంబందును నీకె నేనిఁక సదా సద్భక్తిఁ గేల్మోడ్చి ; నఁ
బరుఁడంచుఁ దెలిఁబుచ్చెదో, దయమెయిఁ బాలింతువో ! కాని ఏ
కరణిన్ జూచిన జూడుమీ యిదియ నీకర్తవ్యమౌ రాఘవా! 5

ఉ. పండితు లెన్నొరీతుల సుభావ సుశబ్దమయ ప్రయోగముల్
దండిగఁ జేసి సత్కవిత ధారణ నేయగలారు నిన్ను ను
ద్దండగతిఁ, ద్వదీయుఁడనుదప్ప మఱేప్రతిభావిశేషముల్
మెండుగలేవు నాకడసుమీ నిను సంస్తుతినేయ రాఘవా ! 6

చ. లలితమనోజ్ఞ జీవితవిలాసములఁ ద్యజియించి, తాతతం
డ్రుల ధనధాన్యసంపదల డుల్లఁగఁజేసి, స్వదేశసేవ బం
దెల వసియించి, గాంధిగురుదేవుని యాజ్ఞఁ జరించినాఁడ, నే
డలసితి నర్వదేండ్లు గతమాయె మదాయువునందు, రాఘవా ! 7

ఉ. ఆయువునఁ సగమ్ము సనె, ఆస్తి వ్యయంబయె, దేశసేవ నా
రాయణసేవయంచు హృది నత్తిన బత్తి జరించినాఁడ, నీ
కాయము డస్సె, రుగ్మతయుఁ, గష్టపరంపరయుఁ, సదా ననుఁ
బాయవు, చీఁకటిఁబడిన పాంథుఁడ, దీపికఁజూపు రాఘవా ! 8

ఉ. గాంధిమహోద్యమానఁ దమిఁ గాలిడినట్టి ముహూర్త మెట్టిదో,
పాంథుని రీతి గాంధిగురువర్యు పథానఁ జరించినాఁడ, నే
నంధునిబోలి లోకగతి నారయఁబూనను, ద్యాగమే మహా
బంధముగాగ దుర్భర విపత్తుల కాకర మైతి రాఘవా !

చ. జవము నశించె, జీవితము సారవిహీనము నయ్యె, రాఘవ
స్తవమున రేఁబవల్ గడుప, సన్నిహితంబయె కాల మెంచ, బాం
ధవుఁడవొ, మిత్రవర్యుఁడవొ, తాతవొ, తల్లివొ, సద్గురుండవో
యెవరివొ, యే గతిఁ గనిన నీవెకదా యిక దిక్కు రాఘవా ! 10

ఉ. ఎందరి నాశ్రయింపఁగల నేనిఁక ఓపికలేనివాఁడ ఏ
ముంది ఫలమ్ము కర్మగతి పోదు గదా శిర మొగ్గు టొండె పో
కుందక, సత్పథ మ్మగును గోరిక లాఱిడిఁబెట్టకుండ నో
సుందరమూర్తి, నిన్ను గనుచుఁ హృది నర్పణఁజేతు రాఘవా ! 11

ఉ. రామపదాబ్జసేవల విరామ మొకింతయు లేక భక్తిమై
నీమముతో నిరంతరము నిల్పి మనోమయచృష్టి భ్రూకుటిఁ,
నీ మహనీయ సుందర వినీల తనూవిభవంబు జానకీ
రామయుతమ్ముగాఁ గనుదు రంజిల నాహృదయమ్ము రాఘవా ! 12

ఉ. పాడియుఁ బంటయుఁ గృహము బంధువు లాప్తులు పుత్రపౌత్రులుఁ
బోడిమియుఁ జవమ్ము హృది బుద్ధియు, విద్యయు సర్వ మీవె, నీ
వాఁడ, త్వదంఘ్రిపద్మములవాఁడఁ జరించెడివాఁడ, ఏడ నీ
నీడ ? సుఖింతు శాంతిఁ గని నిఁ గనుచుఁ సతతమ్ము రాఘవా ! 13

గీ. సర్వధర్మమ్ములను వీడి శరణ మంటి
"అన్యథా శరణం నాస్తి" యంచు నిన్నె
శరణ మంటి స్వయంకృషి సమసె నంటి
నిదిగొ దాసోహ మంటి, న న్నేలు మంటి. 14

శ్రీ లీలాకృపాశ్వాసము సంపూర్ణము.

★

ఓమ్

శ్రీరామాయ నమః

# శ్రీ గోవింద రామాయణము

## 'సీతారామమ్'

### బాలకాండ

### 2. అవతారాశ్వాసము

శ్రీకర శుభకర వరదా
నాకనివాసాభిరామ నళినదళాక్షా
లోకాతీత పరాత్పర
ప్రాకట నిజభక్తకోటి రక్షణదక్షా: 1

### దేవతలు - విష్ణుసందర్శనము

మ. అదె వైకుంఠపదంబు; నయ్యదియె పుణ్యక్షేత్ర మందే మహో
దధి నాదిన్ వటపత్రశాయి సతతార్తత్రాణదక్షుండు మా
సుదతీయుక్తుఁడు శంఖచక్రయుతుఁడున్ సూరివ్రజల్లోకుఁడున్
దుదిలేకుండెడి శేషతల్పుఁ డగు నిత్యం డుండు లీలారతిన్. 2

మ. అని పద్మోద్భవుఁ డా సురేశునకు నిత్యానందదివ్యస్థలం
బును జూపింపఁగ నాతఁ డిట్లు పలికెన్ బూతాత్మ ధన్యోస్మి శ్రీ
వనితానాథుఁడె పాపఁగాఁగలఁడు మా భాముల్ స్వకీయేచ్ఛతో
నని ఫాలాక్షుఁడు పల్కియుండె నట దైత్యక్రౌర్య మాలించుచున్. 3

శా. శ్రీకైలాసనగాగ్రమందిరమహాశ్రీదివ్యపీఠంబునం
దేకాంతంబున నొక్కనాఁడు సతితో నీశుండు సంవిష్టుఁడై
లోకత్రాణ వినాశసంభవమహాలోకమ్మునం దుండఁగా
లోకారాధ్య యుమాకుమారి ప్రమథల్లోకున్ భ్రశంసించుచున్. 4

గీ. తెలుపఁగాఁగోరె లోకంబుతెఱఁగు నెల్ల
హరుఁడు ప్రియుఁడౌట భార్వతి కంతఁ దెలిపె

ముందుగాఁగల కార్యంబు నంది వినగ
దాన నిటు నంది మముఁ బంపెఁ దమ్మిచూలి. 5

మ. హరు మ్రోలంబడి విన్నవింపఁ జన మా కా నంది నీ వెంబడిఁ
హరి పాదంబులఁజేరి మ్రొక్కు లిడుచున్ హా 'పాహి మాం పాహి మాం
సురమిత్రా' యని వేఁడికోలు సలుపఁ సూచించెఁ జక్రాయుధుఁ
వరదున్ రక్షణదక్షునిఁ గనెడి పుణ్యంబబ్బుగా నీకృపఁ. 6

మ. అను నింద్రుండు సురాళితోఁ గలిసి యా యా దివ్యలోకంబులఁ
గనుచుఁ ధాతనుగూడి విష్ణుపదముఁ గన్నార వీక్షించుచుఁ
జనుచుండఁ పరమేష్ఠి యిట్లనియె మీసంక్షోభకారుండు దై
త్యుని ద్రుంపంగలవాఁడు వాఁడె వినిపింతుఁ వాని పూర్వక్రియల్. 7

*ఉ. రావణకుంభకర్ణులు పరాజయ మొందెద రింద్ర యశ్వినీ
దేవత లిర్వురుఁ మును సతీయుతుఁడై విహరించువేళ ల
క్ష్మీవరు మందిరాంగణముఁ జేరిరి వారికి ద్వారపాలకుల్
త్రోవ నొసంగరైరి ప్రియతో హరి వ్యగ్రుఁడటంచుఁ దెల్పుచుఁ. 8

గీ. హరినిజూడఁ గుతూహల మలమికొనఁగ
వచ్చినారము మారాక లచ్చిమగని
కెఱుక నేయరె యిపు డంచు సురభిషక్కు-
లనఁగ ముమ్మారు ముమ్మారు వినమి భటులు. 9

చ. లయ మొనరింతు రా హరికులంబునె విష్ణుపదంబె గూల్తురా
జయవిజయాఖ్యలౌ భటులఁ జయ్యన ప్రాణము దీయనుండిరా
భయము త్యజించి భ్రూయుగళి పైకెగయఁ ముఖ మెఱ్ఱ జేయుచుఁ
నయనము లగ్నికుండములనఁ భయదారుణవీక్షణంబులఁ. 10

మ. ఎవ రోహో మిముఁ ద్రోవఁగాఁగలుగువా రీసృష్టి ముమ్మారు మా
కవరోధమ్మొనరింతురొక్కొ- కరుణావ్యాసంగనిర్ణిద్రు మా
ధవు సాన్నిధ్యమునఁ వసింపఁదగ రీ ధామంబునఁ దుర్గతిఁ
భువి ముమ్మాఱు జనింత్రు రాక్షసులుగాఁ బొండింక శాపార్తులై. 11

మ. అనునంత న్సురవైద్యు లాగతి ప్రతీహారు ల్వెసఁ దోఁక త్రొ
క్కిన నాగంబులునా మహోకుపితులై కీడెంచకే సద్విధిఁ

---

*వశిష్ఠ రామాయణము.

గను, మమ్మిట్లు శపించినందులకుఁగాఁ గైవల్యమున్వీడి మీ
రును జన్మింతురు దైత్యులై యనిరి "చేరుఁ గీడు కోపమ్మునఁ". 12

ఆ. పరమపదమునందె భక్తులొవారలె
తామసమున శాపదగ్ధు లైరి
భక్తభక్తుఁడు గని భక్తుల దుర్గతి
జాలిఁజెంది వారి మ్రోల నిలిచె. 13

క. దేవా మము రక్షింపవె
పావనమగు నీదు దివ్యభవనమునందే
నేవ యొనర్చెడి మా కిఁక
తావల మా భూమి యొక్కొ ? తారణ లేదా ? 14

ఆ. తామసంబుకతనఁ దప్పొప్పు మఱిపొంది
యనఘుల కపచార మాచరించి
పుడమిఁగూలు మమ్ముఁ బ్రోవవా మరల నీ
దివ్యమూర్తిఁ గనెడి తెరువుఁ జూపి. 15

క. అనుచు న్వారలు నల్వురు
వనజేక్షణుఁగూర్చి మ్రొక్కి భక్తత్రాణుం
డనియెను మిముఁ గృపఁ గాంచెదఁ
జనుఁడీ భువి జన్మ మెత్త శాపోపగతిఁ. 16

క. ఐరావణ మైరావణు
లై రా సుంవైద్యు లిర్వు రంతట హరి ని
త్యారాధనపరులగు దొ
వారికశాపమ్ముకతనఁ బాతాళమునఁ. 17

చ. జయవిజయుల్ భిషగ్వరుల శాపమునఁ హరిఁ బాసి రాక్షసా
న్వయమున జన్మ మెత్తిరి జనంబుల నేచి హిరణ్యలోచనుం
డయి జయుఁ డొప్పె వాని యసురాన్వయజన్ముఁడు బూర్తిఁజేసె న
వ్యయుఁడు మహోరుదంష్ట్రిల మహత్తరశక్తి వరాహమూర్తియై. 18

చ. పుడమిపయిఁ హిరణ్యకశిపుండనఁగా విజయుండు పుట్టి మూ
ర్ఖుఁడు దురితాత్ముఁడుఁ హరివిరోధియునై తన పుత్రు భక్తునిఁ

మడియఁగఁ జేయ నెంచి హరిమాట తలంచుచె తప్పటంచుఁ దా
విడిచె భువిఁ రమావిభుఁడు ప్రేగులుదీయ నృసింహమూర్తియై. 19

క. తొలి పుట్టువు లీగతిఁ జన,
మలి పుట్టువులందు వా రమానుషకృత్యం
బులఁ జేయుచునుండిరిగా
యల రావణ కుంభకర్ణు లనఁగా భువిలో. 20

ఉ. వారలఁ జంపి ప్రోవఁగఁ గృపాపరుఁడౌ హరి యింక మానుషా
కారముతో జనించుటయె కాఁగల కార్యము భూమిభారముఁ
దీఱెడి కాల మాయెఁ గడు దీనగతిఁ దిగులొందు మీ వ్యధల్
వారణ సేయఁగాఁగలుగువాఁ డతఁడే సుడి వేడుఁ డాతనిఁ. 21

ద్వి. సరసిజోద్భవుఁ డిట్లు సురలతోఁగూడి
పరమాత్ము కథలను బలుకాడుకొనుచు
మురియుచు వైకుంఠముం జేరుచుండి
కరములు జోడించుఁ గర మనురక్తి. 22

సీ. నిశ్చల నిశ్శబ్ద నిర్గుణ పథచారి
మునిసంతతికి భక్తి మ్రొక్కు లిడుచు
నిర్మల నిరుపమ నీలమేఘచ్ఛాయ
పొందు కన్విందుగాఁ నందుఁ గనుచు
"పాహి మాం పాహి మాం భక్తసంభావనా!"
యను నిత్యసూరుల వినుతి వినుచు
"ఓం నమో వరదాయ ఓం నమో నారాయ
ణాయ" యనెడి ప్రార్థనముల వినుచుఁ
గని యనంతమహాజ్యోతిఁ, గాంచె నందు
ఆదిమధ్యాంతములు లేని యఖిలమూర్తి
నిర్మలానంద సుందర నిత్యసత్యు,
మాసతీయుతు, వైకుంఠవాసు హరిని. 23

క. వడి వడి సురలను బ్రహ్మయుఁ
దడయక హరిపాదయుగళిఁ దాకుచు మ్రొలం

బడి లేచిరి సుర లంతటఁ
గడు భక్తిని బల్కి రిట్లు కరుణానిధితోఁ. 24

మా. జయము జయము దేవా ! సత్యసౌందర్యరూపా !
జయము జయము విష్ణూ ! సర్వలోకైకజిష్ణూ !
జయము జయము శ్రీశా ! శాశ్వతానందదాయీ !
జయము జయము నిత్యా ! చక్రపాణీ! ముకుందా ! 25

రథో. దైత్యసంహరణ ధర్మవిలోలా !
భృత్యవారపరివేదనహారీ
నిత్యమంగళ వినిర్మలదేహా
సత్యమూర్తి హరి శౌరి నమస్తే. 26

రథో. నీవకాక మఱి నేర్పరు లేరీ
దేవదేవ భవదీయుల బ్రోవఁ
దైవశక్తి తన సత్వము కాఁగా
రావణాసురుఁడు, రాగముఁ బూనెఁ. 27

## దేవతలు రావణదుష్కార్యములను వివరించుట

శా. కైలాసాద్రినిగూడ వాఁడు తునియల్ గావింపఁ బైకెత్తి నా
ఫాలాక్షుండు పదాంగుళిఁ గిరికొనఁ భద్రంబుగా నొక్కఁ ద
ల్లీలఁ శైలముక్రింద దైత్యుఁడు కడున్ గ్లేశాత్ముఁడై క్రమ్గుచుఁ
జాలిం బొందెడి రీతి వేడి హరునిఁ, సాధించె దీర్ఘాయువుఁ. 28

చ. జవము నశించి రావణనిశాచర నిత్యదురంతబాధలఁ
భువనము లన్నియుఁ వణఁకిపోవుచుఁ గ్రుంగి కృశించుచుండె మా
ధవ ! రణరంగమం దతనిఁ దాఁకి వధించెడివాఁడు లేఁడెటన్
ధ్రువ మజుఁడుఁ హరుండు పరితోషితులై వర మిచ్చియుండుటఁ. 29

సీ. పరకాంతలను బట్టి బంధించి క్రీడింప
నిత్యసంచారియై నెగడువాఁడు
మునివరేణ్యుల నెప్డు మోఁకరింపఁగఁజేసి
హరిమాటఁ దలఁప రాదనెడివాఁడు

సర్వలోకంబుల చక్రవర్తిగఁ దానె
పరరాజులను గొట్టి పరఁగువాఁడు
సూర్యచంద్రులఁగూడ సోఁకింపఁ జేయఁగాఁ
దారాపథంబును దాఁటువాఁడు
గీ. తామసము రాజసములందె దనరువాఁడు
సజ్జనుల నేచుచుండు దుర్జనుఁడు వాఁడు
హింసయే నిత్యవిధి గాఁగ నెగడువాఁడు
సత్య మొల్లని ఘననిశాచరుఁడు వాఁడు. 30

గీ. 'రావణా స్వస్తి' యనుచు విరాగికూడఁ
బలుకుచున్నంతకాలమే బ్రదుకఁగలఁడుఁ
వాఁడెపో దేవుఁడని కొల్చు వారలె సుమ
కలియొ ? గంజియొ ? త్రాగఁగాఁ గలరు భువిని. 31

శా. నా మాటల్ జవ దాఁటఁగాఁ గలుగునే నారాయణుండేనియుఁ
భూమిఁ నీరధియందు నాకమున నేఁ బోకార్తు నెవ్వారినేఁ
సామంతుల్ గలరే జయింప ననుమత్సామ్రాజ్యమందే మదీ
యా మోదంబున వెల్గు నర్కుఁ డెపుడం చా రావణుం డాడెడిఁ. 32

ఉ. భూసురులుఁ బతివ్రతలు పొందెడి బాధల కంతు లేదు స
న్యాసులుగూడఁ గేశవ యటంచు వచింపఁగరాదు గోవులుఁ
గ్రాసముగా గ్రహింపఁబడు రావణరాజ్యమునందు దుఃఖమే
వాసము చేయుచున్న దనివారితమై భవదీయసృష్టిలోఁ. 33

శా. కారాగారనివాసమే ఫలితమౌ కాదన్నచో దుష్క్రియఁ
లేరా యేరును రక్ష నీయ ననుచుఁ గ్లేశాత్ములై సజ్జనుల్
ఘోరంబౌ విపదంబుధిఁ మునుఁగుచుఁ ఘోషించుచున్నారు శ్రీ
శా ! రక్షింపఁగ రమ్ము రమ్మనుచు నిఁ శ్లాఘించుచుఁ వేడుచుఁ. 34

గీ. సజ్జనులు పతివ్రతలును సాధువులును
ప్రజల హిత మెంచువారును బందెలందు
బాధితులు రావణాసురపాలనమున
ఘోష గొడ్డలి పెట్టుగాఁ గొట్ట దేల ? 35

తెలుగు విశ్వవిద్యాలయం
గ్రంథాలయం
వసూలు సంఖ్య.....
తేదీ..... 36

గీ. వాయుమార్గాన విహరింప వలనుపడదు
జలధియానంబు నేచ్ఛమై జరుపరాదు
పుడమిపైఁగూడఁ దిరిగఁబోవరాదు
వాఁడు కాదన్నచో మాకు నీడ లేదు.

ఉ. శంకరు లోకశంకరు వశంకరుగాఁ గొని నిత్యపూజచే
జంకఁడు వాఁడు మిత్తి యనఁ జంపఁగఁబోఁడు హరుండు భక్తునిఁ
బంకజసంభవుండును దపంబును మెచ్చి వరంబు లిచ్చుటఁ
గొంకక యెవ్వ డైత్యసురకోటి కవధ్యుఁడుగా మెలంగెడిఁ. 37

ఉ. మానవు లన్న వాని కణుమాత్రము లక్ష్యము లేమిచే వరం
బూనఁడు వారివల్ల మృతి నొందనియట్లు రమామనోహరా
మానుషజన్మ మెత్తి దయమాలిన రక్కసి తోనిఁ జంపి యీ
దీనులఁ బ్రోవ రావ మముఁ దేర్చవ దుఃఖమహాబ్ధిమగ్నులఁ. 38

శా. కొలుండుఁ భయ మొందినాఁడు గద వీక న్కార్తవీర్యార్జునుఁ
నేలం గూలఁగఁజేయఁ జూచినను వీనిం జంపఁ డాతండు ముఁ
వాలిం బట్టఁగఁబోవ నాతఁడును జంపంబోఁడు వానిఁ మహా
వాలంబందునఁ జుట్టి త్రిప్పి జలధుల్, వారించి పోనిచ్చెఁగా. 39

చ. ధనదుఁడు లంక వీడి చని తా హిమపర్వతవాసి యయ్యె మే
మును నమరావతిఁ విడిచిపోవఁగలేమి నెలో కృశించుచుఁ
దినములు నెట్టుచుంటి మట ; దేవర ; రావణదండయాత్రచే
మునుపటియట్లు మానగరముఁ విలసిల్లక రూపఱె న్నఱుఁ. 40

శా. దంభాచారుఁడు మూర్ఖుఁడుఁ దులువ క్రోధాయత్తుఁడుఁ వాఁడు మా
రంభఁ మార్గమునందుఁ బట్టి బలిమిఁ రమ్మంచుఁ బెఁరాతిపై
సంభోగించె సుమా పతివ్రతల సంసర్గంబు బల్మిందొనఁ
గుంభప్రక్రియ నీ శిరంబు వగులుఁ గ్రూరా యనెఁ రంభయుఁ. 41

శా. పాతాళంబున మున్ను లచ్చిఁ గని యా పావుండు చేఁబట్టుటఁ
భూతంబట్లు త్వదీయదృక్పటిమచే మూర్ఛిల్లఁడో యంత లే
మ్మీ తాల్మిం గనుమీ జవమ్మిదియనుమ్మీ నేనె నిఁ జంపెదఁ
పూతుఁ జేయఁగ వేఱు కాలమునఁ బో పొమ్మంచు నాఁడాడవో? 42

ఉ. ఏమిది రావణా విభుని వే నెడబాసి యెఱుంగ నైతి ము
గాముకు లైనఁగాని యిటుఁ గాంతల బల్మినిఁ బట్టితెత్తురే
నీమము నీతియు న్వలదె, నీచుఁడనఁ దిగమ్రింగివేయుదే
నీ మకుటంబు నాయువును నేలనుగూలెడిఁగాక కాంతకై. 43

శా. ఔరౌరా ! నను వీఁడు చంపునొకొ హాహా ! తల్లినిఁ బిడ్డలఁ
గ్రూరుం డీతఁడు వేఱు చేసె బలిమిఁ గొడ్రాలి నేనౌదుఁగా
యేరా దైవమ యెట్లు నాకడుపునం దీ చిచ్చు చల్లారురా
యోరీ రావణ ! నీదుభార్యయును దుఃఖోద్రిక్తయౌ నావలెఁ. 44

ఉ. తల్లిని బాసి బిడ్డలను దన్విని సాధ్విని బాసి నాథుఁడుఁ
జెల్లెలిఁ బాసి యన్నలును శిష్టసుత న్విడి తల్లిదండ్రులుఁ
వల్లడికాఁడు మమ్ముఁ జెఱఁబట్టుట నెంతగ నేడ్చుచుందురో
కల్లగఁదోచె ! నీ యునికి కాంతలఁ గావఁగలేవ ! దైవమా ! 45

ఉ. హరి హరి యీ విషాదమయమౌ నరజన్మము లేల మాకు శ్రీ
హరి హరుఁ డేడ నుండె నిఁక నైనను మా దరి రాఁడొ వానికిఁ
భరముగఁ దోఁచుచుంటిమ యెవండు మముఁ గృపఁజూచువాఁడు మ
ర్భరనరజీవముల్ బుడగవంటివి, వీనికి మాన మిత్తుమే ? 46

ఉ. ఏల జనించినార లిటు లెందఱొ కోట్లకొలంది భూమిపైఁ
గాలము రాద వీనికి నృకాండమునం దొకఁడైన లేఁడ మా
గోలను మాన్పువాని తలఁగొట్టఁగలాఁ డరరే ! నరుల్ భువిన్
గాలికిఁబోవు పిట్టలకుఁ గల్గిన స్వేచ్ఛఁ దొఱంగియుండిరే ! 47

గీ. అనుచు విలపించుచుండి రా యబలలెల్ల
విను మదే యార్తనాదంబు, వెడలు మింక
వాని చెఱసాలలందున్న మానవతులఁ
బ్రాణనాథులఁ జేర్పఁగా భక్తవరద! 48

గీ. "అన్యథా శరణమ్ నాస్తి" యని సదా "త్వ
మేవ శరణం మమ" యటంచు నెడద నిల్పి
వేడకున్నట్టివాఁ డొండు లేఁడు లేఁడు
మూఁడు లోకమ్ములను నీకు నీడు లేఁడు. 49

దండకమ్. శ్రీశా పరేశా మహాశేషశాయీ త్రిలోకైకభర్తా సదా భక్త
లోకైకసంత్రాణదక్ష మహాచక్రధారీ హరీ సూర్యచంద్రాదులఁ
బంచభూతంబులుఁ బ్రహ్మరుద్రాదిదివ్యుల్ సురల్ మానవుల్
తావకీనేచ్ఛమేఁగాదె జీవించుచున్నారు, దైత్యాళి నీసృష్టివాసంబుగా
నుండరే, రావణుండన్న నీకెంత మున్నీవు జన్మింపవే భూమిపై
రక్కసిం గొట్టవే వేదముల్ గావవే భక్తునిం బ్రోవవే రాక్షసుఁ
జంపవే ధర్మముఁ బాలనఁ జేయఁగా దీక్షఁ జేఁబూనవే, నీవె నీ
సృష్టినిఁ నేఁడుదాసిన మేలా యిదే వేళ లేలెమ్ము ధర్మమ్ము గాపాడ
జన్మింపగాఁబొమ్ము నీవారమో మమ్ము రక్షింపఁగా రమ్ము నారాయణా
నిత్యకారుణ్యమూర్తీ యనంతా నమస్తే నమస్తే నమః. 50

## శ్రీమన్నారాయణుండు దేవతలకు వరంబొసంగుట

మ. అనుచుఁ దేవత లా హరి న్గొలువఁగా నార్తావనుండొటచే
గనుచుఁ మోదము యోజనం దవులుచుఁ గంజోద్భవుఁ గాంచుచుఁ
వినుమా యింద్ర ! భయంబు వీడి చనుమా విధ్యుక్తధర్మంబునే
నొనరింపంగలవాఁడ నం చనె రమాచుక్తుండు దీక్షారతిఁ. 51

గీ. అంత "ధన్యాః ప్రధన్యా వయ"మ్మనిరి సు
రలు ముహుర్ముహు ర్జయజయరవము లెసగ
నజుఁడు వైకుంఠవాసు మహోసుదీక్ష
నెఱిఁగి పలుకాడఁ బూనె నేమఱక యిట్లు. 52

చ. హరి నరవేష మూని భువియం దవతారము నెత్తు నింక నో
సురవరులార ! మీరలు వసుంధరపై హరికిన్సహాయులౌ
హరుల మహాబలాన్వితుల నంచిత ధీరులఁ గామరూపులఁ
దురమున మీ సురావళికిఁ దుల్యులఁ బల్వుర వేసృజింపుఁడీ. 53

ఆ. కనుదు రింక సుతుల గంధర్వకాంతల
యందు నప్సరసలయందు సురలు
జాంబవంతుఁ డనఁగ జన్మించె నా నోట
మున్నె ఋక్షపుంగవుండు శౌరి. 54

ఆ. దివ్యబలుని వాలి దేవేంద్రుఁడుం గనె
గొప్పవానిఁ దారు గురుఁడుఁ గాంచె
గంధమాదనుఁ గనెఁ గడఁగి కుబేరుండు
నగ్ని గనెను నీలు నతులగుణుని. 55

గీ. ఆశ్వినీదేవతలుఁగూడ నాత్మభవులఁ
గనిరి మైందద్వివిదులునాఁ గడఁగువారి
వరుణునకు సుషేణుం డనువాఁడు గలిగె
శరభుఁ డనువాఁడు పుట్టెఁ బర్జన్యునకును. 56

గీ. వాయువును గాంచె నొక మహాబలుని సుతుని
వీరవరుని శ్రీమంతుని విబుధనుతుని
వైనతేయసమానజవంబువాని
నాంజనేయుని వజ్రదేహంబువాని. 57

ద్వి. సూర్యుండు పుట్టించె సుగ్రీవకపిని
వీర్యవంతుని మహావీర్యుఁడౌ వాని. 58

వృ వీరలెల్లరు దేవదేవా
వినుతినేయుచు నిన్ను భువిలో
ధీరులై కడు శూరులై నీ
తెరువుఁబోదురు భక్తులగుచుఁ
వారువీరని తెల్పనేలా
వరలు కోఁతులు వేలకొలఁదిఁ
బోరు సల్పఁగ దైత్య జంపఁ
భువినిఁ బుట్టెద రెన్నో గతులఁ. 59

## దశరథుని పుత్రకామేష్టి

శా. లెమ్మి ! లెమ్మి ! మహాప్రభూ వరద లే లెమ్మింక నీ తల్పముఁ,
గొమ్మఁ శంఖముఁ జక్రముఁ గలిసి వైకుంఠేశ మీ యంశ, జ
న్మమ్మెత్తఁ, భువి కేఁగు వేళ యిదె సుమ్మా యల్లదే పూనె, యా
గమ్ముఁ, సుప్రతదక్షుఁడై దశరథక్ష్మాభర్త పుత్రార్థియై. 60

గీ. *రాఘవుఁడు దాశరథియౌచు రాముఁడనఁగ
అమల మిక్ష్వాకువంశంబునందుఁ బుట్టి
నిన్ను వధియించు సజ్జనసన్నుతి గను
సత్యమగు గాత నా వాక్కు, సతత మేను. 61

గీ. దానజపతత్పరుండనై ధర్మగతినిఁ
బ్రజల నేలుచునుండెడి వాఁడనైన
నని, యయోధ్యనేలు ననరణ్యనృపుఁ డాడె,
మున్ను రావణుం డతనిపై పోరుసలుప, 62

గీ. "రావణా స్వస్తి"యనఁగఁ దిరస్కరించి
ద్వంద్వయుద్ధంబుఁజేసి జీవంబు వీడు
తఱిని. కల్ల గారాదు తద్భక్తుని నుడి
దశరథుని యింట జన్మించు తరుణ మిదియె. 63

చ. అతఁ డినవంశజాతుఁడు మహర్షిసమానుఁడు సత్యవంతుఁడుఁ
వితరణశీలుఁ డుజ్జ్వలుఁడు విశ్రుతిమంతుఁ డయోధ్యజేఁడు సం
తతహరిపాదసేవకుఁడు ధర్మరతుండు నృపాలశేఖరుం
డతని పవిత్రగేహమున నందుము మానుషజన్మ మచ్యుతా! 64

మ. కులగోత్రంబుల రెండిటఁ ఘనుఁడు సద్గోష్ఠిఁ సదా యుండువాఁ
డల యిక్ష్వాకున్నృపాన్వయుం డతని భార్యల్ మువ్వురుఁ సద్గుణో
జ్జ్వల శ్రీహ్రీలును కీర్తి రూపవతులై భాసిల్లు చందాన వ
ర్తిలి భర్తఁ సతతంబుఁ గొల్చెదరు ధాత్రిఁ భర్తృసేవాత్మలై. 65

చ. ఎవరు మహాద్రిఁ ద్రవ్వుటకు హేతువొ దానవఁజేసి సాగరా
ఖ్య వరలు నబ్ధి, యా సగరు గాంచిన వంశములోనివాఁడె మా
ధవ మఖ మూనె నా దశరథక్షితినాథుఁ డతుల్యుఁ డెంచ మా
నవతతి కెల్ల మాన్యుఁడు జనంబుల నేలెడివాఁడు ప్రేముడిఁ. 66

చ. అదె సరయూనదీతటమహోత్తరపుణ్యవనీప్రదేశ మ
య్యదె రఘురాజపౌత్రుఁ డిపు డధ్వర మూనిన పుణ్యభూమి, కో

---

*రాఘవుఁడు = సర్వజ్ఞుఁడు = నారాయణుఁడు.

విదులుగ ఋత్విజుల్ మునులు వీరులు రాజులు బంధుమిత్రులుఁ
ముదమున వచ్చియుండిరి విభూ ! వినుమీ ! త్రయీధ్వనుల్. 67

శా. ఆకర్ణింపుము యాజకోక్తమగు స్వాహానాధముఁ, పావకుం
డా కాకుత్థ్సుని హోమకుండమున నిత్యాహూతుఁడై తుష్టుఁడై
యేకైకాగ్రత నాహుతుల్ గొనుచు లోకేశు న్నిసుం బిల్వగాఁ
నాకంబంటఁగఁజాచు నాల్కలను శ్రీనారాయణా ! కంటివే ! 68

మ. అవె, వాని న్వీను "భద్రమస్తు నృపతే"యఁ భూసురాశీస్సు ల
య్యవె షంతవ్య మటంచు జే డను విధేయత్వస్ఫురద్వాక్యముల్
దివి మార్మ్రోగ వినంగ నయ్యెడి హరీ ! తెమ్మంచు నెవ్వారలా
సవ మం దెయ్యది యెప్డు గోరినను నా సంకల్ప మీడేఱెడిఁ. 69

చ. సకలమహామునుల్ యతులు సాధులు బ్రాహ్మణులుఁ నృపుల్ వధూ
ప్రకరము వృద్ధవార మనపత్యులు బాలురు బీదలుఁ నృపా
లకు మఖముం గనఁ విడుదులఁ వసియించుచునున్నవారు వా
రికిఁ దగురీతి సత్కృతుల జేఁడొనఁగూర్చుఁ ద్వదర్పితంబుగఁ. 70

ఉ. తిన్నకొలంది బల్రుచులఁ దృప్తిని బొందుచు నెల్లవేళలఁ
కన్నుల విందు గాఁగ జనకాండము విందుల నారగించు నా
యన్నపుఁ గూటముల్ గనఁగనౌ హరీ ! యాచన లేదు లే దటఁ
మన్ననఁజేసి యిత్తురు సమంచితరీతి ధనాన్నవస్త్రముల్. 71

ఉ. యాగము లెన్నియో సలిపె నా యజభూపతి వాని సూనుఁడే
రాగము లేనివాఁడు మఖరాజ మనందగు నశ్వమేధముఁ
బాగుగఁ బూర్తిఁజేసియు, నెబాసన దానగుణప్రపూర్ణుఁడై
సాగిలి యాజకాళికిఁ బ్రశాంతముగా నిడె సర్వరాజ్యముఁ. 72

శా. మాకేలా భువి ? వేదముల్ చదువుచుఁ మానాథు సేవించుచుఁ
లోకశ్రేయముఁ గోరువారలము భూలోకంబు పాలింపఁగా
నీకే చెల్లు నటంచు ఋత్విజులు దానిం బుచ్చుకోరైరి, రా
జో కోట్లాది సువర్ణ గో రజిత రాసుల్ వారి కర్పించుటఁ. 73

ఉ. ఆ కనకంబు వెండియును నావుల మందల నన్ని యాజకుల్
చేకొని ఋశ్యశృంగుని వసిష్ఠుని దానము సేయఁగోరుచుఁ

వాకొని రెల్లవారుఁ గన, వారు యథోచితరీతి నన్నియుఁ
లోకుల కిచ్చినారు సురలోకము నేనును జూచుచుండగఁ. 74

గీ. దశరథనరేశుఁ డశ్వమేధంబు సలిపె
విమల ఋశ్యశృంగుండె ఋత్విజుఁడు గాఁగ
నింక కొదు వేమి భూస్థలి నెల్ల, కోర్కి
యొండె కొదు వయ్యె, సవ మెల్లఁ బండు వయ్యె. 75

శా. ఆ లీలఁ మఖవారముల్ సలిపి ధర్మాత్ముండు పుత్రేష్టియుఁ
హేళిఁ బూర్తి యొనర్చుచుండె నిఁక సర్వేశా ! కృశానూజ్జ్వల
జ్వాలాసంభవుఁ డొచ్చుఁ బాయసము ప్రాజాపత్యరూపం బిడుఁ
లీలామానుషవిగ్రహంబు గనఁగా లీనంబు నం దందుమా. 76

గీ. ఓ శ్రియఃపతి ! భవదాజ్ఞ నుర్వి నపుడె
జనన మందెఁ దా లక్ష్మీయంశంబువలన
రాక్షసవధార్థమై యొక్క రమణి యామె
జనకన్నపుఁ డింట సాకఁడో తనయరీతి ! 77

గీ. కమలవాసిని యౌచు నా కమలనేత్ర
రావణుని కంటఁ బడుటయు రాక్షసుండు
తన్నుఁ జంపింపవచ్చినదానిఁగాఁగ
నెంచి యా బాల నొక పెట్టె నుంచఁడొక్కొ ! 78

గీ. అంత సంతృప్తిఁగనకుండ నసురవరుఁడు
విడిచిపుచ్చఁడె జలధిలోఁ బెట్టె నదియె
జనకుపొలమున నాఁగటిచాలునందు
చేతఁబడియుంట నాబాల సీత యయ్యె. 79

గీ. విష్ణుఁ గోరి తపము సల్పు వేదవతిని ;
బలిమిఁ జెరఁబట్టఁబోవ రావణుఁడు మున్ను
అగ్నిఁ దన మేను వేల్చి సీతమ్మ యగుచు
రావణవధార్థమై పునర్జన్మ మందె. 80

క. నీ విల కేఁగుము సీతయు
భూవలయముఁ బ్రోచు నీదు పొలఁతుక తానొ

నీ వీక నవతారముఁ గన
నో వరదా ! భువి కరుగు ముహూర్తము వచ్చెఁ. 81

మ. అనునంతఁ విజయధ్వనుల్ నెలఁగె భూమ్యాకాశము ల్నిండ పా
వనుఁడౌ, భూపతి యధ్వరాంగణమునఁ, వైకుంఠవాసుండు నం
తన యంతర్హితుఁడాయె, దాతయు సురల్ "ధన్యాఃస్మ" యంచుఁ సవం
బునకుం బోయిరి దేవదుందుభులు మార్మ్రోగెఁ జగం బుబ్బగఁ. 82

వసంతతిలకావృత్తము

తేజోమయుం డొకఁడు దివ్యతనుం డయోధ్యన్
భూజాని కిచ్చెదుటఁ బుచ్చె మహాధ్వరాగ్నిఁ
రాజోత్తముం డతనిఁ బ్రాంజలి యౌచుఁ గోరెఁ
వ్యాజంబు లెల్ల గడు భక్తిని నిల్చి యంతఁ. 83

చ. కనకమయప్రదీప్తులను గ్రాలెడు నా పురుషుండు "రాజ్ఞీ !
నిను గరుణించి దేవతలు నీ కిడఁ బంపిరి పాయసంబు దీ
నిని భవదీయభార్యలు వినిర్మలభక్తి భుజింపఁ బుత్త్రులం
గనెదరు పాయసంబుగల కాంచనపాత్ర మిదే గ్రహింపుమా !" 84

చ. అన విని కోసలేశ్వరుఁ డనంతకృపామయమూర్తి నెంచి నె
మ్మనమున పఫ్నిమధ్య నసమానముగా వెలుఁగొందు పూరుషుం
గనుచు సమస్కరించుచు సుకర్మఁ దలంచి ప్రదక్షిణంబుగాఁ
జని కొనునంతఁ బాయసము చయ్యన దేవత యేగె మాయమై. 85

ఆర్యవృత్తము

మునితతియుఁ జనంబులు ప్రమోదము నందిరి భూ
పునిఁ గని దేవతల్ మురిసిపోయిరి యజ్ఞవనిఁ
వనితలు గీతికా మధు రవంబున నింపిరి పా
వనలును మంగళం బనుచుఁ బట్టిరి హారతులఁ. 86

చ. నరపతి ! కాంతు వింక నరనందనులఁ ఫలియించెఁ గర్మ మే
మరిగెద మయ్య యాజ్ఞ నిడుమా యని యేఁగిరి ప్రేక్షకావళుల్
మురియుచు ఋత్విజుల్ చనిరి భూపతి ప్రేముడి నీయ నాఁడు ము
వ్వురుఁ బరమాన్నముం దినిరి పొందిరి తోడనె గర్భచిహ్నముల్. 87

చ. సురలు యథాగతమ్ముగ వసుంధర నిల్చి హవిస్సునొంది యే
గిరి; బహుమానముల్ వడసి కేల్మొగిడించి నరేశ్వరాళి పో
యిరి పరివారముఁ గొనుచు నేఁగె నయోధ్యకు రాజమౌళి భూ
సురులు వసిష్ఠుఁడుఁ నడచుచుం జన ముందుగ హృష్టచిత్తుఁడై. 88

గీ. గర్భవతులైన సతులను గాంచి జేఁడు
పొందు నానంద మెంతెంతొ పొగడ వశమె
ముదుసలితనానఁ దమరాజు పుత్రభాగ్య
మందనుండుట సంతోష మాయెఁ బ్రజకు. 89

మ. ధనధాన్యంబులు లేనివాఁడయిన సంతానంబు వాంఛించు నె
వ్వనివంశంబు తరించుఁ బుత్త్రిఁ డొకఁడేఁ బ్రాప్తింపకున్నన్ సుపు
త్రుని నెవ్వండు గనండొ వాని ప్రతిభల్ నిర్మూలమౌ భాగ్యముల్
వనిలోఁ ద్రోయఁగ నొప్పు వాఁడు గృహముఁ వర్జింపఁగా జెల్లుఁబో. 90

శా. రారాజైనను విజ్ఞుఁడైన మునియై రాజిల్లువాఁడైన లో
కారాధ్యుండయినఁ సుతు న్గనక పూజార్హుండొకో పుత్రుఁ గ్రీ
డారాముండుగఁ బ్రేమ నేర్వని జనుండా ధర్మముల్ దీర్పఁగా
నేరంజాలినవాఁడు ? వానిబ్రతుకే నీచంబు గాదే భువిఁ? 91

గీ. సప్తసంతానములఁ గృతి శాశ్వతంబు,
కాని కృతిభర్తయను, గృతికర్త గాఁగ
నెంద ఱెందఱు యోగ్యులై యుందు రిలను ?
సంతతిని గాంచు టొకటె నిసర్గ మరయ. 92

ఆ. అదియు లేనివాని యాత్మ క్షోభిల్లదో
పుట్టగతులు గలవె పున్నె మున్నె
అనుచు పరితపించు నా దశరథు నన
పత్యత చనుమేళ వచ్చె నంత. 93

## శ్రీరామావతారము

*గీ. నెలలు నిండిన కౌసల్య నిద్రయందు
నప్పుడప్పుడు శ్రీనాథు నాద్యుఁ గాంచి

---

*భారద్వాజరామాయణే పద్మపురాణే ఉత్తరఖండే 47 అధ్యాయే చ.

యిరుగుపొరుగమ్మలకుఁ జెప్పు నెఱుకలేమి
వాసుదేవుండు నిజగర్భవాసి యగుట. 94

గీ. గరుడవాహన మెక్కి లోకంబు లెల్ల
హాయలు మీఱంగ విహరించుచున్నరీతి
స్వప్నమునఁ గాంచి లేచి విస్మయము నొందె
గర్భవాసిని గౌసల్య కాంచలేమి. 95

శా. "ఔరౌరా ! సుకుమార, మారసమ, బాలా యెట్లు నీవుండువో
ఘోరారణ్యములందుఁ ? దల్లి నిటుగా ఘోషింపఁగాఁజేయుదే ?
వీరా !" యంచుఁ దటాలునఁ దనువు కంపింపంగ మేల్కాంచి యా
ధీరస్వాంతయుఁ గారణం బెఱుఁగమిఁ దేవిఁ దలంచె స్మృదిఁ. 96

ఉ. "పోకుము రాక్షసా వెడలిపోకు దురమ్మునఁనుండి నిన్నిదే
కాకులు గద్దలుఁ దినఁగ గాయము చీల్చెద ధర్మరక్షణం
జేకొనినాఁడ" నంచుఁ దనచేతులనుండిన పాప గట్టిగా
వాకొనినట్లు స్వప్నమయి పార్థివపత్ని యదేమొ యంచనున్. 97

ఆ. సవము సల్పి యొక్క సంవత్సరం బాయె
కనులు మూసినంతఁ గాంచు నామె
నీలవర్ణ విష్ణు నిఖిలేశు శ్రీశుని
శంఖచక్రధరుని శౌరి హరిని. 98

చ. సురలు దివిం బ్రవిష్టులయి చూచుచునుండి రయోధ్యపంక భూ
సురతతి దీవెనల్ నలుపుచుండి రయోధ్యనృపాలు నెంచి యా
పురజనులెల్ల వేడ్కమెయి భూపుఁ గనం జనుచున్నవారు సం
బరమున స్త్రీలు కుంకుమలు పట్టుచు బోవుచునున్నవా రదే. 99

ఉ. ఆ యవతారజన్మసమయమ్మున మ్రోగెను దేవదుందుభుల్
గాయకులున్ నటీనటనికాయము పాడుచు నాడి రెల్ల రా
హ్యాయముగా నయోధ్యను సమస్తజగమ్ములయందు నాదినా
రాయణమూర్తి యంతట ధరాస్థలి మానవరూప మెత్తఁగఁ. 100

ఆ. పూల వాన గురిసెఁ బుష్పించె నన భూమి
రాణివాస మెల్ల రాణఁ జెలఁగెఁ

గనులు చెదరిపోయెఁ గౌసల్య కంతట
సూతికాగృహమున సూనుఁ జూడ. 101

ఆ. ఒడలు కంపమొందె నుర్వీశుపత్నికి
మాటరాదు గాని మమతఁ దగులు
శంఖచక్రధరుఁడు సాక్షాత్కరించుటఁ
బుత్రుఁడౌచుఁ దనకుఁ బుట్టి యపుడు. 102

గీ. కలను గనినట్టి పురుషుఁడే కంటఁ బడుటఁ
బూర్వసంస్మృతి యంతలోఁ బొంది సాధ్వి
ధన్యనై తిని నీకు నేఁ దల్లి నైతి
ననుచుఁ జేమోడ్చి విస్మృతినందె నంత. 103

గీ. దివ్యతేజంబుతోడఁ బ్రదీప్త మగుచుఁ
దనరుచుండిన కౌసల్యతనయుఁ డంత
మాయలోఁ బడి తనయుఁడై మాత వినఁగ
నేడ్చెఁ దల్లియుఁ జనుబాల నిచ్చె నంత. 104

గీ. అంగనలు చేరి మంగళహార తిడిరి
దశరథనరేంద్రుఁడో, కడు దాత యయ్యె
నా దినంబున రారాజు హస్తమునకుఁ
గ్రిందనిడు చేయి మఱి యెప్డుఁ గ్రింద లేదు. 105

మ. కమలాక్షు న్గనెఁ జైత్రశుద్ధనవమిఁ గౌసల్య, కైకేయియుఁ
విమలుఁ సత్యపరాక్రముఁ గనె, మహావీరాధివీరద్వయిఁ
సుమనశ్లాఘ్యు సుమిత్ర గాంచె వరుసఁ సోముండు నిల్వఁ గుళీ
రమునందుం గల రిక్కులఁ జననమై రాజిల్లి రా నల్వురుఁ. 106

గీ. ధర్మమయమై వెలుంగు త్రేతాయుగంబు
నం దిరువదినాలుగవ మహాయుగమున
శుభదమగు విళంబిని చైత్ర శుద్ధ నవమి
వినుత గుణరాముఁ డగు రాము జనన దినము. 107

ఆ. దినకరుండు నెత్తి దీప్తిమంతుఁడు గాఁగ
నైదు గ్రహము లుచ్చయందుఁ బడఁగఁ

బుట్టె రామవిభుఁడు పుడమిఁ బునర్వసు
మూడు పాళ్లు గడచిపోయిన తఱి. 108

క. కర్కటకంబున జననం
బర్కుఁడు మేషాదినుండె నాత్మజుఁ గనుచుఁ
గర్కట గురు చంద్రులఁ గని
యర్కుని మిత్రుండు కుజుఁడు నలరెడి నుచ్చఁ. 109

*గీ. మేషమందు బుధుఁడు మీనంబునం గవి
యైదు గ్రహము లుచ్చయందు నిటులు
గలవు సాయన గతి గణితంబు నేయంగ
బుధుని వారమందు బుటినాఁడు. 110

ఉ. ఎంతటిదో విళంబి ; భళిరే ; నవమీ దశమీ తిథి ద్వయం
బెంతటిదో శుభప్రద మరే మధుమాసము ; శుక్లపక్షమే
యెంతయు శుద్ధపక్షము మహిన్ హరి పుట్టిన వేళ లౌట ; లో
కాంతము వీని నెంతురు గదా ; యివి యెంతటి పుణ్యవంతముల్ ; 111

గీ. రామ లక్ష్మణ శత్రుఘ్న రాజసుతులు
కటకరాశిని బుట్టిన కారణంబొ
శీతకిరణుఁడు తద్రాశినేత యయ్యె
నంత సంతృప్తి లేమినా యట వసించె. 112

గీ. మీనలగ్నంబు శుభదమై మించు వేల
అనిమిషగురుండె కడు యోగ్యుఁడౌట యేల
ఆ యుషఃకాలమే శ్రేష్ఠ మయ్యె నేల
భరతుఁడుదయించి నట్టి ప్రభావ మేమొ ? 113

సీ. సతతంబు విధి దీర్చి సర్వజగంబుల
బాంధవుం డగువాని వంశఫలమొ ?
సుతసహస్రముఁ గన్న సుతుఁ డబ్ధిజనకుండు
పూజ్యుండు సగరుని పుణ్యఫలమొ ?

*గోవింద రామాయణము - ఉత్తరకాండనుండి - వియోగాశ్వాసము.

పావన గంగాస్రవంతి ప్రదాత భ
గీరథు నాఁటి సుకృతపుఫలమొ ?
తనదు సర్వస్వమున్ దానంబు సల్పిన
తాతతాతకుఁ గల తపసుఫలమొ ?
గీ. అల దిలీపకృతసుకృతఫలమొ గాక
సర్వక్రతుకర్త యజరాజు శక్తిఫలమొ
తా నొనర్చిన పుణ్యంబొ దశరథునకు
వంశ మిల నిల్చె నెంతటివాఁడొ వాఁడు ! 114

సీ. కౌసల్యపుత్త్రకా కమలాక్ష జనరామ
మహి నేలు బాలకా మంగళంబు
కైకేయిసూనుఁడా లోకైకభరతుఁడా
మహనీయసుగుణుఁడా మంగళంబు
ఓ సుమిత్రాత్మజా యున్మనా లక్ష్మణా
మాన్యుండ వీరుండ మంగళంబు
సకలాస్త్రశస్త్రవిశారదా సౌమిత్రి
మహితాత్మ శత్రుఘ్న మంగళంబు
గీ. మంగళంబు దశరథకుమారులార
మంగళంబు త్రిలోకైకమాన్యులార
మంగళం బిదె రఘువంశమహితులార
మంగళము మంగళము సుకుమారులార. 115

క. అనుచు నయోధ్యను వనితలు
జననాథుని పుత్రకులఁ ద్రిసంధ్యలయందుఁ
జనవుగఁ బాడుచు నెంతురు
తనువుల మఱపొంది తామె తల్లులభంగిఁ. 116

సీ. నారామ శ్రీరామ ననుఁ గన్న జయరామ
వేళ యయ్యెన యుగ్గుపెడుదునయ్య
నిర్మలఘనవర్ణ నిరుపమసుకుమార
పన్నీటి నిధి యిదే భద్రమయ్య

నాదివ్యబింబమా నలినాక్ష కస్తూరి
తిలకం బిదే దిద్ది తీర్తునయ్య
చిన్నారి పొన్నారి శ్రీలఁ బుట్టిన రామ
కనకడోలిక యిదే కునుకుమయ్య
గీ. యిదె దుకూలమ్ము దగు వరియింపుమయ్య
ఇంపుగా వనమాల ధరింపుమయ్య
చిట్టిపొట్టకు స్తన్యంబుఁ బట్టుమయ్య
ముద్దులిడుమయ్య నాతండ్రి మురియుమయ్య. 117

ద్వి. భువనంబు లన్నియుఁ బుట్టించు తండ్రి
అవని నా గర్భమం దవతరించితివె. 118

వటపత్రశాయివై వరలిన తండ్రి
యెటు నీవు పవళింతు వీ తల్లి యొడిని. 119

వేదసౌధమునందు విహరించు తండ్రి
నా దోసిటఁ హాయి లేదందు వొక్కొ. 120

మునిమనోవాసివై ముదమందు తండ్రి
చనవుగా నాచేత మననేర్తు వయ్య. 121

తరల. అరయ నీ భువనత్రయంబును నంబుజాక్ష త్వదీయమా ?
మురిపెముం బురికొల్పు నీ చిఱుబొజ్జయందున దాఁగెనా ?
సరసహాసము నీవునేయ శశాంకమండల మయ్యెనా ?
కరుణఁజిల్కెడి నీదు చూడ్కుల కాంతులే రవి గాంచెనా ? 122

మ. అని యేమో తనలోనఁ దా దలఁచుచుఁ హాసంబునఁ బాలకుఁ
గనుచుఁ బొత్తిటఁజేర్చుచుఁ గులుకుచుఁ గారాముతోఁ బెంచుచుఁ
తనివిందొందక తన్మయత్వమున నిత్యం బుండు కౌసల్య నో
చిన నోమెట్టిదొ రామచంద్రుఁ డుదయించెంగాదె యా తల్లికిఁ. 123

ఉ. ఎంతటివారి కబ్బు జగదీశ్వరుఁ బొత్తిటఁ జేర్చి సాఁకు సా
మంతము కోసలాత్మజసుమా కనఁగల్గె, ఋషీశ్వరాళి యెం
తెంతగ మౌనముద్ర ధరియించియు నిశ్చలయోగు లయ్యు నే
వింతురె కాని వాని కనిపెంచెడి సంతత పుణ్య మబ్బునే ? 124

గీ. ఆపెయే గాదు మువ్వు రిల్లాండ్రు గూడ
దాదులను బిల్వ కెప్పుడుఁ దడయకుండ
దన్మయత నుండి పరిచర్య తామె సలిపి
యాత్మజులఁ బెంచుచుండి రత్యంత ర క్తి. 125

గీ. శిష్టుఁడు త్రికాలవేది వసిష్ఠమౌని
పెట్టునటువంటి పేరెట్లు బీరువోవు
ప్రథితసార్థకనాములై వఱలునట్లు
పెంపు గనుచుండి రవనీశు బిడ్డ లెల్ల. 126

చ. దినదినవర్ధమానులయి తేజము గాంచుచు రాకుమారకుల్
మునులకు వైష్ణవాంశమునఁ బుట్టిన వారుగఁ గన్నవారికిఁ
దనయులు గాఁగ లోకులకుఁ దత్ప్రభుపుత్త్రులు గాఁగ సర్వదా
కన దివిజాళి రక్షకులు గాఁగఁ జరింతు రయోధ్య నిత్యముఁ. 127

తోట. తనయుల్ కడు మెచ్చుచు దాశరథిఁ
ఇనవంశ్యుల వర్తన మిట్లు సదా
జననీ జనకుల్ గన సంతసముఁ
వినిపింతు రయోధ్యను వేడుకగా. 128

గీ. రాఘవుఁడు వేఁటకుం జన రక్ష నూను
విల్లు చేఁబూని సౌమిత్రి వీరవరుఁడు
లక్ష్మణుఁడు లేక రాముఁ డుల్లాసి గాఁడు
తిండియైనఁ దినం డత డుండకున్న. 129

గీ. భరత శత్రుఘ్ను లిట్టులే పరఁగుచుండ్రు
లక్ష్మణానుజుఁ డెంచ విలక్షణుండు
రామ భరతులు తమ్ముల రాగమొంది
మెలఁగుచుందురుసూ తోడిమిత్రులగుచు. 130

ఉ. రాముడు గుఱ్ఱ మెక్కు తఱి రాగముతోడ సుమిత్రసూనుఁ డా
రాముని పజ్జ నిల్చును బరా కొకయింతయు లేక కల్మెముఁ
నీమముతోడఁ బూని మఱి నేరుపుతో నదలించునంత నా
రామము లన్నియుం దిరిగిరా నట నిల్చును గళ్లె మూనఁగన్. 131

శా. అమ్మా రాముఁడ నౌదునా ; జనకు సత్యంతంబు నేవించుచో
నమ్మా యౌదునె లక్ష్మణుండ మన యన్నయ్యఁ సదా గొల్చుచో
నమ్మా నే భరతుండ సుమ్మి రఘురామాసక్తి నే నుందుగా
యమ్మా కైకతనూభవుం గొలువ నౌనా నేనె శత్రుఘ్ననై. 132

శా. అయ్యా నేర్వఁగ లేనె రాము వలె నే నామ్నాయముఁ వేఱు లే
రయ్యా రాము డొకండె మేటి యొకొ శస్త్రాస్త్రంబులన్ సర్వదా
అయ్యా సద్గురుఁడౌ వసిష్ఠ కడఁ జేయన్ నేర్తు శుశ్రూష నే
నయ్యా సత్యపరాక్రమాన్వితుఁడ సుమ్మా లోక రాముండఁగా. 133

శా. ఔరా మీరలు వారికిన్ సముల ఔరౌరా నృపాలాత్మజుల్
ధీరుల్ శూరులు వేదవేత్తలు మహా తేజస్స్వరూపుల్ గుణో
దారుల్ జ్ఞానమయుల్ సమస్తజనసంత్రాణోద్యతుల్ యిద్ధక
ర్మారాధ్యుల్ విమలుల్ సదా జనకనేవాసక్తులఁ వీరుఁ.  134

ఉ. ఆటల పాటలం గలిసి యా నృపపుత్రులతోడివారలై
సాటి గడింతు రేని సిరిసంపద లెన్నియొ గల్గు మీరు మీ
బోంటులు పుట్టినందులకుఁ బుణ్యము లెన్నియొ చేసినట్లుగా
లోటొకయింతలే నటుగ లోకములోఁ దలలెత్తి చూడమే. 135

తోట. జననాథుని పుత్త్రుల శౌర్యగతిఁ
వినుతింగను వర్తన ప్రేముడితోఁ
తనయుల్ వివరింపఁగఁ దండ్రులు తా
రనుచుందు రటుల్ సుతులందఱతోన్. 136

మ. సములై మిత్రులునై ప్రియంవదులునై శాస్త్రంబులఁ ధర్మముల్
తమవెంటఁ దిరుగాడు నెచ్చెలులతోఁ దర్కించుచుఁ నిత్యముఁ
విమలాదర్శకులై చరించెదరు పృథ్వీజాని సత్పుత్రకుల్
రమయిఁ విద్యయుఁ శౌర్యము ధృతియునుఁ రాజిల్లి వెంటాడఁగా. 137

ఉ. ఎన్నికఁగన్న రాఘవులనే జను లెల్ల రయోధ్య ; రాజ్యమం
దన్నిపురంబులఁ మునుల యాశ్రమభూముల వాడవాడలఁ
సన్నుతి సేయుచుండుటను సంతతముఁ బరదేశవాసి యే
తెన్నునఁబోయినఁ వినుపదింబదిగా రఘురామనామమే. 138

గీ. ఇంక దశరథేశునకున్నె యిఁ గొఱంత
పుత్రులను గాంచుటయె కాదు పుత్రులెల్ల
దీర్ఘదర్శులు విజ్ఞులు ధీరవరులు
నైరి సంతతసంతుష్టఁ డతఁడు గాఁడొ! 139

గీ. తల్లిదండ్రుల సంతుష్టిఁ దనుపుచుండి
యుపనయనమొంది సర్వజ్ఞులో యనంగ
బ్రహ్మచర్యాశ్రమంబున వరలు దాశ
రథులు బాలు రయ్యును జనప్రథను గనరొ! 140

## ఆశ్వాసాంత పద్యములు

గీ. నిన్నుఁ గాంచినవారల సన్నుతిఁ గని
నిన్నుఁ గాంచినవారల మన్ననఁ గని
నిన్నుఁ దరిఁజేరువారల నెమ్మిని గని
నన్నె కృపఁజూడ వేల రామన్న నీవు. 1

ఉ. నీ గుణదర్పబాహుబలనిస్తులకాంతి పరాక్రమోన్నతో
ద్యోగములఁ సుధామయమృదూక్తి, వశీకరశక్తి, భక్తియై
సాగిలి మ్రొక్కువారి కిడఁజాలవ? సత్యపరాక్రమమ్మునఁ
ద్యాగము మాత్ర మిచ్చెదొ! యిహంబునఁ గష్టములే యెదుర్కొనఁ. 2

గీ. ధార్మికుఁడ వీవ యేది నీ ధర్మ మిపుడు
సర్వమును నీదు విధియని సైచుచుంటి
నెన్నటికిమాఱు నీ విధి యింతచేసి
కరుణ వహియింపవా, నినుగాంచునట్లు. 3

గీ. కష్టములఁ దూట్లు వడె మేను గర్వ ముడిగె
వ్యర్థము స్వయంకృషి, విధియు, వదల దాయె
రాత్రియేకాని యెన్నఁడు రాద పవలు
రాత్రియందైన నొకచుక్క రాదె దేవ? 4

గీ. ఆర్తుఁడ, నిశీథసమయమ్ము, నవల నివలఁ
బోవఁ దరికానరాదు, నాబోటివాఁ డొ

కండు తోడైనలేఁడుగా, కర్మ మిట్లు
కట్టి కుడుపునె దేవలోకమ్మునందు. 5

మ. నిను భావించి తరింపనెంతురు గదా నిర్భాగ్యులౌ నన్నుఁ బో
లిన వారిల్ గరుణాపయోధివయి జాలిం జెఁదవేమయ్య ! యిం
కను నన్నిట్లు పరీక్ష సేయఁదగునా కామ్యమ్ము సర్వమ్ము వో
యెను, ధర్మార్థమెయైన నాదెసకు రమ్మీ దర్శనంబీయుమీ. 6

శా. రామా, తండ్రి, 'నమో' యటంచు నిటు లేరా నిర్దయా పిల్తు, నే
మీ మర్యాద ! తపింపఁజేసి పిలిపింతే నిన్ను సంతోషసం
ధామమ్మౌ హృదయానురక్తిమెయి దాదాయంచుఁ బిల్పింప లే
వేమీ ! సిగ్గిల వేల ? యీ మహిమ నీకే చెల్లురా ! రాఘవా ! 7

మ. కలలో విన్న తెఱంగుపాటియగునా, కాదంచుఁ బోనాడి నీ
తలఁపుల్ ; లోకహితార్థమౌ మనుగడఁ ధర్మమ్ముగా నెంచి వ
ర్తిలుచుంటిన్ సుఖదుఃఖనాశనము గాదే, యీగతిఁ, సర్వక
ర్మల పీడంగలవాఁడె ధన్యుఁడగునా రాముం గనఁ, రాఘవా ! 8

చ. ఫలము త్యజించి కర్మతతిఁ బాల్గొనుచే తగుదారియంచుఁ బె
ద్దలు మును చెప్పియుంట నదె ధర్మముగా శిరసావహించి వ
ర్తిల, పతితస్థితుల్ వడి దరిఁ గుమిగూడెడి వాని దాటఁగా
గల కృషి, సంఘమం దెపుడుఁ గష్టమిలే కలిగించె రాఘవా ! 9

ఉ. చేతుల మోడ్చి నీ భజన సేయుటయే తగుఁ, గన్ను మూసి నిఁ
చేతమునందు నిల్పి మునిసేవిత తావకదివ్యరూపు సం
పాతము లేని భావన, సుభక్తిని గాంచఁగ నొప్పు, జన్మసం
ఘాతవిపత్పరంపరల గాయములన్నియు మాన రాఘవా ! 10

గీ. ఎన్నియో దారులంబట్టి యింతదనుక
నిన్నుఁ గాంచెడి సాధన నియతి నుంటి
కర్మలంబూని కడగండ్లఁ గాంచినాఁడ
కర్మవిరహితభక్తి నిన్ గాంచఁగలన ? 11

మ. అల తాఁబేటివిధాన, నీ యవయవవ్యాపారమున్ వీడి, లో
పల బంధించుచు వాని ; నీ స్మరణనే, భక్తిఁ దివారాత్రముల్

సలుపన్ బూనుదు, సర్వధర్మములు నా సాంగత్యమున్ వీడ, నా
తల, నీ పాదంబుల నుంతు, నంతటితొ నిన్ దర్శింతునా రాఘవా !

ఉ. రేలఁ జరించెదొక్కొ కనుఱెప్పల మూయఁగఁ జూడవత్తు వీ
వేల ? దినంబునన్ సతము నెంతయొ నిఁ గనఁగోరువాఁడ నీ
లీల కిదే ఘనంబ ! పవలే స్వశరీరముతోఁడ భక్తు నే
వేళనొ చూడరమ్ము మురిపెమ్మున నిన్ విడనాఁడ రాఘవా ! 13

ఉ. దొంగ చరించువేళ నిశ దోర్బలవంతుఁడవున్ ప్రభుండ వే
భంగి నిశాచరత్వమున భక్తులకున్ గలలందు మాత్రమే
పొంగుచు దర్శనం బిడెడి పోకడలన్ వహియించినావు ? నిన్
నింగి వెలుంగునన్ బగటనే సతమున్ గననెంతు రాఘవా ! 14

ఉ. నీవు జగత్ప్రభుండ వవనిన్ సృజియించినవాని తండ్రివిన్
చావులు పుట్టుకల్ గనని శాశ్వతమూ ర్తి వనాదిమూ ర్తివిన్
నీవ నిశాచరుండవయి నీదగువారలఁ జూడవచ్చుటల్
దేవ త్వదీయ దివ్యగుణ దీప్తికి నిద్దియు మచ్చ రాఘవా ! 15

ఉ. కానిపనిన్ దగుల్కొనుచుఁ గావఁగఁ గోరెడివాఁడఁ గాను నే
గానియుగాని నన్యులది కైవసముం గొని నీదు పూజలన్
బూనినవాఁడఁ గాను సిరి పుట్టుకతోడుత నబ్బె దాననే
మానము వీడకుండ నభిమానముతో నిను గొల్తు రాఘవా ! 16

ఉ. మోసమునన్ నవాబు ధనముం గొని భక్తిని నీదు పూజలన్
జేసినవానిఁ గాచితివి చెచ్చెర దారులఁ గొట్టి కొట్టి నీ
బాసలు వ్రాసినట్టి ముని పల్కులు నీ చెవి సోఁకెకాదె నా
దోస మదేమి ? నా వినుతి తుష్టినొసంగదొ ! నీకు రాఘవా ! 17

మ. అపరాధిన్ ననుఁ గావుమీ యనను నన్యాక్రాంతచిత్తుండ నన్
గృపతోఁ జూడు మటంచుఁ గోరను సుమీ ! కేల్మోడ్చుటల్ దుష్కృతా
తపతప్తుండ నటంచు గాదు పుటుకల్ తప్పించు నారాయణుం
డపవిద్యన్ నశియింపఁజేసి యనియే యర్చింతు నిన్ రాఘవా ! 18

గీ. గర్భవాస మొనర్చుచు గర్భనరక
మనుభవించెడివేధలో జననమొంచు

నిన్ను సంస్మృతియందుంచనేర నైతి
పరమపురుష! క్షమింపు మీ పతితజీవి. 19

గీ. యౌవనప్రాప్తి నీ జన్మ మఖిలమంచు
ప్రకృతిలోఁ బడి యింద్రియవశుఁడ నగుచు
నిన్ను సత మెంచు మనుగడ నేర్వనైతి
పరమపురుష! క్షమింపు మీ పతితజీవి. 20

గీ. వయసు చనె దేహమో రోగబాధఁ గ్రుంగు
పలుతెఱంగుల సంసారబాధ లెగసి
చుట్టు ముట్టుట నీ స్మృతి పట్టు సడలె
పరమపురుష క్షమింపు మీ పతితజీవి. 21

గీ. కోరి భజియింతు మిగిలిన కొన్ని నాళ్ళు
శ్లేష్మ మవసానగతి దరిఁజేరుదాఁక
మాట పడిపోయి స్మృతి దప్పి మనెడి దాఁక
పరమపురుష! క్షమింపు మీ పతితజీవి. 22

ఉ. ఆది జనించినట్టి నెలవా విడి, వీడుచు వంశకర్త సం
పాదన అగ్రహారమును, బాసితి ఏఱుఱు నల్బదేండ్లు న
మ్మోదముతో వసించి యశముం గడియించిన తావు, హైదరా
బాదున కేల వచ్చితి నపారపురాకృతకర్మ మెట్టిదో! 23

ఉ. ఐదు గృహమ్ము లమ్మి యిపు డారవ రేకుల యింట హైదరా
బాదు నివాసినైతిఁ జనెఁ బాడియుఁ బంట పొలమ్ము లన్ని సం
పాదన సున్న జీర్ణగతి పట్టి రుజావృత మయ్యె దేహ మిం
కేది శరణ్య మయ్య సుఖియింపఁ ద్వదర్చన తప్ప రాఘవా! 24

ఉ. ఏడనొ! మేడనో నదినొ యింటనొ వాడనొ రోడ్డుమీదనో
నీడనొ యెండనో హితుల నెమ్మి లభించునొ లేదొ బాంధవుల్
గూడునొ కూడరో యెఱుగకుండ హతాన్మరణంబొ యేమియున్
జాడ యొకింత యేని గనఁజాలముగా తుదిఁ గూర్చి రాఘవా! 25

చ. తుది యిదె వచ్చెనంచు గడుఁ దుష్టిని నీ పదయుగ్మపూజకున్
మది గలిగెఁ గ్రహింపు మిక మానక నీ స్మరణార్చనల్ పరం

పదమును జూడఁ బాంథునిగ వచ్చెద నీవెనువెంటనే, భవ
త్పదముల నెత్తి నుంచుకొని భక్తుని నఁ గనరమ్ము రాఘవా ! 26

చ. సలలిత రామతారకము సంస్మృతియందున నుంచి నేఁటికిఁ
నలుబది యేండ్లు నిండె నిను నా హృది నిల్పి జపించుచుఁ సదా
ఫలిత మొకింతయేని మది భావనసేయ, జనించె నేఁటికిఁ
వలపు నినుఁ గనంగ యిక వత్తువ: రావ: మహాత్మ? రాఘవా ! 27

అవతారాశ్వాసము సంపూర్ణము.

★

ఓమ్

శ్రీరామాయ నమః

# శ్రీ గోవింద రామాయణము

## 'సీతారామమ్'

### బాలకాండ

### 3. శరణాగతాశ్వాసము

క. రక్షణ దక్షుఁడ వనియో
మోక్షము నీయంగఁజాలు పూజ్యుఁడ వనియో
సాక్షిద్భర్తవె యనియో
కక్షనొ శరణన్న నీవు కావవె రామా ! 1

### దశరథుని కొల్వు

ఉ. ఆతని కేమి లోటు సకలావనినాథుల నాథుఁడైన వి
ఖ్యాతుఁడు పౌరజానపదకాండములఁ దయ నేలువాఁడు సం
ప్రీతిని వైరిఁ ద్రోవఁగల వీరుఁడు వేదవిదుండు పూజ్యుఁడుఁ
పూతమునీశబాంధవుఁ డపూర్వమహాబలసన్నివిష్టుఁడుఁ. 2

గీ. అతఁడు రాజర్షియయ్యు బ్రహ్మర్షి నాఁగ
దనరువాఁడు నిరంతరధర్మరతుఁడు
ఆతఁ డతులపరాక్రముం డతిరథుండు
దీర్ఘదర్శియు యజ్వయుఁ దేజువాఁడు. 3

గీ. అతఁడు సత్యరతుండు ధర్మార్థకామ
ముల ననుష్ఠించువాఁడు నిప్పువలె వెల్గు
వైన్యము గలట్టివాఁడు నిక్ష్వాకునృపుఁడు
ప్రథితశస్త్రాస్త్రగణమహాబలయుతుండు. 4

గీ. సింధు కాంభోజ బాహ్లీకసీమలందు
నుత్తమోత్తమహయ మొండు నుండకుండ

నెచటఁ బుట్టిన నవ్వాని నెల్లఁ దనదు
రాజ్యమున సాఁక దెచ్చు రారాజతండు. 5

ఆ సమదగజచయమ్ము సాఁకఁగా దొరకునె
యరుదు వింధ్యగిరి హిమాద్రులందు
ఎవనితరము చేర్ప నిభజాతు లన్నింటి
దశరథుం డొకండె తగినవాఁడు. 6

గీ. సంతత వసిష్ఠమునిచంద్ర సంయుతుండు
మహితశాస్త్రార్థవిదుఁడు సుమంత్రియుతుఁడు
బాహుబలశౌర్యదర్పవిభాసితుండు
ధర్మ మెఱఁగాయ నొల్లని ధార్మికుండు 7

గీ. అయ్యు బాలుని శ్రీరాము నాత్మభవుని
శరణుగొనియున్నరీతిగా సతము నొక్క
క్షణమె యైనను నాతని జాడ నీడ
వినక కానక యుండఁ డా పృథివినేత. 8

శా. శ్రీరామా యను మాటమాటకును రాజీవాక్ష పుత్రా యిటుల్
రారమ్మంచును జెప్పుచుండు నొడి, గారాముల్ గడున్ జిందఁగా
మారామున్ గనకుండ మూర్ఛనుచుఁ బ్రేమ న్సంతతానందుఁడై
సారాచారవిచారుఁడై దశరథక్ష్మాభర్త యేలుఁ భువిన్. 9

ఉ. ఆ పురి పే రయోధ్య నిజ మన్యులకున్ జొరరాని కోట, యే
తాపము లేక నా దశరథప్రభు వేలెడి వాడ సజ్జనుల్
కాఁపురముండు నీడ రఘుకాంతులకున్ వసియించు దుర్గమై
యేపు గనెఁ యశంబున మహిఁ సరిపోలక యే ప్రదేశముఁ. 10

చ. అరుదు గదా స్వదేశజను లార్తినిఁ బొందెడి కాల; మన్యులో
తరుగదుగా గుణప్రతిభ ధర్మవిధంబు నభంగమే కదా
యరుల జయింపఁగా దశరథావనిపాల యటంచు నేరొ యా
తురమున రాని రోజు కలదో యతఁ డేలుచునుండ రాజ్యముఁ. 11

## విశ్వామిత్రుని రాక

ఉ. అత్తఱి యొక్కనాఁడు వసుధాపతి మౌనులఁ గూడి కొల్వునన్
చిత్తము పల్లవింపఁగ వసిష్ఠుఁడు దెల్పెడి ధర్మసూక్తులన్
బత్తిని నాలకించు తఱి వచ్చెను కౌశికుఁ, డంత రాజు చే
యెత్తి నమస్కరించి ముని కిట్టులు పల్కె సపర్యపిమ్మటన్. 12

శా. మీ రేతెంచుటయే ఋణంబు నమృతంబే యబ్ధి నట్లుండె న
న్నారీరత్నము భార్యయై సుతుఁడు జన్మంబంద నెట్లుండునో
వారిం గోరి తపించుచుండఁగఁ గడున్ వర్షింప నెట్లుండునో
యే రీతిన్ నిధి చిక్కనుండు నటుగా నేనైతి మీ రాకచే. 13

గీ. బ్రహ్మతేజ ! స్వాగతము మదాభాగ్య మేమొ ?
ఆత్మజుల వివాహమ్ము లే నాత్మఁ దలఁప
మీర లరుదెంచినా రిట్లు మేదినీశుఁ
డీయఁగల దేమి ? సత్పాత్రుఁ డిపుడు దొరకె. 14

ఆ. నీదు రాకకతన నినుఁ గనుఁగొంటను
బుణ్యతీర్థ మిపుడె పొందినాఁడఁ
బరమధర్మ మెల్లఁ బ్రాప్తించెఁగా నేఁడు
లభ్య మాయె సుమ్మి యభ్యుదయము. 15

ఆ. కార్య మేదియైనఁ గౌశికా ! నెఱవేర్తు
సంశయింపవలదు శక్తిఁగూర్చి
దైవ మీవు నాకు ధర్మపరాయణా !
ధర్మకర్మ నేయఁదలచువాఁడ. 16

క. రోమంబులు పులకింపఁగ
భూమీశునిమాట వించు మోదముతో వి
శ్వామిత్రుం డను "రాజా,
సామాన్యుండవె నినుఁగన సర్వం బబ్బున్." 17

## విశ్వామిత్రుని కోరిక

మ. పురముల్ గోశము గ్రామముల్ స్వజనులుల్ భూనాథ క్షేమంబె? యె
ల్లరు సామంతనృపుల్ వశంవదులె ? లీలన్ మిత్రులన్ జూతువే

యరివర్గంబు జయించితే యిహపరవ్యాప్తంబులౌ కార్యముల్
నెరవేర్పఁ దెనుదీయకుందువె జనానీకప్రమోదంబుగఁ. 18

ఉ. విందుగ నీ సపర్య రఘువీర, సుమంత్రియుతా, మునిప్రియా,
పొందితి, వాంఛితార్థమిడఁ బూనిక దెల్పినవాఁడవౌట సా
నందుఁడ నైతి మీ కులగురుణంబె సుమా వర మిట్లు కోరకే
ముందుగ నిచ్చుచుంట వృథ పుచ్చకయుంట యదెట్టిదేనియుఁ. 19

ద్వి. ఉత్తముఁడు వసిష్ఠుఁ డుపదేశికుండు
క్రొత్తయే నుడిదీర్పఁ గోసలేశులకు ? 20

క. అనుచు వసిష్ఠుని దక్కిన
మునులను గని క్షేమ మరసి భూపతి మంత్రుల్
వినఁగాఁ గౌశికుఁ డిట్లను
జననాథా ! రాకకతము సర్వము వినుమా. 21

చ. మునులును యోగులుఁ విపినభూమి పయఃఫలమూలభక్షణఁ
మనరొకొ నీ వెఱుంగవొకొ ? మాధవుఁ గొల్చెడివారు రాజ్యముం
గొనరు తపమ్మె సిద్ధి గనఁ గోరెద రెప్పుడు నే నొకండు సి
ద్ధిని బడయంగ నెంచి మఖదీక్షను బూనితిఁ గాని; భూవరా! 22

ఉ. ఘోరతపమ్ము నేయుచు నకుంఠితతేజము నొంది యెట్టిహిం
కారము వీడకుండ మమకారమునం బడువాఁడు సిద్ధినిఁ
జేరఁడొ యట్లె నా వ్రతముఁ జేడ్వడె నిర్వురు కామరూపులౌ
వీరులు శిక్షితుల్ సవనవిఘ్ను మొనర్చుటఁ బాటి వచ్చితిఁ. 23

గీ. అధిప మారీచుఁడు సుబాహుఁ డసురు లౌట
మాంసయుతరక్తధారల మలినపఱిచి
రమలమఖవేది నే సిద్ధి నందుపట్ల
వారి గుఱి దాఁటఁగా నిటఁ జేరినాఁడ. 24

ఉ. శాప మొసంగు నంతట నిశాచరు లిర్వురు నేలఁగూలరే
రూపఱి పోరె సిద్ధికి నిరోధ మొనర్పఁగ నూరకుండునే
బాపఁ డటంచుఁ బల్కెదవొ పార్థివ ! కోపవశుండ నౌచు నే
శాప మొసంగియున్న ననుఁ జయ్యనఁ గ్రోధముఁ గూడఁ బొందదే.

ఉ. వచ్చితి నందుచేత రఘువంశసుధాకరు నాశ్రయింపఁగా
సచ్చరితా ! స్వపుత్రకుని సత్యపరాక్రము రాము శూరునిఁ
గుచ్చుగఁ బిల్లజుట్టుగల కోమలు మీ సుకుమారు జ్యేష్ఠు నా
కిచ్చిన రాక్షసుల్ మడియరే త్రుటి, రాముని నా కొసంగుమా 26

ఉ. ఏమని యెంతువో రఘుపతీ ! భవదీయకుమారుఁగూర్చి మీ
రాముఁడు దివ్యతేజమున రక్కసు లందఱ విఘ్నకారులఁ
భూమిని గూల్ప శక్తుఁడు నమోఘబలుండును నాదు రక్షణఁ
క్షేమము గల్గు నిశ్చయము శ్రేయమె గూర్తు ననేక రీతులఁ. 27

శా. ముల్లోకంబుల ఖ్యాతిఁబొందఁగలుగుఁ ముమ్మాటికి న్నమ్ముమీ
విల్లుఁ రాముఁడు పూనుచో నిరువురుఁ వే పాఱరే, నిల్తురే ?
తెల్లం బియ్యది వారి ప్రాణహరుఁడౌ ధీరుండు రాముండె సం
ధిల్లెఁ మృత్యువు వీర్య గర్వితుల కెంతే పాపులౌ వారికిఁ. 28

చ. ప్రతిన యొనర్చుచుంటి నిదె రాము నొసంగిన రాక్షసద్వయిఁ
హత మొనరించినఁ్లై భవదాత్మఁ దలంపకు పుత్రమైత్రి, నె
నతఁ డెవరో యెఱుంగుదు, మహాత్ముఁడు సత్య పరాక్రముండహో !
ఆతనిని మీ గురుం డెఱుఁగు నా మునికోటి యెఱుంగు నాతనిఁ. 29

చ. అరమరలేక నీదు సచివాగ్రణి లందఱు నా వసిష్ఠుఁడుఁ
వరగుణ రామచంద్రు రఘువర్యునిఁ బంపు ననుగ్రహించినఁ
ధరణిపయిఁ ద్వదీయకృతధర్మము కీర్తియు శాశ్వతంబుగా
వరల నభీప్సితంబయిన పార్థివ ! రాముని నా కొసంగుమా. 30

చ. తడ వొనరింతువో క్రతువిధంబున వేళ యతిక్రమించు నీ
యెడఁద విచారమొందఁ దగునే దశరాత్రములై నఁ జాలు నా
కిడ నలినాక్ష భద్రమగు నెంతయు నీకు, మునిశ్చయంబ యీ
కడపటి కోర్కిఁ దీర్పఁదగు క్ష్మాధవ ! రాముని నా కొసంగుమా. 31

## దశరథుని అనంగీకారము

చ. మునివరు మాటలన్ విని ప్రమోదముఁ జూపక భూభుజుండు నె
మ్మనమునఁ గించ నొంది క్షణమాత్రము సంజ్ఞనుగూడ వీడి యే

మనవలెనో యెఱుంగక భయంబునఁ గంపితగాత్రుఁడౌచుఁ బ
లెక్కను వినయంబుతోడ ఋషికిన్ మది మెల్లనఁ గూడఁదీయుచున్.

ఉ. ఆలము నేయఁగాఁ గలుగునా పసునాఅవయేఁడు పోని నా
బాలుఁడు నా ప్రియుండు పలువత్సరముల్ తపముండి కాంచి యే
వేళను వీడనట్టి యరవిందదళాక్షుఁడు జ్యేష్ఠపుత్రునే
యేల వరించినావు తగునే యిది; రాముఁడు రాఁడు కౌశికా ! 33

ఉ. రక్కసిమూక యెల్లరు పరంపరగా భువిఁ ద్రెళ్లరొక్కొ నే
నొక్కఁడ వత్తు నేనె ధను వూనుదు నాదు మహాబలంబు నీ
ప్రక్కన నిల్చి యాగము సురక్షిత మయ్యెడి నడ్డు రాఁగలాఁ
డుక్కఱి నల్లెై; సంశయము నొందకు, రాముఁడు రాఁడు కౌశికా ! 34

చ. పదియునునాలె యేండ్లు గలవాఁడు కృతాస్త్రబలుండు గాఁడు కో
విదుఁడును గాఁడు యుద్ధమున వెంబఁ గొనఁ బనితీఱునే విశా
రదుఁడును గాఁడు మాయరణరంగములం దసురాళిరీతి ; నే
బ్రదుక ముహూర్తముఁ విడీచి రాముని, రాముఁడు రాఁడు కౌశికా !

మ. అయినఁ కాదని యందు వేని రఘురామాసక్తతఁ, నేనునుఁ
బయనం బయ్యెద నా బలంబుఁ గొని విశ్వామిత్ర పోకార్ప నీ
పయి నుంకించెడి యజ్ఞవిఘ్నకరులఁ వా రెవ్వరో సర్వముఁ
దయతోఁ దెల్పిన నట్టి వ్యూహముల సంధానమ్మునఁ గావించెదఁ. 36

చ. అనఁగ నృపుండు మౌని యిటు లాడగసాగె, నృపాల ! సర్వముఁ
వినుము, పులస్త్యవంశజుడు వీరుఁడు రాక్షసరాజు రావణుం
డను నొక దైత్యుఁ డుండె, నజుఁ డాతని కిచ్చె వరంబు, దాన నే
చును భువనత్రయం బెపుడు, స్రుక్కెడు లోకము వాని చేష్టలఁ. 37

గీ. విశ్రవసుమౌని పుత్రు కుబేరు తమ్ము
దైత్యనాథుని నెఱుఁగవే తరలివచ్చు
నతఁడె మఖవిఘ్నమొనరింప, నతఁడు రాని
పట్ల మారీచుని సుబాహుఁ బంపుచుండు. 38

శా. నేనేఁ జాలను దుష్టరావణునితో నిల్వంగఁ గయ్యంబునఁ
మౌనీ ! నా బలగంబు లెల్ల మడియఁ మార్కొన్నచో రావణుఁ

వానిఁ డీకొనువాఁడె బాలకుఁడు దేవానీకమే డుల్లు న
వ్వానిఁ దార్కొని, నేను నా బలము నా బాలుండు నోడింతుమే. 39

ఉ. సుందుఁడు వాని తమ్ముఁ డుపసుందుఁడు గన్నసుతుల్ క్రతుక్షితిఁ
జిందులు ద్రొక్కుచుండఁగ నజేయులు వారల డీకొనంగ నా
బొందె తరింపఁజేయఁగల పుత్రకు బాలకుఁ గోరు దేల యే
మందు నొసంగఁజాలను మదాత్మజు బాలకు నీకుఁ గౌశికా! 40

చ. కరుణ వహింపు మయ్య కసిగందును గోరకు మయ్య నీవకా
గురుఁడవు దైవతంబవును గోపము నేయకు మయ్య, వీఁడ సం
గర మొనరించు టయ్య కలకాల మధాగ్యుఁడ నైతి నయ్య నా
చిఱుతని వీడు మయ్య మఱి చెడ్డఁదలంపకు మయ్య కౌశికా! 41

## కౌశికుని పట్టుదల

ఉ. ఆనతితో నిటుల్ దశరథావనినాథుఁడు పుత్రమైత్రికిఁ
లోనయి విన్నవించు నుడి లోఁదలపోయుచు నా మహర్షి తే
జోనయనాగ్ని ప్రజ్వరిలు చూడ్కులఁ బల్కఁగసాఁగె నిట్లు "లో
మానవనాథ, నీకె తగు మాటల ముందుగఁ జెప్పవైతివే. 42

ఉ. కేవలకర్మకుండవు, ప్రకీర్ణతపస్సితయోగమగ్నుఁడఁ
బీవన క్రోధభారమున నిండినవాఁడవు, నే జటాధరం
బే వహియింతు, రాజసుఁడ వీవు, మదీయము సాత్వికంబె, యిం
కీవు సుతాభిమానుఁడవె, యేను జగజ్జనకాభిమానుఁడఁ. 43

ఉ. నీవొకొ భోగమే కనుదు నేనొకొ యోగము నభ్యసించితిఁ
నీవు సుతేష్టి సల్పితివి నేనొ తదిష్టిని బూర్తిచేసితిఁ
నీ విల ధర్మకామముల నెంతువు నాకగు ధర్మమోక్షముల్
నీవయథార్థముఁ గనఁగ నేర్చినవాఁడవు? రాము నీయవా? 44

ఉ. ఆడిన మాట తప్పితె? మహాయశ మందిన కోసలేశ! యె
వ్వాఁడును లేఁడు మీ కులమువాఁ డిటు లిత్తును గోర్కియంచు మా
టాడిన వాఁడు; నేఁడు మొద లన్వయ మెల్ల గళంక మొందు నీ
వేడ యసత్య మేడ సుఖియించుట యేడ సబాంధవంబుగఁ. 45

## వశిష్ఠుని హితోపదేశము

చ. గురుఁడు వశిష్ఠుఁ డంత మునికుంజరు రోషపరీతబుద్ధి భూ
వరు మమకారముం గనుచు వారికిఁ దారఁగ జూప నెంచి లో
నరసియెయుంట సర్వము, మహర్షియుఁ దానయియుంట ధర్మత
త్పరుఁడయి జేనితో హితము పల్కఁగసాఁగె వినన్ సభాసదుల్. 46

ఉ. నీ కులమందుఁ బుట్టిరి పునీతులు సంతతసత్యసంధు లి
క్ష్వాకుసువంశసంభవులు వారలు ధర్మపరాయణుల్ సదా
శ్రీకరదివ్యసువ్రతులు చేసి రనూనమహాసుదానముల్
నీ కిది యర్హ మౌనె ధరణీశ, స్వధర్మము వీడనెంతువే. 47

గీ. మూఁడు లోకంబులను ఖ్యాతిఁ బొందినావు
ధర్మమూర్తి వధర్మంబు తగదు తగదు
ప్రతిన నెరవేర్పుమీ రఘువంశజాత
వీడుమీ రాము రాముని వీడు మిపుడె. 48

గీ. దానఫలమును సప్తసంతానఫలము
సత్యసంధత తొలఁగిన సమసిపోవు
యజ్ఞయాగాదికర్మల నాచరించి
యిపుడె వీడెదొ ప్రతిన పుత్రేషణమున. 49

ఉ. ఆతఁడు భాగ్యభోగ్యము లనంతముగాఁ గలవాఁడె యయ్యు వి
ఖ్యాతనృపాలుఁడయ్యు వివిధాస్త్రచయాన్వితుఁ డయ్యు మౌనియై
వీతభయానురాగముల విప్రమహర్షియు నయ్యు, రాము సం
ప్రీతి వరింప, నీ విడక వేఱువిధంబు దలంప ధర్మమా ? 50

చ. అతఁ డొక చిన్నవాఁడును కృతాస్త్రచయుండునుగాని బాలుఁ డా
అతిబలులైన రాక్షసుల నాహవమం దెదిరింపఁగల్గునే
సుతుఁడను మాట వీడి పరిశుద్ధమనంబునఁ బంపు రాము మీ
హితుఁడయి వచ్చెఁ గౌశికుఁ డహీనబలుం డరిఁ జంపఁగల్గియున్. 51

మ. శతదివ్యాస్త్రమహాబలాన్వితుఁడు విశ్వామిత్రుఁ డోరాజ ! యా
యితముంజేయఁగలం డతం డెపుడు నూత్నాస్త్రంబులంగూడ సం

తతధర్మాత్ముఁడు సర్వశాస్త్రవిదుఁడుం దా సర్వ మర్పింప నీ
సుతుకుఁ వచ్చినవాఁడు, రాము నిడుమీ శుద్ధాంతరంగమ్ముతోన్. 52

దశరథుఁడు రామునిఁ బంపుట

చ. కులగురువాక్యము ల్వినుచుఁ గోసలనేత ప్రసన్నచిత్తుఁడై
కలఁతను వీడి రాము నిడఁ గౌశికమౌనికి లోఁదలంచుచుఁ
బిలిచెను రామలక్ష్మణుల, వే చనుదెంచిరి వారు దివ్యమం
గళకరు లౌచుఁ, దండ్రిసముఖంబున నిల్చిరి బద్ధహస్తులై. 53

చ. దరహసితాననుండు వసుధాపతి యంతట రాముఁ బిల్చి యా
దరమున మంగళంబను నితాంతశుభంబగుఁ గాత నీ కనుఁ
బరమమునీంద్రసన్నిధి విధాసురసత్యపరాక్రముండవై
వరలెదు గాత నీ వనుచు బాలుని మూర్కొను నిండు ప్రేముడిఁ. 54

గీ. రాజ్ఞి యానందబాష్పముల్ రాలఁ బుత్రు
నల్ల నొడిఁజేర్చి యక్షతల్ చల్లె, నతఁడొ
మాటిమాటికి మూర్కొను మాత కపుడు
నంజలి ఘటించె మంగళం బనెను తల్లి. 55

గీ. లోకబాంధవాంశ వహించి లోక మెల్ల
రక్షణముసేయఁ బుట్టిన రామచంద్ర
సముఁడు ధర్మార్థకామమోక్షముల నెఱుఁగుఁ
గౌశికుఁ డితండు, వచ్చె నీకాంక్ష నిటకు. 56

గీ. అని వసిష్ఠుండు మంగళ మనుచుఁ బలికి
రాము నభిమంత్రితునిఁ జేసె రాజరాజు
కౌశికున కిచ్చె రాము లోకంబు మెచ్చ
శంఖదుందుభినిర్ఘోష చదల నిండ. 57

మ. మునులుఁ విప్రులు దల్లిదండ్రులును సమ్మోదంబుతో మంగళం
బని యాశీస్సు లొసంగుచుండ సుర లాహ్లాదంబునఁ బుష్పవృ
ష్టిని గల్పింపఁ గడంగ నక్షతలఁ బూజింపఁ జనం బెల్ల, త్రో
వను బట్టించెను రామలక్ష్మణుల విశ్వామిత్రుఁ డాత్మార్థమై. 58

ఆ. దొరకరాని దేదొ దొరకిన చందాన
నద్ది విడువరాని దై నయట్లు
తనువు పొంగ మనసు తత్పరమై యుండ
గాధిసుతుఁడు నడువఁగడఁగె ముందు. 59

## రామలక్ష్మణులు మునివెంట జనుట

మ. జటలుఁ వల్కలముల్ పొసంగఁ జను నా సన్మౌని; వెన్వెంట బా
సటయై రాముఁడు నీరజాక్షుఁడు ఘనశ్యాముండు బాలుండు దు
ర్ఘటమార్గంబులఁబోవు, విల్లుఁగొని, ఖడ్గంబూని సౌమిత్రి రాఁ
బటుబాహాబలఖడ్గధర్మముల శోభఁ దన్ను వెంటాడుచుఁ 60

ఉ. ఈ మునిమాస్యుఁ డెవ్వఁడని యెంచఁడు దుర్గమవన్యభూములఁ
భూమిధవుండు పుత్రు నెనుఁ బొమ్మనెనా యని ప్రశ్న నేయఁ డా
రాముఁడు, తండ్రి యాన యిది రామ యటంచు వశిష్ఠుఁ డాడుచే
నీమము నూనఁజాలె మునినేతకు మ్రొక్కుచు వెంబడించఁగఁ. 61

గీ. అన్న రాముండు పయనమై యరుగనుంట
వింటయే చాలు సౌమిత్రి వెంటనంట
సవతి కౌసల్య సరి యని యంట చాలు
మేలు మేలని పంపె సుమిత్రయు సుతు. 62

గీ. ఉడుము చర్మంబు కవచమ్ము నూనియుండె
వారి పల్లవ కోమల పాణియుగము
స్కంధములగాని వారి భుజమ్ములందు
నలరుచున్నవి రెండేసి యంపపొదులు. 63

గీ. రాజసుతుఁడు రాముండు దుర్వారబలుఁడు
కౌశికుని వెంటఁ జనుచుండఁ గాంతి నొందె
దశదిశలుగూడఁ బరుఁడు సద్భక్తు నెపుడు
వెంట నంపెడి గతి వారి విధము దోఁచె. 64

## సరయూనదీ తీరముఁ జేరుట

చ. ఉఱుకునఁబోయి వారు సరయూనది దక్షిణతీరమందు ని
ల్చిరి ముని పల్కె ని ట్లపుడు శీఘ్రమ రామ బలంబు దీయమీ
యరుల జయింపఁగల్గెడి బలాతిబలల్ గ్రహియింపవయ్య నీ
సరి మఱి యేరు లేరు బహుకాలతపఃఫలవిద్య నీయఁగా. 65

చ. ఎవఁ డనుర క్తి వీని జపియించునొ వాఁడు సదా ప్రసిద్ధుఁడై
భువనము లన్నిటన్ జయముఁబొందుఁ, బ్రమత్తుఁడు సుప్తుఁడై ననుఁ
జవమును వీఁడబోఁడు, నిజశత్రుభయంకరుఁ డప్డుగూడ వా
స్తవ మిది పొందఁ డెప్డు శ్రమ దప్పియు నాఁకలి మాఱురూపమున్. 66

ఉ. నీవ గ్రహింపఁబూనునెడ నేనిడనుండిన రెండు మంత్రముల్
భూవలయమ్మునందు నినుఁ బోలెడి సుందరుఁ డెవ్వ డుండు నీ
భావపరంపరామధురవాదమునఁ సముఁ డెవ్వఁడుండు వే
చావక నిన్నెదిర్చి మనఁజాలినవాఁ డెవఁడుండు భూమిపై. 67

ఉ. జ్ఞానమయాత్మ లియ్యవి విశారద లియ్యవి మూఁడుకాలముల్
లోనగు కాలగర్భవతులుం గద యియ్యవి దేవమాతలౌ
వీని ధరింపఁగాఁ దగిన విజ్ఞుఁడ వీవు, మఱొక్కఁ డెవ్వఁడే
బూనఁగలేఁడు, నీ కృపను బొందినవాఁడె భరింప నోపెడిఁ. 68

ఉ. తాత సృజించె వీనిఁ గడు తాపసినై గ్రహియించినాను నీ
కే తగుఁగాని నాకుఁ బని యేమి త్వదాశ్రయ మొందియుండ, నా
చేతము మంత్రశక్తుల వశీకరమై భర మాయె, నింక సం
ప్రీతి మదర్పణమ్ము గొనుమీ యిపు డీవె సుధర్మపాలకా ! 69

చ. అన ముని రాముఁ డంబు గొని యాచమనం బొనరించి విద్యలఁ
గని గురుపూజలన్ సలిపె, గాధిసుతుండు పరాత్మచిత్తుఁడై
పనివడి రెండు మంత్రములఁ బొసె శరీరసుఖచ్యుతంబుగా
మునియయి యోగమూనియును బొందియు విద్యయు సిద్ధినొందమిన్.

గీ. అల బలాతిబలల్ గొని లలితమూ ర్తి
రాఘవుండు సహస్రార్క రశ్మి గలిగి

భూరి విక్రమదీప్తి విభూతి వెలుఁగు
నతులుఁడై భానుఁ డస్తాద్రి నధిగమింప. 71

గీ. దర్భలను బాన్పుగాఁ బూని దాశరథులు
బాలురే యయ్యు నృపపుత్రవరులు నయ్యు
కౌశికవచో విలాస సుఖమ్ము వలన
సుఖతరమ్మగు నిద్రలోఁ జొక్కినారు. 72

## విశ్వామిత్రునకు శ్రీమన్నారాయణుఁడు ప్రత్యక్ష మగుట

ఆ. తెల్లవారసాఁగెఁ దెలివొందె దిక్కులు
మెల్లమెల్లన ముని మేలుకాంచి
రామ లక్ష్మణులను రాజీవనేత్రుల
నిదురలేపఁ బూని నిలిచె నప్పు. 73

గీ. ఏది సరయూనదీతీర ? మిచట లేరు
రామ లక్ష్మణు లేమైరి రాజసుతులు ?
సర్వమును శూన్య మిట దర్భశయనుఁ డేడి
యనుచు లోలోనఁ దలపోసి యప్పు నిలిచి. 74

ఆ. నిలిచి యొక్క క్షణము నిర్వికారుండయి
యప్పు కనులు మూసి యప్పు తెఱచె
యెదుట నున్న జ్యోతి యెఱుకలేనట్లుగాఁ
జూచి యోర్వలేని చొప్పు దోఁప. 75

ఆ. తనువు పులకరింపఁ దలను బంకించుచుఁ
గమలనేత్ర యనుచుఁ గనులు మూసి
శేషశాయి యనుచుఁ జేతులు జోడించి
కొఁగిలింపఁబూను కౌశికుండు. 76

గీ. శేషశాయిని విష్ణు లక్ష్మీసమేతు
దివ్యసుందరవిగ్రహదీప్తిమంతు
పరమపురుషు, విరాట్స్వరూపప్రకాశుఁ
గాంచి తన్మయుండాయె నా కౌశికుండు. 77

గీ. నిదురలేపఁబోయి నీరేజపత్రాక్షు
శంఖచక్రధరుని శౌరి హరిని
గాంచి విస్మయంబు గాంచుచు, మఱపొంది
తనదు విధిని ; ఆత్మఁ దలఁచు నిట్లు. 78

గీ. లోకబాంధవరశ్మివై లోకమెల్ల
తిమిరమును బాసి కాంతులఁ దేజరిల్లు
నీ తనూకాంతిఁ గాంచుట నేఁ దరింతు
నాదు తిమిరమ్ముగూడ వినాశమగును. 79

గీ. పుత్రుఁగాఁగ హరియె పుట్టుట గౌసల్య
యెంత పుణ్యవతియొ యెవరి కెఱుక :
ఎట్టి నోము నోచె నిలపైన రామున
కమ్మ యగుట కామె ? యతులపూజ్య. 80

గీ. వెంటఁబంప సుంత వెనుదీయ దా మాత
తండ్రివోలె ; సుతుఁడు తాతతాత
యనుచు నెఱుఁగునేమొ యాత్మలోఁ గౌసల్య,
పూతచరిత దివ్యపూరుషుఁ గనె. 81

గీ. దివ్యసుందరవిగ్రహా! దేవదేవ!
నీ విరాట్స్వరూపంబు వర్ణింపఁదరమె
ఐతి ధన్యుండ, ధన్యుండనైతి రామ
భక్తభక్త కృపాపరా పరమపురుష ! 82

గీ. తన విరోధుల నిర్జింపఁ దరలినాఁడు
తపనుఁ డదె చూడుమీ ! రామ త్వరగ లెమ్ము
భూమి నవతారహేతువౌ పూర్వసంధ్యఁ
దీర్పఁగాఁదగు సమయ మిదే సుమయ్య. 83

చ. నిను సేవించి తరింపనెంతురుగదా నిఁ బూజలఁ దన్ని, మా
మునిబృందంబు త్రిసంధ్యలందు విధులఁ బూనఁగదా రాఘవా :
కనుమీ ; వర్తిలు పూర్వసంధ్య ; నిను లోకంబెల్లఁ బూజించు వే
ళను నిద్రింతువొ ? లెమ్ము భూసతికి కల్యాణంబుఁ జేకూర్పఁగఁ. 84

గీ. దేవ పూర్వసంధ్య దీర్చంగ దేహమ్ము
గాంచినావు దానఁ గడఁగుమయ్య
పూర్వసంధ్య, విధులఁ బూనంగ రఘువర
లోకులెల్లఁ గాంచ లోకరీతి. 85

గీ. సత్కృతికి మాఱొకో, మంత్రశక్తు లిడుచు
ఆత్మ నర్పించుయోగంబు నపుడె కనిన
తపసిపైఁ గృప గల్గెనా ; దాశరథికి
తనదు దివ్యమంగళరూపదర్శన మిడె
అమితభక్తభక్తుండు నారాయణుండు. 86

గీ. రామ కౌసల్యసుప్రజా రామ లెమ్ము
పూర్వసంధ్య సుమా యిది పురుషసింహ
దైవకృత నిత్యకర్మ కర్తవ్య మిప్పు
డనియె రామలక్ష్మణులను గనుచు మౌని. 87

చ. గురుని గభీరవాక్యముల గుర్తెఱిఁగంగల రాచబిడ్డ లి
ద్ద ఱపుడు స్నానహోమజపతత్పరులై రవిఁ గాంచి మ్రొక్కుచుఁ
బరమజపంబునుఁ జలిపి భక్తిమెయిఁ బ్రణమిల్లినారు స
ద్గురునకు మువ్వురుం గలిసి త్రోవను బట్టిరి పూర్వరీతిగఁ. 88

## గంగానదీ తీరము

క. గంగా సరయూ సంగమ
రంగముఁ గనినారు వారు రాజతనూజుల్
పొంగుచు నటఁగల యాశ్రమ
సంగతులన్ వినిరి మౌని సర్వముఁ దెల్పఁ. 89

ద్వి. ముక్కంటి తపమున్న పుణ్యస్థలమ్ము
త్రొక్కియుంటిమి రామ యిక్కడే సుమ్ము. 90

అంగహీనుఁడు కాముఁ డౌట నిచ్చోట
నంగదేశము పేర నలరు నీ భూమి. 91

ఇనుఁ డపరాద్రిపై కేఁగ నుంకించు
కనుమదే యీ రేయి గడపనౌ నిచట. 92

అను కౌశికుని గూడి యా దాశరథులు
వినయమ్ముతో నిత్య విధు లూని రంత. 93

సంధ్య కర్మల నెల్ల సలిపిరి వారు
సాంధ్యరాగము దోఁచు సమయమ్మునందు. 94

వసంతతిలక :

గౌరీనితాంత జపకారకనామరూపున్
దూరీకృతార్తజనదుష్కృతభక్తకామున్
నారాయణున్ ఘనగుణద్యుతిదీప్తిమంతున్
వీరున్ సురారిచయభీకరబాలరాము. 95

వసంతతిలక :

మానీంద్రసంయుతుని మానవనాథపుత్రున్
జ్ఞానాక్షులన్ మునులు స్థాణుని శిష్యు లెల్లన్
గానంగ నోచుటకు గంగదరిన్ బ్రహ్మేష్టున్
వానిం గనఁ గనుల వచ్చిరి వార లంతఁ. 96

ఉ. మ్రొక్కుచు నర్ఘ్యపాద్యములఁ బూజ లొనర్చుచుఁ గౌశికోత్తముఁ,
మక్కువ రామలక్ష్మణుల మన్నన నేసిరి మౌనులెల్ల, పెం
పెక్కిన కూర్మి వారికిడి రెంతయు సత్కృతి, వీరు మువ్వురుఁ
జక్కని జాహ్నవీ విపులసైకతసీమల గూడి రెల్లరన్. 97

పీ. నీలవర్ణమువాని నీరజాక్షులవాని
గనులారఁ గాంతురు మును లదేమొ ?
విమలదేహమువాని వీరదృక్కులవాని
గనులారఁ గాంతురు మును లదేమొ ?
వెడఁదవక్షమువాని బుడమి నేలెడువాని
గనులారఁ గాంతురు మును లదేమొ ?
ధర్మమూనినవాని గర్మ నేర్చెడివాని
గనులారఁ గాంతురు మును లదేమొ ?

గీ. తేరిచూచెద రేల ? తదేకదృష్టి
దగ్గరకుఁబోవఁ జూతురు తాఁక నెంతు
రేల ? కొఁగిలింపఁగ వరియింతురేల ?
జనకు పంపున మునివెంటఁ జనెడి బాలు. 98

గీ. పలుకరించుచు మాఱాడఁ గులుకుచుండ్రు
ధర్మమయగాథలఁ జెప్పి తనివిగాంత్రు
లోకవిజ్ఞానకథల విలోలుఁజేసి
లాలనము చేయుదురు, రాము, బాలు, మునులు. 99

తోటకవృత్తము :
మునితతు లందఱు మోదముతోడఁ
జనవుగఁ జెప్పఁగ శాస్త్రహితంబుల్
వినివిని వానిని వేడుకదోఁచన్
తనివిని గాంచెను దమ్ముడుఁ దానుఁ. 100

ద్విపద :
అభిరాములౌ వారి కా కౌశికుండు
నభిరామకథలచే నానంద మొసఁగె 101

అతిథిపూజలఁజేసి రాశ్రమమందు
నతిభక్తిమై స్థాణు నాశ్రమమునులు. 102

రామలక్ష్మణులతో రాత్రి యంతయును
కాము నాశ్రమమందె గడపెఁ గౌశికుఁడు. 103

గీ. అది ప్రభాతమ్ము సాంధ్యకృత్యములఁ దీర్చి
గంగ దాఁటఁగ రామలక్ష్మణులతోడఁ
కౌశికుఁడు జేరెఁ దీరమ్ము, గమలవిభుఁడు
సుప్రకాశమునన్ వెల్గుఁ జూపఁగడఁగె. 104

గీ. స్థాణునాశ్రమమునులు నిశ్చలులు ఋషులు
వెక్కువేలేండ్లు తపసు పెంపెక్కియున్న
యామహాత్ములు సుప్రతులైనవారు
నావ సమకూర్చినారు జాహ్నవిని దాఁట. 105

ఉ. ఎక్కుము నావ కౌశిక, యిదే యభిరాముల రాజపుత్రులన్
బ్రక్కనఁ జేర్చికొమ్ము, గడుభద్రముగా నిఁక గంగ దాఁటుమీ
యెక్కడఁగాని మార్గమున నేగతి వచ్చు నరిష్టమేనియుఁ
గ్రక్కున దాఁటఁగాఁగలరు కాలవిలంబము లేకయుండెడిఁ. 106

క. అని మును లాశీస్సుల నిడ
వినయంబున వారి మ్రొక్కి విహితపథంబుఁ
గని దక్షిణతటమును నా
వను జేర్పఁగఁ గౌశికుండు బయనంబయ్యెఁ. 107

ఉ. తుంగతరంగమాలికలతో సరయూనదిఁ గూడియాడుచుఁ
ఖంగున ముందుకున్ దుముకు గంగను దీవ్రసముద్రగామినిఁ
బొంగుచు నావనూపుఁ బరిపూతను, భక్తినిబద్ధహస్తులై
వంగి నమస్కరించి నృపబాలురు దాఁటిరి మౌనియుక్తులై. 108

తాటకను జంపుట

శా. ఘోరారణ్యము క్రూరజంతుతతి నిర్ఘోషప్రకృష్టమ్ము చు
ర్వారోద్రిక్త భయంకరాస్పద రుత ప్రక్షోభ దుర్గమ్ము త
త్తీరవ్యాప్త పురాణదృశ్యమయముఁ దీవ్రాద్భుతావిష్టముఁ
ధీరుం డా రఘురాముఁ డంత గనియెఁ దేజఃప్రదీప్తాక్షుఁడై. 109

చ. కనికని దాని, గౌశికుని గాంచుచు, నీ వననామ మేమి యె
వ్వని యిల యిద్ది ? యెవ్వరి నివాసము ? సర్వము నే వినందలం
తును వివరింపవే యని కుతూహలియై రఘురాముఁ డాడ నా
తని మనసుఁ గ్రహించి ముని తత్కథఁ దెల్పఁగసాఁగె నీగతిఁ. 110

చ. ఇదె సుమ తాటకావిపిన మియ్యది దాని నివాసభూమి య
య్యది వసియించు నీ యడవి నామడదూరముపైని, క్రూరయై
తుది గనకుండె నిప్పటికి దోర్బలయుక్తుఁడు వీరుఁ డొక్కఁ డా
ముదితను గాయరూపిణిఁ బోర జయింపఁగలాఁడు లేఁడహో. 111

చ. మలదకరూశ భూములు సుమా యివి, మున్ను జనుల్ వసించు నీ
స్థలములు చాలయేండ్లు ధనధాన్యసమృద్ధిని వృద్ధినొంది యా

వల నిటు మాఱె దాటక నివాసము చేయుచు నిర్జనంబుగా
గలఁచుటఁజేసి, వీర, చిరకాలముఁ బన్నగిరీతి దుష్టయై. 112

గీ. దాని కొమరుండె మారీచదానవుండు
దానిభర్తయె సుందుఁడు, వానిఁ జంపె
మున్నగస్త్యుండు, దాన స్వపుత్రుఁ గూడి
పోరు సల్పెను మునితోడ మూర్ఖమతిని. 113

ఆ. అందకత్తెయైన యక్షు సుకేతుని
విమలపుత్రి యువతి విదుషి యంత
మౌనిశాపవశత మాఱె రక్కసిగాఁగఁ
బుత్రుఁగూడి యిట్లు పుడమి నేఁచ. 114

గీ. పాప, యౌవనవిమలస్వరూప మెల్ల
నాఁ డగస్త్యునిచేత వినాశమగుట
దారుణాకార క్రోధ యీధాత్రి నేఁచు
నిర్జనముగా నిది యగస్త్యునేలయగుట. 115

గీ. చంపు మీతాటకం జంపు చంపు మిపుడె
వీర గోబ్రాహ్మణహితమ్ము గోరువాఁడ
అబల దుష్టపరాక్రమ యగుటఁజేసి
వధ్యురాలయ్యె నీచేతఁ బ్రజలకొఱకు. 116

మ. వినుచుఁ దాటక దుష్ప్రవర్తనము, నా వీరుండు రూక్షుఁడై
కను నల్దిక్కుల, వధ్య, యంచనెడి వాక్యంబుల్ వినఁ దోడనే
తనముందే కల కౌశికుఁ మునిని విద్యాబోధకుం జూచుచున్
గనుఱెప్పల్ దిగఁజార్చు యోజనము నాకాంక్షించు నెమ్మోముతో. 117

శా. ఓహో ! ధర్మపరాయణా వినుము నీ వూహించు చందమ్ము వ్యా
మోహమ్మోను, ప్రజల్ సుఖమ్ముగనుఁ బే భూపాలు ధర్మమ్ము, నే
నా హత్యఁ బురికొల్పువాఁడ ? నిల లోకార్థంబు దుర్మార్గులఁ
బాహాటంబుగ జంపనొప్పు, నది పాపంబౌనె పుణ్యంబెకా. 118

మ. జనబాహుళ్యసుఖార్థియై ప్రజకు రక్షంగూర్చఁగా భూపుఁ డే
పనినైనన్ నెరవేర్పనొప్పు నది పాపంబేని పుణ్యంబయేన్

ఘనతన్ గూల్చెడి దేని క్రూరమయినన్ కాకుత్స్థ భూపాలనం
బున నెట్లేనిఁ బ్రజాసుఖమ్ము నిడుఁ భూనాథు ధర్మంబగున్. 119

ఉ. నాలుగు వర్ణముల్ సుఖమునన్ మనుఁ దాటకఁ జంపితేని, భూ
పాలతనూజ, స్త్రీవధకుఁ బాల్పడరాదని యెంతువేని, ము
న్నేలెడి వారు స్త్రీల వధియింపరొ శక్రుఁడు మంధరాంగనన్,
శ్రీలలనావిభుండె సురసేవిత శక్రునిభార్యఁ జంపరే. 120

ఉ. ఎందఱొ మున్ను భూవరు లహీనపరాక్రమవీర్యవంతులే
యెందఱొ పూరుషోత్తములె యింతులఁ జంపరె దుష్ట లౌటచేఁ
గొందలమందఁగాఁ దగదు క్రూరుల నేరి వధింపనైన నిన్
బొందదు హింస యిట్టియెడఁ బొందగలాఁడ వహింసధర్మమే. 121

చ. అను ముని ధర్మనిర్వచన మంతయు వించుఁ దదేక దృష్టితో
ననకుల వంశజాతుఁడు నరేశసుతుండు ధృఢవ్రతుండు నే
మ్మనమొక నిర్ణయంబుఁ గన, మౌనికిఁ బ్రాంజలియై వచించె మో
మున సరిక్రొత్త కాంతుల సమూహము మూగుచుఁ బ్రజ్వలింపఁగన్.

చ. మునివర ధర్మ నిర్వచనముఁ వినిపించితి వంతకంటె నా
జనకుని యాన మిన్న, యది సంస్మరణం బొనరించుచుంటి ; నన్
బనిచెడినాఁడు దత్సభను భార్థివముఖ్యుఁడు నాదు తండ్రి నీ
వనెడి విధంబునన్ మెలఁగ నాజ్ఞ నొసంగె వసిష్ఠ సన్నిధిన్. 123

శా. ఆ యానఁ జవదాఁట నేర నదె ధర్మార్థంబు నా కెప్డు, నే
నీ యాజ్ఞ న్వధియింతుఁ దాటకఁ బ్రజానీక ప్రమోదంబుగా
నీ యీదేశము లన్ని సస్యముల మున్నేరీతి వర్ధిల్లెనో
యా యా రీతిగ సారవంతమయి సౌఖ్యంబే జనుల్ పొందఁగన్. 124

మ. అనుచు న్వింటిని ముష్టిబట్టి నడుమల్లాడంగ నారిఁ వడిఁ
ధ్వని నల్దిక్కులఁ బ్రోఁగ లాఁగెను బ్రతిధ్వానంబు సేయంగ నా
వని, భూనాథసుతుండు, తాటకయు విభ్రాంతిఁ మహాటంకృతిఁ
వినుచు న్వచ్చెను హుంకృతిన్ భయకరోద్వేగంబునం బైఁబడన్. 125

శా. హాహాకార విజృంభమాణ భయద వ్యాపార సంరంభమౌ
దేహంబు న్విదలించుచుఁ గుపిత యేతెంచెఁ సుమా యద్దె భృ

త్యాహమ్మంచును మ్రొక్కఁ భూమికిదె పత్నా లక్ష్మణా కూల్తు సం
దేహింపన్ బనిలేదు ముక్కుఁ జెవులన్ నిర్మూలముం జెసెదఁ. 126

ఉ. ఆఁడుది దుష్టురాలయిన నాయువు దీయుట పాడియౌనె చే
యాడదు నాకుఁ గాని జనులందఱు సౌఖ్యమునంద నామె బో
రాడెడి బాహువుల్ నఱికి యంతటఁ గాళ్లను గూడఁ ద్రుంతు నే
వాడఁ జరింపకుండ నిట వట్టిశవంబుగ నుండ జీవియై. 127

ఉ. ఇత్తఱి క్రోధభూర్ణిత విశేష రవమ్మున రాముపైకిఁ జే
యెత్తుచు హుమ్మటంచు వడి నేఁగుచుఁ దాటక యల్లి దూకె, నా
యత్త నిశాత బాణధరుఁడౌ రఘురాముఁడుగూడ నుగ్రుఁడై
మొత్తె శరాళిభిన్నభుజముల్ గలదానిగఁ దాని జేయఁగఁ. 128

గీ. బాహువులు లేని రక్కసిభామ యపుడు
రాళ్ల వర్షించి వర్షించి రాముపైన
రివ్వు రివ్వున రాముని దవ్వుఁ జేరి
భూమిపైఁ గూలి యలసటఁ బొందసాఁగె. 129

గీ. కత్తితో ముక్కుచెవుల లక్ష్మణుఁడు కోసె
నంతనైన బరాజయ మందినట్లు
పాఱిపోవక మాయా వికారగతుల
నంధకారమ్ము దెచ్చి పోరాడు నామె. 130

గీ. రూపమును బాసి బహువిధ రూపమెత్తి
శాత్రవు నెదుర్చు దుర్భర సమరసరణి
కౌశికమునీంద్రుఁ డాస్థితిఁ గాంచి కాంచి
'స్వస్తి' జయరామ రఘురామ 'స్వస్తి' యనుచు. 131

ఆ. ఇంతవఱకుఁ గరుణ నింతిపైఁ జూపితి
వంతె చాలు దుష్టయయ్యుఁ బిదప
మాఅవచ్చు ననెడి మహనీయబుద్ధితోఁ
జంపవైతి వింకఁ జంపఁదగదొ? 132

మ. తడవేలా వధియింపుమీ కరుణకుఁ దావిత్తువే వీరరా
ముఁడ? సాయంసమయమ్ము ప్రొద్దుడుగ నా మూర్ఖాంగనాశక్తి వే

మడుఁగుల్ హెచ్చు నటంచు మౌని యన ధర్మంబెత్తి రాముండు బల్
వడి బాణంబున గొట్టె దైత్యవనితా వక్షస్థలిన్ దూబగన్. 133

ఉ. హా యని భీకరధ్వని భయంకరరూపిణి నేలఁగూలె, నా
హా యని దేవతల్ మురిసి రంత, దివిన్ వడి ధక్కఁ బ్రోఁగె, నో
హో యని నాల్గుదిక్కుల నరోత్తమునిన్ బ్రకటించురీతి "రా
మాయ నమో నమోఽ" స్తనుచు మౌనులు మ్రొక్కిరి వారి యాత్మలన్.

చ. జనకుని యాన మీఱక విశాంపతి ధర్మము దీర్చి మౌనికిన్
వినయముఁ జూపి తృప్తిగను వీరుఁడు రాముఁడు, కౌశికుండొ బా
లుని దల మూర్కొనెన్ మడిసి డుల్లుట రక్కసి మాయలాడి, యా
వనమున దైత్య రాజ్యపరిపాలన మంతమునొందె నాఁటితోన్. 135

## కౌశికుఁడు రామునకు సర్వమంత్రముల ధారపోయుట

చ. దినకరుఁడేగుటన్ దశరథేయులు మూఁడవనాఁటి రేయి న
మ్మునివచన ప్రకారముగ ముందరికేఁగక నిద్రఁజెంది రా
వనమున గాధిసూనుఁడు ప్రభాతమునందున వారి లేపి రా
ముని పరమో మనమ్ము వెలిబుచ్చెడి మోమున మందహాసుఁడై. 136

ఉ. తియ్యని మాటలన్ దశరథేయునిఁ దన్పుచు మౌని పల్కు "రా
మయ్య ముదావహమ్ము భవదద్భుతశక్తి మరెవ్వరేని లే
రయ్య మదీయ యాగ పరిరక్షణ మూనగలారు నీవగా
కయ్యము నెయ్యమున్ సలుపఁగాఁ దగువాఁడవు లోకకోటికిన్. 137

చ. భువనము లన్నిటన్ యశముఁ బొందినవాఁడ త్వదీయుఁడన్ గదా
సవనము రక్షనేయఁగల శక్తుఁడవై దరినుండ మంత్రసం
భవ పరదేవతా మహిత మానిత వైభవమేల నాకు భా
రవహముగాదె నీకె తగు రామ గ్రహింపుము ధారవోసెదన్. 138

చ. ఇలఁ గలయట్టి మంత్రముల నెన్నిటినో జపియించినాఁడ నేఁ
బలుమరు మంత్రదేవతల పాల్పడినాఁడఁ దరింపఁజేయఁగాఁ
గల దొకటేని లేదు, రిపుకాండము ద్రుంచగలట్టివానితో
ఫలితములేదు నా కికను, పట్టుము వానిని ధారవోసెదన్. 139

గీ. "అన్యులెవ్వర శరణమ్ము నడుగ నిన్నె
శరణమంటి" ననుచు మనసారఁ దలఁచి
గాధిసూనుండు రాముని కరముఁ బట్టి
ధారవోసెను వివిధ మంత్రముల నొకట. 140

గీ. చిరతపఃఫలమగు మంత్రసిద్ధి నొసఁగి
ముక్తిగననెంచె నణిమాది రక్తుఁ డపుడు
మూడు దినముల క్రిందటఁ బూనియున్న
నాత్మ నర్పించు యోగమ్మునందు నిలిచి. 141

గీ. ఈషణత్రయ రహితుఁడై యెంచి పరము
విమలుఁడై స్వయంశక్తుల విహితుఁ డగుచుఁ
గౌశికుఁడు రాముఁ గని కని కాంచు ముదము
ఆ నృపసుతుఁ డా మునికి దాసోఽహమనును. 142

ఆ. అంత రాజపుత్రు నాశ్రయించినవెల్ల
చక్ర పాశ ముసల శక్తి గదలు
నస్త్ర సంచయమ్ము నసి శూల మశనులు
దేవ మమ్ముఁ జేరఁదీయు మనుచు. 143

గీ. దేవ దానవ సంహార దివ్యశక్తి
వెలుగు శస్త్రాస్త్ర దేవతల్ వీరు డాయ
వాని స్పృశియించి గ్రహియించి వాని కంత
వర్తిలఁగ నాజ్ఞ నిడె తన భవ మరసి. 144

గీ. అఖిలశస్త్రాస్త్రసంయుతుఁ డైన రాఘు
వుండు హృష్టుఁడై పయనమైపోఁదలంచి
కౌశికుఁడు మంత్రముల ప్రయోగమ్ము నిడుట
నతని నస్త్రోపసంహార మడిగె భక్తి. 145

గీ. కౌశికుఁడు మంత్రసంహారగతుల నన్ని
దాశరథిచేతఁ జేయిడి ధారవోసి
క్రాలెఁ బరమాత్మ తలఁపొండె కలుగురీతి
నితరవిషయవిహీనసంగతిని బొంది. 146

గీ. ఆతఁ డేకసంధాగ్రాహి యతులబలుఁడు
పీరవర్యుఁ డధర్వణవేదవిదుఁడు
సకలశాస్త్రసంయుక్తుడౌ సార్వభౌముఁ
డౌచు రాముండు పయనమై యరుగసాఁగె. 147

చ. గురుని యనుజ్ఞ నొంది తన కూరిమి తమ్ము సుమిత్రసూను నా
దరమునఁ జేరి శాత్రవవిదారణమూనఁగనౌ ప్రయోగసం
హరణవిధానసంయుత మహాస్త్రచయంబుల నిచ్చె, నివ్వి నే
నెరుఁగనివొక్కొ యంచు మది నెంచినరీతిగఁ దత్క్షణంబునన్, 148

చ. తనయెడ నున్న ప్రేముడియె తప్ప మఱొండు తలంపులేమిగా
మునికడనున్న విద్యల సమూలముగాఁగొనె, కాని యేలకో
తనకడగూడ నుంచకయె తత్క్షణమే రఘురాము డంత త
మ్మున కిడె లక్ష్మణుండొకఁడె మూలమొ? గుప్తము నేయ విద్యలన్.

గీ. అతఁడు సర్వజ్ఞుఁ డందుమా యనఁగరాదు
కౌశికునివెంటఁ జనిచని కానలోనఁ
గొంతదవ్వునఁ గని యొక కొండసీమ
ప్రశ్నవేసెను ముని కిట్లు పరమభక్తి. 150

## యజ్ఞవాటిక జేరుట

ఉ. ఆ సుమనోమనోహర విహంగవిహార వనీనివాస స
న్యాసి యెవండు మౌనివర? యానగపార్శ్వ మహాశ్రమస్థలీ
వాసము నేయు పూజ్య గుణవంతుఁ డెవం? డిటు జంతుకోటి హిం
సాసరణిన్ ద్యజించి మనఁజాలెడి ఏని తపోబలంబునన్?

ఉ. దాఁటితిమన్నమాట బహుదారుణ దుర్గమ తాటకాటవిన్!
నేఁటికి సుందరంబును వనీతలవాసమునున్ మనోజ్ఞ మీ
వాటిక యేరివాఁడ? భగవంతుఁడ తావకదివ్యతీర్థ మె
చ్చోటఁ? ద్వదీయశత్రుచయసూదన మెచ్చట యజ్ఞరక్షకై. 152

గీ. అప్రమేయుండు దానయ్యె నడుగుచుండె
ధన్యుఁడను నేనె యని మౌని దలఁచి యాత్మఁ

దెల్పఁబూనెను తత్కథ దెల్లముగను
గులుకులొలుకఁగ వినుచుండఁ గుఱ్ఱవాఁడు. 153

సీ. అదెసుమా మును విష్ణు వాదినారాయణుం
డత్యంతతపమున్న యమలధాత్రి
అదెసుమా కాశ్యపుం డతులసిద్ధిని గన్న
సిద్ధాశ్రమంబను నిద్ధభూమి
అదెసుమా బలి దాన మర్థించియుండిన
వామనమూర్తి తపస్సుతావు
అదెసుమా నాదు వ్రతావలంబనసీమ
వైరులిర్వురు నను పోరుచోటు
గీ. అదెసుమా నాకు తావు, నా యాశ్రమంబు
కాదు, నాయది. యోతాత నీది సుమ్ము
నాది నీయదికాదె నీ నా విభేద
మేమియునులేదు నాసర్వ మీవె తండ్రి. 154

గీ. అనుచు సిద్ధాశ్రమపదమ్మునందుఁ జొచ్చు
రామలక్ష్మణయుతుఁడైన బ్రహ్మమౌని
మంచుతొలఁగిన చంద్రునిమాడ్కి వెలుఁగ
నచటఁ గను మౌనులెల్లరు నల్లె గనిరి. 155

ఉ. ఆమునికోటి కౌశికమహాత్మునకుఁ దగు పూజనేసి గా
రామున రాకొమారకుల రాజసపర్యల గారవించుచుఁ
నేమమెఱింగి రాట్సుతులు నేదతొలంగఁగనుండి యా ముని
స్తోమముమధ్య గొంతవడి శుద్ధమనంబులఁ బల్కి రంజలిఁ. 156

క. మునివర సిద్ధాశ్రమ మిదె
యను సార్థక్యమునఁ జెలఁగు నాశ్రమ మగు నీ
పనుపున నిదె పూనుము దీ
క్షను దోడనె నీదుమాట సత్యమె యగుతఁ. 157

క. అని కౌసల్యా నందనుఁ
డనినంతనె కౌశికుండు యజ్ఞవ్రత దీ

ఱనుగొనె సిద్ధాశ్రమమం
దున గల మునులెల్ల భక్తి నుతియింపంగన్. 158

గీ. అంతవఱకు రామా నృపాలాత్మజా య
టంచు సంబోధనమొనర్చి యాశ్రమంబు
జేరి 'తాతా' యటం చనెఁ జిఱుతరాము
కౌశికుండేమొకో యజ్ఞకాంక్షనేమొ ? 159

గీ. అంతవఱకు సద్గురుడంచు నాత్మఁ దలఁచి
యప్పుడప్పు డాశీస్సుల నందుచున్న
బాలరాముఁడు మౌనిని 'భద్రమస్తు'
టంచనియె నప్డు, పూనుమీ యజ్ఞమంచు. 160

ఆ. కర్మసాక్షి యంత మర్మమూనినయట్లు
కనులఁ దోఁపకుండ జనియె నెటకో ?
పుడమితేనిసుతులు పుణ్యాశ్రమంబున
మునులతోడ మైత్రి బొంది బొంది. 161

## సిద్ధాశ్రమము

ఉ. పుల్ల మనోజ్ఞ పుష్పచయముల్ గల సిద్ధతపోవనంబునన్
జల్లఁగ నాఁటిరేయినిఁ బ్రశాంతముగా నిదురించి తూర్పుది
క్కెల్లయుఁ దెల్లవారఁగ దినేశు భజింపఁగఁ బూర్వసంధ్య సం
ధిల్లి యథాగతిన్ విధులదీరిచి మ్రొక్కిరి గాధిపుత్రకున్. 162

ది. దేశకాలజ్ఞులౌ వారు దేశికులకు
సమయ మించుక మించకే శత్రురాక
తెలియఁజేయుము నీయజ్ఞదీక్ష బ్రోవ
ననిరి వినయమ్ము ముఖసీమలందుఁ బ్రబల. 163

ఉ. బాలురు పల్కు మాటలు విభాసుర తీవ్ర వృశాప్రచారముల్
లీలగ నాముషుల్ గని భళీయని వారల సంగరోత్సవ
శ్రీలను మెచ్చుచున్ బదులుసెప్పి రిటుల్ కుశికాత్మజున్ మునిన్
బాలనసేయఁజెల్లునుమా యిదియే మొద లాఱు రాత్రులన్. 164

చ. అతఁడు హుతాగ్నిహోత్రుఁడు నిజాత్మసమర్పణయోగమూని సం
తతమునియయ్యెఁ బల్కఁడు నితాంతము మీరలె గావగావలెఁ
బతితులు రాక్షసద్వయము బల్మిని యజ్ఞముపాడు నేయఁగా
జతపడివచ్చినఁ దురముసల్పిన వారణ నేసి వారలఁ. 165

ఉ. మౌనుల పల్కులఁ విని సమాహితచిత్తులు రామలక్ష్మణుల్
బూనిరి విండ్ల రేబవలు పూనికతోఁ గనుమాయకుండ, య
జ్ఞానలకుండముఁ మునిని నాశ్రమభూమిని గాఁపుకాయుచుఁ
ధ్యానపరాత్ముఁడైన కుశికాత్మజు జన్నము సాఁగుచుండఁగఁ. 166

శా. ప్రారంభమ్మొనరించి యాసరయుతీరంబందు నాత్మార్పణన్
ప్రారబ్ధమ్ము నశింప నీషణములన్ వారించి త్రోవన్ భయా
కారన్ దాటకయన్ మహాప్రకృతినిన్ ఖండింపఁగాఁజేసి యా
త్మారిప్రోక్తనషట్కవాసనల నిత్యం బగ్నిలో వ్రేల్చెడిఁ. 167

సీ. తొలినాఁడు శ్రీవిద్య లలిత రామున కిడి
దారేషణంబును దాఁటినాఁడు
మలినాఁడు నిజధన మారాము నిడి మౌని
తతికి ధనేషణ దాటినాఁడు
మూఁడవనాఁడు స్త్రీ మొలియింపఁగాఁజేసి
తనయేషణమ్మునుఁ దాటినాఁడు
నాలవనాఁడు ప్రాణపదాశ్రమం బిచ్చి
తాతకు కామంబు దాఁటినాఁడు

గీ. పూని క్రోధమ్ము లోభమ్ము మోహములను
మదము మాత్సర్య వాసనల్ మంటఁగలుపఁ
గ్రమముగా నైదుదినములు గాధిసుతుఁడు,
యజ్ఞవేది మహోజ్జ్వలమయ్యె నప్పు. 168

ఉ. పూవుల కమ్మతావి పరిపూతమొనర్చెడి యాశ్రమస్థలిఁ
దీవెనలిచ్చి ఋత్విజులు దీర్తురు సద్విధులెల్ల నిత్యముఁ
పావనమూర్తి కౌశికుఁడు పాసినవాఁడు సమస్తధర్మముల్
దైవమపో శరణ్యుఁడని తత్పరుఁడై దశకాహ్నికంబునన్. 169

ఉ. ఆఱవనాఁడు నేఁడు వికృతాత్ములు యజ్ఞపు విఘ్నకారు లి
ట్లూరకయుండురంచుఁ దలఁపూనఁగరాదు హతాజ్ఞవంబుగన్
గారియవెట్టఁజూచెద రొకానొకవేళ సుమిత్రపుత్ర, యీ
వారము గాచినఁ విజయవంతుఁడు సిద్ధుఁడు కౌశికుండగుఁ. 170

## కౌశికుని యజ్ఞము - రాక్షసులరాక

క. అచ్చపు భక్తిని గురునెడ
నెచ్చటికనుజేయ రాముఁ డిటుగఁ దమ్ముఁ
జెచ్చెఱ రాక్షసు లెందఱొ
వచ్చిరి సవనాగ్ని రుధిరపాతమునేయఁ. 171

శా. ఘోరప్రావృషమేఘవేగగతినిర్ఘోషమ్ముతో మింటిలో
మారీచుండు సుబాహుఁడుఁ దమ చమూమాయఁ బ్రతిష్ఠించుచుఁ
బోరన్వచ్చిరి రక్తవర్షమున సంపూర్ణాహుతిం బావకుం
డౌరౌరా యని మిన్నుముట్టె త్రుటిలో నాకాశ మల్లాడెడిఁ. 172

శా. ధారాపాతముగాఁగ వేదిపయి రక్తం బబ్బ, రాముం డహో
క్రూరా నిల్వుము నిల్వుమీ యనుచు నాక్రోశించి మారీచుపై
బాఱన్గొట్టఁగ మానవాస్త్రమును నప్పాపాత్మఁ డస్త్రమ్ముచేఁ
బాఱెఁ వేగత యోజనమ్ము, మునిగె న్వారాశినిశ్చేష్టుఁడై. 173

మ. అరరే లక్ష్మణ మానవాస్త్ర మిచె ప్రాణాపాయముంగూర్ప కా
సురునిఁ వార్నిధిముంచి వీడెను దయఁ, సుశ్లోక్య మయ్యస్త్రమం
చరివీరుండు సుబాహునిన్ గనుచు నయ్యాగ్నేయ దివ్యాస్త్రముఁ
గుఱిగాగొట్టగ నడ్డె రక్కసుఁడు బల్క్రూరుండు గూలెన్ భువిన్. 174

గీ. తక్కు మఖవిఘ్నకారులఁ దఱిమి తఱిమి
మడియఁజేసె వాయవ్యాస్త్రమహిమచేత
దశరథేయుఁడు బాలుండు తండ్రియాన
మునులు దివిజులు లోకముల్ మురియునట్లు. 175

చ. గురుఁడు వశిష్ఠమౌని మునుకూర్మినిఁ జెప్పఁ బఠించినట్టి ఆ
గురుతరధర్మవిద్యల నకుంఠితరీతిగ నాచరించి, నే

ర్పరితనమున్ నుశిక్షణయు వర్ధిల గాధిజుచెంత, రాఘవుం
డరి దెగటార్చి కౌశికుని యజ్ఞసమాప్తి గనెన్ ముదంబునన్. 176

## యజ్ఞ సంరక్షణము

శా. రారా రామ! నృపాల బాల! సుకుమారా! వీర! నీలీలలౌ
రౌరా యేరి కెఱుంగ శక్యమగురా! రాజీవనేత్రా కరం
బీరా ముద్దిడరార కౌఁగిలిడరా యే సర్వ మర్పించితిఁ
జేరందీయుమురా త్వదీయపదముల్ సేవించు ధన్యుండరా. 177

మ. అనుచుఁ వీడి సమాధిసిద్ధుఁడయి రామాలింగనం బొంది మో
మును మోముఁ గలవేసి మైనిమురుచుఁ ముద్దాడుచుఁ రామునిఁ
దన యంకంబునఁ జేర్చి మైపులకతో 'ధన్యోస్మి ధన్యోస్మి' యం
చనె నానంద సుధామయుండయిన విశ్వామిత్రు డప్పట్టునఁ. 178

మ గురునాజ్ఞన్ నెరవేర్చి తీవిపుడు లోకుల్మెచ్చ సార్థక్యముల్
వరలఁ సిద్ధ తపోవనమ్మిఁక, మునివ్రాతమ్ము జేజేలనన్
బరఁగఁ దిక్కులు శాంతిమంతమయి భీభత్సంబు వోవన్ దయా
కర యవ్యాజ కృపన్ ననుఁ మనిపితింకన్ నాకు లోటున్నదే. 179

మ. కడుపారం గనిపెంచి సన్నిహితయౌ కౌసల్య ధన్యాత్మ యో!
యడవిం ద్రిమ్మరఁజేసి సద్గురుఁడునై యాత్మార్పణం బూని భ
క్తుఁడు శిష్యుండునునై తరింపఁగల సిద్ధుం డీ మునీంద్రుండు ధ
న్యుఁడొ వీరల్ హరిఁ గౌఁగిలింపఁగల పూజ్యుల్ సంతతానందులై. 180

మ. వనితారత్నము కోసలాత్మజయు, విశ్వామిత్రుఁడుఁ ధన్యులౌ
టను, రాముఁ నరవేష కేశవుని నీడఁ గొంతనేపుండి యీ
కనులం గాంచుచు ముచ్చటల్ సలిపి వాఙ్మాధుర్యముం గ్రోలుచుఁ
జనవుం గొంటిమి వీనిఁ గౌఁగిలి బిగించఁ నోతుమే యెన్నడేఁ. 181

ఉ. లేరిక శాత్రవుల్ మిగులు లేదిఁక జన్నము కౌశికుం డహం
కారము నద్భిద్రోసి మమకారము జంపి సమస్త ధర్మముల్
దూరమొనర్చి యన్యు మది చూర్వక రాముని నొంబెగాదె యే
కోరికలేనినాడు సమకూరదె యుత్తమ మోక్ష సిద్ధియుఁ. 182

చ. యమనియమాదివేద్యుఁడు మహాత్ముఁడు గూడ ధరింపలేఁడు కా
మ్యములను వీడి నిత్య శరణార్థుఁడు గాకయె, యల్లి యుత్తరా
ఘము దరి బాసిపోయి హరి కావున దవ్వులకేఁగ పూర్వపా
పము నశియింప గౌశికుఁడు పావనుఁడై జ్వలియించె సిద్ధుఁడై. 183

ఉ. రాచకొమారు వీరు రఘురాము మఖారులఁ జంపదెచ్చి లో
దాచక వైరముస్ సుదతి తాటకఁ జంపఁగఁజేసి, నేఁడు మా
రీచు వధింపుమం చతని, ఱేనిసుతు న్మని గోరలేదు య
జ్ఞాచరణమ్మునన్ సమత యబ్బి పరాశ్రయసిద్ధిఁ బొందుటఁ. 184

క. మునితతి కడు ముచ్చటగాఁ
దనివోవక యజ్ఞరీతిఁ దలఁచుచు నిటుగఁ,
గనుచుఁ విశ్వామిత్రుని
ఘనవర్ణుని రాముఁగాంచి కల్యాణమనుఁ. 185

గీ. అంతట తథాస్తని యవనియెల్ల
మాఱుమ్రోగెను రాముని మహిమఁ గాంచి
సహన మిసుమంతలేక నిశాసతీశుఁ
బిల్వఁబోయెనొ యన రవి వెడలె నంత. 186

మ. మరునాఁడే యుదయంబునఁ మునులచే మర్యాదలం బొందుచుఁ
ధరణీనాథ తనూజు లిర్వురును ప్రాతఃకాల ధర్మంబులఁ
దరుణార్కుఁ గని దీర్చి భక్తిమెయి హస్తాంభోజముల్ మోడ్చి స
ద్గురునిఁ మ్రొక్కిరి బ్రహ్మచర్య వ్రత సంతుష్టాత్ములై నమ్రులై. 187

క. మునివర మీ కింకరులము
చనవున శాసింపు మింక సలిపెడిదేమో
యనిరా దశరథసూనులు
వినయముతో భక్తభక్తవిధముగఁ దోపఁ. 188

క. బాలుర మృదుభాషణములు
లీలామానుషవిలాస డింభకగతులుఁ
హేలఁ మునితతి విని కని
లోలాత్మలఁ బల్కి రిట్లు లోకసువార్తఁ. 189

ఉ. భూవరనందనా ! జనకభూపతి యా మిథిలానరేశుఁ డా
దై వపరంబుగాఁ బరమధార్మికయజ్ఞము నూనె, దానికిఁ
బోవదలంచుచుంటి మట భూరిధనుస్సాకటుండెఁ జూఁడఁగా
నీవును వత్తువోయి యవనీధవు లారయవత్తు రెందఱో. 190

ఉ. బూచులఱేని బాధను వపూర్వభయంకర మప్రమేయముఁ
దాఁచిరి మైథిలాధిపులు దానిని నిత్యము పూజ సేయుచుఁ
రాచకొమారులుఁ సురలు రాక్షసులెందఱొ దాని వంచగా
నోచకఁ బాఱినారఁట ధనుర్విధ మెట్టిదొ జూడనెంతువో. 191

చ. సలిపెను దేవరాతుఁ డొక జన్నము ముఁ సురలెల్ల మెచ్చఁ ద
త్ఫలితముగాఁగ వారు శివదత్తము ధర్మము నిచ్చినారు, మై
థిలనృపవర్యునింట నది దివ్యమహోద్భుత శక్తిమంతమై
యలరెడి నేఁటిదాఁక గననొఁగద రాఘవ చూడనెంతువా. 192

చ. జనకుని యింటనున్న యల శంకరధర్మము చూడవచ్చు నా
తని వరయజ్ఞముం గనుచు ధర్మమునొందఁగవచ్చు రమ్ము నా
యన రఘువీర మౌనితతులందఱు వోయెడిత్రోవ నంచు నా
మునివరులాడ రాఘవులఁ బూనుచుఁ గౌశికుఁ డేఁగసాఁగుచుఁ. 193

మ. కనుటఁ సిద్ధిని శీతశైలమున కేఁగఁబూనితిఁ 'స్వస్తి' మీ
కనెఁ బ్రేమఁ వనదేవతాతతికి నిత్యస్నేహబంధంబునఁ
తనతో, సిద్ధతపోవనాంతర శకుంతంబుల్ మృగవ్రాతముల్
వనజంబుల్ జనుదేర వెన్కఁకరుగఁ వారించి యవ్వానినిఁ. 194

క. దినకరుఁ డేఁగెడి వేళకు
మునిగణములు రాజసుతులు మోదముతోడఁ
జనుచుండఁగఁ దనవెంటను
గనఁగల్గెను శోణతటిని గౌశికుఁ డెలమిఁ.

## కౌశికుని వంశ చరిత్ర

ఉ. వారినిగాంచి మౌనులు ప్రధాకరుఁ డేఁగెడివేళ హోమముల్
దీఱిచి మౌనిముఖ్యుకడ దీవెనలందిరి, రాచబిడ్డలుఁ

వారనిభక్తి మ్రొక్కి మునివర్గము, సద్గురు కౌశికాగ్రముం
జేరిరి, రాఘవాగ్రజుఁడు సిద్ధుని గోరె నిటుల్ బ్రహ్మర్షిఁడై. 196

ద్వి. మునివర యీభూమి మోదావహంబు
వనసమృద్ధిని బెంపుఁగనుచున్న దెంతొ. 197
విననెంతు నీవాడ వివరంబులెల్ల
అను రాముఁ గని మౌని యాదేశకథను. 198
మునులమధ్యస్థుఁడై వినిపించె నిట్లు
మును గుశుఁ డొఁకడుండెఁ బూజ్యుండు తపసి 199
ధర్మమూర్తి యతండు ధాతపుత్రుండు
కర్మపరుండును గణనీయగుణుఁడు. 200
ప్రజకు సుఖంబుగాఁ బాలనఁజేసి
నిజపుత్రులం గోరె నేల నేలంగ. 201
వసువను జ్యేష్ఠుండు పాలించినట్టి
వసుధయే యిది రామ ఫలవంతమెప్డు. 202
ఈ శోణనది బుట్టు యీ దేశమందె
ప్రాశస్త్యముం గని పాఱు నిండెల్ల. 203
దాన నీమగధ భూతలము పేరొందె
నేనాఁడు నేలోప మేమియుఁ లేక. 204
కుశుని రెండవవాఁడు కుశనాభతపసి
యశముతో రాజర్షియై యేలెఁ బుడమి. 205

ఉ. ఆతని పుత్రికాశతము నందమునం దులలేనివారు సం
ప్రీతి వనాంతరస్థలి జరించుచుఁ బాడుచు వీణమీఁటుచుఁ
జేతము లుల్లసిల్లఁగ వశీకృతనాట్యవినోదమగ్నలై
పూతచరిత్రలై ప్రమదమున్ గనుచుండినవార లొక్కటన్. 206

గీ. వలచి వలపింపఁగల వారిఁ బవనమూర్తిఁ
గాంచి మోహించి దరిఁజేరి కన్యలార
అమరుఁడను నేను, యౌవన మరుగదెపుడు
కొనుఁడు భర్తగ నన్ననఁ గొమ్మలెల్ల. 207

గీ. పరిహసించుచు వాయుదేవాఁ సమస్త
ప్రాణులఁ జరియింపఁగలుగువాఁడ వీవు
తపసి కుశనాభసుతలపైఁ దలఁపు తగదు
సమసిపోవుదు క్షణమాత్ర శాపమిడిన. 208

గీ. యముఁడు గాకుండుఁగాక మాయయ్య నీకు
నతని నవమానపఱుపఁగా నలవియగునె
యెవని మాతండ్రి భర్తగా నిచ్చువాఁడొ
వాఁడె మాభర్తయగుసుమ్ము వాస్తవంబు. 209

ఆ. తండ్రియే ప్రభువును దైవంబు నగు మాకుఁ
దండ్రియాన మీరఁదలఁప మెపుడుఁ
దండ్రియాజ్ఞ భక్తిఁ దలఁదాల్చుకంటెను
ధర్మమొండు లేదు ధాత్రి మాకు. 210

మ. అని యాకన్యలు పల్కఁ మాటలకుఁ గ్రోధాయత్తుఁడై కామియై
యనిలుం డంతట వారిదేహముల సర్వాంగంబులం జొచ్చి భం
జనముం జేసెను గుబ్జలొనటుల, నాసౌందర్యమూర్తుల్ వెసఁ
జని తండ్రిం గని చెప్పిరంతయు మహాసంతాపముం బొందుచుఁ.211

మ. తన ముద్దుఁ మురిపించు బిడ్డలను జింతఁద్రోసినఁ గోపముఁ
గనకుండఁ గుశనాభు డంత క్షమయే కర్తవ్యమం చెంచి ప
ల్కె నిటుల్, పుత్రికలార వంశమిఁక మీకీర్తిఁ క్షమన్ ధన్యమై
చను, నెవ్వాఁ డపకారముఁ సలిపినఁ శాంతిఁగనఁ ధర్మమౌ. 212

మ. క్షమతోడఁ క్షమియించుఁ తగిన సత్కారంబు నద్దాన క్షే
మమె గల్గుఁ జనులేరికైనను సరే మన్నించు సద్బుద్ధి గాం
తుమె దుస్సాధ్యముగాదె యద్ది, సుజనుల్ తుష్టిఁ క్షమఁబొందరే
క్షమ దానమ్ము యశమ్ము సత్యమును యజ్ఞంబుఁ మహాధర్మమౌ.213

మ. అని యాఋఁడు వరార్థమై వెదకి యాయాదేశముల్ మౌనిమా
ఱుని పుత్రుండగు బ్రహ్మదత్తు వరు సుశ్లోకుఁ నృపుఁ గాంచి పెం
డ్లినిగావించెను బుత్రికాతతియు వీడెఁ దానఁ గుబ్జత్వముఁ
జనకాజ్ఞఁ దలఁదాల్చి పొందిరి మహాసౌఖ్యంబులఁ పుత్రికల్. 214

గీ. ఆఁడుఁబడుచుల నత్తింట కంపి రాజు
పరమ సంతోషమగ్నుఁడై పరఁగి పరఁగి
పుత్రుఁ డొకఁడేని లేమి వాపోవసాఁగి
పుత్రకామేష్టిఁ గావించి పొందె సుతుని. 215

గీ. పుత్రకామేష్టి సల్పెడి పుత్రుఁ గాంచి
కుశుఁడు దీవించి దివినుండి కొడుకు పుట్టఁ
గాంచె శాశ్వత బ్రహ్మలోకంబు నంతఁ
దండ్రి దీవన తనయుండు తలను దాల్చె. 216

ఆ. కుశుని పల్కురీతి, కుశనాభు డొందెను
గొంతికాల మరుగఁ గొడుకు నొకని
యతఁడె ధర్మమూర్తి యమలుండు పూజ్యుండు
గాధిపేరఁ గీర్తిఁ గన్నవాఁడు. 217

గీ. గాధిసూనుండ, నే, రామ కౌశికుండ
నైతి కుశవంశ సంజాత మందియుంట
బొందితో స్వర్గముంగన్న పూత సత్య
వతియె యీ కౌశికి నదిభగిని నాకు. 218

గీ. కౌశికీనదీ స్నేహమ్ము కలిమి వలన
వాసమొనరింతు హిమనగ పార్శ్వమందు
సిద్ధిఁగనవచ్చి నీ కృప సిద్ధిఁ గాంచి
మఱలుచుంటిని సిద్ధాశ్రమంబు వీడి. 219

గీ. అల్లదే రామ నడిరేయియయ్యె నపుడె
విశ్రమింపఁగఁ దగునోయి విశ్వమెల్ల
నిదురఁ జెందెడిఁ జంద్రుండు నింగిఁ బొడమె
గగనమెల్లను నక్షత్రకాంతిఁ దనర. 220

ద్వి. ఆరేయి శయనించి రాకోణతటిని
నా రాజపుత్రకు లలపులు దీఱ 221
మునికోటి గాధేయు పూతవంశమ్ము
విని వానిఁ గొనియాడి విశ్రాంతి గనిరి. 222

తోటకము :

మునివర్యుఁడు మేల్కొని ప్రొద్దుననే
కని రాముని లెమ్మఁకఁ గర్మ కనెఁ
విని కౌశికు వాక్యము ప్రేమమెయిఁ
గనె సాంధ్యవిధుల్ రఘుకర్మతుఁడుఁ. 223

ఆ. విపుల పులినశోభ విస్తరించిన శోణఁ
దపసు లేఁగుత్రోవ దాఁటినారు
కౌశికుండు మునులు కాకుత్స్థవీరులు
ప్రొద్దు పొడువఁ గర్మ పూర్తిచేసి 224

## గంగానది

క. నడినెత్తికిఁ దపనుఁడు రా
వడివడిఁ జనినారు వారు భాగీరథికిఁ
దడవొనరింపక తర్పణ
మిడి హోమాదుల ముగించి రెల్లరు మునులుఁ. 225

శా. గంగా నైకతసీమలందు వలయాకారంబుగా రాముఁ డు
ప్పొంగఁ జేరిరి మౌనులెల్లరును వ్యామోహాత్ములై రామునిఁ
భంగం బేమియులేక కాంచ నత డంతఁ జూహ్నావీ వృత్తముఁ
సాంగోపాంగముగా వచింపుమనె విశ్వామిత్రుని న్వద్దురుఁ. 226

గీ. పూతగంగాభవాని సంపూర్ణచరిత
రామచంద్రుండు వినియె బరాకులేక
సరసమృదుసూక్తి యాఋషిచక్రవర్తి
మునులమధ్యస్థుఁడై తెల్ప వినయమునను. 227

గీ. ఇంతలో లోకబాంధవుఁ డంతరించు
సమయమాయెను వారెల్ల సాంధ్యవిధులఁ
దీర్పసాఁగిరి త్రిపథగా దివ్యగాథ
పరమమంచని దశరథబాలు రనిరి. 228

ద్వి. ఆనందమయులౌచు నారాత్రియందు
భూనాథపుత్రులు పుణ్యసత్కథల. 229

వినివిని మునిరాజు వినిపింపఁ బ్రీతి
జనినారు ప్రొద్దున జాహ్నవిన్ఁ దాఁటి. 230

## విశాలానగరము జేరుట

గీ. దాశరథిగూడి చనుచున్న తపసిఁ గాంచి
యచటనుండిన మౌను లత్యంతభక్తి
విహితపూజ లొనర్చిరి వీడుకొల్పి
వారల విశాలపురి జేరినారు వీరు. 231

ఉ. తమ్మునిగూడి రాఘవుఁడు తాపసితోడ విశాలకేఁగి సౌ
ధమ్ముల నొప్పు నాపురి యుదంతము సర్వము దెల్పఁగోరె హా
స్తమ్ముల మోడ్చి సద్గురుని దత్పురిగాథ సమస్త మప్డు మో
దమ్మునఁ జెప్పెఁ గౌశికుఁడు దాశరథుల్ విని సంతసింపఁగన్. 232

గీ. దేవదానవ సమరమ్ముఁ దెలిసికొంట
పాలకడలిని బుట్టిన వాని వినుట
సురల షష్ఠంబె తొలినుండి హరియునుంట
వినుచు రాముండు దలనూపు విభ్రమమున. 233

క. ఈరేయిని నిటఁ బుచ్చెద
మా ! రామా ! రేపు రాత్రి కరుగఁగఁదగుఁగా
శ్రీరాజిలు జనకుని నగ
రారామమునందు విడియ నంచితరీతిన్. 234

చ. అని ముని పల్కునంత నగరాధిపుఁ డచ్చటి కేఁగుదెంచి యా
మునికి యథావిధిన్ విహితపూజలొనర్చి నమస్కరించి యి
ట్లనియెను, గాధిపుత్ర ! యిఁక వైతిఁ గృతార్థుఁడ మీదుదర్శనం
బున, ననుఁబోలు ధన్యతమపూరుషుఁ డుండునె నేఁడు భూస్థలిన్? 235

మ. కుశలప్రశ్నలువేసి రొండొరులు పెన్గూర్మిన్ ప్రసంగించుచున్
యశముంగన్న విశాలపట్టణనృపుం డాబాలురం గాంచి నీ
వశులై యుండిన వీరలెవ్వ రిట విశ్వామిత్ర రా హేతువే
మి? శరచ్చంద్రనిభాననుల్ విపినభూమి న్నిన్ను వెంటాడిరే. 236

సీ. గజరాజ మృగరాజ గమనంబు హసియించు
వీరల కెవ్వాఁడు పితరుఁడయ్య
శార్దూల వృషభ ప్రశస్తిని గాల్దన్ను
వీరెన్న నేయూరి వీరులయ్య
అశ్వినులకుఁ గల యందమందమె యను
వీర లే సద్వంశ ధీరులయ్య
కమలములకు సరికాని కనుదోయి గలవారు
వీర లేతల్లి కుమారులయ్య
గీ. ఖడ్గతూణీర ధనువులఁ గ్రాలువారు
చిలుకరించిన యౌవన శ్రీలవారు
కుసుమకోమల మూర్తులు కోమలాంగు
లిటుగ నడచుచురా. కతం బేమి ? యిటకు ? 237

మ. అను రాజుఁ సుమతిఁ గనుఁ దనదు యజ్ఞారంభ చారిత్రముఁ
మనవించేయు మునీశ్వరుండు, నృపుఁడుఁ మర్యాదలఁ దన్పు రా
ముని సౌమిత్రిని, వారిఁగూర్చి విని సంపూర్ణంబుగా, రాట్సుతుల్
మునిబృందమ్ములఁ గూడుచున్ మిథిలకుఁ బోఁబూని రావేఁకువన్.238

ఉ. ఎట్టి తపంబునేనె భళిరే మిథిలాపురి ; యిట్టివారు ము
న్నెట్టిరె యీ స్థలమ్మని రనేకులు, మౌనులు గాధిసూను వెఁ
బట్టిన రామలక్ష్మణుల పార్థివ సూనుల మార్గమధ్యమం
దెట్టులొ చేచిచూచి కను లింపుగనఁ జని కొంతదూరముఁ. 239

## అహల్యా శాపవిమోచనము

మ. ముని బృందమ్ములు సత్కథల్ దెలుపుచుఁ మోదమ్ము గావించుచుఁ
దన వెంటఁ బడిరాగఁ గౌశికుని వెంటఁ భ్రాతృ సంయుక్తుఁడై
చనుచుఁ రాముఁడు గాంచెఁ బొంత మిథిలాసాన్నిధ్యసీమఁ వనిఁ
దనువెల్లఁ బులకింప నేరి పిలుపో తఁ జూడుమన్నట్లుగఁ. 240

ఉ. ఏమిది సద్గురూ యెచటి కిప్పుడు వచ్చితిమయ్య ? తెల్పుమీ
యే మహనీయ నాశ్రమమి దిట్టుల శూన్యము రమ్యమయ్యె ము

న్నే మునిసత్తముండు వసియించెఁ బురాతన దృశ్యముండె నీ
ధామము నిర్జనమ్మయి ప్రధానముగా శిలలున్న వేలొకో. 241

చ. అను నృపసూతి కా ముని మహాత్ముఁడు వాక్యవిశారమండనుఁ
వినుఁ రఘురామచంద్ర ! వినిపింతు వినందగు దీవొకండ పీ
వని మును గౌతమాశ్రమము, బ్రహ్మ ఋషీంద్రుఁడు గౌతముండె యిం
దునఁ దపముండి పూనె బహు దుస్తర దుర్ధర బ్రహ్మచర్యమునఁ. 242

చ. సరసిజ సంభవుండు కడుఁ జక్కనిచుక్క నహల్యధామినిఁ
సురల కపూర్వమైన బహు సుందరినిఁ సృజియించి ముందుగా
ధరణినిఁ జుట్టిరాఁగలుగు ధన్యున కిచ్చెదనంచుఁ బల్క నా
సురపతి గూడ నీ పుడమిఁ జుట్టఁగబూనె నహల్యఁ బొందఁగఁ 243

చ. సురపతి రాకమున్నె రడు చోద్యముగా బహు శాస్త్రవేదియౌ
ధరణిసురుండు గౌతముఁడు తన్విని బొందెను గోప్రదక్షిణం
బరయఁగ భూప్రదక్షిణమె యౌటను, దానొనరించి యట్లు సుం
దరిఁ గవఁగూడి యాతఁ డిటఁ దాపసియై చరియించుచుండఁగా. 244

ఆ. వేయికన్నులవాఁడు విరహంబులోఁ బడి
గౌతముండు లేని కాల మరసి
యతని వేషమూని యాశ్రమంబునఁ జొచ్చి
పల్కె ని ట్లహల్య ప్రమదమొంద 245

మ. తరుణీ సుందరి మోహనాంగి వలపుఁ దాఁచంగ శక్యంబె యె
వ్వరికైనన్, నినుఁ గోరివచ్చితిని నెవ్వా రిందులే రిప్పుడే,
సురతిఁ దన్పఁగదే యథేచ్ఛగ మనస్సుఁ దాతురే కాముకుల్
వెరపేలా ఋతుకాలమేల రమణీ ప్రేమింతుఁ బ్రేమింపవే. 246

మ. లలితప్రేమము చిందులాడ మన ముల్లాసాబ్ధిలోఁ మూగ నా
చెలి, యీనాఁటికి వాంఛితార్థము లభించెఁగాదె యంచు న్వెసఁ
గలనెఁ గామకళా మహావిభవు నాకస్త్రీ విలోలాత్ము పూ
విలుకానిఁ భజియించు సంభ్రమణ ముద్వేగించి రాపాడఁగఁ. 247

ఉ. గౌతమవేషధారి యిఁక గౌతముఁ డింటికి రాఁగలండు వి
ఖ్యాతుఁడ వీవు నేనొ మునికాంతను రక్షణనేయు మిద్దరన్

జేతము నీ నిమిత్తమయి చేడ్పడు నెప్పుడు వీడిపోవఁగా
జేతులురావు కాని యిఁక జెల్లదు నీ విటనుండ శక్రుఁడా! 248

ఉ. ఎంత తపంబు నేసితినొ యింతిరొ నీకయి పెక్కునాళ్లుగా
నింతకునింతె ప్రాప్తియొకొ యిద్దరకుఁ, విముఁఖుల్లు నిన్ను, నీ
కాంతుఁడు వచ్చినఁ జెఱుగు గల్గెడి నీనుడి నిశ్చయంబె యే
కాంతమునందుఁ గఁ మొఱఁగగాఁ గలవాఁడనుగాను బ్రేయసీ! 249

శా. పోనీ పోయెద గౌతముండు మునియున్ బూతాత్ముఁడుఁ జూచినఁ
నా నీ మోహములన్ని యొక్క త్రుటిలో నాశమ్ముగావించు, నే
నే నాకమ్మును వీడి యప్పుడపు డిచ్చే వత్తు లోలాక్షి! ని
న్నేనాఁడుఁ మరపొందఁజాల హృదిలోనే యుందు వీవెప్పుడుఁ. 250

మ. అనుచుం గౌఁగిలివీడి వేచుచును నేరైనం గనన్ వచ్చిరో
యని ముందుఁ గన మోమునెత్తి యటు లాయామూలలన్ జూచుచుఁ
జనుచు స్వేగఁ బరావృతాస్యుఁడగుచుఁ జంద్రాననఁ జూచుచుఁ
ధ్వనిలేకుండగ మెల్లమెల్ల నడుచుఁ వజ్రాయుధుం డత్తఱిఁ. 251

ఉ. గౌతముఁ డంత స్నాతుఁడయి కర్మలదీర్చి నదీతటంబునఁ
జేతుల దర్భలూని కడు శీఘ్రగతిఁ జ్వలితాగ్నిహోత్రుఁడో
యీతఁడనంగ వచ్చి వని నెట్టులొ దాఁటఁగఁ జూచు నింద్రునిఁ
గౌతమవేషమూనిన వికర్మని జారుని గాంచె నుగ్రుఁడై. 252

ఉ. ఏమిది వాసవా! సురల నేలెడివాఁడవ, ఆతతాయివా
కామముచేత నాకె యపకారముచేసితివా త్వదండముల్
భూమికిఁద్రెళ్లగాక యనె భూమి బడెఁ, సురనాథునండముల్
కాముకులైనవారి కడగం డ్లిటు లుండవె యెంతవారికిఁ. 253

చ. అతని శపించి గౌతముఁ డహల్య కనుఁ వనితా యిటుల్ దురా
గతమొనరించి, నాకెటులొ కన్నుల గంతలుగట్టఁ జూచితే
సతివని నిర్మలాత్మవని సాత్త్వికతత్వము గాంచితంచు నే
యతినయితిఁ శరీరసుఖ మారసి దుర్గతి నేఁడు పొందితే? 254

ఉ. ఈర్ష్యభిచారదోషము సహింపఁగరానిది పూతచిత్తలై
సవ్యముగాఁ జరింపఁగల సాధ్వులు లేరొకొ! పీలుచిక్కుచో

ద్రవ్యమొ తుచ్ఛమో సుఖమొ రాగమొ యెంచి చరింతురొక్కొ : నీ
కవ్యయ సౌఖ్యమీయఁదగునంచు దలంచితి దుష్టవైతివే ? 255

చ. కుల మపకీర్తిపాల్పడఁగ గోమలి యన్యుని బొందినావె వ్యా
కులతఘటించె, నాకుఁ బ్రతికూలముజేసిన దాన, శాపమే
ఫలితము పూర్వమైత్రి ననుఁ బాయదు చేయఁగలట్టిదేమి : నీ
వల దురితంబువీడి తరియింపఁదలంతును దుష్టచారిణీ ! 256

చ. పొరబడి తీవటంచుఁ దలపోసితి దుష్కర బ్రహ్మచర్యముఁ
జరుపఁగలేక ; నేర మిదె నల్పుటచేఁ బరితాపమొందినఁ
గరుణమునఁ క్షమింపనగుఁగాని, త్రుటిఁ బరితప్తచిత్తగా
మరలుట సాధ్యమా యిటుల మానమొసంగిన నీకుఁ గామినీ ! 257

శా. ఏరూపంబును జూచి నిన్ను సురలోకేశుండు కామించెనో
యారూపంబు దొలంగుఁగాక, యిఁక నేయాహారముంగొంట నీ
వారీతిఁ జెడినావొ కామమున నయ్యాహారశూన్యంబుగా
నీరాయిఁ సరిపోలి రేబవలు నల్లేయుండుమా దుర్మతీ ! 258

ఉ. ఆతపశీతవాయువు లహర్నిశలుఁ మెయిఁ సోక, నిద్రయుఁ
భీతియు భూతియుఁ విడిచి పెద్దయుఁగాలము తప్తచిత్తవై
చేతులుమోడ్చి ప్రార్థనము నేయుదుగాక రమేశుఁగూర్చి నీ
చేతము వీతరాగమగు సిద్ధినిబొందెడిదాఁక దుర్మతీ ! 259

ఉ. ఈవని నామహాశ్రమ మిదే చెడు శూన్యము నిర్జనమ్మునై
నీవొకదానవే జగతి నెవ్వరి కండ్లకుఁ గానరాక యే
త్రోవయులేక బూడిద పరుండియె పాపము త్రోసివేయఁగా
దేవునిగూర్చి నిశ్చలమతిఁ దపియించెదుగాక దుర్మతీ ! 260

చ. స్థిరమగు రాయివోలె నిటఁ దేజము రూపము వాసి నీవు దు
స్తర దురితంబు వాపుకొని తారణమొందఁ దపించుచుండఁగా
వరగుణ రామమూర్తి రఘువర్యుఁడు వచ్చెడు పాదచారియై
ధరణిసుత నృతివ్రతను దాఁగనఁబోయెడి మార్గమందునఁ. 261

శా. శ్రీమత్పాదరజమ్ము పేర్మి నఘముల్ చెండాడు పద్మాక్షుఁ డా
రాముం డెప్పుడు వచ్చి యీ భయకరారామమ్మునం జొచ్చునో

రామా యాక్షణమందె నీవు మరలఁ రమ్యాకృతిం దాల్చి యా
రామాతిథ్యమున న్బునీతవయి చేరంగల్గు దంతన్ ననుఁ. 262

ఉ. ఈవని నీదుపాపమున నీ సుకృతాకృతి వీడి శూన్యమై
పోవునుగాదె యద్దియును బూతమగున్ రఘురాముఁరాక, నే
నో వసియింతు శీతగిరి నుగ్రతపంబున నంతదాఁక వా
పోవుటచెల్లునా సుదతి బుద్ధియుఁ గర్మనుబట్టి పుట్టుగా. 263

ఉ. నానహధర్మచారిణివి నాకిటు గోపము దెచ్చియుంట నేఁ
బాసితి శుద్ధవ ర్తనము వర్షసహస్రము లెన్నో దీక్షతోఁ
జేసిన నాతప మ్మిటుగఁ జిందరవందరయయ్యె నేఁడు నిన్
గాసిలి దిట్టితిఁ జెడితిఁ, గర్మకుఁ జిక్కఁడె యెవ్వఁడేనియుఁ. 264

మ. అని యామౌని హిమాద్రికేఁగె సురలోకాధీశు నండద్వయం
బును డుల్లెన్ భువి నంత నాతఁడు మహా మోదమ్ము క్లేశమ్ములన్
గనుచుఁ బోయి సురావళిఁ గలిసి స్వర్గం బింక శాంతంబునఁ
మనజెల్లుఁ ముని శాపమిచ్చుటఁ దపోమాలిన్యముం బొందెగా. 265

క. మీపని నెరవేర్చితిఁగాఁ
దాపసి కోపమ్ముకతన దగ్ధమొనర్చెఁ
శాపము నిడి తన తపమును
గాపాడరె యండము లిడి కరుణన్ నన్నున్. 266

మ. అన శక్రుం గని దేవతల్ మురిసి బ్రహ్మానందముం జెంది వెం
టనె దోడ్తెచ్చి రజాండముల్, గొనుచు దోడఁ వాని, నాతండు స
న్ముని వాక్యంబున నల్లె నేఁడు మనెడిఁ బూతాత్మ దుష్టాత్మయై
వనిలోనున్నది శాపమోచనమొనర్పఁ నీకెగాఁ జెల్లురా. 267

## అహల్య రామునిఁ బూజించుట

మ. అని గాధేయుఁడు వల్కఁ, గౌతముని శాపార్థమ్ము రాముండు త
మ్మునితోడఁ మునిఁగూడి యేఁగు వనికిఁ మోదమ్మొ యాశ్చర్యమో
కనుదోయి న్వెలిబుచ్చకుండఁ దన విఖ్యాతి న్సమాలోకనం
బొనరింపం దలపోయకుండ ద్రుటియేన్ మోమోటమిం జూపకే. 268

ఉ. జానగుమోమునో విపుల సారసనేత్రుఁడు శూన్యదుర్గమో
ద్యానవనిఁ బదమ్ములిడె నంతఁ దదంఘ్రిరజమ్ము రేఁగె, రా
రా నలినాక్ష యోయఘవిరామ పునీత పదాబ్జరామ ! యఁ
ధ్యానమునఁ శిలాప్రతిమ తారసిలెఁ భువి దొర్లివచ్చుచుఁ. 269

శా. అంతంతఁ శిల రాముపాదయుగళం బంటుఁ, గనుఁ గంపమిం
తింతఁ, రూక్షత వీడుచుఁ వనితయై యెంతో సుపారాంగియై
చింతఁ ద్రోయుచుఁ బద్మనేత్రయగుచుఁ సేవించుచుఁ రామునిఁ ;
గాంతారత్నము తప్తచిత్త గనియెం గాకుత్స్థు సాన్నిధ్యముఁ. 270

ఉ. రామజపామృతాబ్ధిఁ బడి రాయిగ క్షీణితపాపచిత్తయై
కోమలియై సురాసురులకుఁ వశగాని ప్రచండదీప్తయై
సోమనిభాంగయై వెలుగుచుఁ బరిపూతగ బద్ధహస్తయై
భామ తదేకదృష్టి గనెఁ బావన రామ కృపేక్షణంబులఁ. 271

ఉ. శాపవిముక్తయై విమల శాశ్వత సౌఖ్యపరీత దేహయై
భూపతనూజ దర్శనవిభూతి నిరంతర లోకదృశ్యయై
తాపసిభార్య 'పాహి' యని దాసివలెన్ నిలువఁ గృపాత్ములై
యాపరకార్యసక్తులు నృపాత్మజు లిద్దఱు మ్రొక్కి రామెకుఁ. 272

సీ. నీ రామనామమే నిర్మలాహారమై
బ్రతికితి నిన్నేండ్లు భక్తవరద,
నీ రామనామమే నిరత పానీయమై
జీవమ్ముతో నుంటి దేవదేవ !
నీ రామనామమే నిరుపమనిద్రయై
మనియుంటి నేవేళ వనజనేత్ర !
నీ రామనామమే నిఖిలసౌఖ్యమ్మునై
గడపితి నిన్నేండ్లు కమలనాభ !
గీ. ఇనకులేశ్వర నీ రాక కింతదనుక
భక్తనై వేచియుంటి నీ భస్మమందు
బ్రకృతిఁజిక్కి విరూపనై పరమపురుష
పడసియుంటిని స్వస్వరూపంబు నిపుడె. 273

ఉ. చేయగరాని తప్పిదము చేసితి భర్త కడుఁ క్షమించి న
న్నీ యపరాధ్ద గావ శపియించె; నిసుఁ గన, నీదు రాకచే
యో యవతారమూర్తి! తపముంటిని నేఁ బరితాప మొందితిఁ
గాయవిశుద్ధినొంద ననుఁ గావవె గైకొనవే సపర్యలఁ. 274

సీ. అర్ఘ్యంబు నిడుదునా యఘవిదూరక రామ
భక్తసంరక్షణ పాహి పాహి
పాద్య మర్పింతునా పరమాత్మ రఘురామ
బ్రహ్మాది సంస్తుత్య పాహి పాహి
ఆతిథ్య మిత్తునా యనుపమగుణ రామ
వరదాత పరిపూర్ణ పాహి పాహి
హారతి బట్టనా యసురారి జయరామ
వాసుదేవా హరీ పాహి పాహి
గీ. ఎంతదూరము నడచితో యిటకు రాఁగ
పరమపావన కమనీయ పాదయుగము
మెత్తగా హస్తములతోడ నొత్తనిమ్ము
పార్థివేయ కృపామూర్తి పాహి పాహి. 275

శా. మాయామానుషవిగ్రహా! దశరథక్ష్మానాథ పుత్రాగ్రణీ!
ధ్యేయంబైన త్వదీయవిగ్రహ మిటుల్ దీపించె నాముందు, నే
నోయీ ధన్యునుగాదె నా బ్రతుకె యెంతో పూతమౌఁగాదె నీ
కీ యాకారము సార్థకంబగునె నన్నే బ్రోవలేకున్నచో. 276

ఉ. కోసలరాజపుత్రి ననుఁ గూరిమిఁ గాంచి తరించెఁ బూజ్యయై
నా సరిగూడ లేరు భువి నాయన దాశరథీ! నిసుఁ గనఁ
వేసరి రెందతో మునులు విశ్రుతయోగులు జ్ఞానవంతులఁ
దాసికి నాకుఁ జూపిన యుదారత యెవ్వరికబ్బె మున్నిటుల్. 277

శా. కల్యాణాత్మకమై ముముక్షుజన మార్గప్రాప్య పాథేయమై
కల్యంబై కవిరాడ్వి రామమయి లోకత్రాణమై కర్మసా
ఫల్యంబై కలినాశహేతువయి దేవా రామ నామంబె త
త్తుల్యం బేమియు లేక నిత్యమగుతఁ దృష్టి న్బ్రసాదించుచున్. 278

తోటకవృత్తము :

మంగళదాయక మాసతి, నాథా
సంగరవీరవిశాంపతిపుత్రా
రంగదభంగపరాక్రమధర్మా
మంగళమయ్యెడి మానితకర్మా. 279

గీ. అని యహల్య భక్తి నా రాచకొమరుల
మ్రొక్కి మ్రొక్కు గాంచి పూజసల్పి
మంగళమని పల్కి మాఱుమ్రోఁగెను దివి
మంగళమని నిత్య మంగళమని. 280

ఉ. గౌతమపత్ని యిట్లు పలుకఁ గడు మ్రోగెను దేవ దుందుభుల్
శీతనగాశ్రితుండయిన సిద్ధుఁడు గౌతముఁ డంతయుఁ గనెఁ
బూత యహల్య యయ్యెనని పొంది మహాసుఖము న్వెసఁ వనిఁ
బ్రీతిని జేరి రాఘవుల ప్రేముడిఁ బొంది తరించె నాతఁడుఁ. 281

## జనకుని యాగశాల

గీ. గౌతముఁ డహల్యతోఁ గూడెఁ గౌశికుండు
వెంటరా రాజపుత్రులు వెడలినారు
జనకరాజ మహాయాగశాల కంత
నచటఁ గలవార లెల్ల రాహ్వానమిడిరి. 282

చ. జనతతులుఁ యతీశ్వరులు సాధులు సజ్జనులుఁ మునీంద్రులుఁ
వినుత మహాబలుల్ ప్రథితవీరులు బ్రాహ్మణ ఋత్విజావళుల్
జనకుని ధర్మకర్మపరు జన్నము చూడఁగ వచ్చినారు వా
రిని మఖవాటికఁ గనుచు జేనితనూజులు రామలక్ష్మణుల్. 283

క. కెరలిరి మునికిఁ ముదముఁ
నెరపిరి క్రతుభూమి విడిది నెయ్యముతోడఁ
గురువరుఁ డెంచఁగఁ గొని చూ
పఱులో యన వార లచటఁ బరఁగెడి యంతఁ. 284

మ. విని, గాధేయుఁడు బ్రహ్మమౌని యటకుం వేంచేసెనంచుఁ వెసఁ
జనకక్ష్మాపతి తోడితెచ్చి సభకుఁ, సర్వోపచారంబు లం

తన గావించెఁ బురోహితుండగు శతానందుండు ముందుండ నా
మునియుఁ వానిఁ బరిగ్రహించి యడిగెన్ భూపాలునిన్ క్షేమమున్.

శా. భూపాలుండు కృతజ్ఞతన్ దెలుపుచున్ బుణ్యాత్మ మీ రాకచే
నా పాపమ్ము నశించు నా మఖము విన్నాణంబుగాఁ బూర్తియౌ
ప్రాపౌ సర్వశుభమ్ము నా జనులకున్, భద్రమ్ము నాకయ్యెడిఁ
మీ పాదాశ్రయ ధూళి లభ్యమొకొ స్వామీ యిట్టు లెవ్వారికేఁ. 286

గీ. పదియురెండు నాళ్లె పరఁగుట సవ మింక
వేల్పు లిట హవిస్సు ప్రీతిఁ గొనఁగ
వచ్చువారు మిమ్ము వారి నెల్లరఁ గన
నుండఁగోరువాఁడ నో మునీంద్ర! 287

ఉ. ఏరి కుమారు లీ.యువకు లీ సము లీ సుకుమారమూర్తు లీ
చారుతనూకళాంచితులు శస్త్రధరుల్ సుమకోమలున్ మునీ
యేరికతాన నా మిథిల కిప్పుడు వచ్చిరి? నాల్గురీతులఁ
దీరిన వీరి కాల్నడక దెల్పెడి వీరికి వీరె సాటిగా. 288

చ. జనకుడు పల్కుఁ-బే తడవు సారసనేత్రులఁ గూర్చి యీ గతిఁ
మనవి యొనర్చెఁ గౌశికుఁడు, మౌనులు భూపతు లాలకింప, నీ
తనయులు వీరు లా దశరథ క్షితినాథుని రామలక్ష్మణుల్
జనకుని యాన రక్కసులఁ జంపిరి నన్నృపనేయ వీరలే. 289

చ. వనిత యహల్య శాపమును బాపిరి మార్గమునందు వీరలే
మును నుతుఁడైన గౌతముని పూజల నింతకుమున్నె పొంది, యో
జనకపతీ త్వదీయ శివచాప మహోఘనతఁ గ్రహించి యా
పని నిట కేఁగుదెంచిరి నృపాల తనూభవు లెంతొ వేడుకఁ. 290

## శతానందుని యానందము

మ. అని మౌనమ్ము ధరించుఁ గౌశికుఁడు, రాజాస్థానమందున్న న
న్మును లీక్షించిరి మోముదమ్ము లొకపై పుల్లంబుగా రాజనం
దనులన్, గౌతమమౌనిపుత్రుఁడు శతానందుం డహల్యా వి మో
చన వృత్తాంతము నాలకించుచు నమస్కారంబునన్ హృష్టుఁడై. 291

ఉ. చూపితివా మునీశ్వర? విశుద్ధ తపస్విని నాదు మాత నీ
పాపవిరామ రామునకు భవ్యచరిత్రునకున్ వెస శిలా
రూపవిధమ్ము వాసి తొలిరూపము నొందినదా ? ప్రపూతగా
భూపసుతుఁ వనీకుసుమపూజలఁ దేర్చినదా యథావిధిఁ. 292

చ. మునివర, మున్ను నా జనని పొందిన కీడు తెఱంగు నెల్ల రా
మునకు సమస్త జీవతతి పూజ్యున కీ వెఱుఁగంగఁ జెప్పితే
వినెనె సమస్త మీ పరుఁడు ? వింటను బూజలఁ బొందియుంట నా
జనని పవిత్రయై మిరల సఖ్యము నొందెనె నాదు తండ్రితోఁ. 293

చ. కుశికతనూజ, నా గురుఁడు కూర్మిని రాముని గాంచి మ్రొక్కుచుఁ
యశము గడించెనా ? పిడిచి వ్యాకులతఁ ? హిమశైలవాసియై
భృశతప మాచరించిన పవిత్రుని గౌతముఁ గాంచి యీ గుణా
తిశయుఁడు రామచంద్రుఁడు నుతించెన, పూజ లొనర్చి కొల్చెనా ? 294

మ. అను చా రాజపురోహితుండు వరవాక్యజ్ఞుండు మాటాడ, నో
మిని ! కర్తవ్యము సర్వము న్సలిపితిన్ బొ ల్లేమియు న్లేక మీ
జననిఁ గైకొనె గౌతముం డనియె విశ్వామిత్ర వాక్కోవిదుం
డనుకంపన్ జనకక్షితీశ్వరుఁడు సత్యం బెల్ల నాలింపఁగన్. 295

## శతానందుఁడు విశ్వామిత్రుని శ్లాఘించుట

చ. జయము జయమ్ము రామ యిదె స్వాగతమయ్య పునీతకర్మ య
వ్యయ ఫలసిద్ధి నీకగుత భానుకులో త్తమ నేఁడు దైవని
ర్ణయమునఁజేసి మా మిథిల రాఁ గతమయ్యె మదీయ పుణ్యరే
ఖయు నిపుడే బయల్పడెనుగా సుఖ లోటను దల్లి దండ్రియున్. 296

ఉ. వచ్చినవాఁడు రాఘవుఁడు, వానిని దెచ్చినవాఁడు రక్షణం
బిచ్చెడివాఁడు గాధిజుఁ డహీన తపోబల సిద్ధమూ ర్తి నేఁ
డిచ్చట యాగకాలము మునీశ్వర బృందము లెల్ల వచ్చిరో
సచ్చరితా ! సభాస్థలి విశాంపతి పుణ్యమఖాశ్రయంబుగా. 297

ఉ. ఎంతటి పుణ్యమూ ర్తివొ మహేశ్వరతుల్యుఁడు మౌనివల్లభుం
డింతఁగ నీపరుండగు మహీతలమందున నీకు సాటి భూ

కొంతులు లే రచింత్య బహుకర్మలఁ జేసినవాని నీ విధిఁ
బొంత వసింపఁ జేసితి వపూర్వము వాని చరిత్ర రాఘవా! 298

సీ. అరిరాజభయద ఘోరారణ్య సంతతుల్
గుహలఁ బట్టించిన మహిపుఁ డతఁడు
ప్రజలసౌఖ్యార్థియై పరిపాలకుం డైన
సకలధర్మార్థ విచారుఁ డతఁడు
సర్వసామ్రాజ్యంబు సంయమీంద్రుం డయి
విడిచిపుచ్చిన తపోవీరుఁ డతఁడు
సకలయోగంబుల సవ్యాపసవ్యముల్
తుదముట్టఁ గనినట్టి ప్రథితుఁ డతఁడు
గీ. మీ వసిష్ఠమునీంద్రుతోఁ జేవమీఱఁ
గామధేనువు వాంఛించి కయ్యమూని
తపసు కలిమికి భుజశక్తి తగమి వీఁగి
యోగ మూనిన బహుగుణ యోగ్యుఁ డతఁడు. 299

ఉ. ఓ రఘురామ! తాపసిగ నుండుట శక్యమె కాని, పో యహం
కారము వీడకుండ మమకారముఁ జంపక సిద్ధుఁ డౌనె యా
వీరుఁడు సూర్యవంశ పృథివీతలనాథు పురోహితుఁ ముని
బోరున గెల్వగాఁ దపసుఁ బూనును. వానికి సిద్ధి సాధ్యమా? 300

గీ. అగుట మౌనిగ, బహుశక్తు లంది యితఁడు
నీ కులోద్భవుండు త్రిశంకునృపునికొఱకు
స్వర్గధామంబునకు మాఱు స్వర్గ మొకటి
సృష్టిచేసిన ఘనతపోద్రష్ట యతఁడు. 301

గీ. మీ త్రిశంకు ఋనశ్శేపు మిగులఁ బేర్మి
శరణు గొనినంత రక్షణ సల్పె నితఁడు
కోపవశుఁడయ్యు శరణార్థికొఱకు నపుడె
తనదు తప మెల్ల యిచ్చిన దాత యితఁడు. 302

చ. హిమనగమందుఁ దాపసిగ నేండ్లును బూండ్లు వసించు కాలమం
దమరులవారకాంత మరు నాఁకటికిన్ గుఱిసేసె, నాతఁడుఁ

దమిఁ బదివేలయేం డ్లొకతృణంబుగ మేనకఁగూడి పుచ్చె కా
మము దెగటార్పలేక, యెటు మానును గామము మౌనికేనియఁ. 303

మ. అటులుండన్ దపముం దొలంగి, యొకనాఁ డాగాధిజుం డంతలో
విట కాంతా సుఖమెల్ల రోసి, విడి యాపెన్ దప్తచిత్తంబునన్
బటు దీక్షఁ మునియై మహర్షియయి యొప్పఁ, దేవతల్ కౌశికీ
తటియం దాతని గాంచి జంకిరిసుమా దక్షుం డతం డెంతకేన్. 304

శా. జంభారాతి యనుజ్ఞమై తపసినిఁ సమ్మోహితుంజేయ సం
రంభించెఁ వలపూని రంభ, యతఁ డా రాజీవపత్రాక్షిమో
హంబోధిన్ గని భీతిఁజెంది కుపితుండై శాపమిచ్చె న్వెసన్,
రంభ్యగామముఁ గ్రోధమున్ విడువకుంటం దిర్చె నామౌనియఁ. 305

గీ. తప్పులొనరించినను మౌనితతులు పిదపఁ
బొందుదురుగాదె పరితాపబుద్ధి, యట్లె
బ్రహ్మచర్యవ్రతంబునఁ బరఁగలేక
తరుణిఁ దిట్టుట తప్పని తలఁచె నతఁడు. 306

ఉ. కామము క్రోధముం గెలువగాఁగల శక్తి లభింప నెంతయో
నీమము నిష్ఠయుం గలిగి నిశ్చల నిర్మల బుద్ధి యోగియై
యామహనీయమూర్తి తనువంతయుఁ జేడ్పడ నెండవానలన్
రామ తపించి బ్రహ్మఋషిరాజుగ నిర్ణయమొందె బ్రహ్మచేన్. 307

గీ. సాత్వికపుమూర్తి బ్రహ్మర్షి సకలవిదుని
నావసిష్ఠుని గౌశికు డంతఁ గాంచి
పూజలొనరించె సాధువై పోరు విడిచి
యా మహాత్ముఁడు గాధిజుం డతులగుణుఁడు. 308

ఉ. ఆహిమశైలవాసి శరణాగత రక్షణ తత్త్వ మంతయఁ
దేహమునిండ నింపుకొని దేహియటం చని సిద్ధిగోరుచుఁ
పాహి యటంచు మ్రొక్కఁగల భక్తుఁడు నీశరణార్థియై భువిన్
దేహి గనంగఁజాలు తుది తేజముఁగాంచెఁ బ్రపత్తిసిద్ధుఁడై. 309

ఉ. పాలకుఁడైన క్షత్రియుఁడు బ్రాహ్మణ ధర్మములెల్ల బూనఁగాఁ
జాలినవాఁడు కాఁగలిగె, సర్వవిదుండయి నేఁడు గాధిజుం

బోలిన మౌని లేఁడు, విధిపుత్రుఁడు దివ్యవసిష్ఠమౌనియుఁ
జాల నుతించినాఁ డతని, సంతత ధర్మమహోత్కుఁ డాతఁడే. 310

## జనకుని ప్రశంస - శివుని విల్లు

చ. జనకపురోహితుండు ద్విజసత్తముఁ డారఘురామలక్ష్మణుల్
వినఁ బలుకాడ నిట్లు పృథివీపతి కౌశికుఁ గాంచి మ్రొక్కి యి
ట్లను, మహనీయ వంశజుల నంచితమూర్తులఁ దోడితెచ్చితీ
వనఘ మదీయయజ్ఞము శుభాస్పదమౌను గృతార్థుఁడఁ జుమీ. 311

ఉ. పాలనసేసి తీవు నను బ్రహ్మమునీంద్ర! త్వదాగమంబుచే
క్షాళిత పాపకర్మచయ సత్కృతిబొందితి ధన్యుఁడన్‌గదా
ఆలనసేసియుంటిని మహాత్ముఁడు రామునిగూడి సీతపో
లీల మహాద్భుతం బది ఫలించె ననేకగుణంబులందునఁ. 312

చ. వినకొలంది నీచరిత వీనుల కింపుగ నున్నదయ్య తృ
ప్తిని గనఁజాలమైతిమి త్వదీయగుణంబుల నీ సదస్యులుఁ
విని ముదమందినార లదె వీగెఁడి భానుఁడు పశ్చిమాంబుధిఁ
గననగుఁగాదె సాంధ్యవిధికర్మ కనుజ్ఞనొసంగు కౌశికా! 313

గీ. రేపు సుప్రభాతమ్మునఁ జేసినుతులఁ
గూడి దర్శనమిడ మిమ్ము గోరువాఁడ
స్వాగతం బిదె యంచు నా జనకనృపుఁడు
మౌనికిఁ బ్రదక్షిణమొనర్ప మౌనిగూడ. 314

గీ. ప్రీతుఁడై పంపి జనకుని, వెడలెఁ దాను
తపసిబృందమ్ము పూజింప, దాశరథులు
వెంటరా సాంధ్యవిధులకు విడిది కపుడు
సభ్యులెల్లరు జేజేల సలుపుచుండ. 315

ఉ. క్రొక్కొరకోలుకోడి వడిఁ గూయుచు మేల్కొలిపెఁ జగంబు న
ల్దిక్కులఁ దెల్లవాఱె రవి తేజు వహింపఁగడంగె, వీథులం
దొక్కెడ సందులేక జనులుండిరి, మైథిలు యజ్ఞవాటికఁ
ద్రొక్కరి గాధిపుత్రసహితుల్ జలజాక్షులు రామలక్ష్మణుల్. 316

చ. జనకనృపుం డెదుర్కొనుచు సంభ్రమమొప్పఁగ గౌశికోత్తముం
గని; కరముల్ మొగిడ్చి దయఁ గాంచుఁడు నన్ గృపనేయరండు రం
డని సభ కంతఁ దోడ్కొని మహాత్ముని సద్గతిఁ బూజసేసి యా
సనముల నిచ్చి యిట్లనె విశాంపతులన్ మునులన్ జనుల్ వినఁ. 317

మ. భవదాజ్ఞన్ గరసావహింతు వెస విశ్వామిత్ర శాసింపుమీ
యవరోధం బొనరింపఁగాఁగలుగువా రాచార్య లేరయ్య వే
దవిధంబై తనరారు నీపలుకు సత్యం బెప్డు, కర్తవ్య మీ
వ విధింపందగు నన్నుబోటులకు విశ్వశ్రేయపుం ద్రోవలన్. 318

ఉ. వీరలు క్షత్రవంశజులు వీరు లయోధ్యనృపాలసూను లీ
ధీరులు, లోకవిశ్రుతు లిదే కనవచ్చిరి నీకు ధర్మమున్
భూరమణా విశిష్టమది సూరిగుణాన్వితమంచు వింటచే
గోరికదీఱఁ జూచి చనగోరెదరయ్య శుభంబు నీకగున్. 319

క. అను గాధేయున కపు డా
జనకుఁడు శివధనువుఁగూర్చి, సంయమివరులన్
జననాథులు సభ్యులు ముద
మున వినఁ దెలుపంగసాఁగె బూర్వాపరముల్. 320

చ. మును పల దక్షయజ్ఞమున బూచులతోఁడు హవిస్సు నొందమిన్
గినుకవహించి తొల్ల సురకేర్తుఁడై పరితృప్తుఁడై తుదిన్
దన ధను విచ్చె వారలకు, దానినొసంగిరి వారు దేవరా
తునకు మదీయపూర్వునకుఁ, దోడగు నేఁడది సీతపేర్మికిన్. 321

చ. వినుము మహాత్మ యీధనువు పేర్వడియున్నవిధమ్ము నేత నా
తనయకు వీర్యశుల్కముగ ధర్మము నూనుట నిశ్చయించితిన్
జనపతు లెందతో జనకుపంపున వచ్చిరి మున్ను కాని యీ
ధనువు కదల్పఁజాలరుగదా యొకరైనను నేటికేనియున్. 322

ఉ. శంకరధర్మమూనఁగల శక్తివిహీనులు ముట్టడించి రే
కొంకునులేక నావురిని గోపముతో నొకవత్సరమ్ము నే
జంకక పోరి సైన్యతతి చాలనశింప సురాళిఁ గొల్చి నా
సంకటమెల్లఁ బాపుకొనఁ జాలితి వైరుల గెల్చి యాజిలో. 323

ఉ. యాగము నేయనెంచు సమయంబున శోధనసేయు భూమిలో
నాఁగటిచాలునఁ బసితనంబున నాకు లభింపఁ బుత్రిగా
సాగరకన్యకా ప్రతిభఁ జాటెడి సీతను బెంచినాఁడ సం
యోగము సేతయోనిజను నుంకువగా విలుబూను వానితోన్. 324

చ. మునివర పెక్కుమంది నృపముఖ్యుల గర్వ మడంచినట్టి యా
ధనువును జూపమందువ యథావిధి జూతురు దెమ్ము దాని నో
జనకమహీశ యంచు ముని చయ్యన మాఱువచింప భూతలేం
ద్రుని నుడి మంత్రు లంత శివరూపము ధర్మము నుంచి రా సభఁ. 325

ఆ. అయిదువేల మంది యతికాయులగు వార
లమిత బలులు త్రోవ నాగి యాగి
మోయలేక లేక తెచ్చెడి వింటినిఁ
గాంచి విభ్రమంబుఁ గనిరి జనులు. 326

గీ. ఇనుపపెట్టె నున్న యీశ్వరు వింటిని
గందు రొక్కమారుఁ, గాంచి కాంచి
రాచతీవి వెల్గు రామ సౌమిత్రుల
నట్లె చూతు రెల్ల రంత సభను. 327

## చూపరుల తలంపులు

మ. తలపంకింతురు శంకితాత్ములగుచుఁ ధాత్రీవరుల్ గొందఱా
లలితాంగీ గుణ రూప శీలములఁ జాలం జాలఁ జింతించి, మై
థిలిపైఁ బ్రేముడి యేల నీ ధనువు సంధింపఁ దలంపేల మా
బలమా చాలదటంచుఁ గొందఱు నృపుల్ భావింత్రు డోలాత్ములై. 328

ఉ. ఎత్తఁగఁజాలమే బలవిహీనులమే పలునాళ్లు త్రుప్పు రే
కెత్తిన యీ మహేశు విలు నిప్పుడ దుశ్శకునంబులాయె నా
చిత్తరు వెత్తఁగా దగిన చేడియ యేరి తపఃఫలంబొ మా
సొత్తది కాదుకా దనుచు స్రుక్కిరి కొందఱు రాకుమారకుల్. 329

గీ. క్షణికమాత్రాన విలుబూని జనకపుత్రిఁ
బరిణయ మొనర్చుకొనలేనివార మొక్కొ-

యేక పత్నీవ్రతమ్ము మమ్మింతనేనె
ననిరి కొందఱు తమ సిగ్గు నదిమికొనుచు. 330

ఉ. అందము చందముల్ గల మహారథికుల్ మును విల్లఁ బూనగా
నెందఱొ వచ్చి భంగపడి యేఁగిరి వీరలలో నెవండొ మా
సుందరి జానకీతనయ సూరిజనస్తుత ధర్మమూని తా
పొందఁగలాఁడు మోములవిపో కడు వాలినవయ్య జేండ్లకున్. 331

ఉ. చందురువంటి మోముగలఁ సారసనేత్రుఁడు వాఁడుకాని, చ
క్కందన మెంతనేము శివకార్ముకమూనెడి శక్తి యుక్తుఁడే
చిందులు ద్రొక్కు వీరరస సిద్ధి, వినీల ముఖాబ్జ సీమలో
నందఱిలోన వాడె ఘనుఁడా ? అగు బాలుఁడు వాఁడె కాఁడొకో. 332

ఉ. బాలుఁడొ వృద్ధుఁడో ధనువుఁ బట్టెడి యోధుఁడు వాఁడెయైనచో
జాలెడి సీత యాకృతికిఁ జక్కఁదనాన సుపాత్రుఁడౌను మా
పాలకు సాటిగాఁ బుడమి పట్టి గ్రహింప నయోనిజాసతీ
లాలితుఁడై మహాగుణ విలాసితుఁడై భువి పేరునొందఁగాఁ. 333

క. ఇందఱిలో నవ్వాఁడే
సుందరుఁడై కానిపించుఁ జూడన్ జూడఁ
గందర్పుని జనకుండే
యిందుల కేతెంచినాఁడొ యీ సీతకుఁగాన్. 334

ఆ. సురల తరము గాని హరు విల్లు బూనంగ
నరుని తరమె యెట్టి వరునకైన
అవని యందు మరల నవతారమెత్తిన
హరి యొకండె పూననగును దీని. 335

గీ. ధనము రూపమ్ము గోరఁ డా జనకవిభుఁడు
వయసు గణియింపఁ డేలొకో పార్థివుండు
కులము జేఁ డెంచఁడా ? దాని పలుకలేదు
గుణము వట్టినఁ జాలుఁ జేకూర్ప సీత. 336

శా. మారాముండును లక్ష్మణుం డిటకు రా మానేత్రపర్వమ్ముగా
వారిం జూడకయుందుమే యిపుడొకో వారింతురే యత్తలొ

రౌరా! యంచు నయోధ్యపుత్రికలహో ఆ యూరి కోడండ్రు వే
రారండం చని తోడురా బతులతో రాఁగల్గి రీవేళకున్. 337

ఉ. చక్కదనాలచుక్క మన సారసనేత్రుఁడు రామమూర్తి పె
న్మక్కువ వచ్చెనంట యిట మైథిలి సన్నిధి నుండెనంట సీ
తక్క మహేశుచాపము మహామఖవాటిక బూనునంట వే
యక్కడి కేఁగిరాఁదగు నటం చని వచ్చి రయోధ్యపుత్రకుల్. 338

గీ. అన్న కందును సుమమృదుహస్తయుగము
నీ మనోహరరూపమే నిజతనూజ
నీయఁజాలదఁ! విలుబూను నియమ మేల?
పీరె నిగ్గన రాకుండువారె! రామ! 339

గీ. దశరథుఁడు బంపెనా లలితస్వరూప
యినుపవింటిని రాఘవుఁ డెత్తకున్న
నపయశముగాదె, యెత్తఁబో హస్తయుగము
ఎంతగాఁ గంది కనలునో యెఱుఁగరాదు! 340

ఉ. శీలము రూపముఁ వయసు సీతకు నచ్చునొనచ్చదోకనం
జాలనుగాని యీశ్వరుని చాపముఁ బూనుటయేల? రామునిఁ
నీలతనూవిలాస రమణీయు మహాసుకుమారమూర్తి, సీ
తాలలితాంగిఁ గాంచునెడ తండ్రిప్రతిజ్ఞకుఁ గించనొందదే. 341

ఉ. చిన్నదికాదె యంకుశము చిక్కదె మత్తమహాగజంబయేఁ
జిన్నదికాదె మంత్రము వశీకృతులయ్యెద రాత్రి మూర్తులఁ
జిన్నదికాదె పూలవిలు చేఁపడిపోవఁడె యోగివర్యుఁడేఁ
జిన్నతనమ్మెపో రిపులు చేఁ్వడ రాముఁడు చెండు వింటినిఁ. 342

ఉ. శ్యామలదేహవల్లి రుచి శౌర్యనిధానమసుమ్ము నెచ్చెలీ
కోమలదీర్ఘబాహువు లకుంఠితవీర్యపదమ్ము సుమ్ము గా
రామునపట్టి దాశరథి రాక్షసిఁదున్మిన మేటిసుమ్ము, మా
రాముఁడు బాలుడేయయిన రాజసభామహితుండుగాఁడొకో! 343

క. అనుచుఁ సభలోనం గల
జననాథుల నెంచి రచటి జనములు వేడ్కఁ

మునులో సీతను దలఁచుచు
ఘనదేహుని రాముఁ గాంత్రు కాంచుచు జనకుఁ. 344

చ. జనకమహీశ్వరుండు జలజాక్షుని రామునిఁ గాంచి యోరకం
టను, కుశికాత్మజా! గుణము తంకృతి నేయఁగవచ్చు నెవ్వఁడేన్
వినుతబలుం డొకండయిన వీరలలోఁ గలఁడేని భారతీ
యుని రుధిరమ్ము చల్లబడియుండెన! వీర్యవిహీనమయ్యెనా? 345

చ. ఇదియ ధనుర్వరంబు జనకేంద్రుల నిత్య సుపూజ కర్హ మి
య్యదియె పరాక్రమాన్విత మహాధరణీశు లశక్తులౌటచేఁ
గదలుపరానిదై వినుతి గన్నది వారల పూజలంది యు
న్నది యిఁక రామలక్ష్మణులు నాకెము నేయఁగవచ్చుఁ గౌశికా. 346

చ. సుర లసురాది ఖేచరులు శూరులు పట్టి కదల్పలేకపో
యిరిసుమ యీ ధనుస్సు, నరులెత్తుట మోపుట తూపుఁగూర్చుటా
జరుగుట! నారి గూర్చెదరె! శాంకరి రాముఁడు మోపువెట్టుచో
ధరణితనూజ సీతనిడి దాశరథిఁ గొను దల్లువానిగా. 347

గీ. సీత ధర్మమ్ము పూనెడి సిద్ధబలుఁడు
మహితమునులార జనక జామాత యగును
శంకరుని విల్లు పూనఁగా శక్తిలేని
మందుఁడగువాని కీ సీత మాత యగును. 348

## విశ్వామిత్రుని ప్రోత్సాహము - రాముఁడు విల్లు చూచుట

క. అని పలుకాడుట తడవుగ
మునినాథుఁడు కౌశికుండు మోదావహుఁడై
యనియెఁ బ్రజ విన, రాఘవుఁ
గని, కనుమీ, వత్స రామ, కార్ముక మదిగో. 349

ఆ. చాలమంది నృపులు చనినారు విఫలులై
యనెడి జేనిపలుకు వినిన యంత
భీరువయ్యెనేమొ వీరుండు రాముండు
నను నపోహ వొడమె నా మునికిని. 350

గీ. వత్సమున రామ రంజిలు వత్స రామ
ఇది ధనుర్వరంబ! కనుమీ యదియ చాలు
నంచు సర్వజ్ఞుతో ముని యనియె నంత
రామునకుఁ బూర్వ సంస్మృతి రాజిలంగ, 351

ఆ. గురుని యాన నంత శిరసావహించుచు
రాచకుఱ్ఱవాఁడు రాఘవుండు
శివుని వింటి గుణము చేఁబూని కనఁబోయెఁ
పిడుగు కొండఁ బడగ వెడలుగతిని. 352

## శివచాప భంగము - సీతా వివాహ నిశ్చయము

క. జనకుని మ్రొక్కుచు మదిలో
ధనువును దరిజేరఁబోయి తలఁచున్ శివునిఁ
జనువునఁ బేటిక తెఱచుచు
మునిరాజుల యానఁ బొందె ముట్టగ వింటిఁ. 353

చ. ఇదియ ధనుర్వరంబు ధరణీశుల నెందఱినో కడుఁ గడు
న్నెదరగఁజేసెఁ బూర్వము? మునీ! కదలించన యెత్తనా వడిఁ
ఇదె కను మోపువెట్టుమనుదే యని యెల్లనృపుల్ జనుల్ మునుల్
కదలక యేకదృష్టిఁ గనఁ గార్ముకమధ్యము పట్టె నంతటఁ. 354

ఉ. లీలగ వింటిఁ బట్టి యవలీలగనెత్తి గుణంబు మోపి భూ
పాలసుతుండు రాఘవుఁడు బాణము గూర్చుచు నారి లాగుచోఁ
బ్రేలుచు ఫెళ్లు ఫెళ్లుమని విల్లు తటాలున రెండుముక్కలై
కూలె నధోముఖంబగుచు ఘోరనినాద సముద్భవంబుగఁ. 355

ఉ. భూమి వడంకె నాకసము భోయని బ్రద్దలువాఱె సంద్రముల్
రామ యటంచు క్షోభఁగనె రక్కసితండము దద్దరిల్లె నే
మేమి ఘటిల్లె దిగ్గజము లిట్టుల ఘూర్ణిలుచున్నవంచు సు
త్రాముఁడు మింటిపై విడిసి రాఘవుఁ గాంచెడి బద్ధహస్తుఁడై. 356

గీ. రామబాణ మ్మమోఘమ్ము రాముఁ డీవుఁడు
వీడునెడఁ దూపు క్రుంగదో విశ్వమెల్ల

అతుల బలమున సంధించినట్టి యమ్ము
వెడలనిచ్చుట తగదని విఱిగె విల్లు. 357

చ. జనకుఁడు కర్మయోగి జనసత్తముఁడు, స్వరబ్రహ్మమౌని పా
వన కుశికాత్మజుండు, రఘువర్యులుఁ దక్క, నృపుల్ మునుల్ జనుల్
గొనమును మీటినంతటనె కూలి రయోమయ ధర్మభంజన
ధ్వని నెలరేఁగఁ, దద్భవ సదాశివ తేజము జొచ్చె రామునిఁ. 358

గీ. విలయ తేజస్థుఁడై యున్న లలితరాముఁ
గాంచి "ధన్యాస్మ" యని రంత గాధిజుండు
మైథిలుండును, నంతలో మాయమాయె
ప్రళయ కాంతియు లయమొంది రామునందు. 359

గీ. బలిమిఁ బంచేంద్రియంబులఁ బట్టలేక
పంచబాణుని జంపినవానిచేత
నున్న పాపమ్ము శమియించు తెన్ను కొఱకు
కార్ముకమ్మల్లె విరిగె రాఘవునిచేత. 360

గీ. మోసి నవమాసములు మోసి మోసి గన్న
తల్లి శిరమును ద్రుంచిన ప్రల్లదుండు
తన్నుఁ బూనిన యఘమెల్ల దగ్ధమొందఁ
దల్లి దండ్రులఁ బూజించు తనయుచేత
ముక్తిఁగనె విల్లు తనుదాన ముట్టునంత. 361

గీ. రక్తసిక్తంబె జీవిత భుక్తియెల్ల
యేఁటి కిట్టి హింసావ్రత మెంతదనుక
ననుచు రాఘవు భవితవ్య మరసియేమొ ?
ముదిమి రోసియొ విల్లంత ముక్కలయ్యె. 362

గీ. ధర్మ సంరక్షణార్థమ్ము ధార్మికుండు
గాఁగ రాముండు, నా ప్రతిఘటన మేల
నాత్మ బలినిత్తు విడువ నీ యదనటంచు
దాశరథిచేత త్రుటిమాత్ర ధనువు విఱిగె. 363

గీ. అని యలంకారమే కవితాత్మ యంచు
ధనువు నుత్ప్రేక్షజేసి రామునిఁ దలంతు
రితని చారిత్ర మెంతదో యెంతదంచు
నచటి కవులెల్ల నబ్బురమంది యంది. 364

గీ. ప్రేక్షకులు మూర్ఛఁ దేలుచు బిడియపడక
నిశ్చల మనస్కులై యట్లె నిర్మలాత్మఁ
జూడసాఁగిరి లోకైక శూరు రాము
మంగళాకారు జనక జామాత నంత. 365

మ. భళిరే కంటిమి కంటి మిప్పుడు మహాప్రజ్ఞాధురీణుఁ ఘనుఁ
విలయాకార ధనుర్విభేది విలసద్వీరాగ్రగణ్యోత్తమున్
లలితశ్యామల ప్రావృడభ్రరుచి లీలామానుషాగ్రేసరున్
దులలేకుండిన బాలరాము నని రెంతో వింత నచ్చో నృపుల్. 366

గీ. ఈర్ష్యఁబొందరు నరనాథు లెవరుగాని
బాలుఁడగు పీఁడ విలుద్రుంచె లీల ననుచు
కరములను మోడ్చి యదియేమొ ? ధరణిధవులు
భక్తిపరులౌచు రాఘవవరుని గాంత్రు. 367

గీ. కాని నృపవేషధారులై కాచియున్న
రక్కసులు రౌద్రమూర్తిగా రామచంద్రుఁ
జూడఁగడఁగిరి, భీతిల్లి చూడలేక
తలలువంచిరి: వంచియుఁ దాల్మిఁగనరు. 368

గీ. భక్తి పరవశులైరి సద్భక్తులెల్ల
ధ్యేయమూర్తియె యితఁడని తెలిసికొంచు
రామరామయనంగ విరామమైన
నెఱుఁగరట భక్తకోటి యేకైకమతిని. 369

గీ. ఇతఁడె శృంగారరసమూర్తి, యీతఁ డితఁడె
రతిపతికిఁ బుష్పబాణమ్ము, నితఁడుగాఁడె
పురుషులనుఁగూడ వలపించు తరుణుఁ, డితఁడె
సుమ్ము వైదేహికిం దగు సుందరుండు. 370

గీ. ప్రకృతిసుందరి శృంగారరసము నెల్ల
దీసి వడఁబోసి పీనిగాఁ దీర్చెనొక్కొ
బ్రహ్మ, కానిచో పేరేడి రాము జోడు
అంచు వనితలు తనివోక యతనిగాంత్రు. 371

ఉ. బాలుఁడొకండు రాఘవుఁడు వచ్చినవాఁడె ధనుర్విభంగముఁ
లీలగఁజేసినాఁడె సఫలీకృతుఁ డాజనకుండు నేఁడు వాఁ
డే లలితాంగుఁడా హృదయమిచ్చెడి మోహనరూపవంతుఁడా
యేలెడివాఁడ వీరవరు లెంచెడి వీరుఁడ రామచంద్రుఁడా. 372

ఉ. ఏ సుదతీలలామ పరమేశ్వరం బిటు గొల్చి పొందెనో
యే సతి దీవెనల్ సలుప నిట్లుగ నెంతతపమ్మొనర్చెనో
యే సకలప్రవీణ హృది నెంతగ రాముజయమ్ము గోరెనో
యే సుమనఃపతివ్రత యహీన పవిత్రత దారవోసెనో. 373

గీ. బాలరాముండు కోదండపాణి, పాణిఁ
బట్టుట తడవుగా విల్లు ఫళ్ళుమనియె
జనకపుత్రిక యీవార్త వినెనో లేదో
యంత్రు మధురస్వనమ్మున నాఁడువాండ్రు. 374

ఉ. బొనఁట యల్లెయంట చెలి యాతని కాతఁడె సాటి యంట లే
రే నను‌ఁబోలువార లరరే యిఁక ధన్యను ధన్యనై తినం
చానలినాయతాక్షి జనకాత్మజ పల్కెఁడి హాస్యలాస్యముల్
జాలగ నుప్పతిల్ల సహచారిణి లప్పుడె తెల్పువార్తకుఁ. 375

ఆ. దృష్టిగొట్టకుండ దీవింపుమమ్మరో
లలితమూర్తి కంచు రామ దలఁచు
బాల నేఁటి కిట్లు పాలించితివి నన్ను
బాల యిచ్చవచ్చువాని నిచ్చి. 376

గీ. ఇష్టదేవతఁ దలపోసి యిట్లు సీత
కరములను మోడ్చి రామునిఁ గాంచినట్లె
కనుల నానందబాష్పముల్ గ్రమ్ముకొనఁగ
ప్రణతి సల్పెడి లోలోన రాముఁ దలఁచి. 377

మ. మునులో మూర్ఛిలి లేచి చూచి హృది రాముఁ మ్రొక్కు చిత్రంత్రహో
కనలేమైతిమి రాఘవుఁ దపసుమై కండ్లార, నేఁడైన నీ
కనుదోయిఁ గననెంచి వచ్చితిమి పో కర్మంబు వెంటాడె, రా
మునితేజోమయమూర్తిఁ గాంచిరి మహాపుణ్యాత్ము లీమువ్వురే. 378

ఉ. సిద్ధుఁడు గాధిజుండు, గుణసింధువు కామవిహీనకర్మకుం
బద్ధుఁడు మైథిలుండు, దెన వర్ధిలు తోడుగదా సుమిత్రజుం
డద్ధర వారిభాగ్య మెటులబ్బును మాకు, మహాత్ము రాము లో
కోద్ధరణార్థజన్ము నిటులుండుట చూచితి మంత చాలదే? 379

మ. హతయోగుల్ తొలి యూర్ధ్వకుండలినులఁ హత్తించి కర్మద్వయిఁ
గతినాత్మఁ విడఁగొట్టురీతి ధనువుఁ గళ్యాణరాముండు క
ర్మతుఁడై పైకొన నారిఁగూర్చి విజిచెఁ మర్మమ్ము శూన్యమ్ముగా
హతయోగమ్మును ముక్తిమార్గమగునుమ్మా యంచు బోధింపఁగఁ. 380

ఉ. కాదది కాదుకాదు భువి కర్మకుజీవుఁడు చిక్కిచిక్కి తా
నేది యొనర్చినఁ ఫలితమెట్టిదియైనను కారకత్వమా
పాదనమూని మాయఁబడ; వానిఁ గృపఁ గను శౌరి మాయ వి
చ్ఛేదవిధమ్ము రాఘవుఁడు చెండెను మాయధనుస్సు సీతకై. 381

ఉ. ఎక్కడిరాఘవుండు మనమెక్కడివారల మేటిక్రొత్త బల్
రక్కసిమూకలఁ దునుమరా దివినుండి, కనంగనోఁచి యీ
చక్కికి వచ్చినాము, శివచాపము ద్రుంపఁగ నేరిశక్యమౌ
దిక్కులకెల్ల దిక్కయిన దీనజనావనమూర్తికే తగుఁ. 382

ఆ. వేయి తలలవాఁడు వేయి కన్నులవాఁడు
వేయి కాళ్ళవాఁడు విష్ణుమూర్తి
విశ్వమయుఁడు విశ్వవిశ్వేశ్వరుండును
మొదలు తుదయు లేని పురుషుఁ డితఁడు. 383

ఉ. తాతనుడి న్వహించి చని దారుణదుర్గమ భీకరాటవిఁ
బూతనదీనదమ్ముల నపూర్వగతిఁ గని దాఁటిదాఁటి, సం
ప్రీతి గురుఁ భజించి బహువిద్యలనేర్చి మఖంబుఁగాచి యా
రాతిని నాతిఁజేసిన విరాట్పురుషా కొనుమీ నమస్కృతుల్. 384

మ. అని లోలో మననంబుసేయుచు మహాహ్లాదంబునఁ జొక్కి, రా
ముని, వీరున్ బహుసౌమ్యు నించువదనుఁ మోహాంకురప్రాపకుఁ
ఘనవర్ణుఁ మృదుకాకపక్షధరునిఁ గంభీరు సేవింతు రా
మునిబృందమ్ములు దివ్యదృష్టిమయులై పూర్ణానురాగంబునఁ. 385

ఉ. అప్పుడు రాఘవుఁ దశరథాత్మజు గాంతురు, వారు, వార లే
చొప్పదలంతురో యటుగ; చూచెడివారలు పల్కలేరు, రా
మప్ప కృపాతరంగ యని యాడెడివారలు చూడఁజాల రే
గొప్పఘటించె నో పురుషకుంజరుఁ డారఘురామమూర్తినో. 386

గీ. కనుచుఁ గన్నార నోటితో ననెడి వార
లనుచు నోరార గనులతో గనెడివారు
పల్కుచును గాంచుచును వినువారు లేరు
ఏదియో దానిలోనుండి రెల్ల జనులు. 387

చ. ఇనకులదీపకుండు మనుజేశ్వరపుత్రుఁడు బాలరాముఁడో
జనులను మందహాసమున శాంతరసప్రతిబింబమో యనఁ
గనుఁ, గరముల్ మొగిడ్చి గురు గాధిజు మ్రొక్కుచు మౌనిబృందముఁ
గను వినయంబుతోడ, భువి కాంతులఁ గాంచెడిఁ బ్రేమ పెంపునఁ. 388

గీ. రామనామంబు లోకాభిరామ మగుచు
యజ్ఞవాటిక మార్మ్రోగెఁ నంతకంత
మింటినంటెను సురలును మిన్నకుండ్రె
పూజ్య రఘురాము ముంచిరి పూలవాన. 389

చ. జయజయ రామ, చారుతర జానకిరామ, వినీలరామ, య
వ్యయగుణరామ, ధాస్కరకులాంబుధిచంద్రమ, వీరరామ యఁ
జయజయనాదముల్ జనము సల్పుచునుండగఁ గాధిసూతికిఁ
నయగుణమూర్తి మైథిలు డనఁదొడఁగెఁ గరముల్ మొగుడ్చుచుఁ.

ఉ. చూచితిఁ జూచితిఁ లలిత సుందర రాముని బాలరాముని
జూచితి రాఘవుఁ బ్రథితశూరుని ధీరుని వీరరాముని
జూచితి నద్భుతమ్ము మును జూడ మచింత్య మతర్కితమ్ము నేఁ
జూచితిఁ జూచితిఁ విమలుఁ జూచితి మత్కలపావను న్మునీ. 391

ఉ. నోఁచితి నింత నీకృపను, నోఁచితిఁ జూడఁగ జానకీపతిఁ
నోఁచెను సీతభర్తను మనోహరు దాశరథిఁ గనఁ, సుతఁ
నోఁచితిమయ్య మాకులము నోఁచిన నోములపంటగాఁగ, మా
యోచితి కీర్తిపెంపు గననయ్యెను, నయ్యెఁ బ్రతిజ్ఞ సత్యమున్. 392

ఉ. సీత మదీయపుత్రిక విశేషగుణాన్విత నిత్తుఁ గౌశికా!
ప్రీతిని రామభద్రునకుఁ, బేర్మిని నీవ యనుజ్ఞనిమ్ము, నా
కూఁతురు నిచ్చుమాట రఘుకుంజరు లిచ్చట నీదురక్ష వి
ఖ్యాతిని బొందియుంట నిది యంతయుఁ దెల్పెద రాముతండ్రికిన్. 393

చ. వెడలెడుఁగాక మంత్రితతి వేగముతోడ నయోధ్య కిప్పుడే
తడవొనరింపకే, దశరథక్షితినాథున కీసువార్త నా
నుడియని తెల్పుఁగాక యిది నూత్నవివాహశుభార్థలేఖ చే
నిడి, ముదమారఁ దోడ్కొని నరేశుని వచ్చెడిఁగాక గౌశికా. 394

## దశరథుని రాక

చ. జనకునిమాట వించు మునిసత్తముఁ డాకుశికాత్మజుండు చ
య్యనఁ దెలిపెన్ హితంబు, సచివాగ్రణులంద అయోధ్యకేఁగి యా
జనపతిఁ గాంచి రామకథ సర్వముఁ దెల్పి వివాహపత్రికన్
వినయముతోడ నిచ్చి మఱి పెండ్లికిరండని వేఁడి రాన్పున్. 395

చ. జనకు నమాత్యశేఖరుల సాదరవాక్యము లాలకించి నె
మ్మనము ముదబ్ధిదోఁగ మునిమాన్యుని గాధిజు సంస్మరించి మ్రొ
క్కును, హృదయమ్మునందుఁ దనకూర్మిసుతుల్ మునుముందు నిల్వఁగాం
చినగతిగాఁగ మైపులకఁజెందెడి కోసలరాజు ప్రేముడిఁ. 396

చ. కనుఁగవ మోదబాష్పములు గ్రమ్మ నమాత్యుల సంప్రదించి రా
మునిఁ గడుపారఁగన్న సతి పుణ్యము నెంచుచు మువ్వురాండ్రకుఁ
జనకు సువార్తఁ దెల్పి మునిసంఘసమక్షమునఁ వసిష్ఠునిఁ
గని కొని వానియాన జనకక్షితినాథు నుతించి పేర్మితోఁ. 397

గీ. పెండిలికి సమ్మతిందెల్పి వివిధగతుల
మన్ననలఁ దన్పి జనకుని మంత్రివరుల

సర్వసన్నాహముల మరుసటిదినమ్మె
తరలివెడలెను మిథిలకు దశరథుండు. 398

గీ. దశరథునియాన మున్ముందు తరలినాఁడు
వంశగురుఁడు వసిష్ఠుండు పరమఋషులఁ
గూడి, వృద్ధకోసలపతి కూర్మిసుతులఁ
గనెడి రాకను దెలుపంగ జనకుతోడ. 399

చ. ఎనిమిదినాళ్ళలోన మిథిలేశుని మంత్రులు కోసలక్షితీ
శునిఁ బరివారయుక్తుఁ గొనుచు న్మిథిలాపురిఁ జేరి రంత నె
మ్మన మనురాగపూర్ణమయి మై పులకింతలు పుట్టుచుండఁగా
జనకుఁ డెదుర్కొనెఁ వినతిసల్పుచు వృద్ధుని భానువంశజుఁ 400

ఉ స్వాగత మోనరో త్తమ విశాంపతిస త్తమ బ్రహ్మమౌనితో
నాగమనమ్మొనర్చి, కుశికాత్మజ గుప్తులు వీర్యవంతులౌ
నీగరువంపు బుత్రులు గణించిన వీర్యఫలమ్ము జూచి, నా
యోగము యాగము న్సఫలమొందగఁ జేసితి పూజనీయుఁడా ! 401

ఉ. ధన్యుఁడ సత్యమో దశరథక్షితినాథ త్వదాగమమ్మునఁ
ధన్యుఁడ మ్రొక్కఁగాఁగలిగి ధర్మపరుండు వసిష్ఠమౌనికిఁ
ధన్యుఁడ నీ మునీశ్వరుల దర్శనభాగ్యము నేఁడు పొందుటఁ
ధన్యుఁడ నాదు వంశమును ధన్యము రాఘవ వియ్యమందుటన్. 402

చ. వరగుణ ! రేపుప్రొద్దున వివాహమొనర్పఁగ వచ్చు మౌను లె
ల్లరు హితమన్నరీతి, సఫలంబగు యజ్ఞసమాప్తియం దనెన్
బరమగతిఁ విదేహపతి బ్రహ్మమునీంద్ర సమక్షమందుఁ ద
త్తరుణమునందె దానవిధి దాతహితంబనె కోశలేశుఁడుఁ. 403

చ. జనకుఁడు కోసలేశు నుడి సంతసమందుచు బంధుమిత్రులఁ
మునినికరంబునెల్ల తగు పూజలొనర్చుచు లాంఛనంబులఁ
దన పరిచారకావళి యథావిధి వారలఁ గొల్చుచుండఁగాఁ
బనిచెఁ బ్రియంబునఁ విడిదిపట్టుల కెల్లర నర్హరీతులఁ. 404

చ. తనయుల రామలక్ష్మణులఁ దాల్మిని గౌఁగిటఁ జేర్చి చేర్చి లో
చనముల మోదబాష్పములు చల్లగ నింపుచుఁ గాంచి గాధిసూ

తిని, నతిసల్పి మున్నతఁడు దెల్పినమాటల సంస్మరించుచుఁ
దన శిబిరంబునఁ దశరథక్షితినాథుఁడు నేరె నంతటన్. 405

సీ. లేగలఁజూడంగ వేగమ్ము మరలెడి
యావుల పదధూళి యలముమేళ
కలకలారావముల్ గావించుచున్ గూండ్ల
కపుడె శకుంతమ్ము లరుగువేళ
ఆటలపాటల నాడుచుఁ దేలుచు
నిండ్లకై బాలకు లేఁగువేళ
పడమటికన్నియ ప్రకృతిపై బంగారు
పూతల పనిబూని పూయువేళ
గీ. పిల్లతెమ్మెర లల్లన వీఁచువేళ
జానకీపరిణయమును గానవచ్చు
సర్వజనములు విడుదల సకలగతుల
సుఖతరమ్ముగఁ జేరి రాఋషిదినమ్ము. 406

ఉ. వచ్చె గురధ్వజుండు తనవారల నెల్లరఁగూడి యన్నయౌ
సచ్చరితుండు మైథిలుఁడు జానకి పెండిలివార్తఁ బంపఁ రా
లచ్చివెలుంగ సోదరవిలాసితుఁడై జనకుండు కొల్వునఁ
జొచ్చెఁ, ద్రిలోకబాంధవుఁడు సూర్యుడు తూర్పున వెల్గువేళకుఁ. 407

ఆ. కొల్వుదీర్చి నృపతి కూరిమి రాఁగోరె
మునులకూడి కూడి ముద్దుసుతుల
సచివయుక్తుఁడైన సాకేతనాథుని
పెండ్లిమాటలన్ని విశదపరుప. 408

సీ. జయమస్తు జయమస్తు సర్వదా శుభమస్తు
దశరథా యను చోపుదారులుండఁ
కౌశికుఁడు వసిష్ఠ కాత్యాయనాదులు
బ్రహ్మమౌనులు ముందుఁ బరగుచుండఁ
ఇరుపార్శ్వములఁ దీర్చి యింపుగా వీరులు
తనయులు నల్వురు దరలుచుండ

బారుబారులఁగూడి బాంధవుల్ ద్విజులును
బౌరులు మిత్రులు పఱచుచుండ
గీ. మంగళనినాదముల్ మ్రోగి నింగి నిండ
అతులిత కళావతులు నాట్యమాడుచుండ
జానకీరాఘవుల పెండ్లి సలుపనెంచి
చనెను దశరథనృపుఁ డంత జనకునభకు. 409

చ. మునులు సమస్తశాస్త్రములు పుక్కిటఁబట్టిన పండితోత్తముల్
వినుతయశుల్ నృపోత్తములు విప్రులు వీరులు రాకుమారకుల్
జనములు వందిమాగధులు స్వాగతమీయఁగ రాఘవాన్వయుల్
జనకుని కోర్కిఁ జేరిరి విశాల సువర్ణ సుభాసనంబులన్. 410

## దశరథ - జనకుల వంశాభివర్ణనము

చ. జనకుఁడు మందహాసమున స్వాగతమిచ్చుచు సాదరంబుగన్
విన సచివుల్ కుశధ్వజుఁడు వీనులవిందుగ నాలకింప, రా
ముని ఘనవంశమెల్లయును బూజ్యవసిష్ఠుఁడు దెల్పసాఁగె స
న్ముని కుశికాత్మజాది మునిపుంగవులెల్ల రనుజ్ఞనీయఁగన్. 411

గీ. ఆదిమధ్యాంతరహితుండు హరి యొకండె
అతని పుత్రుండు బ్రహ్మ కాశ్యపుని తండ్రి,
కాశ్యపుని సూనుఁ డర్కుండు, గాంచె నతఁడు
మనువు, నిక్ష్వాకుఁ డతనికి జననమొందె. 412

గీ. ఇతఁడెపో యయోధ్యను దొల్త నేలియుండె
నితని పేరిటఁ గడు వంశ మెన్నికఁగన
సగరుఁడు దిలీపుఁ డీవంశజన్ములై రి
నృపవరోత్తములై భూమి నేలినారు. 413

గీ. అల భగీరథుండు ककुత्स्थుఁ డవల రఘువు
నంబరీషుండు నహుషుండు నజుఁడు దశర
థేశుని పితామహులు సుమ్మ, యీ కుమారు
లిర్వురును జన్మమొందిన దీ కులమ్మె. 414

చ. జనక నృపాల! మా కులప్రశస్తి సమూలము జెప్పినాఁడ, నీ
వును వినియుంటి వంతయును బూర్వమె, ధార్మిక రాజసత్తముల్
వినుతి గణించినట్టి గుణవీరులు సంతత సత్యపాలురౌ
నినకుల భూతలాధిపులు నీవును బాంధవమొంద మేలగున్. 415

ఉ. రాచకులమ్మువారు రఘురాముఁడు లక్ష్మణుఁడున్ త్వదాత్మజల్
నోఁచిన నోముపంటలు మనోరథ సిద్ధిని బొందు దీవు సం
కోచము నొందఁగాఁ దగదు, కూర్మిని నీడున రూపమందుఁ గా
ణాచులు, నీ కుమార్తెలకు నచ్చినవారగువారు వీరలే. 416

చ. కుల పరిశుద్ధవర్తన మకుంఠితకీర్తి నెఱుంగకుండ, నే
లలననుఁ గాని గైకొనఁ దలంచుట పాఁడియె, యల్లె సద్వరుల్
గులగుణ రూప సంపదల గొప్పతనమ్ము గణింపకుండఁ జూ
పుల కనువైనమాత్రమునఁ బొందఁగఁజూచుట చెల్ల దేరికిన్. 417

చ. అనెడి వసిష్ఠమౌనికిఁ గృతాంజలియై జనకుండు పల్కు, క
న్యను వరియించుపట్ల విననౌఁ దొలినుండియు నామె వంశముల్
మునివర! మా కులమ్ము నిమి భూపతి దివ్య యశఃఫలమ్ము, నా
తని వర కర్మయోగ రతి, ధర్మము, సత్యము లోకపూజ్యముల్. 418

చ. ఇతని కుమారుఁడైన మిథి యీ మిథిలాపురిఁ గట్టె, నీతఁడే
వితరణశీలుఁడున్ జనక విశ్రుతిఁగాంచినవాఁడు తొల్ల, సం
తత నిజకర్మయోగియయి ధార్మికుఁడై జనకాఖ్యవంశ స
ద్గతికిఁ బునాదియయ్యె, నిటు గ్రాలఁగ మైథిలు వంశమున్నతిన్. 419

గీ. తాత ముత్తాత లెల్లరు ధర్మరతిని
బుడమి నేలిరి రాజర్షులనెడి కీర్తి,
స్వర్ణరోముండు మా తాత సకలవిదుఁడు
హ్రస్వరోముండు తండ్రి మహాత్ముఁ డతఁడు. 420

గీ. ఈతఁడు కుశధ్వజుఁడు, తమ్ముఁ డితఁడె నాకుఁ
దపసునకు నేగె మా తండ్రి తమ్ము నిచ్చి
రాజ్యభారంబు విడిచి విరాగియౌచు
జ్యేష్ఠుఁడను గాన రాజ్య మీచేతఁ బెట్టి. 421

చ. కర మనుర క్తి రాజ్యమును గర్మతెఱంగు లెఱింగి యేలుచుఁ
వరగుణుఁ డీ సహోదరునిఁ బాయక మైత్రిని జూచుచుండ, శం
కరధనువుఁ మదీయసుత క్ష్మాజను గోరె, సుధన్వనాముఁడఁ
ధరణివిభుం డొకం డొకట దానిని నేను దిరస్కరించితిఁ. 422

చ. అలిగి, మహారణంబునకు నంతట డీకొనె నాతఁ డమ్మెయిఁ
విలయమొనర్ప నామిథిల, విశ్రుత వీరరణంబునం, దతం
డిలపయిఁ గూలె తోడనె మునీశ్వర బ్రహ్మమహర్షిచంద్ర! నా
వలన, తదాది యానృపుని పట్టణమేలెడి నాదు తమ్ముఁడున్. 423

గీ. శౌర్యధ్మరతుండు కుశధ్వజుండు
పాలనమునేయు సాంకాశ్యపట్టణంబు
నేనొ మిథిలను బాలింతు నీసదు క్తిఁ
దనయ లిర్వుర రామలక్ష్మణుల కిత్తు. 424

ఉ. నాసుత వీర్యశుల్క సురనందనతోసమ సీతనిత్తు నీ
భాసురమూ ర్తి రామునకు భానుకులాగ్రణికిఁ, మదూర్మిశఁ
నీసుకుమారలక్ష్మణున కిచ్చెద వియ్యమునందువాఁడ వ్య
త్యాసమొనర్తునే దశరథక్షితినాథ, మునీశ్వరాగ్రణిన్ ? 425

గీ. నేఁడు మఖ వచ్చు ను త్తరనాఁడు పవలు
పెండ్లిసలుపంగఁ దగునంచుఁ బెద్దలాడి
రని వసిష్ఠుని గౌశికు నరసి పలికె
బ్రాంజలి యగుచు జనకుండు భ క్తిమీఱి. 426

ఉ. అంత ముదావహుండు కుశికాత్మఁజుఁ డాడఁగడంగె, ని ట్లహో
సంతసమాయె రాఘవులు చక్కనివారు యశోవిశాలురుఁ
గంతునిగన్నవార లనఁగాఁదగుఁబో హరివంశజాతు ల
త్యంతము మీకుసాటి జనకా సరిపోదురుగా వధూవరుల్. 427

గీ. భరతశత్రుఘ్ను లనఁబడువారు వారె
తాల్మిఁ గవనుండు కడగొట్టు భాశరథులు
రాఘవుని కూర్మితమ్ము లమోఘబలులు
శౌర్యధైర్యపరాక్రమసరణి వారు. 428

గీ. ఈయఁదగు మీకుశధ్వజుం డెలమి సుతల
వీరలకుఁ బూర్తియౌను మీవియ్య మంతఁ
గనులపండువు మాకు, రాఘవ విదేహ
నృపుల వియ్యంబు త్రిభువనహితముగాదె ? 429

చ. అనెడి వసిష్ఠకౌశికుల కాజనకుండు నమస్కరించి మీ
రనినతెఱంగునల్పెద మహాత్ముల యానల మీఱ నెప్డు మీ
యనుచరవర్గ మీజనకుఁ డాతని సోదరుఁ డీకుశధ్వజుం
డును, నల కోసలేశుఁ డెటులో యటులే మది నెంచుఁడీ మముఁ. 430

గీ. నల్వురను బుత్రసములను నాకొసంగెఁ
గోసలేశ్వరుఁ డతనికిఁ గూర్మినిత్తుఁ
బుత్రికాతుల్యలగు మాదు పుత్రికలను
మేముమువ్వుర మొకరీతి భూపతులము
మీరుమువ్వురు నొకచొప్పు పూజ్యబుషులు. 431

ఉ. మామని గౌతమాత్మజుఁడు, మావరమౌనులు మీర లిర్వురుఁ
మీమువు రిప్డె మామువుర మేదిని రాజ్యము నేయఁజెల్లరే
యోమహితాత్ములార ? దయనొందుఁడు మావగు మూడుగద్దియల్
వేమఱు దీవెనల్ నలుప వేఁడెద మంతియచాలు మాకిఁకఁ. 432

సీ. దారేషణంబునఁ దమిఁ జిక్కి వృద్ధుండు
ధాత్రినేలుచునుండు దశరథుండు
సీతార్థి భువిఁ గొంటచే ధనేషణమున
సాంకాశ్యమేలు కుశధ్వజుండు
పుణ్యకర్మల నూని పుత్రేషణంబున
మహి నేలుచుండె నా మైథిలుండు
మువురు రాజులఁ జిక్కి మూఁడు రాజ్యములందు
నీషణత్రయమేలు నెలమి ప్రజల

గీ. విమల జనకుండు భవితవ్య వేత్తయగుట
మూఁడు మూర్తుల యంశముల్, మువుర బుషుల,
నెదుటఁ గననోపి తమ సర్వమిచ్చె నొక్కొ
తాము ప్రజతోడఁ దరియింపఁ దలఁచియుంట. 433

## సీతాకల్యాణము

సీ. శ్రీరామ సృష్టి వసిష్ఠుని తావయ్యె
సీత గౌతమపుత్రుచెంత బెరిగె
సృష్టి స్థితులకెల్ల చేడ్పాటు మూలమై
విధియౌట లయరూపు విల్లు పొందె
లయకారు డనగ విలయమొందగ ధనువు
కారకుండయ్యె నా గాధిజుండు
మూడు మూర్తుల యంశముల్ ముగురు మునులు
పొంది పుట్టినయట్టి పోల్కి లేదొ
గీ. యనుచు సభనున్న మునివరు లాత్మదలచి
భళిభళీ యనిరి జనకువై పు జూచి
యితర జనులెల్ల వహ్వారే యెంతమాట
జనకు డాడెనటం చెద సంతసిలిరి. 434

గీ. జనకనృపుడన్న స్నేహంపు సరణి పలుకు
దశరథుడొ వించు హృష్టుడై తగినరీతి
ధాత్రివరులను మునులను దన్పినావు
భద్రమగుగాక నీకని పలికి యంత. 435

గీ. విడిది కరిగెను దనవారు వెంటరాగ
బెండిలికి ముందు జరిపెడి విధులు దీర్ప
జనకుడో పెండ్లికూతుండ్ర సలుప సుతల
నాజ్ఞయిడె ; మాఱెను మిథిల యమరపురిగ. 436

సీ. పలు తెఱంగుల పందెముల గట్టి హోయలుమై
వేసెడి పందిరుల్ వీథి వీథి
వీథి వీథిని వేడ్క వెలయ బచ్చనితోర
ణమ్ములగట్టు గృహమ్ము గృహము
గృహ గృహాంగణమెల్ల కెరలి ముత్తైదువుల్
పూయునట్టి పసుపు బూత పూత
పసుపు బూతల దీర్చి కుసుమాకృతులగ బెట్టు
పొంకపుం గుంకుమ బొట్లు బొట్లు

గీ. బొట్ల నిడి పెండ్లికై పిల్చు పూవుఁబోండ్లు
పూవుఁబోండ్లు ధరించిన పూలచెండ్లు
పూలచెండ్ల సువాసనల్ బొరయు పురము
పురము పురమెల్ల వరుఁబిల్చి పోల్కుఁ దోఁచు. 437

ఉ. వేడుక వచ్చి సీత నిదె పెండ్లికుమా రైగఁ జేయరమ్మ యీ
నాఁడె శుభప్రదమ్మనెడి నారి యొకర్తుక యన్యఁజూచి పూఁ
బోఁడిరొ నేఁడె యీర్మిళయు భూమిజతోడుగఁ బెండ్లికూఁతురో
చూడగదమ్మ రమ్మనెడి సుందరియొండు మరొండు సుందరిఁ. 438

క. నలువురు సుతలకు నొకపరి
లలిత వయోయుతులు భూరి లావణ్య నిధుల్
వలపుల మూర్తులు దొరకిరి
ఫలియించెను జనకు తపము బాపురె కనరే. 439

క. అనుచుఁ సతులను బిలిచెడి
వనితలు పతియాజ్ఞఁ బొంది పరఁగెడి సతులుఁ
గననైరి రాజవీథులఁ
గనుపండువుగాఁగ నాఁడు కళ్యాణగతిఁ. 440

సీ. విడిది యెల్లయు నాఁడు విప్ర సంతృప్తికై
గోదాన భూదాన గోష్ఠి నుండె
మురియుచుఁ బెండ్లిల్లు ముత్తైదువులఁ గూడి
గౌరీమహా పూజ గ్రాలుచుండెఁ
దమిని మునితతి సీతారాముల వివాహ
ధర్మ మొక్కుట మదిఁ దలఁచుచుండె
వేదవేదాంగాది విహిత శాస్త్రపురాణ
పఠన సధ్వని మింటఁ బరఁగుచుండె
గీ. నెచటఁ జూచిన విడిదియె యెచటఁ గన్న
వీరవరులును శూరులు విప్రతతియు
భూమి పతులును పెండ్లికి ముందునాఁడె
గూడియుండిరి కలకలలాడ మిథిల. 441

గీ. భరతుఁ గొనిపోవఁ దనవెంట గురునియాన
వెడలియు నయోధ్య యట లేమి పెండ్లికొఱకు
మిథిలకరుదెంచె భరతుని మేనమామ
తలవనితలంపుగా సుకృతమ్ముకతన. 442

గీ. వచ్చుచున్నారు బంధువుల్ పరమహితులు
జానకీరాఘవుల పెండ్లిగాన నోఁచి
పిలుపు పేరంటముల మాట పెట్టుకొనక
సుకృతిజనులెల్ల వచ్చిరి చూడఁ బెండ్లి. 443

గీ. లోకబాంధవుఁ డరుదెంచె, లోకరాము
పరిణయముఁ గాంచ సురతతి పర్వె నింగి,
దేవదుందుభి నిర్ఘోష దిశలునిండె
మంగళధ్వానముల వియ్యమందుచుండి. 444

గీ. అర్కు_ డుదయించునంతట యజ్ఞవాటి
కిలకిలల యెల్ల జనులకు నిలయమయ్యె
వీథివీథులఁ బెండ్లికి వెడలు జనులె
రామనామమ్ము స్మరియించు ప్రజలె కలరు. 445

మానినీవృత్తము :
సీతకుఁ బెండిలి, నేవకుఁబోదమ శ్రీకరమయ్యెడి శీఘ్రముగాఁ
భూతచరిత్రుఁడు పూజ్యుఁడు రాముఁడు పుణ్యముగల్గెడి పోవుదమా
సీతయు రాముఁడు చెంతవసింపఁగఁ జూడఁగనోతుము శోభనమౌ
ఖ్యాతివహించిన కార్ముకవీరు వివాహము జూచుట భాగ్య మహో. 446

అర్కుటవృత్తము :
కొలిచెద రామమూర్తి మృదుల కోమల పాదములఁ
నిలిచెద వాని కట్టెదుట నిర్మలభక్తిమతిన్
గలఁచెద సంచితాఘనిధి కాంచెద నేను దరిన్
సలలిత రాము మోముగన సర్వశుభమ్ము లగున్. 447

సీ. తాటకఁ జంపిన దైత్యారి వీఁడఁట
దుర్గుణమ్ములనెల్ల దునుమునంట

కౌశికుయజ్ఞమ్ము గావాడె వీడఁట
సద్గుణమ్ముల నెప్డు సాకునంట
రాతినాతిగఁజేయు రాముండు వీడఁట
పాదధూళియె పాపు పాపమంట
శివువిల్లు ద్రుంచిన జెట్టి వీడేనంట
మంగళప్రదుఁడౌచు మనుపునంట
గీ. ఇనుఁడు శశియును రాఘవు కనులుగాఁగ
తీవ్రకాంతుల వెదఁజల్లు దివ్యముఖము
మిగులఁ జల్లనిచూడ్కుల మెరయునంట
నేఁడు కననోతుమంట యీవాడ నతని. 448

గీ. అనుచు నార్తులు నర్థార్థులైనవారు
జ్ఞానితతియును జిజ్ఞాసులైనవారు
వేడ్కఁగనువారు స్త్రీలును వృద్ధజనులు
బాలబాలిక లెందఱో లీలఁ గలరు. 449

గీ. రామనామమ్ము వినుచుఁ గర్ణములు నిక్కఁ
దొండములు చాచిచాచి వేదండచయము
దశదిశలు నాదమయమయి దద్దరిల్ల
సలుపుచున్నవి బృంహితశబ్దతతులు. 450

గీ. మైఐదల్చుచు ముఖమెత్తి మరల మరల
కంఠములనెత్తి సలుపు ఘీంకారరవము
పాదములవేయు లయయొప్ప మోదమేమొ ?
యశ్వతతికినిగూడ రామా యటన్న. 451

శా. అంత న్మౌని వసిష్ఠుఁ డాజనుల మధ్యం దోఁచె, వెన్వెంటనే
చెంత న్లౌశికుఁడుండె, నావెనుక వేంచేసెన్గదా రాముఁ డా
పొంత న్సోదరులుండి తండ్రినడువన్ బూజ్యుండు జేజేలతో
నెంతో మోదము దెల్పు సర్వజను లల్లో చూడ నిశ్చేష్టులై. 452

గీ. అంతిపురముల నుండెడి యాఁడువాండ్రు
సౌధములనుండి యక్షతల్ సల్లినారు

దివిని గుమిగూడి యుండిన దేవగణము
పెండ్లికొమరుల ముంచిరి విరులవాన. 453

చ. జనకునియానఁజేసి మునిచంద్రుని గొల్చుచుఁ బాదచారియై
వనమున వెంటనంటి మునిపఙ్జను విద్యల నభ్యసించుచున్
జనపద రాష్ట్ర దేశముల సచ్చరితల్ వినుచున్ నదీగతుల్
గనుచు ధరాధరమ్ములను గాంచుచు సల్పెను బ్రహ్మచర్యముఁ. 454

గీ. సలిపి బ్రహ్మచర్యాశ్రమసరణి నెల్ల
కొన గృహస్థాశ్రమము నేఁడు జనకు పేర్మి
తమ్ములనుగూడి రాముండు తరలినాఁడు
పెండ్లిపీఁటకు మునులెల్ల ప్రేమఁజూడ. 455

ఉ. రామునిరాకఁ దెల్పి జనరాముని పెండ్లిముహూర్త మియ్యదే
యేమి విదేహరాజ యుటు లింకను వేచెదవంచుఁ బల్క నే
నేమఱియుండలేదు సుతలెల్లరు సిద్ధమ పెండ్లినేయుమీ
స్వామి వసిష్ఠ యంచు నుడువంగ విదేహుఁడు, సాఁగె యత్నముఁ.

సీ. కమలాక్షు లనఁదగు కాటుక కనుదోయి
కరుణాలవాలమై గ్రాలుచుండ
శ్రీకరమ్ముగ వెల్గు చెల్వగు చెయిదోయి
యురమున జోడుగా మెరయుచుండ
కంజాతములఁబోలు మంజుల శ్రీపాద
యుగళమ్ము పారాణి నొప్పుచుండ
మామాతయన జనుల్ మహితానురాగమ్ము
వెదజల్లు మెయిదీవ వెలయుచుండ
గీ. పసిడిమోమునఁ దిలకమ్ము వరలుచుండ
శాంతమొల్కెడి చిఱునవ్వు కాంతులీన
కడలి గనినట్టి తొలినాటి కన్నెవోలె
విహితగతి పెండ్లిపీఁటపై వెలసె సీత. 457

గీ. ధాత్రిజావక్త్రి మల్ల విధాతృపదము
శిష్టవశిష్ఠలము సదా శివపదమ్ము

విమలమధ్యము శ్రీలసద్విష్ణుపదము
నాతి ధమ్మిల్ల మది సుమనఃపదమ్ము. 458

గీ. అధర మరుణధరమ్మునై యలరు వధువు
వాణి మధురాపురమ్ము, జవ్వనినితంబ
సీమ కాంచీప్రదీప్తమ్ము, సిరులపేటి
యంగన శరీరమెల్ల శ్రీరంగభూమి. 459

గీ. ఎంతటి తనూవిలాసమో యీపడంతి
పుణ్యములప్రోవు శృంగారమూర్తి యతుల
దివ్యమంగళవిగ్రహ దీప్తిమతియొ
విదితగతి పెండ్లిపీటపై వెలసెనంత. 460

గీ. రామతమ్ములు మువ్వురు రాముతోడ
సీతచెల్లెండ్రు మువ్వురు సీతతోడ
నొకరికొకరొచు నెదురుగా నున్నవారు
హోమకుండము మధ్యగానుండు నట్లు 461

గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లిండ్లు యజ్ఞవాటి ;
మొదలుపెట్టె వసిష్ఠుండు మునులయాజ్ఞ
వేదవిధులన్ని నిశ్శంక విహితరీతి
సలుపుచుండె సదస్యు లాసరణి జూడ. 462

ఉ. ఎందఱు రాములో యిక మఱెందరు సీతలొ యీవధూవరుల్
వందలుగాగఁ దోఁచెడిని ప్రక్కను ముందును వెన్క నెల్లచో
నిందఱిలోన నెవ్వరొకొ యెంచ వధూవరు లంచు సభ్యు లా
నందముతోడఁ గాంత్రు రఘునందను జానకిచెంత దిగ్భ్రమన్. 463

చ. అరయ వివాహమందిరము నద్భుతలీల సృజించె మైథిలుం
డురుతరశక్తి నద్దముల నుంచెనొ చారుతరప్రభాశిలల్
వరలఁగఁజేసెనో యొకఁడె పల్వురుగాఁ గనిపించుచుండె శ్రీ
వరుగతి సృష్టినంతటను వర్తిలుఁ దానెయటన్న రీతిగన్. 464

శా. నాచెంత న్నలవాఁడు రాముఁ డనుచున్ నాచెంత నాచెంత నే
దోఁచెన్, రాముఁ డిదేయటంచు జన మెంతో ప్రేమ నేకాగ్రతన్

జూచుఁ సన్నిధినున్నవానివలెనే చూపట్టు బింబమ్ము దో
బూచు ల్సల్పెడి రామచంద్రుడనఁగా, మోదంబు పెంపొందడిన్. 465

ఉ. సీతయె లజ్జచే మొగముచెంతను జేయిడి మోమువాల్చి సం
పాతమొనర్చి దృష్టిఁ బతిపాదములన్ దన బింబ మా పద
ద్యోతముగాఁగఁ జూచుఁ బరితుష్టి సమర్పణఁజేసి యాత్మ నే
సీతనికై తపించి తరియించితి నంచుఁ దలంచు నాత్మలో. 466

ఉ. రాముఁడొ దివ్యసుందర ధరాతనయేద్ధ పరాత్మఁ జిక్కి యీ
రామ వివాహవేదికకు రాదొ మరెప్పుడు వచ్చునో యిదే
నామమకారమూర్తి కనినా యిఁకనైన నటంచు నల్దెసల్
కాముకురీతి నెల్లెడల గన్పడు సీత ప్రతుల్ గనుఁ వెసన్. 467

గీ. కౌశికుఁడొ యెన్నడో వీడి కాననట్టి
దంపతులు తహతహలాడు తాల్మిరీతి
జానకీరాఘవుల చిత్త సరణి నరసి
మందహాసంబు సలుపు నానందమొంది. 468

చ. జనకుఁడొ యా పురోహితుఁడు సాత్త్వికమూర్తి వసిష్ఠమౌని చె
ప్పినగతి సర్వధర్మముల వేదవిధి న్నెరవేర్చి ప్రేమ, రా
మునిగనుచుఁ సభాస్థలిఁ దబోధనులెల్లరఁ గాంచి మ్రొక్కి యి
ట్లనును సమంత్రపూరిత జలంబుల దోసిటఁబట్టి నమ్రుడై. 469

క. ఈ సీత నాదు పుత్రిక
కౌసల్యానందనుండ గైకొను మింకన్
మా సీత నీదు భార్యగ
వాసిం జరియించు రాఘవాన్వయ వించే. 470

చ. ఇది సుమ సీత నాదు సుత యెన్నిక గన్నది కన్నెలంమ నే
మిది తగు పేరు గాదనుచు నెంతువొ సీతకతానఁ గాపు సం
పద గనునట్లు కర్మఫలవంతుఁడ వౌదువు నీవు సర్వదా
మది ఫల మెంచఁబోదు కృషి మాన్య యయోనిజ సీత నీకిలన్. 471

చ. పృథివిని బుట్టియుంట బృథివీతల సద్గుణజాల మెల్ల యీ
సుదతికి సంక్రమించెఁ బరిశుద్ధ సదా యపరాధ మోర్చు భూ

తదయను భూతధాత్రి యగుఁ దల్లిని బోలు క్షమాంతరంగ యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 472

చ. అది యది సీతబింబమునుమా యిట నున్నది చూడు సీత యీ
సుదతుల మేలుబంతి యతిసుందరి నీదగు ధర్మమెప్డు స
మ్మదమున నాచరించెడి ప్రపూత యయోనిజ సత్కులీన యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 473

చ. ఇది సహధర్మచారిణి త్వదీప్సితభోగపదార్థకర్త్రి నీ
హృదయసమాన నీదు తను వెంచఁగ భద్రము గల్గుఁగాత నీ
విదిత కటాక్షవీక్షణము వీడక యేలఁగదయ్య సీత యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 474

చ. హృదయము ప్రేమపెన్నిధి వరించిన దీమె హృది న్నినుఁ సతుల్
వదలరు లజ్జ ముందు చెయివట్టుట యామెకు పాఁడిగాదు నీ
సదమలకీర్తి కద్ది సరసంబగునా యిటు గాంచు సీత యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 475

చ. అదనిది యెల్లవారలు మహాముదమందఁగలారు నీవ నా
కదియిది నేయుమంచనెడి యాజ్ఞల నిచ్చెడివాఁడ వంచు నె
మ్మది గమనింతువోయి బతిమాలెద నాజ్ఞనొసంగ సీత యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 476

చ. విదితము లోకలోకములు వీర్యము శుల్కముగాఁగ నిచ్చి యీ
సుదతిని బొందియుంటి ; కడు చోద్యముగా నెటు దాతవైతి వం
చెదఁ దలపోయుదయ్య ; గురు విచ్చెడిరీతిగదయ్య; సీత యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 477

చ. పదిలముసేసి పెంచిన విభాసుర దివ్య సువర్ణరేఖ యే
విధమునఁగాని యెప్డు ననుఁ వీడక విద్య గణించినట్టి కో
విద భవదీయదాసి బుధవిశ్రుతమంగళమూర్తి సీత యి
య్యదియ మదీయ పుత్రికసుమా గ్రహియింపుము పాణిఁ బాణిచే. 478

శా. శ్రీరాముండవుగమ్ము రామ, సుదతిన్ జేపట్టి గార్హస్థ్యమే
వీరా ధర్మపథమ్ము వంశకరముఁ విఖ్యాతధర్మార్థమున్

సారాచారవిచారశేముషి. మహా సంసారసామ్రాజ్యమున్
మా రామ న్గొని యేలవయ్య జనకు న్మన్నించి లోకార్థమై. 479

క. నీ పలుకు పలుకుచుండును
నీ పరహిత మెప్డు ప్రీతి నెఱపుచునుండున్
నీ పదములనే పట్టుచు
నీ పను లొనరించుచుండు నీడగ నెపుడున్. 480

ఉ. ముందు భుజింప దీ జనకపుత్రిక భర్త భుజింప కెన్నఁడుఁ
ముందుగ నిద్రబోదు పతి పొందెడిదాక సుషుప్తి భర్తకున్
ముందుగ లేచుచు న్విధులఁ బూనుచు సౌఖ్యము దుఃఖ మెల్లెడఁ
బొందెడి భర్తతో సమతఁ బూని పతివ్రతయై నెలంగెడిఁ. 481

క. పతిగలపట్టున మాత్రమె
సతియౌటను దిద్దుకొనును జక్కందనముఁ
బతి యిలువీడిన వేళల
బతిభావనిమగ్న యౌచు వరలెడి రామా ! 482

క. మంగళమగు రామా ! నీ
తాంగన మహితాత్మ వెంటనంటఁగ నెపుడుఁ
భంగము గలుగదు నీ కె
భ్భంగిని ధర్మమున సీత వరలఁగ నీతో. 483

క. అనుచు న్మంత్రజలంబుల
మునితతు లెల్లరును గాంచ మోదముతో రా
ముని కరములలో వదలెను
జనకుఁడు కడు భక్తి జన్మసాఫల్యముగాన్. 484

గీ. తోడ లక్ష్మణ భరత శత్రుఘ్నుల కిడె
మంత్రజలముల నూర్మిళా మాండవులను
సుతను శ్రుతకీర్తిని వరుస సొంపుమీర
మంగళనినాదముల్ మ్రోగి నింగి నిండ. 485

గీ. రామచంద్రుండు దమ్ములు రాజసుతల
కరములనుబట్టి మంగళకరముగాఁగ

సభకు మ్రొక్కి విదేహుని జనకవిభుని
పాదములచెంత సాగిలఁబడిరి యంత. 486

గీ. యజ్ఞఫలముగ నా రాము నరసి యరసి
ప్రతిన నెరవేర్చుకొనఁగల్గు భాగ్య మబ్బి
పూని పురుషార్థములు నాల్గు పొందినట్లు
పంమతుష్టి విదేహుండు వరలఁగలిగె. 487

గీ. గుణగణమ్ముల నాత్మను గురుఁడు పెంచి
యిచ్చెఁ బరమాత్మ కనురీతి నెల్ల మునులు
తలఁచినారలు సీతమ్మ వలపుపెండ్లి
నఖిలమూర్తిని గమచు 'ధన్యా స్మ' యంచు. 488

గీ. వంశకరులైరి సుతు లిద్దు భార్య లుంట
సర్వధర్మమ్ములం దీర్పఁజాలువారు
నా తపం బెల్ల ఫలియించె నో తపస్వి
కుశికసూతి యటుఁ చను దశరథుండు. 489

గీ. సురలు తమ కార్యసిద్ధిని జూచి చూచి
ధరణిజా రాఘవుల పెండ్లి తంత్రమందు
నరసి సీతమ్మ మూర్తిని మురిసి మురిసి
లీల శ్రీరాము ముంచిరి పూలవాన. 490

గీ. నాఁటి దానమ్ములకు నేఁడు సాటియెచటఁ
జాలదనుమాట లేదఁట సకల జనులు
తృప్తిఁగనినారు దశరథు నా పుణ్యగుచుఁ
గాంచి శ్రీరాముఁ గననోఁచి కమలనాభు. 491

తో. మంగళమయ్యెడి క్ష్మాసుతభర్త :
మంగళమయ్యెడి మాన్యచరిత్రా :
మంగళమయ్యెడి మాపతిరూపా :
మంగళమయ్యెడి మారఘురామా : 492

క. అనుచు న్హారతిఁ బట్టిరి
వనితలు దంపతుల కంత బ్రాహ్మణతతి దీ

వెనలిచ్చిరి యక్షతలను
జను లెల్లరు జల్లినారు చల్లనిదృష్టిన్. 493

గీ. రంగ దుత్తుంగ హృష్ట వారాశి యిదియె
యనఁగ వై దేహి పరిణయయజ్ఞ ముండె
విడిదియందున నా రేయి విడిసియుండె
కోసలేశుండు చుట్టాలఁ గూడి తరల. 494

గీ. విడిది నిదురించిరో లేదొ పెండ్లివార
లినుఁడు కులవర్ధనుని పెండ్లిఁ గనిన ప్రీతి
బసిఁడిరేఁకులఁ బ్రకృతిపైఁ బఱుపసాగె
కలకలారావముల పక్షిగణము సలుప. 495

## విశ్వామిత్రుని వీడికోలు

మ. అపుడా సిద్ధుఁడు గాధిపుత్రకుఁడు నిత్యానందుఁ డారాఘవున్
వివులాబ్జాక్ష కృపార్ద్ర వీక్షణపరున్ విఖ్యాత సీతాయుతున్
నృపసూను న్గనుఁ గొంచుచు న్గరము లెంతే భక్తి జోడించి భ
క్తిపరుండై కనుమూయు మూసి హృదిలోఁ గీర్తించు శ్రీరామునిన్.

శా. శ్రీరామా రఘునందనా మునిజనశ్రేయోభిలాషా మహా
వీరా భక్తసమస్తకర్మహరణా విశ్వేశ విశ్వంభరా
యేరా నీ చరణద్వయి న్విడిచి నే నెట్లుందు శీతాద్రిపై
శ్రీరామా యను నామచింతనమునన్ సేవింతు ని న్సర్వదా. 497

ఉ. ఎందఱొ రాజు లేలిన మహీస్థలిఁ బాలనసేయఁ బుట్టితో
సుందరమూర్తి ! నీవిఁక వసుంధరపుత్రికమైత్రి నంది పెం
పొందుము లోకనాయక విభూతిని నీకిల సాటిలేక, నీ
కుందగు కర్మ దీర్పుము నృకుంజరవేషమున న్మహేశ్వరా! 498

ఉ. ఎప్పుడొ నిన్ను వీడి భువి నెత్తితి జన్మల; సంచితాఘముల్
కుప్పలఁగాఁగఁ బ్రోగువడెఁ గుందితిఁ గుందితి నేటిదాఁక ; నో
యప్ప, మదాత్మ నిచ్చి శరణంటిని నన్యులఁ జేరనంటి నా
తప్పుల నైపుమంటిని బదంబుల నంటితి నిన్నుఁ జేరితిన్. 499

ఉ. దోషిని నన్నుఁ బ్రోచి పతితు న్నను జేరఁగఁదీసి యిట్లు సం
శ్లేషముఁ గూర్చికూర్చి పరచింతన మాయగఁజెసినావు వి
శ్లేషము నైచు లెట్లు ; నృపలీల వరించిన జన్మకర్మమున్
బోషణసేసి మించెదవుపో యదె కూర్చెడి నాకుఁ దృప్తినిన్. 500

క. రామావతారమందున
స్వామీ నినుఁజేర నింక ; స్వాంతమె "ఓం రాం
రామాయ నమో" యను మం
త్రామృతమయ మౌచునుండు నంతియె చాలున్. 501

మ. అని లోలోఁ దలపోసి గాధిసుతుఁ డాత్మానందుఁ డా కోసలే
శునియొద్ద న్నెలవొంది దంపతులపైఁ జూడ్కుల్ ప్రసారించి యా
జనకు న్గాంచుచు వీడికోలుగొని పోసాఁగెఁ, తుషారాద్రికై
మునులెల్లఁ జయ మస్తు కౌశిక యనఁ బూతాత్ముఁడై సిద్ధుఁడై. 502

ఉ. వీడఁగలేక వీడు కడుఁ బ్రేముడి నిండిన మోమునీడ, తా
వీడియు ముందుకుం జనఁడు వెన్కకుఁ జూచుఁ బరావృతాస్యుఁడై
యేడనొ మానసంబిడి చరించెడిరీతిగఁ జూచు నల్లెయే
నాఁడు లభింతువో మరల నా ప్రభువా యని లోఁ దలంచుచుఁ. 503

చ. వెనుకకుఁ జూచి నిల్చి రఘువీర పదద్వయమందు దృష్టి ముం
దున కరుగున్ దటాలుమని చూరముగాఁ జనుచుండి యుండియున్
గనుల కదృశ్యమౌదనుకఁ గాంచుచు మాంసపుకంటి నంత నే
గెను ముని యోగదృష్టిఁ బరికించుచు రాము సతీసమేతునిన్. 504

గీ. రామతారకమంత్రమ్ము వ్రాసి వ్రాసి
హృదయఫలకమ్మునందు సంతృప్తి నంది
జనులు తరియింప నది వెదజల్లి పుడమి ;
మౌని చనినాఁడు రాముని మరలఁ గనఁడు. 505

## జనకుని వీడికోలు

చ. జనకుఁడొ సారెచీర లిడి చల్లని దీవెనలన్ గుమార్తెలన్
బనుపఁగసాఁగె రాఘవుల ప్రాపున వేలకొలంది గోవులున్

మునులును వెంటరాఁ దరలిపోవు నయోధ్యకుఁ గోసలేశుఁడున్
దన సుకుమారపుత్రులు ముదంబున రాఁగ సతీసమేతులై. 506

గీ. మిథిలజను లెల్ల రాఘవమిథునదృష్టిఁ
దృప్తిఁ గనలేమి బహుచూర మేఁగియేఁగి
మఱలిచనినార లిండ్లకు మమతఁదగిలి
విడిచి చనలేక యెట్లెట్లొ విడిచి విడిచి. 507

చ. జనకుఁడు కర్మయోగి జనసత్తముఁడై గ్రహియించె జ్ఞానమున్
ధనువు విభంజనమ్మయిన తత్క్షణమే : యిఁక యజ్ఞపూర్తిచేఁ
గనె సకలమ్ము, పుత్రికలు కాంతులవెంటను జెట్టఁబట్టిరో
జనవుననైనఁ బొందఁడు విచారము, పొందును హర్షమే కడున్. 508

గీ. వెంటఁ జని కొంతదవ్వు దీవెన లొసంగి
తనయ విధిరీతి జనకుండు దంపతులకు
సెలవుగైకొని వియ్యంకుచెంత నంత
ఆశవానందు దోడ్కొని యరిగె తిరిగి. 509

## పరశురాముఁడు

చ. ఇనకులదంపతుల్ మును లహీనతపోధనుఁ డా వసిష్ఠుఁడున్
జనములు గోసలేశుఁడును సైన్యచయమ్ము నయోధ్య కేఁగుచుఁ
గనిరి భుజాశుభమ్ము లనఁగఁ శకునమ్ములు కొన్ని దారిలోఁ
జనుచును వానిఁ గాంచుచు విశాంపతి క్రుంగు మహాభయమ్మునఁ.

శా. అంత ఘోరనినాదము ల్జెలఁగి భూమ్యాకాశము ల్నిండె నా
శాంతమ్ముల్ గడు మాఱుమ్రోఁగ జను లాహాకారము ల్సల్ప నం
తంతన్ లోకము ధూళిసంభరితమై వ్యాపించె బెంజీఁకటుల్
సుంతైనన్ రవికాంతిలేక జగముల్ క్షోభించెడిఁ భీతిమై. 511

మ. అపుడా పంక్తిరథుండు భీతమతియై యట్లట్లు చూడన్ జనుల్
నృపులైన్యంబులు బంధుమిత్రతతియుఁ నిశ్చేష్టులైపోవ, నా
తపసుల్ రాఘవులుఁ గనఁ, బరశువుఁ ధర్మమ్మునుం గొన్న రౌ
ద్రపుమూర్తిఁ జమదగ్నిపుత్రు నృపవిధ్వంసాత్మకున్ భీకరుఁ. 512

శా. ఓహో దాశరథీ యిఁక న్నిలువుమీ యోడింతు నే ని న్నిదే
బాహాబాహీ రణమ్ము సల్పి, శివచాపంబెత్తుటే గొప్ప యో
ఆహా యయ్యది సీతయుస్కిఁ గని రెండయ్యెన్నుమా యంతె, నీ
దేహం బెంత ? బలం బదెంత ? వినుసందేహింప కేఁ జూచెదఁ.

మ. హరిధర్మ మ్మది యద్భుత మ్మొటుగ నీ హస్తమ్మున న్జిక్కెఁ ? శ్రీ
హరిధర్మ మ్మిది నాదు చాపము మహాఖ్యాత మ్మనన్యమ్ము, స
త్పురుషశ్రేష్ఠుఁ డొకండుమాత్ర మెసుమా పూనంగిలా డీ గుణా
కరముఁ; రాఘవరామ ! నీదు బల మాకాంక్షించునే దీనిఁ. 514

చ. పరపురము న్జయింపఁగల బాణము నీదెకదా యిదే దివా
కరకులసూతి నా ధను, వికన్ ఘటియింతువె, బాణమిందు వే
జరిపెద, ద్వంద్వయుద్ధము దిశావలయమ్మె వడంకి క్రుంగ నే
నిరువదియొక్కమూఱు లవనీశ్వరుల న్దునుమాడితి న్జుమా. 515

క. అనుచు న్భార్గవరాముఁడు
గనిఁగఁ దీవ్రాగ్నిఁ బోలు కనులన్ రాముఁ
జనవిభుఁడు దశరథుండును
దనువెల్లను గంపమొందఁ దహతహఁ బలుకున్. 516

ఉ. శాంతమునొందియుంటివి విశాంపతులఁ మును జంపిచంపి యా
శాంతము, బ్రాహ్మణుండవు మహాయశము న్గడియించినాఁడ వీ
పంతము సెల్లునొక్కొ ! పసిబాలురు వీరలు నాదు పుత్రు లి
ట్లైంతువె క్రౌర్య మీ వధయ మీయఁగ వేఁడెద భార్గవాన్వయా ! 517

క. వ్రతమున స్వాధ్యాయంబున
నతులితవంశంబునం దనన్యుఁడ వీవై
వితరణసేయవె పృథ్విని
గతమాయెనుగాదె యిహము కాంక్షల్ రామా! 518

గీ. అగ్రసన్యాస మొనరింపవయ్య మున్ను
స్వర్గలోకాధినాథుండు సాక్షి గాఁగఁ ?
గాశ్యపున కిచ్చి భూమిని గాననమ్మె
యిల్లుగా నుందు వీవు మహేంద్రమందె. 519

చ. పటుతర బాహువిక్రమ విభాసుర భార్గవరామ సమ్మనీ
యిట కరుదెంచినా వీఁక, లయించు మదీయ మహాఘజాల మి
చ్చట, కొనుమీ సపర్య, రఘుచంద్రులు మ్రొక్కెడివారు వీరి న
క్కటికముఁ జూపి దీవెనలఁ గావవె బాలురె నీకు శాత్రవుల్ ? 520

క. శ్రీరామునిఁ జంపెదవా
మా రాచకులమ్ము మేము మడిసెద మిపుడే
వీరా తండ్రిఋణమ్మును
దీఱెంగద నీవు ధర్మతృప్తిం గనవే. 521

చ. అని కరము మ్రొగిడ్చి పలుకాడెడి కోసలజేనిఁ జూడఁ డా
యనిమొనగాఁడు క్షత్రియకులాంతకుఁ డా జమదగ్నిసూనుఁ డా
త్మను రఘురాము నిల్పి తనధర్మము నాతఁ డెటుల్ గ్రహించునో
కను తమకమ్మునఁ బడి యెగాదిగ నాతనిఁ జూచి పల్కెడిఁ. 522

మ. వినియుంట న్భవదీయ చిత్రకథ ని ర్వీక్షింపఁగా వచ్చితిఁ
గనలేనైతిని నేఁటిదాఁక నొరు నీకంటె న్మహావీరుఁ బృ
థ్విని శైవంబని వైష్ణవంబని కడున్ బేర్గన్న ధర్మధ్వయ
మ్మున ము న్నీ వొకదానిఁ ద్రుంచితివిగా భూరిప్రతామ్మునఁ. 523

చ. వినుటను నీ గుణోద్ధతిని విశ్రుతవీరుఁడ వీవ యంచు నె
మ్మనమున నెంచి నాసరిసమానున కిప్పుడె ద్వంద్వ మీయగాఁ
బనివడి వచ్చితిన్ మహిత వైష్ణవధర్మముఁగూడఁ బూని నీఁ
ఘనశరమించుదేఁ యిపుడు గాంతుపు నా గుణ రూప సంపదన్. 524

ఉ. ధర్మ మొకండె యుండె నిదె, ద్వంద్వమునన్ భవదీయ శక్తిచే
వర్మ : యిదే ప్రతిజ్ఞ మన ద్వంద్వమునం బొకరుండె నిల్చు, స
ద్ధర్మము వైష్ణవమ్ము గని దానన ద్వంద్వ మొసంగనెంతు నీ
ధర్మము క్షత్త్రి మించఁ బరధాటి జయమ్ము శరమ్ము రాఘవా : 525

చ. పరపురము న్జయింపఁగల బాణము నీయది నాదు చాపముఁ
బరపురము న్జయించునది, పట్టెను రెంట సమానధర్మమే
యిరువుర మొక్క నామముననే పిలువంబడుచుంటి మన్నిటఁ
సరియగు నంశ మొందుట గనన్దగు ద్వంద్వవిధమ్ము నంతయుఁ.

చ. పరపురము న్జయింపఁగల ప్రజ్ఞ సగమ్ము శరమ్ముఁరూపునఁ
బరఁగుఁ ద్వదంశమై ; సగము వచ్చె ననున్ ధనురాకృతి న్నిఁకఁ
బరపురము న్జయింపఁగల ప్రజ్ఞను నైక్య మొనర్పఁ జెల్లదే
శరమును వింటఁ గూర్చి రఘుసత్తమ ద్వంద్వ మిఁకేల రాములఁ. 527

చ. పరపురము న్జయింపఁగల బాణము నీయదె నిశ్చయమ్ము, నా
పరపురము న్జయించు విలు భార్గవుఁడైన ఋచీకుచేతికిఁ
హరియె యొసంగె తొల్ల, నతఁ డా జమదగ్నిని బ్రోఁచి బిల్చి యా
దరమున నిచ్చె, నాకు జమదగ్ని గురుండు మహాత్ముఁ డాతఁడే. 528

గీ. కార్తవీర్యార్జునుఁడు కన్నుగానకుండ
నస్త్రసన్న్యాసియై తప మాచరించు
నాదు తండ్రిని జంప నన్యాయ్యముగను
ధార్మికుఁడ నైతి ధర్మసంస్థాపనమున. 529

గీ. ధర్మసంస్థాపనకుఁ బూనఁదగిన బలము
తపసిఁ జంపుట కనువౌట దాని కలిగి
క్షత్రియుల నెందఱినొ జంపఁగల్గినాడ
బ్రాహ్మణుఁడనయ్యుఁ బలుమాఱు బాలరామ! 530

గీ. పుడమి నంతను నాచేతఁ బూని యిట్లు
క్షత్రియవినాశ యజ్ఞము సమయునంత
యుగసమాప్తిని దక్షిణ నొసఁగి పృథివి
నల మహాత్ముఁడు కాశ్యపుం డనఘునకును. 531

గీ. తపసినయ్యు మహేంద్రభూధరమునుండి
నిన్నుఁ గని ద్వంద్వము జయించు సన్నుతిఁ గన
వచ్చియుంటిని క్షత్త్రిమ్ము వదలవలదు
వీర్యగుణపరాక్రమశీల ! విల్లుఁ గొనుము. 532

మ. అను నా భార్గవు నిశ్చలాత్మఁ గని వీరాధ్యుఁ డా రాఘవుం
డను నమ్రుండయి, మెచ్చితిన్ బరశురామా ! తండ్రికిఁ దృప్తిఁగూ
ర్చిన వీరుండవు క్షత్రధర్మముననే ; శ్రీనాథ ధర్మ మ్మిదే
కొని నా తేజము నా పరాక్రమము నీకుం జూపెద న్లూచెదే. 533

మ. అని హస్తమ్మును జాచి భార్గవకరంబం దున్న ధర్మమ్ము నా
తనియందు న్గల వైష్ణవాంశము ద్రుటిన్ దా బొంది యా భాఘవుం
డనుసంధాన మొనర్చె స్వీయవిశిఖం బా విష్ణుధర్మమ్మునన్
మును దానిం గడు వాడియున్నగతి సమ్మోహమ్ము సంధిల్లఁగన్. 534

ఉ. చూచితె నా పరాక్రమము చూచితె తేజము రామ బాణమున్
జూచితివే యమోఘ మిది చూపుము లక్ష్యము దీని కింక, నిన్
గాచితి బ్రాహ్మణుండ వని గాధిసుతాప్తుఁడ వంచు, రాఘవుం
డేఁచఁడు బ్రాహ్మణోత్తము; లయింపడు లక్ష్యముఁబాసి బాణమున్. 535

చ. పరపురము న్జయింపఁగల వైష్ణవదివ్యశరమ్ము నాది; నీ
చరణగతిన్ సమర్పణము సల్పెదవా, తపమాచరించి నీ
పర మొనరించుకొంటి విభవమ్ముల వానిఁ ద్యజింప నెంతువా,
పరశుధరా యథేచ్ఛ మనివార్య మొసంగుట రెంట నెద్దియో? 536

ఉ. రాముఁడు బాణమెత్తఁగ సురల్ చివిజేఱుఁడు బ్రహ్మ వెంటరా
"రామ నమో నమో" యని పరాత్పరుఁ జూడఁగ వచ్చినారు శ్రీ
రాముని గాంచుచున్ బరశురాముఁడు వీర్యవిహీనుఁడై "పరం
ధామ కృపాపరా" యనుచు ధారణ సర్పెడి స్తబ్ధచిత్తుఁడై. 537

గీ. కమలనాభుని గనినాఁడఁ గాంచినాఁడఁ
గంజదళనేత్రు విష్ణుని గమలవిభుని
నాద్యు నప్రతిద్వంద్వు మహాత్ము నాశ
రహితు ధన్యుండ ధన్యుండ రామమూర్తి. 538

చ. జపము తపమ్ము సల్పితిని జన్నిద మూనితి నంతెకాని నీ
కృప గననైతి; లోకముల నెల్ల జయింప తపమ్ము సర్వమే
నుపకరణ మ్మొనర్చితిఁ బ్రభూ భవదర్పణనేయకుండ నా
తపమునఁ గొన్న లోకసముదాయము నాహుతినేతు నీశిఖిన్. 539

శా. బాహాబాహి రణ మ్మిఁకేల నిను గెల్వంజాలితి న్నేఁడె నా
కాహా యోటమి లేదులే దిటుల ని న్నాద్యు న్నన వేఁటిన్
దేహిన్ సర్వసమర్పణ మ్మిదె; కృప న్నీవే గ్రహింపంగదే
యోహో రామ రఘూద్వహా శరణ మోహో సర్వలోకేశ్వరా. 540

చ. పరమకృపాపరా భువనభారహరా కమలామనోహరా
శరమును వీడుమీ యిఁక నిశ న్వసియింపఁగరాదు భూస్థలిఁ
త్వరితగతిఁ మహేంద్రగిరిపై నివసింతు మనోజవమ్మునఁ
ధరఁ గొని కాశ్యపుండు ననుఁ ధారుణి వీడఁగఁ గోరె రాత్రులఁ. 541

చ. చరణగతిఁ ద్వదర్పణము సల్పఁగరాదు నిరంతరమ్ము నీ
చరణసమాశ్రయం బయిన స్వాంతమున న్మనుదీక్ష గొన్న నా
కరయ, జగమ్ము సర్వము తమోవృతమయ్యెను నాకు దాన నో
పరపురనాథ నీయెదుటఁ బ్రాంజలి నుంటి రజస్స్వరూపుఁడఁ. 542

చ. తిమిరము నిండియున్న జగతి న్నరు లెవ్వరుఁ గాననట్టి నిఁ
సమరమిషం గనుంగొనఁగఁజాలితినోయి విరాట్స్వరూప యీ
తమమును గొట్టి నా రజము దాఁకి మదీయ తపఃఫలమ్ము లు
త్తమభవము ల్వదల్చు మిఁక దాసున కిచ్చి త్వదీయసత్త్వమున్. 543

మ. అనుచు న్భార్గవరాముఁ డల్లె కను లోకాతీతవేగమ్మునఁ
జను నా వైష్ణవసాయక మ్మెటుల వే నాశమ్ము గావించెనో
తన పుణ్యార్జిత లోకపంక్తి, గనుచుఁ ధన్యోఽస్మి చక్రాయుధా
వనజాక్ష యనుచుఁ బ్రదక్షిణమున న్బాజె న్మహేంద్రాద్రికిఁ. 544

ఆ. సురలు మునులె చూడ హరి వీడి తొలిరూపు
పరశురాముపిల్లు వరుణున కిడి
నైన్యమధ్యమందు స్తబ్ధుడై యుండిన
పుడమితేనిఁ జేరెఁ బుత్రుఁ డగుచు. 545

చ. నలుఁగడ వెల్లు గల్గెడి యనంతుఁడు వీడి విరాట్స్వరూపముఁ
గులుకుచు బాలరాముఁ డయి, కుందుచు విహ్వలుఁడైన తండ్రికిఁ
బలుఁడగు భార్గవుండు చనె వాసె భయమ్ము జయించినాఁడఁ ద
త్ఫలితము చీఁకటుల్‌చెదరెఁ బార్థివ యెల్లరు క్షేమమే యనుఁ. 546

చ. పరశువుఁ బూని భార్గవుఁడు వచ్చుటయుఁ జగమెల్లఁ జీఁకటుల్
బరఁగుటయున్ జను ల్తమమువల్ల జడీకృతులౌటయున్ బరా
త్పరుఁడగు రాఘవుండె కనవచ్చుటయున్ జనకాత్మజాత దా
శరథులు గానరామియుఁ బ్రశాంతమున న్గని రెల్ల మౌనులుఁ. 547

ఆ. కాంచి మాసమేతఁ గననోఁచి యహితల్పు
శంఖచక్రధరుని సకలవిదుని
వైష్ణవాంశధరుఁడు పరశురాముని తోడ
మునులు తృప్తిఁగని రపూర్వముగను. 548

చ. మునివరుఁడౌ వసిష్ఠునకు మ్రొక్కుచుఁ దక్కుఁగలట్టి మౌనుఁ
వినయమున న్నమస్కృతుల వందునఁ దేల్చుచుఁ దండ్రిఁగూర్చి యి
ట్లను మఱియొక్కమాఱు, చనె నా జమదగ్నిసుతుండు, నైన్యముఁ
మన మిఁక బోఁదగుఁ బురికి క్ష్మాపతి నీవ యనుజ్ఞ నిచ్చినఁ. 549

## అయోధ్యకు సీతారాముల రాక

మ. ఆను రామున్ గను మూర్కొనుఁ శిరముపై నా భార్గవుం డేఁగెనే
యను, నీవుఁ భవదీయ సోదరులు సౌఖ్యంబే యనుఁ గౌఁగిలిం
చును బుత్రుల్ మరల న్జనించి రను లేచున్ జూచు నల్దిక్కులఁ
జనఁగావచ్చు నయోధ్య కింక ననుచుఁ క్ష్మాభర్త కాంచె న్ధృతిఁ. 550

చ జయజయనాదము ల్సెలఁగె సాధువతంసులు సంతసిల్ల, న
వ్యయగుణమూర్తి గాంచి సురవర్గము నాకము సేరె, నైన్యముల్
భయము త్యజించి వేగముగఁ బాఱఁగడంగెను, రాఘవాన్వయుల్
పయనముసేసి రంత మునివారము తోడుగరా, నయోధ్యకుఁ. 551

సీ. సృష్టికి మాఱుగా సృష్టిఁజేసినవాని
పరమౌచుఁ బొందిన బ్రహ్మశక్తి
లయకారకునివిల్లు లాఘవమ్మునఁ బట్టి
సమయించి కాంచిన శైవశక్తి
పరశురాముని గాంచి హరి ధర్మమును బూని
జిష్ణువై గైకొన్న విష్ణుశక్తి
సీతాసతిం గూడి శ్రీమంతుఁడై సదా
ప్రతిఫలించు కృపాపరత్వశక్తి
గీ. సతము శరణాగతులఁ గాచు సకలశక్తి
పతితపావనమైన యప్రతిమశక్తి

గలిగి వచ్చెడి శ్రీరాముఁ గనెడి భక్తి
గుంపులై ప్రజ లెమిరేఁగి కొలిచి రతని. 552

ఉ. దారులుదీరి నిల్చిరి యుభాభిధి పౌరులు రాజసౌధముం
జేరెడి రథ్యలఁ వినుతినేయుచు నా రఘువంశ మెల్లయుఁ
గోరికలూరి మీఱి రఘుకుంజరుఁ గాంచ, నయోధ్య, యెల్ల శృం
గారపు పంటయై చెలఁగెఁ గన్నులవిందొనగూర్చుచుం గదుఁన్. 553

గీ. బాట లన్నియు సుమములపాన్పు గాఁగ
మాటమాటయు రఘురాముమాట గాఁగ
ఇంట్లు వాకిళ్లు సిరికి పెండ్లింట్లు గాఁగఁ
దనరు సాకేతపురిఁ జేరె దాశరథుడు. 554

సీ. మంగళ మో రామ మా జానకీరామ
యనుచు సువాసినుల్ హారతిడగ
బ్రహ్మవేత్తలు 'రాఘవాయ నమో' యని
స్వస్తివాచనములఁ జదువఁగడఁగ
అమ్మ నీదే యమోఘమ్మపో యను నృపుర్
వీరకుంకుమబొట్టు పెట్టి కనఁగ
శరణాగతత్రాణ శస్త్రాస్త్రకోవిదా
శ్రీరామ యని జనుల్ చెంత కరుగ
గీ. కోమలుల్ పూల జల్లుచు రామ యనఁగ
ముదురుతల్లులు మూర్ఖుని పుత్రులఁ గని
అక్షతలఁ జల్లి కోడండ్ర నాదరింప
రాముఁ డరుదెంచె సోదరుల్ రాఁగ వెంట. 555

గీ. తూర్యనాదమ్ము రేగ దుందుభులు మ్రోగ
జయజయధ్వానములు మీఱి చదల నంట
నెవరి భవనమ్ములకు వార లేఁగినారు
రాఘవవధూవరుల్ ప్రేమరాసు లనఁగ. 556

గీ. దానధర్మములకు నాఁడు తనివి లేదు
ధనము ధాన్యమ్ము వస్త్ర గోతతుల నెన్నొ

దశరథన్పపాలు డిచ్చె పాత్రత నెఱింగి
పరమతుష్టిని జీవితభాగ్య మంచు. 557

క. రాముఁడు రామానుజులుఁ
భూమల జతఁగూడి శ్రీల ప్రాపయి ప్రజకుఁ
నోములపంటగ నుండిరి
భూమీశుని మెప్పుఁ బేర్మిఁ బొందుచు సతముఁ. 558

గీ. తండ్రిశుశ్రూషఁ దనరుచు దాశరథులు
సతులతోఁ గూడి కాంత్రు సంసారసుఖము
సద్గుణమ్ముల మూర్తుల్రై సతము వారు
మెలఁగుచుండిరి తల్లులమీఁది భక్తి. 559

గీ. కొంతకాలమ్ము సుఖులౌచుఁ గొడుకులుండ
దశరథుండు యుధాజిత్తు తలఁ పెఱింగి
మేనమామకు ప్రియకరంబైన రీతి
వానితోఁుత భరతుని బంపె నంత. 560

గీ. తండ్రియానతి బాటించి తమ్ముఁగూడి
ధర్మపరుఁడైన భరతుండు తరలియుంట
రామలక్ష్మణు లిర్వురు రాజుఁ గొల్చి
పౌరహితకర్మ నేతురు ప్రభునియాజ్ఞ. 561

ఉ. తల్లులుఁ దండ్రియుఁ గురుఁడు ధర్మవిదుం డని సంతసింపఁగా
నెల్ల జనమ్ము ప్రీతిమెయి నెప్పుడు రాముని సంస్మరింపఁగాఁ
జల్లనిచూడ్కులన్ జెలియ చక్కనిచుక్క వరించి కొల్వఁగా
నుల్లము పల్లవింపఁగ రఘూద్వహుఁ డుండు జనాభిరాముఁడై. 662

గీ. భర్త రాముండు సీతయే భార్య యనఁగ
జెల్లు నంచని లోకమ్ము చెప్పికొనఁగ
హృదయముల రెంటిఁ గలిపి వా రేలఁ గడఁగి,
రంత సకల సంసారరాజ్యమ్ము సతము. 563

గీ. ధర్మవిధిఁ బెండ్లియౌటచే ధరణిజాత
ప్రేమపాత్రమె కాని యీ విధియె కాదు

ఆమె యాత్మార్పణ మొనర్ప నమలమైన
ప్రేమకుం జిక్కె రాముండు ప్రియతముండు. 564

చ. జనకజ రాజయోగిసుత సంతతదివ్యగుణాభిరామ బు
ద్ధిని మిథిలాపురీజనిత ధీయుత చారుతరాంగ సీత భ
ర్తను వలపించు, మించు ననురాగమునఁ ద్విగుణీకృతమ్ముగా
జనతతి "యీమె శ్రీ" యనఁగ సర్వశుభాస్పద యౌచు నిత్యముఁ.

గీ. రాముఁడో సద్విభుండు రారాజసుతుఁడు
సతము రాముండు కాముండు సకలగుణుఁడు
తఱుగులే దీఁక శ్రీరామదంపతులకు
శ్రీయు విష్ణువోలె క్రీడింత్రు వారు. 566

గీ. శ్రీయుతుం డగు రాముని శీల మెంచి
ధర్మవిదుఁ డగు పుత్రుని కర్మఁ జూచి
పరమసంతోషమున నుండు పార్థివుండు
తనదు కాలమ్ము పండిన దశరథుండు. 567

సమాప్తము శ్రీ శ్రీ శ్రీ

## మంగళము

మంగళ మా శ్రియఃపతికి మంగళ మా రఘువంశసూతికిఁ
మంగళ మా ధరాసుతకు మంగళ మా రఘునందనాళికిఁ
మంగళ మా సుభక్తులకు మంగళ మా శరణార్థికోటికిఁ
మంగళమౌ ననంతుఁ డగు మా కృతిభర్తకు రామమూర్తికిఁ. 568

## ఫలము

సీ. అనపత్యదోషమ్ము చనుఁ గతుల్ లభియించు
రాముఁ గాంచిన దశరథునివోలె
సాధు సజ్జన మైత్రి సమకూరు విజ్ఞాన
సాఫల్య మౌను దాశరథిపగిది

పాపమ్ము సర్వమ్ము భస్మమౌ ప్రాప్తించు
నమల స్వరూప మహాల్యరీతి
ఆశ్రమోత్తమ గృహస్థాశ్రమ మ్మొనగూడు
జానకీరాముఁచంద మొప్ప
గీ. తపము సిద్ధించు శాస్త్రార్థ ధర్మ మబ్బు
ఆయురారోగ్యభాగ్య మువ్వాప్తి గలుగు
సకల సంసార సౌఖ్యమ్ము సంభవించు
బాలకాండంబుఁ జదివిన భక్తతతికి. 569

## ఆశ్వాసాంత పద్యములు

ఉ. కావుము 'రామరామ' యని గాత్రము చీలఁగఁ గీర్తిచేసినఁ
బ్రోవవ ? యెట్టివారికిని పుట్టెను బుట్టిన పుండు మానునే
నీవ ఘనుండవా యనుచు నిన్నెదిరించినవారిఁ బ్రోచెదో
దేవర కేది పథ్యమొ యదే యొనరించెద నేటినుండియుఁ. 1

ఉ. తీఱెద బ్రుయ్యఁదిఱ్ఱెద నదేవిధిగా భవదీయసంపదల్
గిట్టఁగ, లెక్కఁ నేయవ ? చలింపవ ? నిర్మలభక్తిశక్తిమై
దిట్టఁడనైతి శాపమిడఁ దేలవుపో, వటపత్రశాయివై
గట్టును గానలేక యడుగంటవొ ? తేలెదవో ? పయోనిధిన్. 2

ఉ. మెట్టల గుట్టలఁ దిర్గు మేటివిగా విపినమ్ములందు గీ
పెట్టుచుఁబోయె దీవును శపింపఁగ భక్తవరుండు, భక్తుఁ డే
పట్టునఁనో తపించి కడుఁ బ్రాణముపై విసువొంది మున్నె నిఁ
దిట్టకయుండెనొక్కొ గణుతింపఁగ భక్తులశక్తి రాఘవా ! 3

గీ. గడచిబ్రతికిన వాడేడి ? కష్టచయము
జన్మమెత్తుట తడవుగ సంక్రమించు
ముందుకాలాన రాఁగల పుట్టిమునుక
నెవ్వఁ డెఱుఁగంగఁగలఁడు రాజేంద్ర, భువిని ? 4

గీ. కట్టికుడుపదో కర్మ భూకాంతునైన
పరుల సహకార మొందనివాఁడు గలఁడె

ఎవ్వఁ డేకాకిగా మను, నింత కింత
యనుభవింతువు నీవును నవనినాథ ! 5

శా. "ఆర్తత్రాణపరాయణా" యనుచు ని న్నర్థించు మూఢుండహో
కీర్తించుఁగద యొక్క దుర్బలుఁడు నిఁ గేలోడ్చుచుఁ స్వేచ్ఛమై
వర్తింపఁ బసలేక, కర్మతెఱఁగుఁ వారింతువే జానకీ
భర్తా, నిన్నన నేల ? నీ తలఁపె నా ప్రారబ్ధకర్మ మ్మగున్. 6

పు. నినుఁ గోరఁ వర మేదియుఁ నిరతముఁ నీ నామముఁ భక్తి కీ
ర్తనసేతుఁ భవదీయకీర్తి దిశలఁ రాణింప నెల్లెత్తుచు
న్వినుతిఁజేసెద నిన్ను కర్మగతిమై నీవో యదేచోప్పనఁ
నను మన్నింపుము, కోర కేమియును నీ నా సంచితాంతమ్ముగఁ. 7

శా. వైకుంఠంబున లచ్చితోఁ జెలిమిమై వహ్వో యటంచుండు నీ
వా ? కర్మన్ జవదాఁటలేక భువిపై వర్తించు నీవా ? మహా
లోకానీకము నెల్లఁ బ్రోవఁగలవా ? లోకుల్ సదా మూఢులై
నీకై చాతురు చేతులన్ విఫలులై నీపేర శోకించుచున్. 8

మ. భవదీయాద్భుత దివ్యసుందరతనూ భాస్వద్విలాసమ్ములై
జవరాల్ డాయఁగ నామె ముక్కుచెవులన్ సంకోచమున్ వీడి కో
యవె ? ప్రేమాస్పద నట్లు చేయఁదగునా ? అర్థార్థులై గూడ భ
క్తవరుల్ నీ కృపఁ గాంతు రంచనుట కీ కార్యమ్మె తార్కాణమా ? 9

చ. కృప యన నెట్టిదో యెఱుఁగ వీవు సుఖంబును నోచ వెప్పు నే
యపకృతిఁగాని నేయక నిరంతరముఁ నినుఁ గొల్చువారినే
తపతపలాడఁజేసెదు వృథామతి, నద్ది మహాగుణంబుగా;
సఫలుఁడఁగానె యన్యులదెసం జన నీవ పరార్థజీవివా ? 10

ఉ. ఏ పగఁగాని పూనకయె యెల్లర నేచుట నీకు క్రీడ గా
నోపు, శరీరధారు లహహా ! భరియింపఁగలారె కష్టమే
ప్రాపుగ నెల్లకాలము విరాగియు దుఃఖమయుండు గాఁ డె సీ
తాపతి వీవు నిన్ననుట ధర్మముకాదుగదా ! రఘూత్తమా. 11

చ. చరణములన్న కుంటుపడసాగెను జూడఁగ పోయిపోయి యెం
దఱనో దివారాత్రముల దారియుఁ దెన్నును గానకుండ, ఏ

మరితిని నీ గుణానుభవమాధురి, దుష్టదశావిపాకముల్
జరుగకమున్నె యేరికిని సాధ్యముగాదొకొ ప్రోవ రాఘవా. 12

ఉ. కష్టచయమ్ము శల్యగతిఁ గన్నది నేటికి నీదు సత్కృపా
విష్టత శాంతిఁ గొంతఁ గని వీడను నీ స్మరణమ్ము కాని, నా
యిష్ట మదేమి? నీవె రచియింపఁగఁజేయుము నీదు గాథ ను
త్కృష్టగతిఁ బ్రపూర్ణముగఁ దుష్టిని బొంద బుధాళి రాఘవా. 13

మ. నిను నేవించెడివారి కష్టచయముల్ నీవే నివారింపఁగాఁ
గను దేవో గతులఁ నిజ మ్మదియ, ఆ గాధేయుఁడే సాక్షియౌ
నినవంశోత్తముఁడైన రాఘవుఁడు తా నెట్లో దయఁ భక్తులఁ
గను సంచుఁ మును మౌను లన్న నుడికిఁ గై మోడ్తు దీవింపుమా.

ఉ. కవచశరాస్త్రబాణసితఖడ్గములఁ ధరియించి, సీతయుఁ
గవమెయి రామలక్ష్మణులు గ్రాలఁగ నా మునుముందు, నే సహో
అవమతిఁ జిక్కి సంచిత మహాఘమునే తలపోయ నేలకో
అవనమునందు నేర్పరిగదా రఘురాముఁడు భక్తభక్తుఁడై. 15

శా. ఏవేవో యనినాఁడ వేసరిలి న న్నేమందువో దేవరా
నీవే దక్షుఁడ వయ్య భక్తతతి నెంతేఁ బ్రీతిఁ బ్రోవంగ, రా
మా వాత్సల్యమునఁ గృపాపరుఁడవై ఆర్తుఁ దయన్ జూడవే
నీవేతప్ప నితఃపరంబెఱుఁగ మన్నింపంగదే రాఘవా. 16

మ. దివియో భూమియొ ఘోరమో నరకమో దేనిఁ బ్రసాదించినఁ
భవదీయేచ్ఛ నటఁ వసించెదఁ దమిఁ 'భక్తప్రియా! జానకీ
ధవ! రామా! రఘురామ! రామ' యను నిత్యధ్యాన చిత్తంబె రా
ఘవ! యిమ్మి యెట నున్న నయ్యదియె నాకం బౌను నీ సంస్మృతిఁ.

చ. పనివడి యొక్కఁయేడు, కడు బాములకుం గురియైన యేడు, నీ
యనుపమ మంత్రబీజముల కక్షరమాలగ నష్టమాలలఁ
నినుఁ దనియింప వ్రాసితిని నీదు వివాహమహోత్సవమ్ము గై
కొను మిదె కావ్యకన్య సుమకోమలి నా ప్రియపుత్రి రాఘవా. 18

చ. చదివిన సంస్కృతాంధ్రముల సాహితి సర్వము నిన్ స్మరింపఁగా
హృది, మది, నా కుపాధిసుమ యింక మఱేమియు నా కలమ్ము వ్రా

యదుసుమ నా చరిత్ర మినహా, అపవిత్రము నేయ లేఖినిఁ
దుదిఁ గనుదాఁక నీ బ్రతుకు, తుష్టి వహించెద నింత రాఘవా. 19

ఉ. నాకనివాససంతతు లనారతముఁ భజియించు మూర్తియే
యీ కృతికన్యకాపతి; మహీస్థలి ధర్మగుణప్రశస్తుఁడై
జానకినిఁ గ్రహించిన విశాంపతి, రాఘవరాముఁ డల్లుఁడౌ
నా కిఁక, సంచితమ్ము హరణమ్మగుఁగా దె తరింప రాఘవా. 20

మ. అనుగుందమ్ముఁడు జానకీసతియు వెంటాడంగ బాణాస్త్రముల్
గొని భక్తాళికి రక్షణమ్మొసఁగ సంకోచింపఁ డెన్నండు, నే
మనసారఁ సుజనాభిరామ! రఘురామా! పాహి మాం పాహిమాం'
అని, మా రాము స్తుతించి వేడవలెనే ఆ తండ్రియే ప్రోచుఁగా. 21

శ్రీ శ్రీ శ్రీ

సం పూ ర్ణ ము

ఇతి శ్రీవసిష్ఠ - శక్తి - పరాశర - త్ర్యార్షేయ - పరాశరగోత్ర - పవిత్ర సుభద్రా
వేంకటకృష్ణమాచార్య పుత్రుండును - మహాత్మాగాంధిచరిత్ర -
భారతదేశార్థికచరిత్ర - భారతీయ రాజ్యాంగచరిత్రే
త్యాదిగ్రంథకర్త ఆత్మకూరి గోవిందాచార్య
విరచిత గోవిందరామాయణ మహా
కావ్యంబున 'శ్రీసీతారామమ్'
అను బాలకాండము
సర్వము సంపూర్ణము

శ్రీ సీతారామార్పణము

మంగళమ్ మహత్ శ్రీశ్రీశ్రీ

★

# శ్రీ గోవిందరామాయణము

## ఉత్తరకాండము

నిర్వచన పద్యకావ్యము - సులభశైలి

సమకాలికుల ఆదరాభిమానముల పొందిన కావ్యము

వెల రు. 3 లు మాత్రమే.


వలయువారు :

గ్రంథకర్తకు

శ్రీ సీతారామ నిలయమ్

F-3-911/1 ఖైరతాబాదు P. O. - హైదరాబాదు A. P.

అని వ్రాసిన బడయగలరు.

# తప్పు - ఒప్పుల పట్టిక

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 17 | 2 | 3 | చేతిన్ | చేతికిన్ |
| 18 | 10 | 4 | నీవె దా | నీవెకదా |
| 26 | 43 | 3 | నీచుఁడనన్ | నీచుఁడ నన్ |
| 27 | 50 | 4 | తావకీనేచ్ఛమెఁగాదె | తావకీనేచ్ఛమై గాదె |
| 28 | 59 | 1 | వీర లెలరు | వీర లెల్లరు |
| 30 | 67 | 1 | విదులుగ | విదులును |
| 30 | 68 | 1 | స్వాహానాధమున్ | స్వాహానాదమున్ |
| 32 | 87 | 1 | వరనందనులన్ | వరనందనులన్ |
| 36 | 110 | 4 | బుటినాఁడు | బుట్టినాఁడు |
| 39 | 130 | 4 | చుందురుసూ | చుందురుమా |
| 40 | 137 | 4 | విద్యయున్ | విద్యయు |
| 44 | 23 | 2 | పాదన ఆ | పాదన మ |
| 52 | 40 | 3 | బొందె | బొంది |
| 55 | 61 | 3 | వశిషు | వశిష్ఠు |
| 55 | 63 | 3 | స్కంధముల | స్కంధములు |
| 58 | 78-80-81 | | గీ. | ఆ. |
| 59 | 85 | 1 | దీర్ఘంగ | దీర్ఘంగ |
| 66 | 136 | 1 | దశరథేయులు-మూడవ | వసుమతీ పతిపుత్రులు (లేక)-మునివిధేయులు మూడవ |
| 66 | 137 | 1 | దశరథేయుని | గడు విధేయునిఁ |
| 71 | 167 | 4 | ప్రోక్తన | ప్రాక్తన |
| 72 | 175 | 3 | దశరథేయుఁడు | దాశరథి వీర |
| 73 | 182 | 1 | లెరిక | లేరిక |
| 77 | 208 | 3 | కుశనాభా | కుశనాభు |
| 77 | 213 | 3 | దుస్సాధ్యము | దుస్సాధము |
| 78 | 218 | 4 | కౌశికి | కౌశికీ |
| 89 | 288 | 2 | సుమకోమలున్ | సుమకోమలుల్ |
| 92 | 305 | 4 | రంభ్య | రంభన్ |
| 94 | 322 | 1 | నేత | సీత |
| 107 | 406 | 7 | విడుదల | విడిదుల |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 109 | 415 | 4 | భూతలాధిపులు-నీ | భూతలాధిపతు లీ |
| 111 | 432 | 3 | మా వగు | మా కగు |
| 116 | 456 | 2 | యటు | యిటు |
| 119 | 473 | 3 | మ్మదమున | మ్ముదమున |
| 121 | 487 | 4 | పంమ | పరమ |
| 124 | 509 | 4 | ఆశవా | ఆశతా |
| 127 | 527 | 2 | ధనురాకృతిన్నికన్ | ధనురాకృతిన్ సుమా |

## పాఠాంతరములు

| పుట | పద్యసంఖ్య | పంక్తి | |
|---|---|---|---|
| 68 | 147 | 3 | సకల శాస్త్రార్థ పరిచయ<br>సార్వభౌము |
| 73 | 178 | — | చనె, నానంద సుధామయుం డయిన వి<br>ఖ్యాతుండు గాధేయుఁడున్ |
| 92 | 305 | 4 | రంభన్ గామము గ్రోధమున్ విడువనే<br>రంభాలమిన్ ద్విజెగా |
| 96 | 332 | 1 | చందురువంటి మోముగల<br>చక్కని చూపుల చుక్క కాని చ |
| 99 | 354 | 2-3 | కదలించన యెత్తమందువా యిదె |
| 129 | 542 | 3 | కరయ, జగమ్ము సర్వము మ<br>హాతిమిరంబుగ నుండె దాననో. |
| 25 | 39 | 4 | వాలంబందునఁ జుట్టి వాలంబందు బిగించి |
| 30 | 67 | 4 | విభూ ! వినుమీ ! విభూ ! కనుమీ ! వినుమీ |
| 45 | 27 | 1 | యందున నుంచి యందు వహించి |
| 48 | 15 | 1 | నీదురాక కతన నినుఁ మీదురాక కతన మిముఁ గనుఁ<br>గనుఁగొంటను గొంటను |
| 48 | 15 | 4 | లభ్యమాయె సుమ్మి లభ్యమాయెనయ్య |
| 54 | 52 | 4 | నీ సుతుకున్‌వచ్చిననాడు నీ సుతునిం జేరినవాడు |
| 90 | 298 | 2 | మహీ తలమందున<br>నీకు సాటిభూ మహీ తలమందు త్వదీయతుల్యభూ |
| 114 | 446 | 3 | సీతయు రాముఁడుచెంత<br>వసింపఁగఁ జూడగ సీతయు రాముఁడుచెంత వసింపఁగఁ<br>నోతము శోభనమౌ జేరికనందగు చింతచనన్ |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 114 | 446 | 4 | ఖ్యాతి వహించినకార్ము కవీరు వివాహము జూచుట చాగ్యమహో | ఖ్యాతివహించిన కార్ముకవీరుని గాంచు టయే శుభకార్యమహో |
| 44 | 25 | 2 | చాందవుల్ గూడునొ గూడరో | చాంధవున్ గూడునొ గూడదో |
| 45 | 27 | 1 | సంస్మృతి యందున నుంచి | సంస్మృతిలో సతమించి, (లేక) - సంస్మృతియందు వహించి |
| 48 | 15 | 1 | నీదురాక | మీదురాక |
| 48 | 15 | 1 | ననుగను | మిముగను |
| 48 | 15 | 4 | నుమ్మి | నయ్యా |
| 71 | 169 | 4 | దళకా | దళమా |
| 111 | 433 | 4 | రాజులఁ జిక్కి | రాజులఁ గూడి |
| కృతిసమర్పణము | 6 | 2 | జానకీసుదతి | జానకీమహిత |
| 27 | 54 | 4 | మున్నెబుక్ష పుంగవుంచు శౌరి | మున్నెశౌరి బుక్షపుంగవుండు |
| 65 | 128 | 1 | విశేష | మహిష్ఠ |
| 81 | 237 | 7 | కమలములకు | కమలముల్ |
| 114 | 446 | 3 | చొతవసింపఁగ చూడఁగ నోతుము | చెంత వసించెడి నేనఁ గనన్ గడు శోభనమౌ |
| .. | .. | 4 | కార్ముకవీరు.... భాజ్యమహో | మహాత్ముని సన్నిధి భాజ్యమహో |
| 131 | 554 | 4 | దాశరథుఁడు | దాశరథులు |
| 33 | 90 | 3 | ప్రతిభల్ నిర్మూలమౌ | గతి నిర్మూలంబుగా |
| 9 | 9 | 3 | యుండియుంట | చూచుచుంట |
| 10 | 13 | 2 | ప్రతిష్ఠశాశ్వత హాయంబులు నిల్వదు పొమ్ము నీకికన్ | ప్రతిష్ఠ నిల్వదుసుమీ యిఁక నీకిల శాశ్వతాద్రిముల్. |

## అర (ఁ) సున్నలు

| | | | | |
|---|---|---|---|---|
| 2 | 7 | 4 | శృంగారఁ గతులు | శృంగార గతులు |
| 12 | 26 | 4 | నెఱిఁగె | నెఱిఁగె |
| 68 | 152 | 3 | వాఁడ | వాడ |
| 80 | 230 | 4 | జాహ్నవిన్ఁ | జాహ్నవిన్ |
| 93 | 313 | 3 | వీగెఁడి | వీఁగెడి |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 133 | 569 | 1 | చనుఁ గతుల్ | చనుఁగతుల్ |
| 51 | 39 | 1 | నేనేఁ జాలను | నేనే చాలను |
| 71 | 168 | 6 | ఁదాటినాడు | దాఁటి నాఁడు |
| 71 | 168 | 4 | దాటి | దాఁటి |
| 71 | 165 | 2 | గావగావలెన్ | గావఁ గావలెన్ |
| 70 | 161 | 4 | మైత్రిబొంది | మైత్రిఁ బొంది |
| 70 | 163 | 3 | దీక్షబ్రోవ | దీక్షఁ బ్రోవ |
| 70 | 162 | 4 | విధుల దీర్చి | విధులఁ దీర్చి |
| 1 | 4 | 2 | నటు జేసితి | నటుఁ జేసితి |
| 2 | 6 | 2 | దాటు | దాఁటు |
| 3 | 13 | 4 | బావని | ఁబావని |
| 6 | 36 | 2 | బృధ్వీజ | ఁబృధ్వీజ |
| 6 | 39 | 2 | ద్రుంచి | ఁద్రుంచి |
| 6 | 41 | 1 | భక్తి | భక్తిఁ |
| 8 | 2 | 3 | మేత | మేఁత |
| 8 | 3 | 3 | మెచ్చగ | మెచ్చఁగ |
| 9 | 11 | 3 | బ్రాణేశు | బ్రాణేశుఁ |
| 10 | 12 | 3 | గోపమ్మాను | గోపమ్మానుఁ |
| 11 | 19 | 3 | దన్ను తాను | దన్నుఁ దాను |
| 13 | 38 | 1 | నాట | నాఁట |
| 13 | 38 | 4 | నాడె | నాఁడె |
| 14 | 39 | 1 | నొప్పు | నొప్పుఁ |
| 15 | 47 | 2 | దీర్చుచు | దీర్చుచుఁ |
| 15 | 49 | 3 | దాక | దాఁక |
| 16 | 58 | 1 | గురుడైన | గురుఁడైన |
| 16 | 59 | 2 | వినుడయ్య వినుడు | వినుఁడయ్య వినుఁడు |
| 17 | 3 | 2 | గీర్తన | ఁగీర్తన |
| 17 | 5 | 4 | జూచిన | జూచివఁ |
| 17 | 8 | 2 | బత్తి | బత్తిఁ |
| 18 | 9 | 4 | గాగ | గాఁగ |
| 18 | 11 | 4 | నిన్ను | విన్నుఁ |
| 23 | 27 | 2 | బ్రోవన్ | ఁబ్రోవన్ |
| 24 | 30 | 2 | నేచు | నేఁచు |
| 32 | 82 | 4 | జగంబుబ్బగన్ | జగంబుబ్బఁగన్ |

| పుట | పద్యసంఖ్య | పం క్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 34 | 99 | 4 | పట్టుచు | పట్టుచుఁ |
| 43 | 16 | 4 | నిను | నినుఁ |
| 43 | 18 | 1 | నను | ననుఁ |
| 45 | 27 | 4 | నిక | నిఁక |
| 49 | 21 | 1 | వశిష్ఠుని | వశిష్ఠునిఁ |
| 50 | 27 | 3 | భూమిని | భూమినిఁ |
| 52 | 45 | 3 | మెల్లి | మెల్లిఁ |
| 56 | 66 | 3 | వీఁడ | వీడ |
| 60 | 97 | 4 | సీమల | సీమలఁ |
| 60 | 98 | 5 | ఱుడమి | ఁఱుడమి |
| 60 | 98 | 7 | గర్మ | ఁగర్మ |
| 65 | 128 | 4 | దాని | దానిఁ |
| 66 | 139 | 3 | ద్రుంచ | ద్రుంచఁ |
| 66 | 139 | 4 | నా కికను | నా కిఁకను |
| 68 | 149 | 2 | గొనె | ఁగొనె |
| 68 | 152 | 3 | వాఁడ | వాడ |
| 69 | 153 | 1 | తత్కథ | తత్కథఁ |
| 69 | 156 | 4 | మధ్య | మధ్యఁ |
| 70 | 158 | 4 | దున | దునఁ |
| 72 | 174 | 4 | గుఱిగ | గుఱిగఁ |
| 73 | 182 | 2 | జంపి | ఁజంపి |
| 76 | 206 | 2 | స్థలి | స్థలిఁ |
| 80 | 231 | 4 | విశాలపురి | విశాలపురిఁ |
| 80 | 232 | 1 | తమ్ముని | తమ్మునిఁ |
| 80 | 232 | 3 | సద్గురుని | సద్గురునిఁ |
| 87 | 274 | 1 | చేయగా | చేయఁగా |
| 92 | 304 | 4 | గాంచి | ఁగాంచి |
| 93 | 314 | 2 | మిమ్ము | మిమ్ముఁ |
| 99 | 353 | 4 | ముట్టగా | ముట్టఁగా |
| 101 | 367 | 4 | గాంత్రు | ఁగాంత్రు |
| 101 | 369 | 4 | నెఱుఁగరట | నెఱుఁగరఁట |
| 107 | 407 | 1 | వచ్చె | వచ్చెఁ |
| 107 | 409 | 6 | నల్వురు | నల్వురుఁ |
| 109 | 415 | 1 | సమూలము | సమూలముఁ |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 110 | 427 | 3 | గంతుని | గంతునిఁ |
| 112 | 437 | 3 | వెలయ | వెలయిఁ |
| 115 | 452 | 4 | మోదము | మోదముఁ |
| 118 | 465 | 4 | రామచంద్రుడన | రామచంద్రుఁ డన |
| 118 | 467 | 4 | నెల్లెడల | నెల్లెడలఁ |
| 118 | 468 | 1 | యెన్నడో | యెన్నఁడో |
| 118 | 469 | 3 | మిని | మునిఁ |
| 131 | 555 | 1 | పూల | పూలఁ |
| 132 | 560 | 4 | భరతుని | భరతునిఁ |
| 132 | 563 | 2 | జెల్లు | ఁజెల్లు |
| కృతిసమర్పణము | | 5 | 1 | స్రవంతి | స్రవంతిఁ |

## (ఆ) బండిపాలు

| | | | | |
|---|---|---|---|---|
| 6 | 45 | 1 | మరచి | మఱచి |
| 6 | 45 | 2 | మరువ | మఱువ |
| 10 | 13 | 1 | వేరు | వేఱు |
| 13 | 38 | 4 | నెరుకపడు | నెఱుకపడు |
| 14 | 43 | 2 | వేరెట్లు | వేఱెట్లు |
| 44 | 24 | 1 | యిపుడారవ | యిపుడాఱవ |
| 66 | 137 | 2 | మరెవ్వరేని | మఱెవ్వరేని |
| 68 | 148 | 4 | నెరుఁగని | నెఱుఁగని |
| 82 | 246 | 4 | వెరపేలా | వెఱపేలా |
| 117 | 463 | 3 | నిందఱలోన | నిందఱిలోన |
| 102 | 371 | 3 | పేరేడి | వేఱేడి |

## అక్షర దోషములు

| | | | | |
|---|---|---|---|---|
| 6 | 43 | 2 | జూచి | చూచి |
| 10 | 18 | 2 | స్వయంభువుడు | స్వయంభవుఁడు |
| 14 | 4 | 4 | ననెడె | ననెడి |
| 17 | 3 | 2, 3 | నింతతొ | ఆనతి |
| 18 | 10 | 4 | యెవరివొ | యెవరవొ |
| 18 | 11 | 1, 2 | ఏముంది....పోదుగదా | ఏమందు....మాయదుగా |
| 21 | 14 | 4 | తారణలేదా | తరణము లేదా |
| 24 | 30 | 7 | పోకింప | శోకింప |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 24 | 30 | 9 | తామసము రాజసము లంచె | తామస రజోగుణమ్ములఁ |
| 24 | 30 | 11 | నెగడు | నేచు |
| 25 | 39 | 4 | వాలం బందున జుట్టి | వాలం బందు బిగించి |
| 26 | 44 | 2 | గొడ్రాలి | గొడ్రాల |
| 27 | 50 | 7 | బాలనన్ నేయగా | బాలనం జేయగా |
| 30 | 74 | 2 | ఋష్యశృంగుని | ఋష్యశృంగుని |
| 31 | 75 | 2 | ఋష్యశృంగుని | ఋష్యశృంగుని |
| 33 | 90 | 3 | ప్రతిభల్ నిర్మలమో | గతి నిర్మలంబుఁగా |
| 33 | 92 | 2 | కృతిభర్తయను | కృతిభర్తయను |
| 36 | 112 | 4 | సంతృప్తిలేమియా | సంతృప్తిలేకయా |
| 37 | 114 | 5 | పావనగంగా స్రవంతి | పావనగంగా స్రవంతీ |
| 39 | 126 | 2 | పేరెట్లు, పెట్టు | పేర్లెట్లు, పెట్టి |
| 40 | 132 | 4 | శత్రుఘ్నునై | శత్రుఘ్నుతన్ |
| 40 | 136 | 4 | అందఱితోన్ | అందటితోన్ |
| 41 | 5 | 1 | నిశీధ | నిశీథ |
| 42 | 10 | 2 | దివ్యరూపు | దివ్యమూర్తి |
| 43 | 12 | 4 | నంతటితొ నిన్ | నంత నిను నే |
| 43 | 18 | 3 | పుటుకల్ | భవముల్ |
| 43 | 14 | 4 | బగటనే | బగటినే |
| 44 | 22 | 4 | వురుష | పురుష |
| 45 | 26 | 4 | నుంచుకొని | నుంచికొని |
| 45 | 27 | 4 | గనంగ యిక | గనంగ నిఁక |
| 47 | 11 | 1 | బొండెడి | బొందెడి |
| 47 | 10 | 2 | లేకనా | లేకయా |
| 48 | 12 | 1 | యొక్కనాఁడు | నొక్కనాడు |
| 59 | 20 | 1 | దేశకుండు | దేశకుండు |
| 51 | 34 | 1 | మూకయెల్లరు | మూకలెల్లరు |
| 51 | 39 | 1 | నేనేఁ జాలము | నేనేచాలను |
| 53 | 52 | 2 | ఆయితముం | ఆయతముం |
| 53 | 46 | 2 | ఁదారణఁ | సద్గతి |
| 56 | 65 | 4 | కాల | జన్మ |
| 63 | 115 | 3 | క్రోధ | క్రుద్ధ |
| 65 | 127 | 4 | జీవియై | సాముపై |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | ఒప్పు | ఓప్పు |
|---|---|---|---|---|
| 70 | 162 | 3 | దిక్కెల్లరు | దిక్కెల్లను |
| 71 | 166 | 2 | బూసిరి | పూసిరి |
| 71 | 168 | 3 | మొలియింప | బొలియింప |
| 73 | 176 | 1 | సుశిక్షణ | సుశిక్షణ |
| 73 | 179 | 3 | భీభత్సంబు | భీభత్సంబు |
| 73 | 179 | 4 | మనిపితింఒన్ | మనిచితింకన్ |
| 74 | 186 | 1 | తథాస్తని | తథాస్తనె సురలు |
| 75 | 191 | 4 | జూడనెంతువో | చూడనెంతువో |
| 76 | 196 | 2 | ప్రహృష్టుడై | ప్రహృష్టుడై |
| 76 | 201 | 1 | ప్రజకు | ప్రజను |
| 76 | 203 | 4 | బుట్టు యీ | పుట్టు నీ |
| 77 | 208 | 3 | నాభా | నాభ |
| 78 | 215 | 1 | నత్తింట | నత్తింటి |
| 84 | 257 | 3 | గరుణమునన్ | గరుణ మెయిన్ |
| 86 | 270 | 2 | సుపారాంగియై | సురూపాంగియై |
| 90 | 298 | 2 | మందుని | మందెట |
| 91 | 300 | 4 | దవసు | దపము |
| 91 | 302 | 4 | ఇచ్చిన | నిచ్చిన |
| 91 | 301 | 4 | యతఁడు | యితఁడు |
| 91 | 302 | 1 | ఘనశ్మేపు | ఘనశ్మేపు |
| 93 | 316 | 4 | ద్రొక్కిరి | ద్రొక్కిరి |
| 93 | హెడ్డింగు | 3 | ప్రశంశ | ప్రశంస |
| 94 | 322 | 1 | ధనువు | ధనువు |
| 94 | 322 | 3 | జనకుపంపున | యిటకుఁ జయ్యన |
| 94 | 318 | 2 | రాచార్య | రాచార్య్య |
| 95 | 324 | 4 | నేతయోనిజను | వేతునీయమకు |
| 95 | 325 | 2 | ధనువు | ధనువు |
| 95 | 325 | 2 | జూప | జూపు |
| 95 | 326 | 3 | తెచ్చెడి | మోసిన |
| 97 | 340 | 1 | బంపెనా | పంపెనా |
| 98 | 347 | 3 | శాంకరి | శైవమి |
| 100 | 358 | 4 | జొచ్చె | చొచ్చె |
| 104 | 389 | 2 | నంతకంత | నంతనంత |
| 108 | 411 | 3 | మెల్లయును | సుంతయును |

| పుట | పద్యసంఖ్య | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 108 | 411 | 3 | దెల్ప | తెల్ప |
| 110 | 424 | 1 | ధర్మతుండు | ధర్మరతుండు |
| 110 | 424 | 4 | యా నృపుని | నా నృపుని |
| 111 | 438 | 4 | యొండు మరొండు | యొర్తు మరొక్క |
| 113 | 441 | 4 | సధ్వని | సుధ్వని |
| 113 | 446 | 2 | యుటు | యిటు |
| 117 | 463 | 2 | దోఁచెడిని | దోచెదరు |
| 120 | 481 | 2 | దోదు | పోదు |
| 122 | 496 | 2 | వివులాబ్జాత | విపులాబ్జాక్ష |
| 124 | 511 | 1 | జ్జెలఁగి | చ్చెలఁగి |
| 127 | 530 | 3 | జండఁగల్గినాడ | చండఁగల్గినాడ |
| 132 | 555 | 2 | వాచనము | వాచకము |
| 133 | 566 | 1 | రారాజి | రారాజు |
| 134 | 569 | 1 | భస్మమొ | భస్మమై |
| 135 | 11 | 2 | లహహా | లహహో |
| 134 | 4 | 1 | గడచి | కడచి |
| 134 | 569 | 1 | మహల్యకీతి | మహల్యకువలె |
| కృతిసమర్పణము | 4 | 3 | అంకిత | నంకిత |
| 82 | 243 | 2 | పూర్వమైన | పూర్వయైన |
| 24 | 31 | 1 | "రావణస్వస్తి" | రావణ : "స్వస్తి" |
| 5 | సమీక్ష | 13 | తనూభిః | తే న లభ్యుః |
| 6 | | 1 | వాహమితి వా దినే | స్మేతి చ యా చ తే |
| 8 | | 29 | నిషాదార్థకమగు 'కూ' | నిషేధార్థకమగు 'మా' |
| 9 | | 16 | నతస్యేశా కశ్చ న తస్య | న తస్యేశే కశ్చ న తస్య |
| 9 | | 29 | రక్షించు | రక్షించుఁ |
| 37 | 13 | 8 | హేష్వం | హ్లేష్వ |

## వృత్తములు

| | | | |
|---|---|---|---|
| 28 | 59 | వృత్తం | లయప్రభ |
| 23 | 26, 27 | రధోద్ధ వృత్తములు | స్వాగత వృత్తములు |
| 40 | 130 | తోటకం | తోదకం |
| 61 | 100 | తోటకం | తోదకం |
| 88 | 279 | తోటకం | తోదకం |
| 114 | 447 | అర్కుటం | వర్కుటం |
| 121 | 492 | తోటకం | తోదకం |

★

# గోవిందరామాయణము - సీతారామమ్

1. పద్యములు సులభశైలిలో రసపరిప్లుతములుగా నున్నవి.

—మాడపాటి హనుమంతరావు

2. "సీతారామమ్" అను పద్యకావ్యము, భాషాసరళతను, భావసౌష్ఠవతను, వెలార్చుచున్నది. మధురరసమును స్రవించుచు పాఠకుల కానందమొగూర్చు నీ గ్రంథ మమూల్యము.

—కిల్లూరి చంద్రమౌళి

3. సరళశైలిలో పండిత పామరజన రంజకముగానున్న యీ గ్రంథం ఆంధ్ర భాషామతల్లికి మరొక్క భూషణం కాగలదని నా విశ్వాసము.

—బి. యస్. మూర్తి

4. "గోవిందరామాయణం" గోదావరీ పాచనోదారవాః పూరమువలె; తియ్యగా కమ్మగా తెనుగు ప్రజల హృదయసీమలలో ప్రవహిస్తున్నట్లు ఉంటుంది.

—యస్. బి పి. పట్టాభిరామారావు

5. ఆచార్యులవారు, శ్రీరాముని వర్ణించు నెప్పట్టుననేని ఆత్మసాక్షాత్కృతమైన దివ్యస్వరూపమును మనకు జూపింప యత్నించిరేగాని వేఱుగాదు.

—ఆచార్య విద్వాన్ సోమయాజి

6. ఆచార్యులుగారు.... ....నేడు రామాయణమును, రమ్యాక్షర పరాయణంగా రచించారు ... వారి రచనలు భాషలో బాగా పరిచితములైనవి; వాఙ్మయంగా నిలిచినవి. నిలుస్తవి .....

—ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

7. భాస్కరాదుల కావ్యమార్గమును భక్తి శిఖామణియైన కంచెర్ల గోపన్నగారి శతక మార్గమును - తమ హృదయమునందు వీరు ప్రత్యక్షీకరించుకొనిరి.

—ఖండవల్లి లక్ష్మీరంజనం

8. సరళసుందరమైన వాల్మీకి రచనమందలి సౌంభ్యాన్ని పుడికి పుచ్చుకొన్నది మీ రామాయణం ...

—కాటూరి వేంకటేశ్వరరావు

—దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి

9. కవి ప్రతిభా సమన్వితుడు. ఇందలి కవిత్వము, ద్రాక్షాపాకమున శయ్యాసౌకుమార్యముతో ననేకరీతుల నడిచినది.

—ముదిగొండ వీరభద్రమూర్తి